

డాక్టరమ్మగారు

డాక్టరమ్మగారు

కాసరనేని జయప్రదాంబ

Archives: 2025

Dr. Kasaraneni Jayapradhamba

G. Ramesh,B.Sc., 8985605660, rameshniimh@gmail.com

Sk. Kamali(M.Sc.), 9390650550, shaikkamali303@gmail.com

ఒక్కమాట

ఎవరి జీవితగాథనైనా ఏ ఒక్కరు సంగ్రహంగా చిత్రంచలేరు– అందునా అది వివిధ దృక్కోణాలు, బహుముఖ వ్యక్తిత్వం వున్న డాక్టర్ జయప్రదాంబ గారిదైతే మరీ కష్టతరం. ఆ ప్రయత్నం చేయలేదు.

ఆప్తులను కోల్పోయినపుడు వారితో కలిగిన అనుభవాలను పంచుకోవటం లోనే కొంత వూరట, చెప్పబోతే కళ్ళు చెమరిస్తాయి. గొంతు పూడుకుపోయి మాట వెలికిరాదు. అందుకే యీ సంచిక.

ఇది సాహితీవిదులు వ్రాసిన గ్రంథం కాదు. హితులు, స్నేహితులు తమ స్మృతులను కూర్చిన సుమమాల. ఇందులో కవి, గాయక పండితులు పొందుపరచి వున్నారంటే కేవలం డాక్టరు జయప్రదా సదాశివరావుల మిత్రులుగా, ఆప్తులుగానే కాని, వైతాళికులుగా మాత్రం కాదు.

ఇంకా యెందరో స్నేహితులు, సన్నిహితులు యీ పాత్రానికి తమ ప్రయత్నాలందించలేకపోయారు సమయాభావం వల్లనో, స్థలాభావం వల్లనో, మనోభారం వల్లనో!

రచయిత్రి జయప్రదాంబ గారి కథలు, కవితలు కూడ యిందు పొందుపరచాలనుకున్నా, అవి లభించకపోవటం వలన అలా చేయలేక పోయాము. మా యత్నాలు ఫలిస్తే వానిని వేరే ప్రచురిస్తాము. ఇందులో ఆవిడ వ్రాసిన వ్యాసాలు రెండు – అసంపూర్ణాలు చేర్చాము.

మీ చేతికి యీ చిరుకానుక నందించటానికి తోడ్పడిన సూత్రధారులెందరో! వారందరు ఆత్మీయులే కనుక వారికి పేరుపేరున కృతజ్ఞత అందించటం లేదు. మా అమ్మ, మీ డాక్టరమ్మగారి స్వీకరించండి యీ జ్ఞాపిక.

–**రమాబాల**

సుమమాల

డాక్టర్ యార్లగడ్డ శ్రీకృష్ణమూర్తి
శ్రీమతి పద్మావతి
శ్రీమతి సూరపనేని మల్లికాంబ
శ్రీ దండమూడి మహీధర్
శ్రీమతి ఆవుల జయప్రదాదేవి
డాక్టర్ కాల కృష్ణమూర్తి
డా కొండబోలు బసవపున్నయ్య
డాక్టర్ చలసాని. ఝూన్సీరాణి
శ్రీమతి సీతా కామరాజ్
శ్రీ బాలబంధు
శ్రీమతి ఆర్. విమలకుమారి
శ్రీమతి యమ్. గ్రేప్ మోనికా
డాక్టర్ ఎ. సావిత్రి
శ్రీమతి యమ్. మేరీ
శ్రీమతి ఆర్. బసవపున్నమ్మ
శ్రీ కామినేని వెంకటరామయ్య
డాక్టర్ కృష్ణవేణి
శ్రీ అమిర్నేని నరసింహారావు
శ్రీ గద్దె వీరరాఘవయ్య
శ్రీమతి ఎం.సులోచనా దేవి
శ్రీ చిన్నం రామయ్య చౌదరి
శ్రీమతి సులోచనా దేవి
శ్రీమతి కుట్టా అన్నపూర్ణ
శ్రీమతి యం. అర్జునదేవి
శ్రీమతి వి. విమలాదేవి.

శ్రీమతి వి. విజయలక్ష్మి
శ్రీమతి రాజా వాసిరెడ్డి భారతీదేవి
డాక్టర్ పాటిబండ్ల ఉమాదేవి
డాక్టర్ కొల్లి శారది.
శ్రీమతి రత్న కుమారి
శ్రీమతి జయ ప్రకాష్
శ్రీమతి యు. చంద్రహాస
శ్రీ ఆవుల సాంబశివరావు
శ్రీ దరువూరి వీరయ్య
ప్రొ. ఎన్.జి. రంగా
డాక్టర్ ప్రతాప్ కుమార్ యలమంచి
శ్రీ అబ్బూరి సుబ్బారావు
డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి
శ్రీ పరుచూరి అచ్యుతరామ్
శ్రీ కట్టా సుబ్బారావు
ప్రోఫ్. కే. సచ్చిదానంద మూర్తి
శ్రీ పెద్ది సత్యనారాయణ
శ్రీ పి. ఆర్. ప్రకాశరావు
డాక్టర్ వల్లభనేని మధుసూధనరావు
శ్రీ మంత్రవాది రాధాకృష్ణమూర్తి.
శ్రీ గొరిజవోలు పాండురంగారావు
శ్రీమతి శ్రీ వెల్లంకి రామమోహనరావు.
వి.వి.సుబ్బారావు
శ్రీ పోలవరపు జగదీశ్వరరావు
డాక్టర్ బండ్లమూడి సత్యనారాయణ
శ్రీమతి చదలవాడ శారద
డాక్టర్ కాకర్ల సుబ్బారావు


శ్రీ చలసాని ప్రసాదరావు
శ్రీ పాతూరి కోటేశ్వరరావు
శ్రీ పానకాల సాంబశివరావు
డాక్టర్ ఇక్కంపూడి సీతారామారావు
శ్రీ గవర్నేని వెంకట పూర్ణచంద్రరావు
శ్రీ గుంటుపల్లి నాగేశ్వరరావు
జె.రామారావు గారూ
డాక్టర్ కె.మన్మధరావు
డాక్టర్ యమునా కాసరనేని
శ్రీ చలసాని కిషోర్ కుమార్ వర్మ
డాక్టర్ చలసాని ఉషారాణి
శ్రీ వి.సమీర్
చి.సుమన అశాంతి..
చి. తులసి చదలవాడ
శ్రీ కాసరనేని కృష్ణవర్ధన్
శ్రీ చలసాని వెంకటకృష్ణ వర్మ
చిరంజీవి పాతూరి భానుతేజ
చి. కాసరనేని జయప్రద
డాక్టర్ సురేష్
డాక్టర్ సుబ్బారావు
డాక్టర్ విష్ణుప్రియ రావు
డాక్టర్ రామ బాల
డాక్టర్ వన్ బుల్లెట్
డాక్టర్ ఉషా బాల
డాక్టర్ జయప్రదాంబ
డాక్టర్ కాపరనేవి సదాశివరావు

నా స్మృతిపథంలో మా అక్కయ్య

– డాక్టర్ యార్లగడ్డ శ్రీకృష్ణమూర్తి

(బాపట్లలో ప్రముఖ వైద్యులు. ప్రస్తుతం అమెరికా నివాసి. రక్తసంబంధరీత్యా, మనోభావరీత్యా డాక్టరమ్మ గారి సోదరులు డాక్టరు దంపతుల వివాహ సూత్రధారి.)

అప్పుడే అక్కయ్య దివంగతురాలై సంవత్సరమైంది. తత్సంబంధంగా పంచిక ప్రచురించుతున్నారు. "మీరేమైనా అమ్మమ్మని గురించి వ్రాస్తారా" అని సమీర్ (అక్కయ్య మనుమడు) Phoenix నుంచి phone చేస్తే ఆమెను గురించి వ్రాయాలా అని క్షణమాలోచించి వ్రాస్తానని చెప్పాను. గుంటూరు ప్రజావైద్యశాల సంస్థాపకులైన సదాశివరావుగారి భార్య జయప్రదాంబగా గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల ప్రజానీకానికి చిరపరిచితురాలు. ఆ దంపతులకున్న సాహిత్యాభిలాషతో వారి స్వగృహములో అనేక సాహితీ సదస్సులు, సంస్కృతీ సమావేశాలు తరచుగా జరుగుతుండేవి. ఈ పరిచయ స్మృతులతో చాలమంది ఈ సంచికకు రచనలు సమకూర్చుతారు. నేను అక్కయ్య బాల్యం, విద్యార్జనకు ఆమె ప్రయత్నాలు, వివాహము మొదలగునవి వ్రాయుటకు ప్రయత్నించుతూ ఆమెకు నా శ్రద్ధాంజలి సమర్పించుతున్నాను.



పితృదేవులు
శ్రీ చలసాని లక్ష్మీనారాయణ వర్మ



మాతృమూర్తి
శ్రీమతి చలసాని తులశమ్మ

అక్కయ్య జననం 1923 అనుకుంటా. కృష్ణాజిల్లా కల్వపాముల గ్రామములో, తండ్రి శ్రీ చలసాని లక్ష్మీనారాయణ తల్లి శ్రీమతి తులశమ్మ. వేంకటేశ్వరవర్మ జ్యేష్ఠ సోదరుడు. వేంకటకృష్ణవర్మ కనిష్ఠ సోదరుడు. తను తల్లిదండ్రులకు మధ్య సంతానము. మధ్య తరగతి కర్షక కుటుంబము.

మా తల్లిగారికి మేనమామ కూతురు నాకు వరుసకు అత్తయ్య కావలసినది. కా మా పినతల్లి ఆమె చిన్నాన్నగారి భార్య కావటంతో మేము ఆమె తండ్రిని తాత అన్ని తల్లిని పెద్దమ్మ అని, ఆమె సోదరులని అన్నయ్యలుగా, ఆమెను అక్కయ్య అని పిలుచుట అలవాటు అయింది. కాని అంతకంటే సన్నిహిత సంబంధముంది. 1935లో మా గ్రామ పంచాయతీ ఎన్నికలు వచ్చినవి.

మా నాన్నగారు ఒక పక్షానికి పోటీ చేశారు. మా తల్లి తరపున గ్రామములో సగానికి బంధువు అందరు మాకు వ్యతిరేకముగా పనిచేశారు. సగానికి పైగా బంధువర్గమున్నది. కాని బంధవులందరు మాకు వ్యతిరేక పనిచేశారు.

మా నాన్నగారితో కలిపి ఉన్నది మూడు కుటుంబాలే అందులో ఒకటి అక్క య్యగారి కుటుంబము. రెండవది మా మేనమామలలో ఒకరైన వెల్లంకి సుబ్బారావు చౌదరిగారిది. (వారి కుమార్తె దాసరి పద్మ దర్శకుడు దాసరి నారాయణరావు గారి భార్య) మూడవ కుటుంబము మా పినతల్లులలో ఆఖరిదైన సరస్వతమ్మగారి భర్త యలమంచిలి పున్నయ్యగారిది. ఈ నాలుగు కుటుంబములు ఎప్పుడు అన్ని విషయములందు సన్నిహితంగా ఉండేవి. శుభాశుభ కార్యములకును మిగిలిన కుటుంబములకు మాకు రాకపోకలు లేవు. అంతేగాక అప్పుడు హైస్కూలు చదువుకై ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకోవాలి. అలా చదువు కోసమని బయటికి వెళ్లింది. ముందు మా రెండు కుటుంబాలే అందువలన మాకు చాలా సన్నిహితత్వముండేది.

మా అన్నయ్య వేంకటేశ్వరవర్మను హైస్కూలు చదువు కోసమని కృష్ణా జిల్లా తాడంకి స్కూలులో చేర్చారు. ఆ రోజుల్లో ఆడపిల్లలు చదువు కోసం పొరుగూరికి

అంటే చాలా తప్పు. ఆ కుటుంబమంతా వెలి అన్నట్లు చూసేవారు. అన్నయ్య చదువుతున్నాడన్న ధైర్యంతో అక్కయ్యను ఆలస్యంగానైన తాడంకి హైస్కూలులో చేర్చారు. అన్నయ్య 1936లో కృష్ణాజిల్లాలో 3వ స్థానము సంపాదించాడు. వాడు బందరు హిందూ కళాశాలలో చేరాడు. అక్కయ్య కూడ బందరు Lady Anthial School లో చేరింది. వాళ్లకు అమ్మమ్మ వెంకట సుబ్బమ్మగారు తోడుగా ఉండేవారు. అక్కయ్యకు అమ్మమ్మ దగ్గరే ఎక్కువ చొరవ. అన్నయ్య బందరులో సరిగా చదవక F.A. అనేకసార్లు తప్పాడు. అక్కయ్య 1941 లో S.S.L.C పాసై హిందూ కళాశాలలో join అయింది.

ఇచ్చలు నేను మా గ్రామ రాజకీయాలొకసారి మీకు గుర్తు చేయాలి మా నాన్నగారితో కలిసి పనిచేశారన్న కక్షతో మా వ్యతిరేక పార్టీ వాళ్లు చాలా హంగామా చేశారు. మా అన్నయ్యకు హాని చేయాలన్న ఉద్దేశ్యంతో పెళ్లి సంబంధాలు కూడ రాకుండ చెడు ప్రచారము చేశారు. ఆ రోజుల్లో మా తాతగారు అంటే అక్కయ్య నాన్న చిన్న పోస్టుమాస్టరు ఉద్యోగం చేసేవారు.

ఆయనను ఆ ఉద్యోగము నుండి dismiss అని చేయించాలని వారి మేనల్లుళ్లే ప్రయత్నించినారు. ఈ పరిస్థితులలో మా నాన్నగారు అక్కయ్య 10వ క్లాసు చదివేటప్పుడే వివాహం చేయాలన్న ఉద్దేశ్యంతో మధ్యప్రదేశ్‌లోని జబల్పూరు, 1940లో వెళ్లారు. అక్కడ కృష్ణాజిల్లా నుండి వెళ్లి settle అయిన కుటుంబాలు ఉండేవి. అక్కయ్యకైతే సంబంధం కుదరలేదుగాని అన్నయ్యకు దేవినేని నామయ్య గారి కుమార్తెతో వివాహము నిశ్చయమై అన్నయ్య అక్కడే ఉద్యోగము (మిలిటరీ స్టోరు)లో చేరి స్థిరపడ్డాడు. అక్కయ్య 1943 లో మద్రాసు మెడికల్ కాలేజిలో చేరింది. అక్కయ్యకు బందరులో ఉండగా పెనమకూరుకు చెందిన మల్లికాంబగారు (విజయవాడలో Advocate), శారద, నాగమణి అని స్నేహితులుండేవారు. వీరు ముగ్గురికి మద్రాసులో మెడిసిన్లో seat వచ్చింది. అందులో శారదగారు మెడిసిన్ మానేశారు. నాగమణిగారు డాక్టర్ Andhra University లో Prof. of

Commerce, Dr. Sivaiah గారిని వివాహము చేసికొని Vizag లో స్థిరపడ్డారు. ఈ విధంగా అక్కయ్య స్నేహితులకు కూడ నేను జయప్రదాంబ తమ్ముడిగా పరిచితుడను. అక్కయ్య Madras లో Hostel లో ఉండేదికాదు. శారదగారు తను స్వంతంగా వంట చేసుకుంటూ మైలాపూరులో ఉండి college కి వెళ్లేవారు. శారదగారు పెండ్లి చేసికొని చదువు మానుకున్నారు. అప్పుడు మా పెద్దమ్మ మా అన్నయ్య కూతురు ఆషాతో చింతాద్రి పేటలో ఉండేవారు. నేను 1945, 46, 47 వేసవి సెలవుల్లో ఇంజనీరింగ్ కళాశాల సీటు నిమిత్తము మదరాసు వెళ్లి అక్కయ్యతో ఉండేవాడిని. నేను ఇంజనీరు చదవాలనుకొని మెడిసిన్లో seat వస్తే Vizag లో మెడికల్ college లో చేరా.

నేను చేరే సరికి డాక్టర్ సదాశివరావుగారు Final year లో ఉన్నారు. ఆ రోజుల్లో సంవత్సరానికి 50 సీట్లు ఉండేవి. కొద్దిమంది అగుటతో అందరము బాగా కలిసి మెలిసి ఉండేవాళ్లము. నేను చేరగానే నన్ను చూచిన తెనాలి డాక్టరు కుర్రా వీరరాఘవయ్యగారు (నాకు రెండు సంవత్సరాల సీనియరు) కృష్ణా జిల్లా నుండి ఒక కామ్రేడు P.P లో చేరాడంటూ పరిచయం చేసికొని వీడు కామ్రేడు కాదులే అని మిగిలిన వారికి పరిచయం చేశాడు. అక్కడ గుంటూరు జిల్లా, కృష్ణాజిల్లా అని భేదాలుండేవి.

సదాశివరావుగారు, వీరరాఘవయ్య, కొడాలి వీరయ్య ఇద్దరు సూటులే ధరించే వారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నేను సదాశివరావుగారితో విదేశీ వస్త్రములు ధరింపచేశాను.

నేను, కొండపల్లి రామమోహన్ (Retired Prof. of Ophthalmology), డాక్టర్ బొల్లిన సీతారామ్ ఒక రూమ్లో ఉండేవాళ్లం. సదాశివరావుగారు అప్పుడప్పుడు మా రూమ్కి వచ్చి మా చదువును గురించి enquiry చేస్తూ Anatomy లో మమ్ములను పుర్రె పుచ్చుకొని ప్రశ్నలు వేసి మా

చదువుకు దోహదము చేసేవారు. అలా మా పరిచయం వృద్ధి అయింది. ఆయన వివాహ ప్రయత్నములు చేస్తున్న సమయములో నా దగ్గరున్న మా అక్కయ్య photo చూపగా తను ఇష్టపడి మా అక్కయ్య అభిప్రాయము తెలిసికోవలసినదిగా చెప్పారు. నేను అక్కయ్యకు ఉత్తరం వ్రాస్తే నీకు నచ్చితే నాకు నచ్చినట్లేనని సమాధానము వ్రాసింది. నా మీద అక్క అంత నమ్మకముండేది. నేను సదాశివరావుగారిని తీసికొని మద్రాసు వెళ్లటం, ఇరువురికి పరిచయము చేయటం జరిగింది మా తాతగారు, పెద్దమ్మ (ఆమె తల్లిదండ్రులు) అంగీకరించటంతో నేను బజారు వెళ్లి ఉంగరాలు తీసికొని వచ్చి మార్పించుట జరిగింది. తరువాత గుంటూరు సాంబశివపేటలో ఓబులరెడ్డిగారి ఆధ్వర్యంలో వివాహం జరిగింది అప్పట్లో మా మేనమామగారు అక్కయ్యకు మేనబావగారు శ్రీ వెల్లంకి తాతయ్యగారు గుంటూరులో ఉండేవారు. ఆయన పర్యవేక్షణలో ఈ వివాహం జరిగింది.



1940 మచిలీపట్నంలో లేడీ ఆంథెస్ స్కూల్ విద్యార్థినిగా

అక్కయ్య 1949 December లో మెడిసిన్ పూర్తిచేసి Vizag లో కాపురము పెట్టారు. అక్కడనే House-Surgency లో చేరింది. మా బావగారు temporary Asst. Surgeon గా select అయి K.G. Hospital లో చేరారు. కొన్ని రోజులు Physiology Dept. లోను, కొన్ని రోజులు Surgery డిపార్టుమెంటులోను మరి కొన్నాళ్లు R.M.O. గాను పనిచేశారు.

ఆ ఉద్యోగము టెంపరరీ కావటముతో ఆ ఉద్యోగము వదులుకోవలసి వచ్చింది. ఆ రోజుల్లో P.C విద్యార్థులకు Stipend ఇచ్చేవారు కాదు.

కనుక అక్కయ్య temporary Asst. Surgeon గా జాయినయ్యినది. Vizag మోషా హాస్పిటలులో ఈ ఉద్యోగం రావటానికి అక్కయ్య మద్రాసులో చదివేటప్పుడు Prof. గా ఉన్న Dr. David, D.M.S. గా ఉన్నందున ఆమె కిప్పించారు. బావగారు M.S. కు prepare అవుతున్నారు. ఇదే సమయములో ఆమె గర్భవతి అయింది. పని వత్తిడి వల్ల, సమయమునకు భోజనము లేనందున కావలసిన సమయము కంటే చాల ముందే కానుపు జరిగినది (premature). మగశిశువు పుట్టి ఒకరోజు కంటే జీవించలేదు. అపుడామెను ఓదార్చులు చాల కష్టమైనది. తరువాత కొద్దిరోజుల్లో బావగారు M.S. బంగారు పతకముతో పాసయినారు. వెంటనే 1951 May లో గుంటూరు వచ్చి సాంబశివపేటలో ప్రజా వైద్యశాల స్థాపించారు. దాని ప్రారంభోత్సవము ఆయనకు ప్రీతిపాత్రుడైన Prof. Dr. M.V. రమణమూర్తి గారు చేశారు. ఇచ్చట నుండి వారి జీవితము అందరికి తెలిసినదే. వారు ప్రజలకు ఎలా సేవ చేసింది. ధనికులు కాని వారిని కూడ ఎంత ఆదరముతో చూసినది. అందరికి తెలిసినదే చిన్నచిన్న సెంటర్లలో డాక్టర్లతో Practice పెట్టించి వారికి అండగా ఉండి కావలసిన చేయూత నిచ్చినది, అనుభవమున్న వారికి తెలిసిన విషయమే. అక్కయ్యను వ్యక్తిగతంగా చూస్తే బంధువులన్నా, స్నేహితులన్నా అపారమైన ప్రేమ పెద్ద చిన్న అని తారతమ్యం లేకుండా చూసేది. తనను కావాలనుకున్న వారికి నిండు హృదయముతో సాయము

చేసేది. సాహిత్యపరంగా ప్రావీణ్యత ఉంది. కాలేజీ మాగజైన్లకు కథలు వ్రాస్తుండేది. కొన్ని వార, మాస పత్రికల్లో గూడ ప్రచురించబడినవి. ఆమెకు మూఢనమ్మకాలు, వాస్తు శాస్త్రములో, రాజకీయాల్లో నమ్మకం లేదు. ఆమె కష్టేఫలి అనే సిద్ధాంతమును పూర్తిగా నమ్మేది. మా బావగారు హాస్పిటల్లోను, ఇంట్లోను, వాస్తు బాగలేదని మార్పులు చేయించుతుంటే నాతో " 30 సం॥గా ఈ ఇంట్లోనే ఉన్నాము, హాస్పిటల్ అంతా బాగున్నది. రోగులంతా సవ్యంగా వెళ్లుతున్నారు. పిల్లలంతా పైకి వచ్చారు.

''ఇప్పుడి మార్పులు చేర్పులు ఎందుకు?'' అనేది. భర్త రాజకీయాల్లో పాల్గొనుట ఇష్టం లేకున్నా ఆయన విజయమునకై పని చేసింది. "మన చేతిలో రోగులకు సహాయము చేసే శక్తి వున్నప్పుడు వేరే ప్రజాసేవ అని వెళ్లుట ఎందుకు ?" అని ప్రశ్నించేది. తాను వృత్తికి అంకితమయింది. ''మేమందరము కాన్పుకు నీవు వెళ్లుటెందుకు, నర్సులు చూడగలరు కదా?'' అంటే "మనకు కాన్పు ప్రతి సాధారణ సాధారణముగా కనిపించవచ్చు కాని ఆ తల్లి బిడ్డకు ప్రత్యేకానుభవము గదా! నర్సుల మీద వదిలితే మన వద్దకు ఎందుకు రావటం ? మరెక్కడికైనా వెళ్లవచ్చును. గదా ?" అని ఎదురు ప్రశ్నవేసేది. ఆ రకంగా ఆమె వృత్తిలో తృప్తిపడేది. ఆఖరి దశ వరకు హాస్పిటలుకు వెళ్లుతూనే ఉన్నది.

నేను House-surgency కాగానే కొన్నాళ్లు ప్రభుత్వోద్యోగము చేసి 1955 April లో బాపట్లలో నర్సింగ్ హోమ్ స్థాపించాను. దానికి ఆయనే ప్రారంభోత్సవము చేశారు. నేను ఒక రకంగా కృష్ణాజిల్లా నుండి గుంటూరుజిల్లా వచ్చుటకు మా బావగారి అండదండలే కారణము. నేను Practice పెట్టిన క్రొత్తలో ప్రతి ఆపరేషను ఆయన గుంటూరు నుండి వచ్చి నాతో చేయించి వేళ్లేవారు.

అలా నాకేగాదు అలా తన స్నేహితులందరికి అండగా నిలబడ్డారు. కదా! అక్కయ్య మద్రాసులో చదువుకునేటప్పుడు వర్మ అన్నయ్య ఆర్థికంగా... సహాయము చేసేవాడు. మా బావగారికి వాళ్ల మేనమామగారు చదువుకు సహాయం చేశారట.

వీరిద్దరు వారివారి సమిష్టి కుటుంబాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. మన ఆసుపత్రికి "జయ నర్సింగ్ ' ఫెకామ్" అని పేరు పెట్టుకున్నాడంటే.. ఆమె ఎడల వారికున్న గౌరవము, అభిమానము తెలుస్తుంది. ఆయన స్వర్గస్థులు సత్యనారాయణ 1982లో మరణించారు. అన్నయ్య కూతురు ఆషా అక్కయ్యతో పాటు Vizag, అక్కడ నుండి గుంటూరు వచ్చి చదువుతూ అందరికి సుపరిచయస్థురాలే. చిన్న వయసులోనే M.A.. చదువుతూ kidney జబ్బుతో మరణించింది. ఆషా మరణము బావగారికి, అక్కయ్యకు చాలా వేదన కలిగించింది. వారి హాస్పిటల్లో ఒక విభాగమునకు ఆషా స్మృతిభవన్ అని పెట్టారు.

వారి మనుమరాలికి ఆషా అని నామకరణము చేశారు. మా తాతగారు, అక్కయ్య తండ్రి, 1982 Dec లో చనిపోయారు. గుంటూరులోనే తల్లి 1987 లో పోయారు. అక్కయ్య తల్లి చనిపోయే వరకు కుమార్తెతోనే ఉండి గృహ యాజమాన్యం చూస్తుండేది. తమ్ముడు భార్య నాగరత్నమ్మ '90లో మరణించింది. విధి విచిత్రమేమో గాని పద్మ అన్నయ్య నాగపూరు నుండి చూచుటకు వచ్చి 2 Aug లో చెల్లెలి దగ్గర హఠాత్తుగ మరణించాడు. కావలసిన, కావాలనుకున్న వారు కొద్ది తేడాతో కాలం చేయుట ఆమెకు తీరని గాయమైంది. తరువాత నెల రోజులకే అక్కయ్య పోయింది. అన్నాచెల్లెళ్ల అనుబంధమలా ఉండేది.

1992వ సం॥లో నేను ఆత్మీయులను చాలమందిని పోగొట్టుకున్నాను. గుంటూరు అత్తయ్య చనిపోయిందని నా పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్న నాకు ఫోను చేయగానే నిశ్చేష్టుడనయ్యాను. మా బావగారిని పలకరించుటకని ఫోను చేసి మాట పెగలక ఫోను పెట్టేశాను. నేను June 91 లో కడసారి చూశాను. ఆమె అప్పుడు నా భార్య కస్తూరితో "బాపట్ల వచ్చి నీ దగ్గర పదిరోజులుండాలని ఉన్నది" అన్నది. ఆమెకా సమయములో మానసికంగా కొన్నాళ్లు peaceful గా ఉండాలని ఉన్నదేమో బాపట్ల తీసికొని వెళ్లాలనుకుంటూనే ఆ పని చేయలేదన్న బాధ మిగిలింది.

ఈ మధ్య చీరాల నుండి మిత్రుడు Dr. Pratap Kumar, అక్కయ్య చిన్న కొడుకు సురేష్ వాడి భార్య యమున, గుంటూరు Eng College Principal నా తోడల్లుడు. Dr. Gopichand, ఆయన భార్య అక్కమ్మ వీరందరు అమెరికా వచ్చినప్పుడు వారు అక్కయ్య అంతిమయాత్రలో పల్లెల నుండి పట్టణాల నుండి (రేడియోలో వినగానే) వేలాది ప్రజలు పాల్గొన్నారని చెపితే నాకు చాల సంతోషము కల్గింది. పుట్టిన ప్రతివ్యక్తి గిట్టక తప్పదు. మరణించేది భౌతికకాయమే. అక్కయ్య భౌతికంగా లేకపోయినా ఇంతమంది హృదయాలలో చోటు సంపాదించుకున్నదంటే అంతకన్న మానవ జీవితానికి కావలసినదేమున్నది? కాలచక్ర భ్రమణము చాపలేము – ఆమె ధన్యజీవి.

సదాశివం – జయప్రదం

– శ్రీమతి పద్మావతి

(డాక్టరమ్మ గారి చిన్ననాటి స్నేహితురాలు కష్టసుఖాలలో ఆవిడ మనసువిప్పి మాట్లాడుకునే వ్యక్తి. నీటి కెదురేది చదువుకుని, ఉద్యోగం చేసి జయప్రద గారి స్నేహంతో నిలదొక్కుకున్న వనిత.)

చిట్టెమ్మ చెలిమి పద్మక్క కలిమి : 1938 1939

విజయవాడ గుడివాడ బాటులో మావి రెండు పల్లెటూళ్ళు. జయప్రద చిట్టెమ్మ ఊరు కలవపాముల, పద్మక్క పద్మావతి ఊరు జమీదింటకుర్రు. మా ఊళ్ళు "ఊరు గొప్ప పేరు దిబ్బ కాదు." ఇవి రెంటిలోనూ గొప్పవి. ఇక్కడ వందల కొలది డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, లెక్చరర్లు, మేధావులు పుట్టి పెరిగారు. ఇక్కడేగాక దేశవిదేశాలలో కూడా మెర్ క్యూరీ లెట్లలాగా వెలుగుచున్నారు. ఇది మా ఇద్దరికి ఎంతో గర్వకారణము. వారిలో ఒకే లేడీడాక్టరు (చిట్టెమ్మ) జయప్రదాంబ నా చిన్ననాటి స్నేహితురాలుగా నాకు మరీ గర్వకారణము అయింది.

ఆ రోజులలో పల్లెలలో స్త్రీల ఉన్నతవిద్యకు తగిన అవకాశములు సామాన్యుల పరిధిలో లేవు. మా తల్లిదండ్రుల దయ వలన మేము ఇరువురము "Lady Ampthil Government Girls High School & IVth forme 38 చదివాము. ఇక్కడే మా స్నేహబీజము నాటుకొని ఏడాది మాత్రమే పెరిగి తరువాత పాదులో కూరుకుపోయింది.

అప్పుడు మనది మద్రాసు రాష్ట్రము మా Madams లో ఎక్కువవారు మద్రాసు వారు. తెలుగు రానివారు. మా తరగతిలో నేను, చిట్టెమ్మ, శారద, నాగమణి, కస్తూరి, శేషారత్నం, చంపకలక్ష్మి, సుందరమ్మ కలిసి ఒక గ్రూప్

ఉండేవాళ్ళం. పోటీపడి చదివేవాళ్ళం. చిట్టెమ్మ అందరి కంటే చిన్నది. ఎత్తు తక్కువ. తెలివి ఎక్కువ. ఆమె వివేకము సూక్ష్మము.

క్లాసులో ఉదాహరణలు చెప్పేటప్పుడు మా గ్రామర్ మేడమ్ అమ్మాళ్ రు అనేవారు "Jayaprada is the smallest, shortest and the cleverest girl in the class" ఇది మాకు ఎంతో పరమానందము. ఒకటో అరో తప్ప అన్నింటిలో జయదే ఫస్టుమార్కు.

1. Essay writing "Cleanliness is next to Godlyness"

2. Substance writing 1) Little drops of water 2) Abow Ben Adam 3) Mountain and the Squirrel 4) King Bruce and thespider 5) Do your best and your very best 6) Drive the nail aright, hit it on the head 7) Strike the nail aright when the iron is red"

Elocution : మామూలుగా ఆమెది slow voice. ఆమెకు Stage-Icar లేదు విద్య, వారికి జరిగే అన్యాయములు, రాజకీయపరమైన కొన్ని ముఖ్యమై విషయాలలో మాట్లాడేటప్పుడు అది కంచుగంట ఆది పవర్ఫుల్ వాయిస్ అ సింహ గర్జన. అప్పుడు అందరు **"పిట్ట కొంచెము – కూత ఘనము"**. చిన్ననాటి ఆమె ప్రతిభయే పెరిగి **మూడు పువ్వులు – ఆరు కాయలుగా** వృద్ధి చెందింది. **"పువ్వు పుట్టగానే పరనుళించును గదా!**

రాజకీయ పరిజ్ఞానము : అప్పుడు ఆంగ్ల పరిపాలన. కాంగ్రెసు పార్టీ జస్టిస్ పార్టీ. బయలోని దేశభక్తి

ఎన్నికల చేతబట్టి నినాదా చేస్తూ ఊరేగే వాళ్ళము. చిన్నారి చిట్టిది ముందు వరుస. ఆమె చకాచకా నడుసు కాంగ్రెస్ పార్టీకి అని అందిస్తే మేము "జై"

అనేవాళ్ళం. "జస్టిస్ పార్టీకి అన్ని అందిస్తే మేము "తొయ్" అనేవాళ్ళం. ప్రతిపాలు ఆమె మొదలు ఎత్తితే మేము రిపీట్ చేసేవాళ్ళం.

పాటలు :

"మాకొద్దీ తెల్లదొరతనము"
"ఓటు ఓటనియేవు, ఓటునిమ్మనియేవు"
"ఓటు నీకెటు నిత్తుమూ – ఓ రాజు ఓటు నీకెటు నిత్తుమూ"
"కాళ్ళాయి గట్టితేనేమీ మనగాంధీ గోచితాబెట్టితేనేమీ"
"సామాన్యమటమ్మా! స్వాతంత్ర్యమే సమకూరులు ॥సా॥
"ఈనాడు స్త్రీలందరేకమవ్వాలి, నానాట అభివృద్ధి చెంది నడవాలి!
"రాజకీయాలలో రాటు తేలాలీ, నిజ పరిస్థితుల నూహించగలగాలి"
"గున్నమ్మ వలె గుండె చీల్చి ఇవ్వాలీ, ఝాన్సీవలే పోరాడి గెల్వాలి"
"బానిస బ్రతుకూ బాధకాదా వేడి రక్తమే నీలో లేదా"
"కన్ను మూశావంటే కాదు మనదేశమి రోషమే నీకు లేదా సోదరా!
కాషాయిసన్యాసియా"
"కత్తి పట్టిన నీదు ఘనపూర్వ చరితాలు కళ్ళ ముందుంచుకోరా!!
పరవారి చేతిలో పడిపోయినా మనకు స్వాతంత్ర్యమూ రాదురా చ బానిస బ్రతుకురా"

చిలకలపూడి – పాండురంగని గుడి: ఏదైనా ఆదివారము శెలవు దినములలో గుడికి వెళ్ళేవాళ్ళము. స్వామిని దర్శించి, కానుకలర్పించి, పూజారిగారి చేత చర గోపురము పెట్టించుకొని, కూచుని భజన చేసేవాళ్ళము. "రండయ్యా! రండయా! పండరీ పురమునకు. శ్రీ పాండురంగణ్ణి సేవించీ వద్దాము. రేపటికో మాపటికో మనతనపు శాశ్వతమా! ఊపిరి ఉండగనే శ్రీ పాండురంగణ్ణి సేవించి వద్దాము. ఆకూలే పోకాలే అర్పించి వద్దాము."

ఈ విధముగా అగ్రస్థానము ఆమెది. ఆటలు, garden-work, సంగీతములో మిగిలిన వారిది పైచేయి. ఈ ఒక్కగానొక్క Short-student life నాకు golden- life అయింది. ఆ తరువాత ఎవరికి వారే యమునాతీరే

తరువాత 1961 April నుండి 1992 sept. వరకు పాదులో కొనఉసిరితో జీవము నిలుపుకున్న ఆ పిలక తెంపులేక ఎదిగి ఎదిగి మూడు పూవులు - ఆరు కాయలు కాచింది. ఇప్పుడు జయప్రద డాక్టరు పద్మావతి హిందీ టీచరు. జయప్రదను ఏరికోరి అర్ధాంగిగా స్వీకరించిన ఘనుడు M.S. డాక్టరు, శ్రీ డాక్టరు సదాశివరావుగారు ఆయన selection చాలా అభినందనీయము, ఆయన Better- half ని కాదు, Best -half ని ఎన్నుకున్నాడు. వీరిరువురు made for each other. నలుబది ఏండ్ల మునుపటి ఆయన దూరదృష్టి చాల deep.

2

1. గుంటూరులో ఇరువురిని పిలిచిన ప్రతి పెళ్ళికి కలిసి వెళ్ళేవాళ్ళం special meeting, చిన్మయానంద స్వామి speeches, కొండా పార్వతీదేవిగారి. ఇంట్లో function, కస్తూరిబా భవన్ ప్రారంభోత్సవము, హైదరాబాదులో Assem- bly meeting -వీటికి మేము ఇంకా నాలాంటి చిట్టెమ్మ స్నేహితులు కలిసి వెళ్ళేవాళ్ళము.

సాహితీసదస్సు : ఇది ఆశా సంస్కృతికి తప్పక జరిగేది. "శ్రీకృష్ణదేవరాయల వారి కొలువులాగా అష్టదిగ్గజములతో కిటకిటలాడేది." ప్రతి సభలో స్వర్గీయ డాక్టర్ అమరేంద్రగారి ఉపన్యాసము తప్పక ఉండేది; ప్రతిసారి డాక్టరు అమరేంద్రగారు **"బంగారు పళ్ళెమునకైనా గోడ చేర్పు కావాలి"** అనే వారి మాటలు **నానార్థములతో** కూడి ఉండేవి. ఒకసారి వారు వ్యంగ్యోక్తులతో ఇలా ఉపన్యసించారు. "ఆంగ్లేయులు ప్రాణము లేని కారు ఇంజనుని కూడా 'అది' అని అనరు. 'ఆమె' అని సంబోధిస్తారు. మనము అగ్నిసాక్షిగా పెండ్లియాడిన అర్ధాంగిని పురుషాధిక్యపు అహంకారముతో

"ఏమేవ్, ఒసేవ్" అని (రోరింగ్) కమాండింగ్ వాయిస్లో పిలుస్తాము" అన్న ఆనాటి వారి మాటలు నా హృదయములో ఆణిముత్యపు మాటలుగా దాగి వుండి బయటికి కన్పించవు ?

తరువాత హాస్పటల్కి treatment కోసం వెళ్ళవలసి వచ్చింది. అప్పుడు చిట్టెమ్మ అష్టావధానము, శతావధానములో లేదు. ఆ తీరిక వేళ ఆమె నోటి నుండి డాక్టరు సదాశివరావుగారిని గురించి సరసోక్తులు వినాలని ఆమెను ఉడికించాలని "చిట్టెమ్మా! డాక్టరుగారు కూడా నిన్ను అనురేంద్రగారు తమ ఉపన్యాసములో నన్ను ఎత్తిపొడిచినట్లుగానే (ఆయన పిలువరని నాకు తెలుసు) పిలుస్తారా అని వివర లక్షవరహాం చమత్కరించాను. అప్పుడు ఆమె చిరుకోపముతో "భలేదానివే నోరు మూసుకో ఓడి బుద్ధిలేదూ! ఇవే ఆమెకు వచ్చిన రెండు తిట్లు) "ఆయన కమనీయుడు. 'జయా' అని మధురముగా పిలుస్తాడు. అది మామూలు పిలుపు కాదు, పిలుపు" అవి అన్నది. బ్యూట్టులాగా వెలిగింది. ఆమెనోట వెలువడిన మాటలతో ఆమె ముఖము

డాక్టరు చిట్టెమ్మ – ఔదార్యము

1. ఆమె తన చిన్ననాటి కాలేజీ మేట్ సుందరమ్మ గారిని అవసరము. వచ్చినప్పుడల్లా ఆదుకునేవారు. నెలల కొద్దీ తన గృహములో Hospital లో ఉంచుకొని సేవచేసి ఆదరించేవారు.

2. జయకు అన్నదానము అంటే ఆసక్తి మెండు ఏదో ఒక సందర్భము ఆసమ్మటో, వాన్నగారిదో, అమ్మగారిదో వర్ధంతిని పురస్కరించుకొని బృందావన్ గార్డెన్స్లో ఉన్న వికలాంగుల హాస్టలుకు నన్నుకూడా తీసుకు వెళ్ళటం జరిగేది. ఆమె చేతిమీదుగా ఆ బిడ్డలకు మనసారా వడ్డించి కడుపారా తినిపించి తాను ఎంతో తృప్తిగా feel అయ్యేది.

ఒక్కొక్కసారి ఇంటిదగ్గర అన్నదాన సంతర్పణ చేయటం, బిచ్చగాళ్ళకు తోచినంత వేయటం జరిగేది.

సంగీతము

సంగీతము మాస్టరుగారు ఇంటికి వచ్చి నేర్పేవారు. తనకు ఒక వీణ, మాస్టరుగారికి ఒక వీణ. పిల్లలు కూడా నేర్చుకున్నారు. వీణల మధురగానములతో ఆమె గృహము మారుమ్రోగేది. అది ఒక "Sweet Home" ఒకరోజు చిట్టెమ్మను వీణ మీద పాటపాడి వినిపించనున్నాను. "అన్నా! నీ అనురాగం, ఎన్నో జన్మల పుణ్యఫలం! ఓ అన్నా! పుట్టినరోజున నీ దీవెనలే వెన్నెల కన్నా చల్లదనం! అన్నా! అని ఆషమ్మ గుర్తుకురాగా ఇక పాడలేకపోయింది.

డాక్టరు జయప్రదాంబ – హిందీ టీచరు పద్మావతి

మా ఇరువురి స్నేహము కృష్ణుడు కుచేలుని స్నేహము అని అన్నప్పుడు ఆమె ఒప్పుకునేది కాదు. టీచరుకు ఉన్న గొప్పతనాన్ని ఇలా విడమరచి చెప్పేది.

"ఎంత గొప్ప డాక్టర్లయినా టీచరు దగ్గర అఆలు దిద్దినవారేగా. విద్యాభవనమునకు పునాదిరాళ్ళు టీచర్లేగా" అని అన్నప్పుడు నేను ఆమెతో "నీవు ప్రాణదాతవు, నేను జ్ఞానదాతను బ్రతుకు వుంటేగా భాగ్యము" అని వాదోపవాదాలు సాగిపోయేవి. చివరకు మనకు పోలికలు, కొలత బద్దలు, తూనికలూ దేనికి ? ఇదిగో నేను ఓడిపోతాను చూడూ 'నీది Pensionable job. రిటైర్ అయి కాలుమీద కాలు వేసుకొని కూర్చుంటావు. మొదటి తారీఖునే తెచ్చుకొనవచ్చు. మాకు pension రాదు. మేము Bank-balance లనూ, వడ్డీలనూ కరిగించుకు తినాలి అని నన్నే గొప్పగా అనటం ఆమె magnanimity కి నిదర్శనము.

లక్ష్మీ సరస్వతుల తూకము

మా ఇంటను శ్రీనాథుని అచ్చమ్మకు పోతనయ్య సరసమ్మకు
మధ్యన వచ్చిపడింది రాజీ అమ్మ
బోయలులేని (మేనా) మేనమ్మ నడకను చూచి ఎద్దులు లేక
చకచకా నడిచే కాడిమ్మ పక్కున నవ్వింది
విన్నారా ఈ వింతా కన్నారా యీ చోద్యము
జుట్టుపట్టుల ఇద్దరమ్మల గొప్పల కిట తావులేదు
పట్టుచీరల లచ్చమ్మకు నూలు చీరల సరసమ్మకు
మా ఇంట కుదిరింది సామ్యవాదము
పోరిపోరి ఓడిపోయి చేరినారు ఒకే గూటికి ఇద్దరమ్మలు
ఒకే పెట్టె రెండు సొరుగులలో పట్టుచీరెల మడతలు నూలుచీరల
అంచులు దూరినాయి. లచ్చీ! మా సరిసిని చిన్నచూపు చూడవద్దు.

1988లో డాక్టర్ సదాశివరావుగారు డాక్టర్ జయప్రదాంబ పూర్తి వేడుక మిత్రుల ప్రోత్సాహముతో జరుపుకున్నాము. పండువు ఆబాలగోపాలము అందరితో సభ నిండింది. పందిరిలో పీటల మీద ఇరువురు పూలమాలలలో మునిగితేలారు. గౌరవనీయులైన డా జగన్నార మాజీ ప్రిన్సిపాల్, మెడికల్ కాలేజి, గుంటూరు) "పుణ్యదంపతుల పేర్లు ప్రశంసించినప్పుడు ఈ ఆణిముత్యము డాక్టర్ దంపతుల ఔన్నత్యములో అర్థభాగము. అత్తగారైన తులశమ్మగారికి చెందవలసినదే. "ఇది అక్షరసత్యము.

గౌరవనీయులైన డాక్టర్ బసవపున్నయ్యగారు డాక్టరుగారి హంస వేదికను పూలమాలికతో అలంకరించి మరియొక పూలహారమును డాక్టరుగారి చేతికి అందించి వారిచేత జయప్రదాంబ మెడలో అలంకరింప జేయించటం ఎంత జయప్రదాంబ చూడముచ్చలుగా ఉందో, వారి ఉపన్యాసము కూడా అంత

వినముచ్చటగా వుంది. "డాక్టరు సదాశివరావు, డాక్టరు జయప్రదాంబల దాంపత్య జీవితము కలకాలము వర్ధిల్లాలి వారి అడుగుజాడలలో అందరము నడవాలి.. గుంటూరు పట్టణములో సీనియర్మోస్ట్ లేడీ డాక్టరు ఆమె ఐదుగురు డాక్టర్లకు జన్మనిచ్చిన ఆడబడుచు. ఈ అమృతవాక్కులు నా హృదయ పరికముపై చెక్కు చెదరలేదు.

స్వర్గీయులైన, కీర్తిశేషులైన, గౌరవనీయులైన జె.కె.సి. కాలే మాజీ ప్రిన్సిపాల్ శ్రీయుత రోశయ్యగారు "నేను చెప్పాలని అనుకున్నవి అన్నీ ముందుగానే అందరు చెప్పారు. వారిది జగమెఱిగిన ఆదర్శ దాంపత్యము. నేను చెప్పటము మొదలు పెడితే ఎవరికీ టైమ్ మిగలదు. కనుక వారి శుభాకాంక్షలతో, ఆశీస్సులతో ముగింపనిచో ఇక్కడే తెల్లవారే ప్రమాదము ఉన్నది" అని దీవించి అందరిని నవ్వించారు. ఈ విధముగా ఏ నోట విన్నా, ఏ పాట విన్నా పుణ్యదంపతుల స్తోత్రగానములే, మధుర గీతికలే..

డాక్టరు దంపతులు – అల్లుళ్ళు – కోడళ్ళు

ముందుగా ఒక తియ్యని నిక్కమైన మాట వినిపించాలి. ఒకరకంగా చెప్పాలంటే డాక్టరు సదాశివరావుగారికి చలసాని లక్ష్మీనారాయణవర్మ, తులశమ్మ దంపతులు Second set of parents. ఇది ఇరువురి అదృష్టము. అలాగే డాక్ట దంపతులు వారి అల్లుళ్ళకు కోడళ్ళకు కూడా Second set of parents.

ప్రజా వైద్యశాల

పుడమితల్లి మా వైద్యశాల
అమ్మ మాకు భూగ్రహము. ఆమె రోగుల చుట్టూ తిరుగుతుంది
అయ్య మాకు సూర్యగ్రహము. వెలుగును ప్రసాదిస్తాడు
వారి సేవ మాకు చంద్రగ్రహము. చీకటిలో వెలుగును ప్రకాశిస్తాడు
ఇదియే మా గొప్ప అదృష్టము. మీ హస్తము చల్లనిది. మీ నేస్తము
మరువనిది. మీ జ్ఞానము తరగనిది. మీరు మాకు పెన్నిది.

సదాశివుడు కత్తిపడితే జయశ్రీ మత్తు పెట్టు
ఇది ఒక ఉడుము పట్టు ఆయువు పెట్టు
అమ్మ ముందు అయ్య వెనుక. ఇది బహు వేడుక
ఇక్కడ అయ్య స్వయం ప్రకాశము అవుతుంది అదృశ్యము
అప్పుడు కావాలి అమ్మ స్వయంప్రభ

పురిటినొప్పుల ఆక్రందన, పెరటితోటకు ఆలంబన
అమ్మ మాట పెట్టుకు మూగస్తంభన
తెచ్చిపెట్టును చిట్టి చలువ చందన
చావు బ్రతుకుల అబడుగున
మెరుస్తాడు హృదయ నందన, మురుస్తుంది కన్నతల్లి
వెలుస్తుంది బుంగుటుయ్యాల.

(అమ్మ) నీ చేతిలో పసిపాపలు కోకొల్లలు
నీ (అమ్మ) మొదటి జుబ్బా తొడిగి అయినారు నీ అంతలు
అది చూచి అవుతుంది నీ మోము కొండంతలు
ఇది చూచి మా హృదయము వేస్తుంది పార్లింతలు
ఇవి ఇంటింటా కనుపించే కేరింతలు

కాకితో కబురు చేస్తే వచ్చివాలుతారు మా డాక్టర్లు
వారి వేగము శరవేగము. వారి స్పీడు మైండు స్పీడు
కొనఊపిరితో ఉన్నమమ్మ చేరుస్తారు వైద్యశాలకు
మా ఉమ్మడి సొంతకారులో పునర్జన్మ ఎత్తించి
ఇంటికి చేరుస్తారు ఇది మా పూర్వ పుణ్యఫలము
ఇదే మా అంతులేని అహంకారము

చిట్టిమ్మ – భక్తి

చిట్టెమ్మకు వాకిట్లో ముగ్గులు చాల ఇష్టము. ఒక్కసారే చిన్న సిమెంటు బస్తాడు ముగ్గు పోయించుకునేది. ముగ్గు బాగా వేసేవాళ్ళను చూచి పని చేయించుకునేది. ప్రతి శనివారము తలస్నానము భక్తితో పూజ, ఏ శుభకార్యానికైనా ముందుగా వినాయకుని పూజ, సత్యనారాయణ స్వామి పూజ విధిగా చేసేది.

చిట్టెమ్మ – అషమ్మ


అషమ్మ – చిట్టిమ్మ

ఆషమ్మ చిట్టెమ్మకు మేనకోడలు
తొలిబిడ్డ వలె పెరిగింది అత్త ఒడిలో
యం ఏ చదివింది ఆమె బడిలో
చేరింది మృత్యు ఒడిలో
దాగింది అత్త హృదిలో

ఆషమ్మ సేవ

ఆషమ్మ వొడి పిల్లల బడి
ఆమె అఆల పునాది అత్తబిడ్డలకు సిమెంటు ఇనుప పునాది
వేసింది పునాది రాళ్ళు లేచాయి కొండంత స్తంభాలు

పూర్తి అయినాయి అపార్టుమెంట్లు
పేరుకున్నాయి. దొంతర్లు వెలిశాయి నర్సింగ్ హోములు
దాచాయి సముద్రాలు, పాకాయి పరదేశాలకు
అక్కడ అవుతున్నాయి మల్టీ వైద్యశాలలు
అఆల బీజం మొలకలు పెరిగి మరల బీజా
లయినవి. ఆమె విద్యావృక్షము వటవృక్షమైంది
ఇది అంతయు ఆషమ్మ చలువ. వెలలేనిది ఆషమ్మ విలువ.



1947 - మేనకోడలు ఆషాతో

చేయిజారి పోయెను విందుకుండ ఒలికిపోయెను సుధాధార
విరిగి పోయెను మాకు అండ బ్రద్దలయ్యేను అవి గుండె
చెదిరి పోయెను సదాశివుని మనసు
మారుమ్రోగెను అమ్మబిడ్డల ఆత్మఘోష అది నీవు చూస్తే
పోలేవు. గంగిగోవుపాటి నోరు నీకు లేకపోయె నమ్మ
నా బిడ్డలను కన్నులార కాంచి, తిరిగి వత్తువన్న మాట నీ నోట
రాలేదు. అంత నీకు మృత్యుతల్లి ప్రాణదానము చేసియుండు.
అడగకుండ ఎవరైనా పెడతారా! అడగకయే నీవు ఎన్నియో
ప్రాణదానములు చేశావని ఆది అందరూ చేయగలరా!
డాక్టరమ్మా! ఇంతకంటే మంచి తరుణము
ఇక నీకు రాదని నీ శంభయ్య. నీ చిన్నారుల హస్తముల మీ
దుగా కాటిని అలంకరించినావు. అంతులేని ప్రతిభతో భాగ్య
రేఖ బలిమి వాదని శివసాన్నిధ్యము చేరినావు. పరమపదము పావనము.
చేసినావు

కల్పవృక్షము వాడిపోయెను. కామదేనువు ఎండిపోయెను. ఊటబావి ఒట్టిపోయెను. పసిడి గృహము చేపపోయెను. శివుని ముఖము చిన్నపోయెను. చిన్నారుల ప్రూత్తు కుమిలిపోయెను. అమ్మా! అన్న ఆర్తనాదము దశదిశలు ఫ్రీకెను. ఎటుచూసినా కుందురాజ్యమే విందుచేసి ఇసుకవేసినా రాలని జనము. చీమలు దూరని చెఱువంత దృశ్యము. చూసితీరాలి నీ అనంత అంతిమ విషాద వైభవాన్ని కదిలింది కదంబ పూల శోకరథము. ఎక్కింది పుష్పక దివ్యవిమానము. వాలింది సురపురి వాకిట హారతి పట్టారు సురకాంతలు. దొరికింది వారికి మర్త్యభామ జత. "**ఎంత తపంబు పేపీ జనియించిరొకోమర్త్యభామినుల్**" అని అనిపించుకున్న అదృష్టదేవత. వేసింది జయమ్మ సురపురిలో మకాము. చేపట్టింది. విమల గాంధర్వ

వీణ అక్కడ అవుతుంది సంగీత పంతులమ్మ. అక్కడ నేర్పుతుంది. వారికి ''ఎంత నేర్చినా కాంతదాసులే'' అన్న త్యాగరాయ కృతులు. జత కుదిరింది. ప్రాణదాతకు జ్ఞానదాతకు.

తుదిపలుకు

నీ జీవితము ఆదర్శము
నీ సేవ మరువలేము
నీ ఋణము తీర్చలేము, చెలసాని చెంగల్వ పట్టీ
కాసరనేనివారి గాదిలి కోడలా, రోగులపాలిటీ సంజీవినీ
ఇదే నీకు మా కన్నీటి స్మృత్యంజలి, గీతాంజలి, బాష్పాంజలి.

చాలు చాలు ధన్వంతరి ఇక శోకగీతము ఆపుతాము
కన్నీరు పాడనీయదు. మూగభాషకు చోటుచాలదు
పక్షపాతము నాకులేదు యక్షప్రశ్నలు నన్ను వేయకు
అదిగో 'అమ్మ చిత్రపటము మిరిమిరి చూస్తోంది
ఇక చాలింపు నీ సుత్తి మిగిలించు కాస్త చెత్త
కదలింది పూలరథము
నిండింది రాజబాలు సాగింది చివరియాత్ర
చేరింది శయనవాటిక, అయింది బూడిద కుప్ప
వెలిసింది ధృవతార, మిగిలింది విషాద రేఖ
ఇదే మా కడసారి సాగనంపు (అప్పగింపు)
అందుకో మా అఖండ అశ్రు అంజలి
నిండినాయి చరిత్ర పుటలు
అయినాయి చెరగని ముద్రలు
నించాయి అశోకుని రాతిచెక్కుళ్ళు పలకలు చట్టులు
ఇదే మా ఆత్మ ఘోష, కంటిశోష

మరపురాని మనీషి

– **శ్రీమతి సూరపనేని మల్లికాంబ**

(మచిలీపట్నంలో డాక్టరమ్మగారి సహాధ్యాయిని. ప్రస్తుతం విజయవాడలో న్యాయవాది, మునిసిపల్ కార్పొరేటర్)

శ్రీమతి స్వర్గీయ కాసరనేని జయప్రదాంబగారు. నేను, కృష్ణాజిల్లా. తాడంకి, జిల్లా బోర్డు హైస్కూలులో సహపాఠకులుగా ఉండేవారం. "పూవు, పుట్టగనే, పరిమళం వెదజల్లు" నట్లు ఆ విద్యార్థి దశలోనే ఆమె చక్కగా, ఆంగ్ల భాషపై, మంచి ఆధిపత్యం కలిగి ఉండేది. చక్కగా వ్రాయడం, నిర్భయంగా మాట్లాడడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. ఆమె సునిశిత మేధాశక్తి గలది. తదుపరి ఆమె ఆ రోజులలో, ఉన్నత ప్రమాణాలుగల బందరులోని లేడీ ఆంధెస్ స్కూలులో ఇంగ్లీషు మీడియంలో SSLC వరకు చదివింది. సహజంగా ఉన్న ఆమె తెలివితేటలు, ప్రజ్ఞావిశేషాలను, ఆ పాఠశాల వాతావరణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఆమె మంచి స్నేహశీలి.

తరువాత మేమిద్దరం, బందరు హిందూ కళాశాలలో విద్యార్థులుగా ఉండేవారం. ఇంటర్మీడియట్లో, ఇద్దరం గ్రూపు తీసికొని రెండు సంవత్సరాలు. శ్రద్ధగా చదివేవారం. కాలేజీలో కూడ ఆమె ఆంగ్లంలో ప్రథమురాలుగా ఉండేది. మేము దాదాపు ఏడుగురం కలిసి చదువుకొనేవారం. మమ్ములను చూచి, ఆనాటి విద్యార్థులు, మమ్ములను "బాల నాగమ్మ అక్క చెల్లెళ్లు" అనేవారు. ఇందులో నేను మల్లికాంబను. మరొకరు జయప్రదాంబ ఇంకొకరు శారదాంబ నలుగురు కూడా అంబలే. మాకు ఆమె ఆదర్శ మహిళగా, కరదీపికగా, బాలనాగమ్మను: మరపించే వ్యక్తిత్వం కలిగి ఉండేది.

"గతానుభవ మానవ ప్రాబల్యమే నేటి ప్రపంచ" మన్నట్లు ఆమె నాటి విద్యార్థి గుణ విశేషాలే. నేటి విద్యార్థులకు మార్గదర్శకాలు అనుటలో ఎట్టి సందేహం లేదు. ఆమె హితమితభాషి. ఆ ఏడుగురిలో మేమిద్దరం ఎక్కువ సన్నిహితంగా మెలిగేవారం. ఆమె నిగర్వి, ఇతరులను గౌరవించేది. ఆమె ఎపుడు విజయవాడ వచ్చినా, మా ఇంటికి వచ్చి నా యోగక్షేమాలను అడిగి తెలిసికొనేది. నాతో కలిసి భోంచేసేది. స్నేహంపట్ల ఆమెకుండే గౌరవానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?**ఆ ధన్యజీవికి నా శ్రద్ధాంజలి**

అక్క జయప్రదగారు

–దండమూడి మహీధ్

(డాక్టర్ జయప్రదగారి మానస సోదరులు ఆకాశవాణి హిందీ విభాగములో పనిచేసారు. రచయిత, అనువాదకర్త)

తనదైన బాణీలో శతక వాఙ్మయాన్ని సృష్టించి కర్షక కవిగా, హేతువాది సంస్కారవాదిగా, వేదాధ్యయనపరుడుగా పేరు గడించిన శ్రీ చలసాని లక్ష్మీ నారాయణ వర్మ నాన్నగారు 1950 మేలో విద్యావనం (పామర్రు)లో జరిగి నా పెళ్ళికి వచ్చి, నా మీద రాసి అచ్చువేయించిన పద్యాలను పదిమందికీ పంచి. దగ్గరకు వచ్చి కూర్చున్నప్పుడు నాకెంతో బాధ వేసింది. 1949లో నేను వాత జి.ఎస్. కాలేజీ ఆఫ్ కామర్స్‌లో హిందీ షార్టుహాండ్లో రిపోర్టర్ కోర్సు ప్యాసై ఉద్యోగాన్వేషణ నిమిత్తం నవభారత్ హాస్టల్లో వుంటున్న సమయంలో వర్మగారు వార్ధాలో ప్రయాణం బ్రేక్ చేసుకొని నన్ను కలుసుకోవడానికి వచ్చారు. అక్క జయప్రదగారు చెప్పినమీదట ఇంటర్మీడియేట్ అయ్యాక వార్ధాల ఉంటూ 'రాష్ట్రభాషా రత్న', 'సాహిత్యరత్న' హిందీ రిపోర్టర్స్ కోర్సు పూర్తయ్యి, హిందీ ప్రాంతాలలోనే ఎక్కడో ఒకచోట ఉద్యోగం చూసుకొని స్థిరపడిపోవాలను వున్నదని రాసిన నా ఉత్తరానికి సమాధానం రాస్తూ అక్క జయప్రదగారు. కట్నీలో వున్న ఒక సంబంధాన్ని గురించి ప్రస్తావించి ఆలోచించుకో అని కోరారు. ఆ సంబంధం చేసుకుంటే నీకు అన్ని విధాలా బావుంటుందన్నారు. నేను 'సరే! ఆలోచిస్తాన'ని రాశాను. నాన్నగారు ఆ సంబంధానికి సంబంధించిన పూర్తి వివరాలు నాకు చెప్పి నా అంగీకారాన్ని అడిగి పోదామని వచ్చారు. 'ముందు "ఉద్యోగం!" అని షరతు పెట్టి మీ ఉభయుల సలహా మేరకు నడుచుకుంటాను మాటిచ్చాను.

కాని చివరకు నా మాట నిలబెట్టుకోలేకపోయాను. పదిరోజులకే ఢిల్లీ నుంచి మద్రాసు వెళ్తూ వార్ధాలో ఏదో పనిమీద బజాజ్ వాడిలో ఆ తరువాత మకాం బెట్టిన పద్మశ్రీ మోటూరి సత్యనారాయణగారు నాకు కబురు చేసి "ఏమయ్యా!

నీలాంటి వ్యక్తి మద్రాసు హిందీ ప్రచారసభకు చాలా అవసరం వుంది. వచ్చేనెల మద్రాసు వచ్చి నన్ను కలుసుకొని ఉద్యోగంలో చేరు!" అని చెప్పి నేను ఏం చెప్పాలా అని ఆలోచించుకొని నోరు తెరిచేలోగానే ఆయన కాస్తా లోపలికెళ్ళి పోయాడు. 'ఏం పరవాలేదు! సంతోషం! సత్యనారాయణగారి మాలు పాటించావు. అర్జునరావు చెల్లెల్ని చేసుకొని మంచిపనే చేశావు. తల్లిలేని పిల్లని ఎవరో ఆ సంబంధం తిరస్కరిస్తే ముక్కూమొహం చూడకుండానే ఆ అమ్మాయిని చేసుకున్నావు సంతోషం!' అని అక్క జయప్రదగారు ఉత్తరం రాశారు. ఆ ఉత్తరం నన్నెంతో ఉత్సాహపరిచింది నాన్నగారు నా పక్కన కూర్చోడంలో పాత సంగతులన్నీ గుర్తుకు వచ్చి బాధపడ్డాను. ఆ మాటే నాన్నగారితో అంటే 'గతాన్ని మరచిపో!" అని నన్ను వర్తమానంలోకి తీసుకొచ్చి ఎన్నెన్నో కబుర్లు చెప్పారు యలమంచిలి వెంకటేశ్వర రావుగారు, సాబ్బయ్యగారు, పాట్లూరి నాగభూషణంగారు, చలసాని కృష్ణారావుగార్ల సమక్షంలో!

నాన్నగారి ఆత్మ ఔన్నత్యానికి, అక్కగారి సౌమనస్యతకు నేనెంతో అబ్బుర పడి పోయాను నా పెళ్ళిరోజున! గతాన్ని మరచిపోయాను. గుంటూరు చరిత్రలోనే అక్కగారి వివాహం. ఎన్నో అద్భుతాల్ని సృష్టించింది. మొదటి అద్భుతం గుంటూరులో వైద్య వృత్తిలో చేరిన ప్రథమమహిళ కావడం. రెండోది దంపతులు ఇద్దరూ డాక్టర్లు కావడం! మూడో అద్భుతం దండలు మార్చుకొని సంస్కరణ వివాహం చేసుకోవడం. అయితే వీటన్నిటి కంటే మహాద్భుతమైన సంఘటన ఒకటి జరిగిపోయింది. దీంతో డా కాసరనేని సదాశివరావుగారు. మహోన్నత శిఖరాలను అందుకున్నారు. ఆంధ్రదేశ చరిత్రలోనే ఒక సంచలనాన్ని సృష్టించి ఒక మహోన్నత ఆదర్శానికి నాంది వాచకం పలికింది.

ఆ సంఘటన డాక్టర్ సదాశివరావుగారు వరకట్న దురాచారాన్ని రూపుమాపే ఉద్దేశ్యంతో కట్నం తీసుకోనని స్వచ్ఛందంగా ముందుకొచ్చి డాక్టర్ జయప్రదగారిని వివాహం చేసుకొని ఆనాడు సంఘంలో పెద్ద సంచలనాన్ని కలిగించిన మాట యధార్ధమే! అయితే ఈ విషయంలో డాక్టర్ జయప్రదగారు కూడ తనవంతు పాత్రను అత్యంత సాహసో పేతంగా నిర్వర్తించి, కృష్ణాజిల్లాలోని అనేకమంది యువతులకు ఆదర్శప్రాయంగా నిలిచి చరిత్రను సృష్టించారు. చదువుకోవడం ప్రారంభించినప్పటి నుంచీ ఆమెలో ఒకేఒక అభిప్రాయం నిత్యం పనిచేస్తూ ఉండేది తను ఎన్నటికీ కట్నం కోసం. ఆశించే వ్యక్తిని వివాహం చేసుకోదు! ఈ ఆదర్శానికే ఆమె కట్టుబడి ఉంది.

సదాశివరావుగారిని వివాహం చేసుకునే రోజు వరకూ! ఒకరకంగా చెప్పాలంటే ఈ ఉభయులు కూడా తమ లక్ష్యాన్ని సాధించుకున్నారు ఆంధ్రదేశ సంస్కరణోద్యమ చరిత్రలో సముచిత స్థానాన్ని సముపార్జించుకున్నారు.

డాక్టర్ సదాశివరావుగారు కట్నం లేకుండా అక్క జయప్రదగారిని వివాహం చేసుకున్నారు. ఆంధ్రదేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోదగిన సంఘటన ఇది! ఈ ముగ్గురినీ నేను నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేను. ఈ 43 సం॥ల కాలంలో ఎన్నో విషయాలలో, ఎన్నో సందర్భాలలో ఈ ముగ్గురూ నన్ను ముందుకు నడిపించడంలో తోడ్పడినవారే! ఈ ముగ్గురూ మా ఇంటికి నిత్యం ముఖ్య అతిథులుగా వస్తూ ఉండేవారు.

నా పెళ్ళి విషయంలో అలా జరిగిందిగాని, మా అబ్బాయి పెళ్ళి విషయంలో మాత్రం ఏ తప్పకుండా అంతా అక్కగారు చెప్పినట్టే చేశాను చూశారా, ఇది రెండో అధ్యాయంలో! మొదటి ఆధ్యాయానికి వృష్టికర్త డాక్టర్ గారు తీరావు అబ్బాయి పెళ్ళినాటికి ఆమె లేకుండా వెళ్ళిపోయారు అన్యాయం చేశారో! చాలా బాధపడ్డాను.

మనం మానవమాత్రులం గనుక ప్రతిదానికి బాధపడిపోతాం. కాని అక్క జయప్రదగారు అందరిలాగా అలా బాధపడరు ఆమె మానవమాత్రురాలు కాదా ఆ ఏమో కాకపోవచ్చు! గుంటూరులో వైద్యవృత్తిలో చేరిన ప్రథమ మహిళ కావడంవల్ల, చదువూ, సంస్కారం వున్న కుటుంబంలో పుట్టినందువల్ల వైద్యవృత్తి పట్ల ఆమెకు ఎనలేని అభిమానం! మనుషులంటే ఆమెకు ఎంతో ప్రేమ జనం ... జనం... జనతా వైద్యశాల... ప్రజా వైద్యశాల....ఎంతో చిత్తశుద్ధితో, మానవతా దృష్టితో వైద్యం చేస్తూ, ప్రేమను పంచి ఇస్తూ తన్మయత్వాన్ని పొందింది.

జీవితాన్ని చరితార్థం చేసుకున్నది జనానికి ఆరాధ్యదేవతగా మారింది. అందుకే ఆమె మానవమాత్రుల కంటే పైస్థాయికి చేరుకున్నది.

ఆమె మనుషుల్ని ప్రేమించేది. కాని attachment పెంచుకోలేదు. Attachment వల్ల ప్రేమకు ఒక పరిధి ఏర్పడుతుందని ఆమె ఉద్దేశ్యం కావచ్చు. 'వసుధైక కుటుంబకమ్' అనే భావానికి ఆఘాతం వాటిల్లుతోందని ఆమె అనుకుంటారేమో! Attachment వల్ల కొన్ని పరిధులు ఏర్పడతాయని అనుకొని commitment కు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఆమెలో అబ్జర్వేషన్ పైస్థాయికి చేరుకున్నది. పరిశీలన.....పరిశీలన.....ప్రకృతి పరిశీలన...... మానవ పరిశీలన...... మంచిచెడుల పరిశీలన...... ఇష్టాయిష్టాల పరిశీలన....... మనస్సులో చెలరేగే వివిధ భావాల పరిశీలన....... అధికమైంది. చివరకు ఆమె మానసికస్థితి ఏస్థాయి! చేరుకున్నదంటే –పరిశీలించే భావనే ఆమెలో పరిసమాప్తమై పోయింది. ఆ స్థితికి ఆమె చేరుకునేటప్పటికి పరిపూర్ణతను సంప్రాప్తించుకున్నది. దాంతో తనువు చాలించింది. అప్పుడు అన్ని విధాలా ఆమె ఒక పరిపూర్ణమైన మనిషిగా జీవించి ధన్యురాలైందని నా అభిప్రాయం.

అయితే ఆమె పట్ల attachment పెంచుకున్నవాళ్ళు అపరిమితంగా వున్నారు. ఇంటా బయటా కూడా! బయటి విషయం అలా వుంచి ఇంట్లో వాళ్ళను గురించి ఆలోచిస్తే మటుకు ఆశ్చర్యం వేస్తుంది.

షష్టిపూర్తి సందర్భంలో డాక్టర్ గారు అన్న మాటలివి "నా శ్రీమతి. నేనూ ఒకే విధమైన జీవన దృక్పథం కలవారం. వివిధ విషయాలకు సంబంధించి స్వల్పమైన అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ అవి మా జీవన స్రవంతికి అడ్డురాలేదు..... అదృష్టవశాత్తూ మా పిల్లల వల్ల మాకు ఏనాడూ సమస్యలు ఉత్పన్నం కాలేదు. వాళ్ళ చదువు సంధ్యలలోగాని, పెండ్లిండ్లలో గాని వారి యిష్టమే మా ఇష్టంగా జరిగాయి!" అక్షరాలా నిజం..... ఆ ఇంట్లో స్వేచ్ఛా వాయువులు స్వచ్ఛందంగా విహరిస్తూ ఉంటాయి. అందరూ మనస్సు విప్పి మాట్లాడుకుంటారు. అక్కడ ఎప్పుడూ ప్రశాంతత తాండవిస్తూ ఉంటుంది. దీనికి కారణం అక్కడి స్వేచ్ఛలో నియంత్రణ వుంది.

Self knowledge ద్వారా నిర్దేశించుకున్న హద్దులు వున్నాయి. అతిక్రమించదు. అతిక్రమించే ప్రశ్న లేదు. ఆ హద్దులు స్వయంనిర్మిత ఆ హద్దులు ఎవరూ నియంత్రణ కావడం వల్ల ఎలాంటి కట్టడి లేదు. వయస్సుతో నిమిత్తం లేదు తాతా మనవడూ కావచ్చు; తండ్రి కొడుకూ కావచ్చు: అన్నా తమ్ముడూ కావచ్చు; వదినా మరదలూ కావచ్చు. విషయం ఏదైనా కావచ్చు అన్నిటి మీదా అక్కడ చర్చలు సంక్షిప్తంగానూ, సుదీర్ఘంగానూ కొనసాగుతాయి. ఉదాహరణకు 8వ తరగతి చదివే కృష్ణవర్ధనక్కూ వాళ్ళ తాతగారికి మధ్యన ఈ మధ్యనే సాహిత్య చర్చ జరిగితే భవభూతిని గురించి, కాళిదాసును గురించి, ఎర్రన అరణ్యపర్వాన్ని గురించిన ప్రసక్తి వచ్చింది.

కృష్ణవర్ధన్ జాషువా పద్యం ఒకటి విన్పిస్తే, ఆ బాషువా! ఎవరో కాదు, మనింట్లో జరిగిన సాహితీ సదస్సులో పద్యాలు విన్పించేవారు. **'సాహితీ సదస్సు'** అనే పేరు ఆయనే పెట్టారు. నీకు తెలీదులే! మీ నాన్న రమేష్‌కు అన్నీ తెలుసు! అని తాతగారి సమాధానం.

ప్రకృతి సౌందర్య విన్యాసాలు కర్షకకవి వర్మగారి రచనలలో అనేకచోట్ల.. దర్శనమిస్తాయి.. ఈ కవితలను సమీర్ చదివే అవకాశం లేదు. కనీసం సంజీవేవ్ గారి పుస్తకాలు కూడా చదివి వుండడు కాని తన 11వ ఏటనే ప్రకృతి. శోభను వర్ణిస్తూ ఇంగ్లీషులో కవితలు అల్లాడు.. వాటిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. పై తరం వాళ్ళ ప్రభావం కింది తరం మీద వారసత్వంగా ఎలా పడుతున్నదో మచ్చుకు రెండు చూడండి.

When the sun doth rise every day,
The eternal light is here to stay,
It gives the earth light and heat,
And sends the moon on the beat,
The sun never stops to rest,
And the ever lasting light is blest.

నిత్యం సూర్యుడుదయించినపుడు
నిలచిపోతుంది ఇక్కడ ఆ శాశ్వత కాంతి
ఈ పృద్వికి ప్రసాదిస్తుంది వెలుగును వేడిని
పంపుతుంది శశిని సంచారానికి
విశ్రమించటానికి ఎన్నడూ ఆగడు రవి.
ఎంతో ధన్యమైంది ఆ చిరంతన కాంతి.

O! my hearties, wake up for it is dawn,
Clean yourself and trim the lawn,
Those whose bodies are pure,
Will get to heaven, that is sure,
Those whose bodies are full of sins,
Deserve to go to hell and get stuck full of pins.

ఓ ఆత్మీయులారా నిద్ర లేవండి ఉషోదయం ఇది
పరిశుభ్రపరచుకొని మిమ్ము మీరు, కత్తిరించండి పచ్చిక మైదానాన్ని
దేవా పారిశుధ్యం గలవారు
చేరుతారు స్వర్గానికి తప్పక
పంకిల దేహులు
నరకానికి పోయి ముళ్లలో బిగిసిపోవ అర్హులు.

(తెలుగు అనువాదం: డాక్టర్ సంజీవ్దేవ్)

1966 నుంచి సాహితీ సదస్సు సమావేశాలు ఒక దశాబ్దం పాటు వాళ్ళింట్లో ఆంధ్రదేశంలో వున్న సాహిత్యవేత్తలెందరో ఈ గోష్ఠి కార్యక్రమాలలో పాల్గొని వివిధ అంశాల మీద ఉపన్యాసాలు కొనసాగించారు. ఆ ఉపన్యాసాల ప్రతిధ్వనులు ఇప్పటికీ ఆ ఇంటి గోడల మధ్య మారుమ్రోగుతూ వుంటాయేమో!

ఈ ప్రభావం వల్లనే అక్కడ పుట్టిన చిన్నారితక నోటి నుంచి భవభూతి, కాళిదాసాదుల రచనలను గురించిన ప్రస్తావన రావడం జరుగుతున్నదా ?

డాక్టర్ ఉషాబాలగారి అబ్బాయి – భాను కూడా వాళ్ళ అమ్మమ్మను గురించి ఒక కవిత రాశాడు! ఆశ, తులసి, సుమన, జయను గురించి కూడా కొన్ని సంగతులు విన్నాను ఏది ఏమైనా ఆ ఇంట్లో పచ్చళ్ళను గురించి, తినుబండారాలను గురించి ఎంత విస్తృతంగా మాట్లాడుకుంటారో, తాము ఇటీవల చదివిన నవలల గురించి కూడా అంత విస్తారంగా చర్చించుకుంటారు.

Self knowledge ద్వారా నియంత్రించుకున్న సరిహద్దుల అతిక్రమణ అప్పుడప్పుడు జరిగితే జరిగిపోవచ్చు. ఆత్మాభిమానం దీనికి కారణం కావచ్చు. ఇందులో తప్పులేదు. అభిప్రాయభేదం ఉండటం అనేదాన్ని మనిషి నిశిత అధ్యయన శీలతకు చిహ్నంగా భావించుకోవచ్చు. దీన్ని మానవ సహజగుణంగానే భావించు – కోవాలనుకుంటాను.

అక్క జయప్రదగారు ఆప్యాయతను పంచి ఇవ్వడంలో ఆమెకు ఆమేసాటి అనిపిస్తుంది. సగం రాసిన నా నవలను గురించి అప్పుడప్పుడు వాకబు చేసేవారు. నువ్వు పూర్తిచేస్తే ఇక్కడ గుంటూరులో నేను ప్రింట్ చేయిస్తానని కూడా రాస్తూ ఉండేవారు! ఆమె కథాసంకలన ప్రచురణ విషయం ప్రస్తావించినప్పుడల్లా నవ్వి ఊరుకునేవారు. ఉన్నతశ్రేణికి చెందిన కథా రచయిత్రిగా గణుతికెక్కవలసిన జయప్రదగారు వైద్య సేవలో నిమగ్నమై కథలు రాయడం మానేశారు. ఆమె రాయక నాలాంటి వాళ్ళను ఎంతగానో ప్రోత్సహిస్తూ ఉండేవారు. ఆమె ప్రోత్సాహ ఫలితంగానే నా కథల సంపుటి ఒకటి విజయవాడ నుంచి వెలువడింది. కావలసిన కలలు' అనే పేరుతో దీన్ని నేను 1972లో ఆమెకు అంకిత మిచ్చాను.

కథలు రాయకపోతే రాయకపోయారు. నాన్నగారిలా మీరు కవిత్వం ఎందుకు రాయకూడదూ?" అని అప్పుడప్పుడు అంటూ వుండేవాణ్ణి అలాంటి సందర్భాల్లో ఆమె ఒక్కసారిగా అంతర్ముఖురాలుగా మారిపోయేవారు.

ఆలోచనల భారం అధికమై నప్పుడు ఆమె మాట్లాడేవారు కాదు. ఆమె ఎంతో మిక్కుటంగా ప్రేమించిన వ్యక్తులు కనుమరుగైపోయినప్పుడు ఆమె ఈ స్థితిలో కన్పించేవారు. ప్రేమకు పర్యాయపదంగా నిలిచిన తన తల్లి తులశమ్మగారు తన నుంచి శాశ్వతంగా శలవు తీసుకున్నప్పుడూ, చిన్నప్పటి నుంచి తన దగ్గరే ప్రేమగా పెరిగి ఎన్నెన్నో ఆశల్ని రేకెత్తించి చివరకు ఆకస్మాత్తుగా ఈ లోకం వదిలి ఆశ వెళ్ళిపోయినప్పుడూ, ఆశ తండ్రి చుట్టపుచూపుగా వచ్చి అర్ధాంతరంగా హరీ అన్నప్పుడూ, తనకు ఉచ్ఛస్థితిని కల్పించిన తండ్రి ఇక కన్పించడు కాబోలని వూహించుకొని వ్యధ– చెందారే తప్ప విచలితం కాలేదు. నిరాశకు చోటు కల్పించలేదు. పుట్టిన వాళ్ళు గిట్టక మానరు అనే యదార్థాన్ని గుర్తు చేసుకొని మౌనం పాటించేవారు.

అలాంటి ధీశాలి అయిన జయప్రదగారు చూస్తూ ఉండగానే మన మధ్య నుంచి దూరతీరాలకు తరలి వెళ్ళటం ఎంతో బాధను కలిగిస్తున్నది. ఆమెలాగా

మనస్సును ఊరటపరుచుకోవటం మనకు సాధ్యమా? చర్చిల్ తన వివాహ స్వర్ణోత్సవ సందర్భంలో ఏర్పాటు చేసిన మీటింగులో మాట్లాడుతూ తను ఇంతటి గొప్పవాణ్ణి అయ్యానూ అంటే దీనికి కారణం ఈమే సుమా అని తన భార్య క్లెమిన్టవన్ను చూపించాడట! అలాగే ప్రజా వైద్యశాల రజతోత్సవ సందర్భంలో ఏర్పాటైన సభలో మాట్లాడుతూ డాక్టర్ గారు తన ప్రతిభ ఇనుమడించటానికి, ప్రజావైద్యశాల పేరు ప్రఖ్యాతులు వ్యాప్తి చెందడానికి మూలకారణం జయప్రదరేనని అన్నారట! ఇది అక్షరాలా నిజం!

ఈ డాక్టర్ దంపతులను మనం విడివిడిగా చూడటం తటస్థపడితే రెండు మహోన్నతమైన వ్యక్తిత్వాలు మన ఎదుట సాక్షాత్కరిస్తాయి. మద్రాసులో నాకు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారిని పరిచయం చేసింది అక్క జయప్రదగారు అయితే. విజయవాడలో ఆంధ్రజ్యోతిలో నాకు సబ్ ఎడిటర్గా ఉద్యోగం ఇప్పించినవారు. డాక్టర్గారు నా జీవితంలోని ఈ రెండు విషయాలకు నేను అత్యంత ప్రాధాన్యతను దగ్గ ఇస్తూ ఉంటాను.

డాక్టర్ జయప్రదగారు డాక్టర్గా ప్రజలకు ఎనలేని సేవ చేసి అపారమైన వారి ఖ్యాతిని ఆర్జించారు. అలాగే గృహిణిగా కూడా తన బాధ్యతల్ని అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తూ అటు పుట్టినింటి పేరూ, ఇటు మెట్టినింటి పేరూ నిలబెట్టారు. చివరకు ఒక ఆదర్శమైన మాతృమూర్తిగా కూడా రూపుదిద్దుకున్నారు. ఇంతకంటే కావలసిందేముంది ?



చిన్ననాటి జయప్రద

–శ్రీమతి ఆవుల జయప్రదాదేవి

(డాక్టరమ్మ గారి బంధువులు అంతకన్నా ఆత్మబంధువులు లోకాయుక్త ఆవుల సాంబశివరావుగారి ధర్మపత్ని. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభావిత మొందిన వారిరువురూ.)

డాక్టరు జయప్రదను చిన్ననాటి నుండి ఎరుగుదును. నా పుట్టిన ఊరుకు దగ్గరే ఆమె పుట్టిన గ్రామం కూడాక్టర్ మా ఇద్దరి పేర్లూ ఒక టేకావడం కాకతాళీయం. జయప్రద తండ్రి లక్ష్మీనారాయణ వర్మ పండితుడు. మా ఇద్దరి పుట్టినిళ్ళకూ బాంధవ్యం ఉంది. దీనికితోడు లక్ష్మీనారాయణ వర్మగారి కవిత్వం అంటే మా నాన్నగారు వీరభద్రయ్య గారికి ఎంతో ఇష్టం. వారిద్దరూ సన్నిహితులు కూడాక్టర్ ఈ విధంగా జయప్రద లిద్దరం ఒకర్ని ఒకరం చిన్ననాటి నుండి ఎరిగి ఉండటం జరిగింది.



1943 - కాలేజీ స్నేహితులతో

లేత వయస్సు నుండి జయప్రదకు చదువుయందు ఆసక్తి మెండు. ఈనాడు ఆడపిల్లలు శ్రద్ధగా చదువుకుంటున్నారు. పై చదువులు అవలీలగా తమవశం చేసుకుంటున్నారు. కాని మా చిన్నతనాల్లో ఆడపిల్లల చదువే అరుదు.. ఆనాటి సమాజంలో ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఉండేది కాదు. అయినా నేనూ చిన్నప్పుడు గుడివాడ, గుంటూరు పట్టణాల్లో చదువుకున్నాను. ఆనాటి సాంప్రదాయ బలాన్ని బట్టి నేను మధ్యలోనే చదువు ఆపివేయవలసి వచ్చింది. కాని జయప్రద తన పట్టుదలకు, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసిరాగా పెద్ద చదువులు చదివింది. సుప్రసిద్ధ డాక్టరూ అయింది.



1949 - మెడిసిన్ డిగ్రీ అందుకొని
స్నేహితురాలు డా॥ నాగమణితో

నా వివాహం అయిన తరువాత మావారు ఆవుల సాంబశివరావుగారి హైకోర్టు న్యాయవాది వృత్తి మూలంగా 1954 వరకు మేము మద్రాసులో ఉండేవాళ్ళం. ''మద్రాసు వైద్యకళాశాలలో చదువుకోడానికి, తల్లిగారిని వెంట బెట్టుకొని జయప్రద'' కూడా మద్రాసు వచ్చింది మా అందరిదీ మద్రాసు కాపురం కావడంచేతనూ, ఒకరి యెడల మరొకరికి పరస్పర గౌరవం, ఆప్యాయత పెరగడం చేతనూ జయప్రద మద్రాసులో చదువుకున్న కాలంలో మా కుటుంబానికి సన్నిహితం అయింది. నేనూ మావారు జయప్రద చదువులో ఆసక్తి, చురుకుతనం, పట్టుదల గమనించి ముగ్ధులమయ్యేవాళ్ళం.

వైద్యవిద్య చదువుతున్నప్పుడు ఆ విద్యమీద జయప్రదకు ఏకాగ్రదృష్టి ఉండేది. ఆమెతోపాటు వైద్య కళాశాలలో చేరిన ఒకరిద్దరమ్మాయిలు విరమించుకొని వెళ్ళిపోయినా తాను దీక్షతో వైద్యవిద్య కొనసాగించింది. నేను సాధించలేని ఈ విద్యను మా జయప్రద సాధిస్తున్నదన్న తృప్తితోపాటు ఆమె విద్యాశక్తి నాకెంతో ముచ్చటకొల్పేది.

విద్యపై అంత ఏకాగ్రత ఉన్నా, ఎప్పుడూ మనిషి నవ్వుతూ ఆహ్లాదంగా ఉండేది. సరససంభాషణలో చతురురాలు చదువు అంటే ఆసక్తి, చదువును గురించిన దీక్ష, వ్యక్తిగా సరసత్వం, ఒక వ్యక్తిలో సంయమనం అరుదు. విద్యార్థినిగా ఉన్న ఈ సమ్మేళనం చక్కగా కుదిరింది. చక్కని సభ్యత, నవ్వులు, చిలికించే ముఖంలో జయప్రద ఈనాటికి నాకు కళ్ళకు కట్టినట్లుగానే కనిపిస్తూ ఉంటుంది.

తన దీక్షతో ఒడుదుడుకులు లేకుండా వైద్య విద్యను పూర్తిచేసింది. డాక్టరు సదాశివరావుగారి అర్ధాంగి అయింది. ఆ దంపతులు ఒక జంటకావడం ఒక అసాధారణ కలయిక. ఇద్దరూ కలసి ప్రసిద్ధ వైద్యులుగా, దంపతులుగా రాజనాలు పండించారు. సమాజానికి అమూల్యమైన సేవలందించారు. వారి దాంపత్య జీవితం చరితార్థమూ, కృతార్థమూ అయింది.

వారు సాధించిన ఈ విజయాలకు చిన్నవాటి జయప్రదలోని విశిష్ట లక్షణాలు చాలా ఉపకరించాయి. ఆ లక్షణాలను బట్టే రూపుదాల్చిన మానవతా మూర్తి, డాక్టరు సదాశివరావుగారికి సరి అయిన అర్ధాంగి కాగలిగింది. ప్రజ్ఞావంతులు, ప్రయోజకులు అయిన సంతానానికి మాతృమూర్తి కాగలిగింది. ఇప్పటికీ విద్యార్థినిగా ఉన్న జయప్రదే, ఆ రూపమే, ఆ లక్షణాలే నాకు మాటిమాటికి స్మృతికి తగులుతూ ఉంటాయి.

జయప్రద జీవితం ధన్యం.

ఆదర్శగృహిణి

– **డాక్టర్ కాజ కృష్ణమూర్తి**

(డాక్టరు సదాశివరావుగారి సన్నిహిత స్నేహితులు వివాహమాదిగా డాక్టరమ్మ గారిని సోదరప్రేమతో చూచిన శ్రేయోభిలాషులు)

డాక్టరు సదాశివరావుగారూ, నేనూ విశాఖపట్టణంలో వైద్య విద్యార్థులం. కొన్నాళ్ళు ఒకే బసలో కలిసి వున్నాం. డాక్టరు జయప్రద మద్రాసు విద్యార్థిని. వారిరువురిదీ ఆదర్శ వివాహం. వారిరువురూ విశాఖపట్టణంలో వున్నప్పుడు నేను గుంటూరు వచ్చాను. ముందు వెనుకలుగా వారు గుంటూరులో, నేను చిలకలూరి పేటలో వైద్యం ప్రారంభించాము. అప్పటి మా అందరి ధ్యేయం గ్రామీణ జనులకు వైద్య సహాయం చేయటమే. ప్రజలకు ఆపరేషనంటే భయం. మహిళలకు ప్రసూతి వైద్యం అంటే తెలియదు. హాస్పటలు కాన్పులు క్రొత్త ఆంటీబయాటిక్సు లేవు. మూఢనమ్మకాలు ఈ పరిస్థితులలో అధికం.



1952 – మొదటి పరివారం

గుంటూరులో విజయవంతంగా సర్జరీ, కాన్పులు నిర్వహింపబడి రోగులకు భయం పోగొట్టి వారికి సరియైన వైద్యం అందించినది ప్రజా వైద్యశాల జయప్రదగారు ఎంతో ఓర్పుతో కష్టకాలంలో పేదలను ఆదుకొనేవారని, చేతిచలువ వున్న తల్లి అని పేరు సంపాయించారు. "మానవసేవే మాధవ సేవ" అనేది వారి ఎడల సార్థకం అయ్యింది.

హాస్పటలు బాధ్యతలు ఎన్ని వున్నా గృహిణిగా ఆమె తన బాధ్యతలను ఎంతో గొప్పగా నిర్వహించింది అనటానికి ఎంతో అభివృద్ధిలో వున్న వారి బిడ్డలే నిదర్శనం. డాక్టరు సదాశివరావుగారికి కలిగిన ఎడబాటు నాకు పది సంవత్సరాలు ముందే కలిగింది. జయప్రదగారి సంతాప సభలో నన్ను అధ్యక్షుడిగా కూర్చోమన్నారు. మా నలభయైదు సంవత్సరాల స్నేహం గుర్తుకొచ్చి మాట పెగలలేదు.


సహధర్మచారిణి అనే మాటకు డాక్టరు జయప్రద నిర్వచనము. బిడ్డల అభివృద్ధిని కన్నులారా చూచి, జీవితంలో ఎక్కవలసిన ఎత్తులు గృహిణిగా ఎక్కి, కొద్ది అస్వస్థతతో తనువు చాలించినది. ఆమె జీవితం నేటి వైద్యులకు, గృహిణులకి ఆదర్శం కావాలి.

నేనెరిగిన జయప్రదాంబ

– డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య

(డాక్టరుగారి నిరంతర శ్రేయాభిలాషి తన మేతా సంపత్తితో డాక్టరుగారికి బాసటగా నిలచిన వ్యక్తి.)

డాక్టరు దంపతులతో నా పరిచయం నేను డాక్టరు కోర్సులో చేరకముందు నుండే 1951వ సంవత్సరం జూన్ నెల 22వ తేదీన డాక్టరు దంపతుల వైద్యశాలా ప్రారంభోత్సవం. మా బంధువు మోపర్తి సీతారామయ్యగారితో కలసి నేనుండా ప్రారంభోత్సవానికి వచ్చాను. ఆ ప్రారంభోత్సవం నాడు ప్రారంభమైన మా పరిచయం డాక్టరు సదాశివరావుగారిలో మన్న సద్గుణములు, సత్ప్రవర్తన, సేవా భావము యింకా అనేక అంశములతో ఆకర్షించబడి దినదిన ప్రవర్ధమానమై నన్ను వారి ఆపులకోవలో చేర్చింది.



1984 - షేక్స్పియర్ పుట్టి పెరిగిన ఇంటి ముంగిటిలో

1951వ సంవత్సరంలోనే నాకు గుంటూరు మెడికల్ కాలేజిలో. ప్రవేశం లభించింది. 1953వ సంవత్సరం వరకు నేను వారిని తరచూ కలిసేవాణ్ణి నాకు వారి పట్ల గౌరవం, వారికి నాపట్ల అభిమానం అధికమైంది. ఆ రోజులలో యం.బి.బి.యస్. మూడవ సం॥ నుండి విశాఖపట్టణంలో చదవాలి. కారణంగా నేను గుంటూరుకూ, డాక్టరు దంపతులకూ దూరమైనా, మా స్వగ్రామం వచ్చినప్పుడల్లా పనికట్టుకొని గుంటూరు వచ్చి డాక్టరు దంపతులను కలిసి, వారితో కొంతసేపు సంభాషించి వెళ్లేవాడిని. 1957వ సంవత్సరంలో హౌస్సర్జన్ చేయడానికి గుంటూరు రావడం వలన మళ్లీ ప్రతిరోజూ డాక్టరు దంపతులను కలిసే అవకాశం లభించింది. వారి పరిచయం వలన వైద్య విషయకంగా ఎంతో విజ్ఞానం పొందేవాడిని. అప్పుడప్పుడూ వారి ఇంటికి వెళ్లి జయప్రదాంబగారి ఆతిథ్యం స్వీకరించేవాణ్ణి. విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత డాక్టరుగా నేను గుంటూరులోనే ప్రాక్టీసు పెట్టటం వలన దినదిన ప్రవర్ధమానమైన ఆ పరిచయం జయప్రదాంబ గారి జీవితాంతం కొనసాగింది.

వారితోనున్న నా సన్నిహిత స్నేహం వలననే వారి బిడ్డలను పెద్దబేబి, చిన్నబేబి, పిల్లెమ్మ, రమేష్, బుడ్డియ్య అని మాత్రమే పిలుస్తాను గాని వారివారి నామములతో కాదు. డాక్టరుగారితో మా స్నేహం. కొనసాగుతుంది. మా జీవితాంతం కొనసాగుతుంది.

పుణ్యం కొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు అని సామెత. స్త్రీ చేసుకున్న పుణ్యాన్నిబట్టి తగిన భర్త లభిస్తాడనీ, తాను చేసిన దానాన్ని బట్టి " సత్సంతానం లభిస్తుందని అర్థం జయప్రదాంబగారు ఎంతో పుణ్యం చేసుకున్న పుణ్యవతి అందువల్లనే సంఘంలో ఎనలేని కీర్తిప్రతిష్ఠల నార్జించిన సత్పురుషుడు డాక్టరు సదాశివరావుగారిని పతిగా పొందగలిగారు. జయప్రదాంబగారు ఎంతో దానం చేసిన దొడ్డ ఇల్లాలు. అందువల్లనే విద్యాబుద్ధులలో సంఘంలో తులలేని పరువు ప్రతిష్ఠల నార్జించిన పంచరత్నాలను సంతానంగా పొందగలిగారు.

మంచి భర్తను, మంచి సంతానాన్ని పొందటం మాత్రమే కాదు. వారి వైద్యవృత్తిలో డాక్టర్ల కుటుంబంగా రూపొందింది. డాక్టరు దంపతులు వైద్యవృత్తిలో రాణించారు. ప్రజావైద్యశాల ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించారు. తమ ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు గూడా – మీలాగే డాక్టర్లయి, వైద్యవృత్తిని చేపట్టాలని ఆశించారు. వారి ఆశలకు అనుగుణంగానే వారంతా డాక్టర్లయ్యారు. దంపతులు వైద్యులయితే ఒకరికొకరు చేదోడువాదోడుగా బడి బాగా రాణించగలరని తమ జీవితంలోని రాణింపును బట్టి గూడా – భావించారు. డాక్టర్లనే అల్లుళ్లుగా, కోడళ్లుగా పొందాలని తలంచారు. అదృష్టవశాత్తు వారి ఆశలు, ఆశయాలు నెరవేరాయి. వారి కుటుంబం డాక్టర్ల కుటుంబంగా ప్రసిద్ధి చెందింది.

జయప్రదాంబగారు కృష్ణాజిల్లా కలువపాముల గ్రామంలో చలసాని తులశమ్మ, లక్ష్మీనారాయణుల నోముల పంటగా జన్మించారు. తలిదండ్రుల ప్రేమకు తోడు ఒక అగ్రజుడు, ఒక అనుజుడు తనను కంటికి రెప్పలా చూసుకుంటుండగా ఎంతకాలం బందరులో విద్యాభ్యాసం గావించారు. మద్రాసు నగరంలో డాక్టరు కోర్సు పూర్తి చేశారు. చలసాని దంపతులు తాము అల్లారుముద్దుగా పెంచిన తమ ఏకైక పుత్రికను 1949లో డాక్టరు కాసరనేని సదాశివరావుగారికిచ్చి వివాహం చేశారు. 1951లో ప్రారంభమైన ఈ దంపతుల ప్రజావైద్యశాల జిల్లాలోని ప్రజల నెందరినో గోగవిముక్తులను చేసింది. ఎందరో యువ డాక్టర్ల అభివృద్ధికి కారణమైంది.

జయప్రదాంబగారు ఆదర్శ గృహిణి. ఆదర్శ వైద్యులు. సదాశివరావుగారు ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. వారికి కుటుంబ బాధ్యతలు ఎక్కువ. నలుగురు తమ్ముళ్లను చదివించి అభివృద్ధికి తీసుకొని రావలసిన భారం వారి భుజస్కంధాలపై పడింది. తనకంటే చిన్నవాళ్లయిన వారి యోగక్షేమాలు చూడటం, వారికి సహాయ పడటం తన ధర్మంగా డాక్టరుగారు భావించారు.

వారందరు తమతమ జీవితాలలో స్థిరపడటానికి సాయపడ్డారు. తన శ్రీవారి ఆశయసాధనకు సహకరించటం తన కర్తవ్యంగా జయప్రదాంబగారు గూడా భావించారు. భార్యా భర్తలు ఒకరినొకరు అర్థం చేసుకొని, పరస్పరం సహకరించుకుంటూ సాగించే కుటుంబం నిజంగా ఆదర్శ కుటుంబం. డాక్టరుగారు కూడా డాక్టరమ్మ గారి బంధు మిత్రులనందరినీ ఎంతో అభిమానించేవారు. అందుకే వారిది ఆదర్శ దాంపత్యం.

సామాన్య గృహిణి గృహకృత్యాలు సక్రమంగా కీర్తినందుతుంది. ఉద్యోగ నిర్వహణ చేసే గృహిణికి రెండు బాధ్యతలు. ఒకవైపు గృహకృత్యాలు నిర్వర్తించాలి. మరోవైపు వృత్తిని నిర్వహించాలి. ఒకరకంగా ద్వ్యవధానం. ఈ రెండు కార్యక్రమాలను జయప్రదాంబగారు జయప్రదంగా నిర్వహించారు.

డాక్టరుగారి ఇల్లు ఎప్పుడూ బంధుమిత్రులతో కళకళలాడుతుండే వారందరికీ ఆ ఇంట్లో ప్రేమ పూర్వకమైన ఆతిథ్యం లభించేది. ఇంతేకాదు, డాక్టరుగారు తనకోసం వచ్చిన మిత్రులతో మాట్లాడుతూ, భోజన సమయసేవా అయితే, భోజనానికి ఉండమనేవారు. ముందు కబురు లేకుండా డాక్టరుగారు పార ఆహ్వానించిన వారికందరికీ భోజనాలు ఏర్పాటు చేయటం ఎంతటివారికై ఎంతో కష్టం. అయినా డాక్టరమ్మగారు వారి తల్లి తులశమ్మగారి సహకారంతో ఇంత చెరగని చిరునవ్వుతో వారందరికీ సంతృప్తి కలిగే రీతిలో భోజనపు ఏర్పాట్లు చేసేవారు. డాక్టరమ్మ గారి మరణానంతరం వారులేని లోటు – డాక్టరుగారికే కాదు – వారి ఆత్మీయులందరికీ అర్థమౌతున్నది. డాక్టరమ్మగారు లేని డాక్టరుగారి ఇల్లు ఎంతో బోసిగా, ఎందరు ఉన్నా శూన్యగృహంగా అనిపిస్తున్నది.

సదాశివరావుగారు చేసే పనులలో కొన్నిటిపట్ల డాక్టరమ్మగారికి ఇష్టం ఉండేది కాదు. ముఖ్యంగా డాక్టరుగారు రాజకీయాలలో దిగటం వారికి ఏమాత్రం ఇష్టం లేదు. అయినా తనకు ఇష్టం లేకపోయినా డాక్టరుగారు ఒక నిర్ణయ తీసుకున్న తర్వాత వారికి సహకరించటమే తన కర్తవ్యంగా భావించారు.

ప్రచార కార్యక్రమాలలో డాక్టరుగారు మునిగితేలుతున్నప్పుడు వారికి సహకరించటమే కాకుండా, ఒకవైపు ఆస్పత్రి నిర్వహిస్తూ, మరోవైపు కుటుంబ బాధ్యతలనన్నిటినీ నెరవేర్చేవారు.

జయప్రదాంబగారు ఆదర్శ గృహిణి మాత్రమే కాదు. ఆదర్శప్రాయమైన డాక్టరు గూడాక్టర్ తన వృత్తిని ఆమె పరమ పవిత్రంగా భావించేవారు. డాక్టరుగారి వలెనే వీరుగూడా మంచి హస్తవాసి గల డాక్టరుగా పేరుగాంచారు. వైద్యవృత్తిలో చక్కగా రాణించి మంచి కీర్తి నార్జించారు. ప్రజల మన్ననల నందుకున్నారు. రోగుల మనస్తత్వాన్ని, వారి అవసరాలను గుర్తించి వారి పట్ల ఎంతో ప్రేమను ప్రదర్శిస్తూ. సహాయకారిగా ప్రవర్తించేవారు. వారు వృత్తిలో జీవించి చివరి రోజువరకు వృత్తికే అంకితమయ్యారు. వారు మా C.T.Scan లో డైరక్టరుగా వ్యవహరించి మూడు సంవత్సరాలపాటు తమ అమూల్యమైన సలహాల నందించారు. ఉత్తేజాన్ని కల్గించారు.

కొందరు డాక్టరమ్మగారు ఫీజు విషయంలో నిక్కచ్చిగా ఉంటారని అనుకుంటుంటారు. నా దృష్టిలో వారు ఉదార స్వభావం గల డాక్టరు.

భర్త ప్రదర్శించే అవసరమైన ఔదార్యం వలన, వారితో పోల్చి, కొందరు ఈ రకంగా భావిస్తారుగాని జయప్రదాంబగారు రోగి స్థితిగతులను గ్రహించలేని వారు కాదు. ఉండవలసిన చోట ఉదారంగా ఉండని వారుకాదు.

మాత్రమే కాదు. ఆదర్శ గృహిణి మాత్రమే కాదు. ఆదర్శ డాక్టరు మాత్రమే కాదు. చాలా మితభాషి, నా శ్రేయోభిలాషి, గొప్ప సంఘ సేవాపరాయణురాలు కూడాక్టర్ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి కుమార్తె కొండాక్టర్.. పార్వతీదేవి గారితో కలసి వీరు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. 1970లో కస్తూరిబా స్మారక భవనం ఏర్పాటు చేయటంలో వీరు పార్వతీదేవిగారికి ఇంతింతనరాని సహకారాన్నందించారు. విద్యావిధానంలో ప్రముఖ భాగమైన అంగన్వాడి శిక్షణ విషయంలో వీరు చేసిన సేవలు ప్రశంసనీయాలు.

వైద్యరంగంలో, సాంఘిక సాంస్కృతిక సేవా రంగంలో సదాశివరావు గారు. లబ్ధ ప్రతిష్ఠులు. హిమవన్నగ సదృశులు. జయప్రదాంబగారు కాక మరొక సామాన్య స్త్రీ డాక్టరుగారి భార్య అయి ఉంటే డాక్టరు గారి మహోన్నత వ్యక్తిత్వం ముందు అనామకంగా మిగిలిపోయి ఉండేవారు. జయప్రదాంబగారు డాక్టరు గారి అడుగుజాడలలో నడుస్తూనే తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకున్నారు. తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ కృషి ఉంటుందంటారు. గృహిణిగా, డాక్టరుగా తాను నిరంతరం శ్రమిస్తూ డాక్టరుగారి కీర్తి వాడవాడలా వ్యాపించటానికి జయప్రదాంబగారు ఎంతో సహకరించారు. నిజం చెప్పాలంటే వారి కీర్తిప్రతిష్ఠలలో అధికభాగం డాక్టరమ్మ గారిదే.

జయప్రదాంబగారు అదృష్టవంతురాలు. కీర్తి ప్రతిష్ఠల నార్జించిన భర్త, అభివృద్ధి మార్గంలో పయనిస్తున్న సంతానం, జీవితంలో తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించాననే సంతృప్తి. ఇంతకు మించిన అదృష్టం ఏముంటుంది?

అయితే జయప్రదాంబగారు దుఃఖం ఎరుగని వారుకాదు. తాను ప్రాణపదంగా ప్రేమించిన తన అన్న కుమార్తె ఆషా అకాల మరణం పాలయింది. తాను, తన భర్త ప్రసిద్ధి చెందిన వైద్యులై ఉండికూడా ఆషాకుమారిని రోగరాక్షసి రోజురోజుకు క్రుంగదీస్తుంటే మృత్యుదేవత ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో పడిపోవటం దురదృష్టమే. తానెంతగానో అభిమానిస్తున్న తన అన్న తన ఇంట్లోనే, గుండెజబ్బుతో అకస్మాత్తుగా అస్తమించటం దుఃఖదాయకమే ఆషా స్మృతి చిహ్నంగా వైద్యశాల భవనాన్ని నిర్మించి, ఆషాకు అత్యంత ప్రీతిపాత్రమైన సాహిత్యసభలు ఆమె జన్మదినాన జరిపిస్తూ ఎలాగో ఆ దుఃఖాన్ని దిగమ్రింగగలిగారుగాని తన అన్నగారి మరణాన్ని జయప్రదాంబ గారు భరించలేకపోయారు. మనస్తాపంతో ఎంతో క్రుంగిపోయారు. జయప్రదాంబగారి మరణానికి ఆమెకు శారీరకంగా సంభవించిన జబ్బే కాకుండా మానసికంగా కలిగిన సోదర మరణవేదన గూడా కారణమైందని నా భావం.

మనిషి మంచితనం మరణం వలన గూడా తెలుస్తుందంటారు. జయప్రదాంబగారు కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడినా పరమపవిత్రమైన విజయదశమి పర్వదినాన 6-10-92వ తేదీన తనువు చాలించారు. వారి మరణవార్త వ్యాపించి లక్ష్మీపురంలోని డాక్టరుగారి గృహ ప్రాంగణం జన సమూహంతో నిండిపోయింది. గుంటూరు నుండేకాక తెనాలి, విజయవాడ, చిలకలూరిపేట మొదలైన అనేక పట్టణాల నుండి చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి వారి అంతిమ దర్శనం కోసం వేలాది మంది తరలి వచ్చారు. బంధుమిత్రులే కాక సహవ్రతులైన వైద్యులు, విద్యనేర్చిన శిష్యులు ఎందరో వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. వయోవృద్ధులు సైతం శ్మశానవాటికి విచ్చేసి కన్నీటితో తుదివీడ్కోలు చెప్పారు. ఇటీవలి కాలంలో ఏ డాక్టరుకూ జరుగనంతటి ఘనమైన తుదివీడ్కోలు అది.

నాకు డాక్టరు దంపతుల పట్ల అపారమైన గౌరవం ఉంది. వారి పిల్లలపై అమితమైన వాత్సల్యం ఉంది. వారి కుటుంబానికి డాక్టరమ్మగారి లేని లోటు ఎవరూ తీర్చలేనిది. అప్పుడే డాక్టరమ్మగారు మనలను వదలివెళ్లి సంవత్సరం గడచి పోయింది.

వారి స్మృతి చిహ్నంగా ఈ సంచిక వెలువరించటం సముచితమైన సత్కార్యమే. అయితే డాక్టరుగారి కుటుంబం పట్ల అధిక గౌరవం కలిగిన వ్యక్తిగా వారి కుటుంబ సభ్యులకు నాదొక విన్నపం. డాక్టరమ్మగారికి ఒక శాశ్వత స్మృతి చిహ్నాన్ని ఏర్పాటుచేయమనేనా విన్నపం. డాక్టరమ్మ గారి పేరు ఒక విద్యాసంస్థగాని, మరొక సేవా సంస్థనుగాని ఏర్పాటు చేయడానికి వారు పూనుకుంటే హార్దికంగా, ఆర్థికంగా వారికి నా శక్తిమేరకు సహకరించాలనే నా కోరికను అక్షరబద్ధం చేస్తున్నాను. డాక్టరమ్మగారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

శ్రద్ధాంజలి

– డాక్టర్ (శ్రీమతి) ఝాన్సీ వాణి చలసాని

(చలసాని వారి కోడలు – చలసాని వారి ఆడపడుచైన డాక్టర్ జయప్రదగారి స్ఫూర్తితో వైద్యవృత్తిని స్వీకరించారు.)

''కట్నం, కానుకలు లేని కమ్మ పెండ్లి'' అని ఒక తెలుగు డెయిలీలో వార్త చదివినపుడు – పూర్తిగా పరిణతి చెందని మనస్సు గల విద్యార్థిని నేను ఆలోచన – కన్న ఆవేశమే హెచ్చుగా అ వయస్సు అపుడు నాది. యుక్తవయస్సులో ఉన్న యిద్దరు వ్యక్తులు జీవిత పర్యంతం సమభాగస్వాములుగా కలసి జీవించాలి అనే నిర్ణయానికి ఆది, అంతం కూడా పెండ్లి అనే వ్యవస్థ కదా అని ఊహించి ఉబలాటపడే తత్వం కల డ్రీమర్‌ని. మరి యీ యిద్దరిలో స్త్రీని కట్నకానుకలు లేకపోతే పూర్తి వ్యక్తిగా గుర్తించని సమాజం మీద కసి పెంచుకొని అవకాశం దొరికినపుడంతా కట్నం అడిగే వ్యక్తిని పెండ్లి చేసికోవద్దు అని గొంతు చించుకునే మిడిమిడి జ్ఞానం కల దానిని.

ఈ నేపథ్యంలో, సుమారు నాలుగున్నర దశాబ్దాల క్రితం డెయిలీలోని పై వార్తతో చలించిపోయి ఎవరా డాక్టరు సదాశివరావు జయప్రదలు? వారిని చూచి తీరవలసిందేనని స్నేహితులతో చర్చించేటప్పుడు వారిద్దరూ అసిస్టెంట్ అండ్ హౌస్ సర్జనులుగా నేను చదివే ఇన్స్టిట్యూట్‌కు వస్తారని ఊహించలేదు. జరిగింది మా తొలి పరిచయం ఈ ఆదర్శ దంపతులతో.

తరువాత కొన్ని సం॥లకు నాకు కూడా వారి మార్గంలోనే వివాహమవడం – మావారు ఆమెకు వరుసకు సోదరుడవడం – ప్రక్కప్రక్క పట్టణాలలో ప్రాక్టీసు పెట్టడం– తరచుగా స్నేహబాంధవ్యాలతో కలుసుకొనడం –అంతా మధుర స్మృతులతో కూడిన జరిగిపోయిన చరిత్ర. వారి వ్యక్తిత్వం మాటకొస్తే నిరాడం బరత్వం, నిదానంతో కూడిన మితభాషి యింటికి వెళ్ళిన ప్రతిసారీ భోజనం చేయకుండా వెళ్ళనీయని ఆతిథ్యం.

కూతురుగా – తల్లిదండ్రులకు చివరవరకూ అండగా నిలచి కన్నవారి బాధ్యతలను విస్మరించని ఆడబిడ్డ, భార్యగా – నిజమైన అర్ధాంగిగా – Arnold గారన్నట్లు "With woman the Heart argues nor the mind" అనే సూక్తిని నిజం చేస్తూ.

ప్రతి successful man వెనుక ఒక స్త్రీ ఉంటుంది అనే లోకోక్తి ప్రకారంగా డాక్టర్ సదాశివరావుగార్కి వృత్తిపరంగానే కాక ఆయన రాజకీయ సాంఘిక జీవితంలో కూడా తెర వెనుక నుండి ప్రోత్సహించిన భాగస్వామి. తల్లిగా తనకంటే ఏ విధంగా తక్కువ గాకుండా బిడ్డలను తయారుచేసిన బాధ్యతగల అమ్మ. అటు వైద్యవృత్తి, యిటు గృహబాధ్యతలు మధ్యలో కొన్ని సాంఘిక కార్యక్రమాలలో పాల్గొని అన్నిటిని సమర్ధంగా నిర్వహించగలిగిన ఆదర్శమహిళ..



1978 - గురువులు ప్రొ.డి.జె. రెడ్డిగార్లతో

''అందరి ఆరోగ్యాన్ని గురించి జీవితమంతా శ్రమపడిన ఆమె కొంత కాలంగా అనారోగ్యమునకు గురి అయి కొంత విసుగు చెంది ఉండవచ్చును. చెందిన జీవితం గ్రంథానికి మరణం చివరి ప్రకరణం'' అంటారు కదా! అందుకేనేమో విసుగు చెంది వెళ్ళిపోయింది జయప్రదగారు! ఆమె లేరు ఇక భౌతికంగా!! కానీ, Rowland "When a man makes a woman his wife it is the biggest compliment he can pay". మరి 4 1/2 దశాబ్దాల నాడే వివాహం చేసికొని సమకాలీనులకు మార్గదర్శకుడయిన డాక్టర్ సదాశివరావుగారి ద్వారాను – తల్లిదండ్రుల అడుగుజాడలలో అందరు వైద్యవృత్తిని స్వీకరించి ప్రజాసేవ చేస్తున్న బిడ్డల ద్వారాను ఆమె మృతజీవిగా జీవిస్తూనే ఉంటారు. అలా జీవించేందుకు అన్ని అర్హతలు సంపాదించుకొని మరీ వెళ్లిపోయిన కీ॥శే॥ డాక్టర్ జయగారికి యిదే నా శ్రద్ధాంజలి!

HOMAGE TO DR. SMT. K. JAYAPRADAMBA

–Seetha Kamaraj

(Well known social worker, wife of late Kammaraj of Poorna Pictures, Vijayawada)

Dr. Smt. K. Jayapradamba was a humanist, social worker and a doctor. Her integrated personality smilingly invites everyone without formal invitation. She had combined Social work and her Medical profession, for the welfare of women and children. She was an embodiment of good qualities like kindness, love for the poor and compassion for women. No doubt she was a well known social worker in her area, but with distinct qualities of patience, absorbing controversies and co-operating with other's ideas, yet she used to emphasise her point of view, which is always valued by people and acceptable to everyone.

First I met her along with Smt. Pramila Pandit Barooah, the then General Secretary of Indian Council for Child Welfare, New Delhi and with few local leaders like Mrs. Yegnanarayana, social worker in Guntur town and with Mr. R. Chittiah, life member of Indian Council for Child Welfare, New Delhi, from East Godavari District. Having come to know that she was enthusiastic to work for the cyclone affected people in 1978, we went to request her to become the

Chairman of the Guntur District Balwadi Committee in Cyclone Area. Not considering any status and power, she readily accepted the responsibility of organising the Balwadis, identifying the needy people in different parts of the District.

While running the Balwadis in Guntur District, she combined her social work and medical practice without any profit and benefit in all the ten villages and attracted not only the teacher workers and whole community in those villages. Within a short period, she made place available for establishing Balwadis and run those schools effectively till her last breath. She was a lover of children irrespective of caste, creed and colour.

Her suggestions and comments about the work are not only guidence to others, but very practical. We face several problems when we really are working. But we do not have any problem if we do things on paper. I had great admiration for her approach in Social Work.

She was very shy and kind – hearted women, libera in her approach to help the people in need. Yet she sometimes used to teach discipline softly. She had nearly two decades of experience of running the schools along with me. Inever had any conflicting ideas, controversial approach in service and difference of opinion with her. She was always accommodative, sometimes assertive and convincible person.

I remember when my professor of Social Work used to say that "I could not do social work sitting in the rooms", but I could show the example of Dr. Smt. K. Jayapradamba, who sat in her chair in a room, did a lot of service to the poor, the suffering and the children. Her services are innumerable and laudable.



She was a member of Country Womens Association, and she invisibly contributed her mite for the cause of women both near and far. She understood the status of women so well and worked for downtrodden, who are depressed and ill-treated and neglected.

I remember her last working day in her hospital, though she was heavily suffering by fever and cold, still she was answering the points of mine, as well as looking into the conditions of the pregnant women and checking the patients and writing prescriptions to them. I have yet to see woman being a good and hard worker for the welfare of poor, inspite of her deteriorating health, but presenting herself cheerful, active and enthusiastic to serve the people.

నివాళులు
డాక్టర్ శ్రీమతి కె.జయప్రదాంబ

– సీతా కామరాజ్

(ప్రముఖ సంఘసేవకురాలు, విజయవాడ పూర్ణ పిక్చర్స్ దివంగత కమ్మరాజు సతీమణి)

శ్రీమతి కె.జయప్రదాంబ మానవతావాది, సంఘసేవకురాలు, వైద్యురాలు. అధికారిక ఆహ్వానం లేకుండానే అందరినీ చిరునవ్వుతో ఆహ్వానించే ఆమె వ్యక్తిత్వం. మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ఆమె సోషల్ వర్క్, తన వైద్య వృత్తిని మిళితం చేసింది. దయ, పేదల పట్ల ప్రేమ, స్త్రీల పట్ల కరుణ వంటి మంచి లక్షణాలకు ఆమె ప్రతిరూపం. నిస్సందేహంగా ఆమె తన ప్రాంతంలో సుప్రసిద్ధ సంఘ సేవకురాలు, కానీ సహనం, వివాదాలను స్వీకరించడం, ఇతరుల ఆలోచనలకు సహకరించడం వంటి విభిన్న లక్షణాలను కలిగి ఉంది, అయినప్పటికీ ఆమె ఎల్లప్పుడూ ప్రజలచే విలువ ఇవ్వబడే, అందరికీ ఆమోదయోగ్యమైన తన దృక్పథానికి ప్రాధాన్యత ఇచ్చేది.

మొదట నేను ఆమెను అప్పటి ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్, న్యూఢిల్లీ జనరల్ సెక్రటరీ శ్రీమతి ప్రమీలా పండిట్ బారువా, గుంటూరు పట్టణంలోని సామాజిక కార్యకర్త శ్రీమతి యజ్ఞనారాయణ, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ లైఫ్ మెంబర్ శ్రీ ఆర్.చిట్టయ్యతో కలిశాను. 1978లో తుఫాను బాధితుల కోసం పనిచేయడానికి ఆమె ఉత్సాహంగా ఉన్నారని తెలుసుకున్న మేము ఆమెను తుఫాను ప్రాంతంలో గుంటూరు జిల్లా బాల్వాడీ కమిటీ చైర్మన్ కావాలని కోరడానికి వెళ్ళాము. ఏ హోదాను, అధికారాన్ని పరిగణనలోకి తీసుకోకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిరుపేదలను గుర్తించి బాల్వాడీలను నిర్వహించే బాధ్యతను ఆమె వెంటనే స్వీకరించారు.

గుంటూరు జిల్లాలో బాల్వాడీలను నడుపుతూనే, పది గ్రామాలలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సామాజిక సేవను, వైద్య వృత్తిని మేళవించి, ఆ

గ్రామాల్లోని ఉపాధ్యాయ కార్మికులను, యావత్ సమాజాన్ని ఆకర్షించింది. అనతికాలంలోనే బాల్వాడీల స్థాపనకు, తన చివరి శ్వాస వరకు ఆ పాఠశాలలను సమర్థవంతంగా నడపడానికి అవకాశం కల్పించారు. కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా ఆమె పిల్లల ప్రేమికురాలు.

రచన గురించి ఆమె సలహాలు, వ్యాఖ్యలు ఇతరులకు మార్గదర్శకంగా ఉండటమే కాకుండా, చాలా ఆచరణాత్మకంగా ఉంటాయి. మనం నిజంగా పనిచేసేటప్పుడు అనేక సమస్యలను ఎదుర్కొంటాం. కానీ కాగితాలకే పనులు చేస్తే మనకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సోషల్ వర్క్ లో ఆమె వైఖరి పట్ల నాకు చాలా అభిమానం ఉండేది.

ఆమె చాలా సిగ్గుపడేది, దయగలది – హృదయం గల మహిళలు, అవసరమైన వ్యక్తులకు సహాయం చేసే విధానంలో లిబెరా. అయినా ఆమె అప్పుడప్పుడు క్రమశిక్షణ నేర్పేది. నాతో పాటు పాఠశాలలను నడిపిన అనుభవం ఆమెకు దాదాపు రెండు దశాబ్దాల అనుభవం ఉంది. ఆమెకు విరుద్ధమైన ఆలోచనలు, సేవలో వివాదాస్పద వైఖరి, ఆమెతో అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఆమె ఎల్లప్పుడూ సహృదయతగా, కొన్నిసార్లు దృఢంగా, నమ్మదగిన వ్యక్తిగా ఉండేది.

"నేను గదుల్లో కూర్చొని సామాజిక సేవ చేయలేను" అని మా సోషల్ వర్క్ ప్రొఫెసర్ అన్నప్పుడు నాకు గుర్తుంది, కానీ ఒక గదిలో కుర్చీలో కూర్చొని పేదలకు, బాధితులకు, పిల్లలకు ఎంతో సేవ చేసిన డాక్టర్ శ్రీమతి కె.జయప్రదాంబ ఉదాహరణను నేను చూపించగలిగాను. ఆమె సేవలు ఎనలేనివి, ప్రశంసనీయం.

కంట్రీ ఉమెన్స్ అసోషియేషన్ సభ్యురాలిగా ఉన్న ఆమె దగ్గర, సుదూర మహిళల కోసం తన వంతు కృషి చేశారు. మహిళల స్థితిగతులను బాగా అర్థం చేసుకుని, అణగారిన, నిర్లక్ష్యానికి గురైన అణగారిన వర్గాల కోసం కృషి చేశారు.

జ్వరం, జలుబుతో తీవ్రంగా బాధపడుతున్నప్పటికీ ఆసుపత్రిలో ఆమె చివరి పనిదినం నాకు గుర్తుంది, అయినప్పటికీ ఆమె నా ప్రశ్నలకు సమాధానాలు ఇస్తోంది, అలాగే గర్భిణీ స్త్రీల పరిస్థితులను పరిశీలించి రోగులను తనిఖీ చేయడం, వారికి ప్రిస్క్రిప్షన్లు రాయడం. ఆరోగ్యం క్షీణించినప్పటికీ పేదల సంక్షేమం కోసం మంచి, కష్టపడి పనిచేస్తూ, ఉల్లాసంగా, చురుకుగా, ఉత్సాహవంతురాలిగా ప్రజలకు సేవ చేయడానికి ఉత్సాహవంతురాలైన మహిళను నేను ఇంతవరకు చూడలేదు.

మా ఆడపడుచు

బాలబంధు

(కవి,గాయక, నర్తక, నటశేఖరులు. కల్లా కపటమెరుగని నిత్యబాలకులు)

మా కృష్ణా మండలం ఆడపడుచు
డాక్టరు కాసరనేని జయప్రదాంబ.
ఉత్తమ ఇల్లాలు
ఉన్నత భావప్రపూర్ణ, అన్నపూర్ణ.
భర్త,డాక్టర్ కాసరనేని
సదాశివరావుగారికి
దీటైన భార్య, ధీరస్వభావ
ఐదుగురు సంతానాన్ని
అద్భుత సంతానాన్ని కన్న
బంగారు కడుపు ఆమెది
పతిని కట్నమిచ్చి కొనలేదు ఆమె
పల్లెత్తు మాట ఆయనతో
పడలేదు ఆమె
అతికినట్టు ఏర్పడిన
ఆదర్శ దాంపత్యం వారిది
వైద్యసేవలో కడుదిట్టలు
పట్టినదెల్ల బంగారం చేసిన పట్టులు
సాహిత్యాభిరుచికి తావలం వారు
బహుశా కర్షక కవిబాబు అందుకు
కారణం కావచ్చు.
ఆదరాభిమానానికి, అనురాగానికి
ఆదర్శం వారు.
అందరి గౌరవాభిమానాన్ని
చూరగొన్నారు.
ధన్యులు, దయాస్వాములు
నేడు సోదరి ప్రథమ వర్ధంతి
నాడు నాడుల వారు
కూడినారీ భవంతి
జయప్రదాంబ అజరామర
జగత్కల్యాణ శోభ ఇద్ధర!

మరుపుకురాని మనిషి

డాక్టర్ జయప్రదాంబగారు

డాక్టర్. ఎ. సావిత్రి

(గుంటూరు మెడికల్ కాలేజీలో స్త్రీవైద్య విభాగానికి ఆచార్యులుగా చేసారు. జయప్రదగారికి వైద్యంలో వలసిన సలహా, సహకారం అందించినవారు.)

డాక్టర్ జయప్రదాంబ గారు లేరంటే నాకు నమ్మశక్యం కాకుండా ఉంది. ఇప్పటికీ! 'అమ్మ సాంవత్సరీకం సందర్భంలో స్మారక సంచికను వేయాలనుకుంటున్నాం. అమ్మను గురించి మీరేమైనా రాస్తే అందులో చేయాలని ఉంది?" అని జయప్రదాంబగారి పెద్దమ్మాయి డాక్టర్ రమాబాల అడిగినప్పుడు' – ‘‘ఏమిటి? జయప్రదాంబగారు ఈ లోకం వదిలి వెళ్లిపోయి సంవత్సర కాలం గడిచిపోయిందా?" అని అన్నాను. ఆశ్చర్యంతో పాటు మనస్సు ఎంతగానో బాధపడింది ఆమె అలా అడిగినప్పుడు.

నిజంగా ఆమె చనిపోయిందంటే నాకు నమ్మకం కుదరటం లేదు. దీనికి కారణం ఆమె ఈ లోకం వదిలి వెళ్ళినప్పుడు నేను మా అక్కగారిని చూడ్డానికి మద్రాసు వెళ్ళాను. అక్కడ నుంచి వచ్చాక గాని నాకీ వార్త తెలియలేదు. తెలుసుకొని ఎంతో బాధ పడ్డాను.

డాక్టర్ జయప్రదాంబగారు నాకు గత 35 సంవత్సరాలుగా తెలుసు. తెలుసు అంటే ఊరికే తెలియడం కాదు – మంచి మిత్రులం కూడాను! అతి సన్నిహిత మిత్రులం!! జయప్రదాంబగారు నా మనస్సులో మెదిలినప్పుడల్లా ఎంతో సంతోషంగా ఉండే ఆ నవ్వు మొహం– నా ముందు నిలబడి పలకరించినట్టుగా వుంటుంది. ఆమె ఆ రూపం నా హృదయ ఫలకం నుంచి ఎప్పటికీ చెదిరి పోనంత బలంగా గూడు కట్టుకొని వుంది.

డాక్టర్ జయప్రదాంబగారిని చూసినప్పుడల్లా నాకు ఒకందుకు ఎంతో ఆనందంగా వుండేది. మంచి డాక్టరుగా పేరు తెచ్చుకున్న ఈమెకు మంచి గృహిణిగా, ఆదర్శమైన తల్లిగా, పిల్లల విద్యాబుద్ధుల విషయంలో జాగ్రత్త తీసుకునే ఇంతటి ఓపిక, ఓర్మి, ఆమెకు ఎలా సంప్రాప్తించాయోనని అబ్బురపడుతూ వుండేదాన్ని! ఆశ్చర్యం కూడా వేసేది!

ఆమె పిల్లలంతా ఈనాడు పేరెన్నిక గాంచిన డాక్టర్లుగా తయారయ్యారంటే– దీని వెనక ఆమె కృషి లేక పోలేదు. జయప్రదాంబగారు తన పిల్లలంటే ఎంతో ప్రేమగా ఉండేది. వాళ్ళ మీద, వాళ్ళ తెలివి తేటల మీద ఆమెకు ఎంతో నమ్మకం ఉండేది.

ఆమె అప్పుడప్పుడు సెకండ్ ఒపీనియన్ కోసం నన్ను ఆహ్వానిస్తూ ఉండేవారు. నేనంటే ఆమెకు ఎంతో నమ్మకం, ఎంతో ప్రేమ. ఆమె మోహంలో తాండవించే చిరునవ్వు ఒక్కటి చాలు ఆమె అతినిర్మల హృదయాన్ని గురించి అంచనా వేయడానికి!

ఆమె వైద్య వృత్తిని ఒక అంకిత భావంతో చూసేవారు. పేషెంట్లు అంటే ఆమెకు ఎంతో ప్రేమ! ఆమె చూపు, ఆమె మాట – రోగులకు ఎంతో ధైర్యాన్ని కల్పించేవి! తను అనారోగ్యంగా వున్నప్పుడు నాకు కబురు బెట్టేవారు. చాలా సందర్భాలలో తను ముక్కుతూ, మూలుగుతూనే కార్లో నాదగ్గరి కొచ్చి తీసుకెళ్ళేవారు. చికిత్స చేసే సమయంలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చెయ్యకుండా రోగుల పక్కన కూర్చునే వారు! ఆమెలోని ఈ అద్భుత గుణాన్ని నేనెప్పటికీ మరచిపోలేను. ఒకసారి వైద్యం చేయించుకున్న వాళ్ళెవరూ ఆమెను మరచి పోలేరు, ఆమె నవ్వు మోహాన్ని అసలే మరచిపోలేరు. పుడమితల్లి సహనం ఆమెలో ఇమిడివున్నదా అన్నంత ఆశ్చర్యం వేస్తుంది ఆమె మొహం వైపు కాసేపు పరిశీలనగా చూస్తే! ఆమె మొహంలో అద్భుతమైన ప్రశాంతత దోబూచులాడుతూ ఉండేది!

ఆమెను ఇప్పుడు తలుచుకుంటూ ఉంటే చెప్పనలవిగాని బాధ మనస్సును పట్టి పీడిస్తూ ఉంటుంది. అందుకే నాకు డాక్టర్ జయప్రదాంబను మరచిపోవాలంటే మరపుకు రావడంలేదు.

ఆమె మా ఇంట్లో జరిగే వేడుకలకు, వినోదాలకూ తప్పనిసరిగా వస్తూ వుండే వారు. ఇక వాళ్ళింట్లో జరిగే ప్రతి చిన్న పార్టీకి నేను హాజరుకావలసిందే! పెద్దలు ఊరుకున్నా ఆ ఇంట్లో వున్న పిన్నలు నేను వెళ్ళకపోతే ఊరుకోరు. డాక్టర్ రమాబాల, డాక్టర్ ఉషాబాల, కోడలు డాక్టర్ శ్రీవల్లి – అందరూ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. వీళ్ళ పిల్లలందరి జన్మ నక్షత్రాలు నా చేతుల్లో వున్నాయంటే ఇందులో అతిశయోక్తి లేదనుకుంటాను.



1980 - S.N. మిశ్రా, విదేశాంగ మంత్రి

సాధారణంగా జీవితంలో ప్రతిఒక్కరికీ సమస్యలనేవి ఉండటం సహజం. సమస్యలు ఎదురైనప్పుడు వాటి ప్రభావం మనమీద కాస్తా కూస్తో కన్పిస్తుంది. నాకు ఆశ్చర్యాన్ని కలిగించే విషయమేమిటంటే – ఎప్పుడు కన్పించినా, నేనెప్పుడూ చూసినా నిత్యం నాకు నవ్వు మొహంతో తారస పడేవారు. మచ్చుకైనా ఆమె మొహం మీద విషాదరేఖలు కన్పించేవి కాదు.

ఇది గొప్ప గుణం కాదంటారా ?

ఇది ఆమెలోని అద్భుతశక్తికి నిదర్శనం అని నేనంటాను.

నేను ప్రారంభంలోనే అన్నట్టు ఆమె ఈ లోకం వదిలి పోయిందంటే నమ్మశక్యం కాకుండా వుంది. ఇవ్వాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి – ఆమె మా ఇంటి కొచ్చి 'మా ఇంట్లో ఫలానా ఫంక్షన్ వుంది. మీరు తప్పక రావాలి సుమా!' అని చెప్పడానికి వస్తారని నాకేదో ఒక పిచ్చి నమ్మకం ఇప్పటికీ వుంది.

ఏది ఏమైనా అందరూ ఘంటాపథంగా డాక్టర్ జయప్రదాంబగారు ఈ లోకంలో లేరు అని ఎంత చెప్పినా నేను నమ్మడానికి సిద్ధంగా లేను. ఆమె సర్వదా నా స్మృతిపథంలో నవ్వు మొహంతో కన్పిస్తూనే వుంటుంది.

జయప్రద గారికి చావులేదు.

ఆమె సదా మనందరి మధ్య జీవిస్తూనే వుంటుంది. ఆమె ఎప్పటికీ మరపురాని మనిషి!

బాష్పాంజలి

– ఆర్. విమల కుమారి

(ప్రజా వైద్యశాలలో చిరకాలంగా పనిచేస్తున్న నర్సులు 'చివరి రోజులలో సేవలు జేసిన అదృష్టవంతులు)

అమ్మా నా యెడల నీవు చేసిన మేలు మరువలేనిది. నేను 3–2– 1965 లో హాస్పిటలో నర్సుగా చేరాను. అప్పటి నుండి ఇప్పటికి మీ నర్సింగ్ హెూమ్లోనే పని చేస్తున్నాను. అప్పటి నుండి ఇప్పటివరకు మెడికల్ గా నన్ను, నా బిడ్డలను బాగా చూసారు. నాకు 1966 లో వివాహము అయింది. 1966లోనే నాకు ఒక పెద్ద ఆపరేషన్ జరిగినది. నాకు చాలా పెద్ద జబ్బు వున్నదని మీరు చెప్పారు. నా ఆర్థిక పరిస్థితి తెలిసి ఎక్కువ కాలం వైద్యము జరగాలని నన్ను మీరుగా తీసుకువెళ్ళి గవర్నమెంటు హాస్పటల్లో అయ్యగారు వార్డులో పెట్టుకొని చాలా శ్రద్ధగా వైద్యము జరిపించినారు. మీ దయవలన నాకు జబ్బు నయమైనది.



1951 – ప్రాక్టీసు ప్రారంభం

వెంటనే మీరు నాకు మళ్లీ పని కల్పించారు. ఆ జబ్బు వుంటే నాకు పిల్లలు పుట్టరని చెప్పారు. కాని మీ దయవలన ఇద్దరు బిడ్డలు కల్గినారు. చల్లగా వున్నారు. మీరు మా మీద కోపగించుకున్నా అవి మాకు దీవనలుగా ఉండేవి.

నేను నేనుగా, ఇద్దరు బిడ్డలకు తల్లిగా ఆరోగ్యముగా వుంటే మీ దయ వలన, ఆ దేవుడి దయవలన, ఇప్పటి వరకు చల్లగా వున్నాను. కాని మీరు మమ్మల్ని ఇంత తొందరగా వదలి వెళ్తారనుకోలేదు. మీరు చేసిన మేలుకు నేను మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో నాకు అర్థం కావటంలేదు. మీరు నన్ను అమ్మ కంటే మిన్నగా చూశారు. ఇప్పుడు నేను మీ ఆశీస్సులు ఎలా పొందాలో అర్థం కావటం లేదు. ఇంక మీదట మీరు ఏలోకంలో వున్నా నన్ను నా బిడ్డలను దీవిస్తున్నారని భావిస్తాను. మీ పాదాలకు నమస్కరించి ఇంతటితో ముగిస్తున్నాను.

యమ్. గ్రేస్ మోనికా

యమ్. మేరీ, నర్సులు

ఘనమైన తల్లి మమ్ములను విడచి ఒక సంవత్సరం అయినది. వారు మావద్దనే మా వెనువెంటనే ఉన్నట్లుగ యున్నది. మా సుఖదుఃఖములలో ఆమె మాకు ఎంతో సహాయకారిగా ఉన్నారు. వైద్యములో మాకు తెలియక ఎన్నో తప్పులు చేసినను మమ్ములను కోపగించుకున్నా మాకు దీవెనలుగ ఉండేవి. డాక్టరమ్మగారు మా ఆర్థిక పరిస్థితులు తెలిసి మాకు ఎంతో సహాయపడినారు. మమ్మల్ని అమ్మ కంటే మిన్నగా చూసినారు. మా బిడ్డల వివాహ విషయాలలో స్వయంగా శ్రద్ధ చూపినారు. మేము మా నిత్యజీవితములో మిమ్మల్ని మరచిపోలేము. మీరు ఏ లోకములో ఉన్నను మా హృదయముల నిండుగ నిలచియున్నారు తల్లీ!

చిరు దరహాసం

ఆర్. బసవపున్నమ్మ

అదే తొలిసారిగా ప్రజావైద్యశాలలో అడుగుపెట్టటం.

డాక్టరు దంపతులు వచ్చే సమయం దగ్గర పడుతూంది..

నర్సులు, ఆయాలు, స్వీపర్లు హడావిడిగా వున్నారు. అమ్మ గారొస్తే ఊరుకోరు. ఏమిటి, ఇంకా ఆ పోగు అక్కడే వుంచావే?" అన్నపూర్ణమ్మ కేక.

"అయ్యో! ఈ బత్తాయి తొక్కలు ఎవరో కాలువలో వేసారు. అమ్మగారు. సూస్తే ఇంకేమయినా వుందా" – అంటూ కాలువలో చీపురుతో గబగబా వాలుకు లాక్కెళ్ళాడు స్వీపరు.

"ఈ స్తంభానికి ప్లాస్టరు ముక్కలు అతికించిందెవర్రా? అమ్మగారు చూస్తే అతికించిన వాళ్ళనీ, అలాగే వుంచిన వాళ్ళనీ చివాట్లేస్తారు" అని నర్సు అంటూండగానే ఆయా ప్లాస్టరు ముక్కల్ని లాగేసింది.

అయితే అంతా డాక్టరమ్మగారేనా; డాక్టరుగారేమీ అనరా అనే సందేహం వచ్చింది. పరిసరాల శుభ్రత విషయంలో డాక్టరమ్మగారు పట్టించుకున్నంతగా డాక్టరుగారు పట్టించుకోరు కాబోలు అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను.

అప్పటివరకూ నేను డాక్టరమ్మగారిని చూచి ఎరుగను. అసలీ డాక్టరమ్మ గారు ఎలా వుంటారు ?

ఎందుకిలా డాక్టరమ్మ గారొస్తున్నారంటే భయపడుతున్నారు?
బాగా ఒడ్డూ పొడవూ వుంటారా? సీరియస్ గా వుంటారా?

ఇలా ఆలోచనలు చేస్తూండగానే అప్పటివరకు కబుర్లు చెప్పుకుంటున్న లేడి పేషెంట్లు గప్ చుప్!

ఇంతలో మెల్లగా, హుందాగా అంబాసిడర్ కారు పోర్టికోలోకి వచ్చి ఆగింది.

అందరితో పాటు నేనూ లేచి నిల్చున్నా. నేను డాక్టరమ్మ గారివైపే చూస్తున్నా.

డాక్టర్ జయప్రదాంబగారు చాలా సీదా సాదాగా వున్నారు. భారీగా లేదు; చిన్నగా వున్నారు.

చదువుకున్నవాళ్ళు, అందులో బాగా ప్రాక్టీసు వున్న డాక్టరు ఇంత సీదాసాదాగా ఉండవచ్చా అనుకున్నా.

ఇంత చిన్న సైజు డాక్టరమ్మ వస్తూంటే అంత పెద్ద హడావిడి ఎందుకు చేశారో అర్థం కాలేదు.

డాక్టరు జయప్రదాంబగారు కారు దిగి మెల్లగా మెట్లెక్కుతూ ఫ్లోరింగ్ వైపు చూశారు. రోగులు పెట్టే నమస్కారాలకు ఆమె చిరునవ్వే ప్రతి నమస్కారం.

పేషెంట్ల ముఖాల్లోకి చిరునవ్వుతో చూస్తూనే ఆమె చూపు గ్రిల్లు మీదికి, అక్కణ్ణుంచి గోడ మీదికి, ఆ పైన సీలింగు మీదికి మళ్లించారు.

ఒకరిద్దరు పేషెంట్లను వరండాలోనే ఏదో మెల్లగా అడిగారు. సమాధానాలు విన్పించాయి గాని డాక్టరమ్మగారి ప్రశ్నలు మాత్రం నాకు విన్పించలేదు.

ఇంత మెల్లగా మాట్లాడే డాక్టరమ్మగారంటే అంతా ఎందుకంత భయపడుతున్నారు?

ఏమో నాకేమీ అర్థంకాలేదు.

ఎవరో బంధువులు హాస్పిటల్లో వుంటే అక్కడకు వచ్చాను నేను. అప్పుడు నేను కాలేజీలో బి.యస్సీ. చదువుతున్నా.

అవుట్ పేషెంట్ల హడావిడి తగ్గిన తరువాత మెల్లగా రౌండ్సుకు వచ్చారు డాక్టరు జయప్రదాంబగారు.

అటు రోగినీ, ఇటు గదినీ కూడ పరీక్షించి చూస్తున్నట్లనిపించింది. అసలు ఆ చూపులే ఎవరితో అయినా ఎక్కడివక్కడ శుభ్రంగా సర్దిపెట్టేట్లు చేస్తాయేమో అనుకున్నా.

ఏవయినా అడుగుతుంటే మెల్లగా ముక్తసరిగా ఒకటి రెండు ముక్కలు మాట్లాడేవారు. నవ్వు మాత్రం పెదవులు దాటేదికాదు.

మరో పదేళ్ళు గడిచాక ఓ రోజు హాస్పిటల్లో వున్నా. ఈసారి బంధువుల పరామర్శకు కాదు, నా కోసమే!

తొలి కాన్పు. భయపడసాగింది కాబోయే తల్లి. భయంలేదులే అని అభయం యిస్తూనే వున్నారు జయప్రదాంబగారు.

ప్రసవవేదనలో కిందు మీదవుతుంది కాబోయే తల్లి. పెద్దగా శోకాలు, పెడబొబ్బలు!

రెండు మూడుసార్లు మెల్లగా చెప్పిచూసారు డాక్టరమ్మగారు. అయినా కాబోయే తల్లి అరుపులు తగ్గలేదు.

ఇక లాభం లేదని వెంటనే మందువేసింది డాక్టరమ్మగారు! –

"ఇదిగో ఇలా పెడబొబ్బలు పెట్టావంటే మీ స్టూడెంట్స్ కు చెబుతా! అంది లెక్చరర్ అయిన కాబోయే తల్లితో. అంతే! అరుపులు ఠక్కున ఆగిపోయాయి. కొంచెం సేపట్లో నేను తల్లిగా మారిపోయాను.

తెలివి వచ్చిన తరువాత నన్ను చూచి జయప్రదాంబగారు "ఇక మీ అబ్బాయి అరుపులు విను" అంటూ చిరునవ్వు నవ్వింది.

ఇలా ఎందరి తల్లులకు ఆ తల్లి అలా చిరునవ్వులు అందించిందో! ఆమెతో పరిచయం వున్న ప్రతివారికి అది చెరగని చిరునవ్వుగానే నిలుస్తుంది.

మా డాక్టరమ్మ

–కామినేని వెంకటరామయ్య

(పేషంటుగా వచ్చి, అనుబంధం పెంచుకున్న ప్రముఖ వ్యాపారవేత్త)

డాక్టర్ సదాశివరావు, డాక్టర్ జయప్రదాంబ గుంటూరులో వైద్యశాల స్థాపించిన మొదటి జంట వారు. ప్రాక్టీసు పెట్టిన మరురోజు వారిని పలుకరించటానికి వెళ్ళాను. చూడగానే అనిపించింది 'అందరి వంటిది కాదు యీ జోడు' అని, వయసులో చిన్నదైనా ఆ చల్లని తల్లిని చూడగానే 'డాక్టరమ్మ గారు' అనే పిలవాలనిపించింది.



1953 – ఆశ, రమాబాలతో

అందుకే కాబోలు, ఆవిడ బొమ్మ అసలు పేరు 'జయప్రద' అయినా పేషంట్లందరూ ఆమెను అమ్మగా భావించి 'జయప్రదాంబ' చేసారు. వారిద్దరు ప్రసిద్ధ డాక్టర్లుగా పేరు గడించారంటే, దానికి డాక్టరు సదాశివరావుగారి 'గోల్డ్ మెడల్ (M.S. లో) కన్నా, ఆవిడ బంగారు మనసే ఎక్కువ కారణమంటాను నేను.

వారి విజయాలకు సగం ఘనత డాక్టరమ్మగారి అమ్మగారు తులసమ్మ గారిదే. మా ఆవిడ మా మొదటిపాపను ప్రసవించటానికి వారి హాస్పిటల్లో చేరినపుడు, ఆవిడకు కాఫీ, భోజనాలన్నీ తులసమ్మగారు వారి యింటినుంచి అమర్చేవారు. నాకు డాక్టరు గారి మేనమామగారితో వున్న స్నేహమే వారి యీ అవ్యాజప్రేమకు కారణం. నేను సింగపూరు వెళ్ళి వచ్చిన తరువాత (వచ్చీరాని) యింగ్లీషు తప్పుల తడకగా మాట్లాడుతుంటే, డాక్టరుగారు ప్రేమతో నాకు 'ఇంగ్లీషు వెంకటరామయ్య' అని బిరుదు ప్రసాదించారు. ఆ చదువుల సరస్వతి విని సన్నగా నవ్వుకుంది గాని ఎన్నడూ ఎగతాళి చేయలేదు. మాకు డాక్టరుగారి వద్ద కన్న డాక్టరమ్మ గారి వద్దనే చనువు ఎక్కువ. పేషెంటు విషయం ఏదైనా వాకబు చేయాలంటే డాక్టరమ్మ గారి ద్వారానే అడిగించేవారము.

నేను. SST అంజయ్యగారు, వెంకటేశ్వరరావుగారు ముగ్గురం కలసి పట్టుబట్టి కొత్తపేటలో ద్వారకాబాయి హాస్పిటలు బిల్డింగ్ కొనిపించాము. మా మేనల్లుడు లక్ష్మయ్యనాయుడు. తరువాత నా కుమారుడు డాక్టర్ రత్నబాబు వారి దగ్గర వైద్యశిక్షణకు చేరినపుడు వారిని కన్నబిడ్డలతో సమానంగా చూచుకునేవారు. ఆప్యాయతలో వారికి వారే సాటి.

సుహాసినీ, సుమధుర భాషిణీ, వందేమాతరం!

స్మృత్యంజలి

– డాక్టర్ కృష్ణవేణి

(డాక్టరు గారి కుమార్తె ఉషాబాలకు పిన్నత్తగారు. హైదరాబాదులో ఫిజియాలజీ ప్రొఫెసరు)

డాక్టర్ జయప్రదాంబగారు మొదటిగ గురుపత్నిగ మాత్రమే పరిచయస్థులు. ఆ రోజులలో దూరం నుండి చూచి ఆరాధించే వాళ్ళలో నేనొకరిని మాత్రమే. ఆ తరువాత బంధుత్వం కలవడం వలన వారిని సన్నిహితముగ చూడడం, వారింటికి వెళ్ళడం జరిగింది. వారింటికి ఎప్పుడూ ఎవరో ఒకరు వచ్చి వెళ్తుండేవారు. వారిలో విభిన్న మనస్తత్వాలు, విభిన్న అభిరుచులు కలిగిన వ్యక్తులు కనిపించేవారు.

కాని అందరినోట విన్న మాట ఒక్కటే. అది డాక్టరుగారి ఆత్మీయత, అభిమానం. ఆదరణ, ఆప్యాయత గురించి. వారు ఒక ఆదర్శగృహిణిగా, మాతృమూర్తిగా, అనురాగం నిండిన స్నేహితురాలుగా, నైపుణ్యం కలిగిన వైద్యులుగా వెలుగొందారు.. అన్నింటిలోను వారు ఆరితేరిన వారే. వారిని చూచినప్పుడు వారి నుండి నేర్చుకోవలసినది చాలా ఉన్నది అనిపించేది.

దానికి కారణము నేను చూచిన ఒకనాటి సంఘటన. నేను ఒకరోజు రాత్రి వారింటిలో ఉన్నాను. భోజనమయిన తరువాత అందరం నిద్రపోయాము. మధ్యరాత్రిలో నాకు నిద్ర మెలుకవ వచ్చి చూసేసరికి డాక్టర్ జయప్రదగారు హాలులో అటూయిటూ తిరుగుతూ కనిపించారు. కారణమడిగితే తెలిసిన విషయము యిది – హాస్పిటలులో ఉన్న ఒక పేషంటుకు పురిటినొప్పులు ప్రారంభమయినట్లుగ కబురు తెలిసినది. వారికి హాస్పిటలుకు వెంటనే వెళ్ళాలని ఉన్నది. ఆ సమయంలో డ్రైవరుండడు. నిద్రపోతున్న తమ్ముడు చిన్నాని కాని, బాబుని కాని నిద్ర లేపవలసి వస్తుందని ఆలోచించుతున్నాను అని చెప్పారు. వారు చాలాసేపు

అలా తిరుగుతూనే ఉన్నారు. అంతలో మేమందరం మళ్ళీ నిద్రలోకి జారిపోయాము. ఉదయం కాఫీ త్రాగే సమయంలో తెలుసుకొన్నాము.

ఆ రాత్రి వారు వెళ్ళి కాన్పు చేశారని, తల్లీ బిడ్డా కులాసాగా ఉన్నారు అనీ. ఎంతో అనుభవం కలిగిన డాక్టరుగారు అంత ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కారణం ఏమంటే ప్రసూతికి కొంత సమయం పడుతుందని తెలుసు. ఏదైనా అవసరం అయితే తెలియచేయడానికి హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు. అయినా ఆ రోజు రాత్రి వారు చూపిన ఆత్రుత వారి వ్యక్తిత్వానికి ఒక మచ్చుతునక.

సుఖసంతోషాలలో పాలుపంచుకొనేవారు కోకొల్లలు. కష్టసుఖాలు రెండింటిలో మన చెంత నిలబడే ఆప్తులు కొద్దిమంది మాత్రమే. వారిలో డాక్టరు జయప్రదగారు ఒకరు. వారు ఎప్పుడు జంటనగరాలకు వచ్చినా, ఎన్ని పనులున్నా. ఎంత దూరంలో ఉన్నా తప్పక వచ్చి చూచి వెళ్ళేవారు. వారి ఆరోగ్యం బాగాలేని రోజులలో కూడ యీ నియమాన్ని పాటించాలి అనే చూసేవారు.

అంతటి ఆత్మీయులు అందని అంతరానికి అరుదెంచారు అని అనుకోవడానికి అంగీకరించని అంతరంగంతో యీ స్మృత్యంజలి సమర్పిస్తున్నాను.

జోహారు

– **ఫకీరయ్య**

(రోగిగా వచ్చి కుటుంబసభ్యునికి సమానంగా ఆత్మీయత పెంచుకున్న వ్యక్తి, కృషీవలుడు.)

1950కి ముందు గుంటూరులో గాని, గుంటూరు చుట్టుప్రక్కల పట్టణాలలోగాని స్త్రీలకు వైద్యం ప్రైవేటుగా మధ్యతరగతి వారికి గాని, క్రింది తరగతుల వారికి గాని అందుబాటులో ఉండేదిగాదు. ఆడవారికి కాన్పులు గానివ్వండి. రుతు సంబంధ వ్యాధులుగాని యిప్పటి లాగా క్రింది జనుల దగ్గర నుండి మధ్య తరగతి జనాల వరకు వైద్యం చేయించుకోవలెనంటే పూర్తిగా గగనకుసుమంగా ఉండేది. అప్పటిలో పెద్ద కుటుంబాల స్త్రీలకు కుగ్లర్ దొరసాని పెట్టిన హాస్పటలు, మిషను హాస్పటలు ఉపయోగపడేవి. అక్కడ అప్పుడు స్త్రీ వైద్యులు ఇతర దేశస్తులు ఉండేవారు. మన దేశస్తులు నర్సులుగా ఉండేవారు. క్రింది జనాలకు, మధ్యతరగతి వారికి పై వైద్యశాలల్లో వైద్యం అందుబాటులో ఉండేదిగాదు.

అక్కడ వైద్యం అంటే మధ్యతరగతి, దిగువతరగతి వారు భయపడి ఆర్థికంగా తట్టుకోలేమని ఏ ఒక్కరూ ఆ ఛాయలకు పోయేవారు కారు. నాటు మంత్రసాని మీద, దేవుని మీద భారమేసి చాలా నికృష్టంగా, దైవాధీనంగా కాన్పులు అయ్యేవి. బ్రతికితే బ్రతకటం లేకుంటే చావటం ఆనాటి పరిస్థితి. ఒకరో, అరో చావుబ్రతుకుల మధ్య రోగిని తీసుకొని వస్తే గర్భిణీ స్త్రీని స్త్రీ వైద్యులు, మగ డాక్టరు గుర్రపు వాతమని, చచ్చిపోతుందని తెలిసికూడా ముందుగా వీలున్నంత వరకు డబ్బులు కాంట్రాక్టుగా తీసుకొనేవారు.

యింత వెనుకబడిన రోజులలో డాక్టరు సదాశివరావుగార్కి ముందుగా ఈ ప్రాంతంలో స్త్రీ వైద్యురాలి చేత వైద్యం ప్రైవేటుగా చేయించవలెనని వారి వివాహానికి ముందుగా ఆలోచన రావటం, ఆ పిమ్మట జీవిత సహచారిణిగా స్త్రీ వైద్యురాలినే

నిర్ణయించుకొని డాక్టరు జయప్రదాంబగారితో వివాహము అయిన తరువాత యిక్కడ హాస్పటలు పెట్టడం జరిగింది. స్త్రీ వైద్యానికి అందరికి అందుబాటులో ఉండేటట్లుగా మొదటగా పునాదులు డాక్టరు జయప్రదాంబ గారితోనే ఏర్పడినాయి. ఆనాటి పరిస్థితులలో క్రింది వర్గాలకు పూర్తిగా చదువులేదు. మధ్యతరగతి నుండి క్రిందిస్థాయి వారు గూడా అనువుగా వైద్యం చేయించుకొనుటకు అందరికి అందుబాటులో' పరిస్థితులను కల్పించి ఆచరణలో పెట్టబట్టే అంత వెనుకబడ్డ కాలంలో గూడా పూర్తిగా వైద్యానికి ఆకర్షింపబడినారు. వైద్యంలో వారుపెట్టిన సంస్కరణలు ఏమంటే రోగి వద్ద ముందుగా ఏ ఒప్పందం లేకుండా చేర్చుకొనటం.

హాస్పటలులో తరువాత మందులు రాసి యిస్తే వారే కొని తెచ్చుకొంటే వైద్యం చేయటం, పూర్తిగా రహితం అయిన తరువాత రోగి ఆర్థిక పరిస్థితిని బట్టి వారు యివ్వగలిగినంతవరకు తీసుకొని పంపటం, ఒకవేళ పూర్తి వైద్యానికి లొంగక మరణించితే వారివద్ద ఏమి తీసుకొనకుండా పంపటం జరిగేది. ఇంత గొప్ప మార్పు ఆనాడు ఆచరణలో పెట్టి ఆమలు జరపటం వల్లనే వెనకబడ్డ, ఆర్థిక సంక్షోభ రోజులలో సామాన్యుడు గూడా వైద్యానికి పూర్తిగా చైతన్యవంతంగా ముందుకు రాగలిగినాడు. (ఇంతటి మహత్తరమైన మార్పుకు భాగస్వామియైన జయప్రదాంబ గారు గూడా అనుకున్నంత సుఖజీవితం గడిపింది కాదు.)

ఒకవైపు ఆసుపత్రిలో రోజుకు 20 గంటలు పనిచేస్తూ, ఆమె తల్లి కూడ తోడు లేకుండాక్టర్ యింటి పనులు చూచుకుంటూనే, ఏటేటా కాన్పులతో బలహీనం చెందినా తన మరుదుల పోషణను, క్రమశిక్షణను స్వయంగా చూచుకునేది. అప్పటికి యిప్పటి ఆడవారికున్నంత తెలివి ఉండేది గాదు. చదువు లేక చాలా వెనుకబడ్డతనము ఉండేది. వారిని ఎంతో ఓర్పుగా, నేర్పుగా వారికి విసుగు లేకుండా అర్థమయ్యేటట్లు చెప్పవలసి వచ్చేది.

ఎన్నో ఏండ్లు మన అందరికి వైద్యం రూపంగా ఎంతో సేవజేసి ఆమె ఆచరించిన భౌతికపరమైన స్మృతులను జ్ఞాపకార్థం మనను వీడిపోయిన ఆ మహాతల్లికి నా హృదయపూర్వక జోహార్లు.

ఆదర్శ గృహిణి జయప్రదమ్మ

– అమిర్నేని నరసింహారావు

(డాక్టరుగారి బాల్యస్నేహితులు. డాక్టరు దంపతులు గుంటూరులో వైద్యశాల స్థాపించటానికి అన్ని విధాల చేయూతనిచ్చిన మనిషి)

డాక్టరుగారి పెద్దమ్మాయి డాక్టరు రమాబాల, అమ్మగారి ప్రథమవర్ధంతి జరుపు తున్నాము అని తెలియజేసి ఈ సందర్భంగా నా స్మృతులను తెలియజేయమని చనువుగా అడగ్గా నేను చలించిపోయాను. నాకు కల్గిన మనోగత అభిప్రాయాలను తెలుపు కోవాలనుకున్నాను.

సదాశివరావుగారు తక్కెళ్లపాడులోనే ఉండేవారు. పిన్నమనేని వీరయ్య (వారి తాత) వారిని పెంచి పెద్దజేశారు. చిన్నప్పటి నుండి చదువులోను, పని పాటల్లోనూ చాలా చాకచక్యంగా ఉండేవారు. పెద్ద చదువుల్లో కూడా మొదటి శ్రేణిలోనే ప్యాసయి వివాహం కూడా చదువుకున్న కుటుంబం నుండి ఎన్నుకొని, చదువరియై డాక్టరైన జయప్రదాంబను కట్నం లేకుండా చేసుకున్నారు. ఆదర్శప్రాయమైన వివాహం. వివాహానికి నేను హాజరయ్యాను. ఆచార్య రంగా గారి సమక్షంలో వివాహం జరిగింది. వారు చాలా కొనియాడారు కూడాక్టర్ చాలామంది పెద్దలు హాజరయ్యారు. పేర్లు గుర్తులో లేవు.

1951 లో సాంబశివపేట, గుంటూరులో ఆసుపత్రి పెట్టారు. ఆదర్శం వారితోపాటు జయప్రదాంబ గారు కూడా కర్తవ్యనిర్వహణతో పనిచేసి కొద్దికాలం లోనే డాక్టర్లిద్దరూ తలలో నాలుకలలాగా, బీదాబిక్కిని, ఆర్తులను, రోగులను కనిపెట్టి సహాయపడుతూనే వస్తున్నారు. వారి చేయి చల్లనిది. ఎంతో మంది తల్లులకు వారిచేతి మీదుగా కాన్పు చేశారు. జయప్రదమ్మ గారిని చూస్తుంటేనే ధైర్యం వచ్చేది, మీ పిల్లలంతా బాగున్నారా? అనేవాళ్లు. నాకు వారు స్వంత అప్తులుగా ఉండేవారు.

"ఫీజుకూడా ఎక్కువ వసూలు చేయకుండా, ముందు రోగులకు నయంకావాలనే ఆకాంక్ష, ఆదర్శంతోనే వారు వైద్యంచేసేవారు. తల్లీ పిల్ల సుఖంగా ఉండాలనే కాన్పులు చేసి తృప్తిగా వారిని పంపించేవారు.

కొండంత అండ డాక్టరు జయప్రదాంబ గారంటే, డాక్టరుగారితో పాటు నాకు కొండంత అండ అనిపించేది. 1986 సంవత్సరంలో నాకు గుండె జబ్బువస్తే నేను అధైర్యంగా ఉన్నా –పెద్దమ్మాయి రమాబాలకు చూపిస్తాలే. ఏం ఫర్వాలేదు – అని నాకు ధైర్యం చెప్పి వైద్యం చేయించింది. అప్పటి నుండి ఇప్పటిదాకా బాగానే ఉన్నాను. 1992లో చనిపోయినప్పుడు, నాకెందుకో ఆస్తంతా పోగొట్టుకున్నారు అనిపించింది. వారి కుటుంబానికి అనిపించడం ఇంకా సహజం కదా!

ఆదర్శగృహిణి ఇంటికి పెద్దగా ఉండి, తల్లిగా పిల్లలను క్రమశిక్షణతో పెంచి, పిల్లలను పెద్ద చదువులు చదివించి డాక్టరుగారికి అండగా నిలచి అందరినీ డాక్టర్లుగా తీర్చిదిద్దడం, వారు గృహిణిగా ఎంత ఆదర్శంగా ఉన్నారో కుటుంబమే నిదర్శనం. వారెప్పటికీ అందరికీ ఆదర్శమే. వారి కీర్తి అజరామరం.

భిషగ్రత్నం

– గద్దె వీరరాఘవయ్య

(ప్రముఖ సాహితీ ప్రియులు. భోజన ప్రియులు,డాక్టరమ్మగారి ప్రియమైన అతిధి.)

అమ్మా మీరు మమ్ము విడిచిపోయి సంవత్సరము అయినదా? అయినట్లుగా లేదు.
"భార్య అనుకూలవతి అయితే కౌరవులనే కాదు ముల్లోకములు జయించవచ్చు"

– ఆరుద్ర

''వండనలయదు వేవురు వచ్చిరేని'' అన్నపూర్ణకు ముద్దియౌ నతనిగృహిణి! పెద్దన నూటికి నూరుపాళ్ళు డాక్టర్ సదాశివరావు గారి సహధర్మ చారిణి జయప్రదాంబ డాక్టర్ రావుగారికి అన్ని రంగములలోను చేదోడు వాదోడుగా నుండి ఆయన జీవయాత్రను జయప్రదము జేసినది. డాక్టరమ్మ గారు వారి ప్రధాన వ్యాసంగమైన వైద్యవృత్తికి సంపూర్ణ సహకారిగా నుండుట చేత డాక్టర్ రావు గారి జీవితము రాణించినది. నేను, ఆమె కృష్ణవేణమ్మకు అవతలగడ్డకు చెందిన వారము. అందువలన జయప్రదగారి విజయములు తెలుపుట నాకు గర్వకారణము. ఆమె మదరాసు వైద్య కళాశాలలో విద్యనభ్యసించిరి. ఆమె గురువులు ఆమె బంగారు భవిష్యత్తును గురించి నాడే ఆశీర్వదించిరి.

నేను చూచిన సంపన్న దేశములలో U.K & U.S.A. ప్రసూతి శిశుపోషణం (Maternity & Child Welfare) శాఖలకు అత్యంత ప్రాధాన్యమివ్వబడెను. ఈ రెండు రంగములలో జయప్రదాంబగారు సిద్ధ హస్తురాలగుట నేను స్వయముగా యెరుగుదును. కావున ఆమె నేర్పరియైన బిషగ్ రత్నము. జయప్రద నామము సార్ధకము చేసికొనెను. వారి చికిత్సాలయం (Nursing Home) నుండి పిలుపు వచ్చిన వెంటనే అర్ధరాత్రి నందయినను ఆ ప్రసూతి నిర్వహించి ఆరోగికి బాధానివారణ చేసెడివారు. డాక్టర్ రావు గారు కారు సిద్ధము చేసెడివారు. ఆమె పారమార్థిక చింతతో తనవిధిని నిర్వహించెడి వారు

డాక్టర్ సదాశివరావుగారి సాహిత్య, ధార్మిక కార్యక్రమములకు ఆమె యెప్పడూ అడ్డురాలేదు. ఆమె ఆదర్శ గృహిణి. భేషజ మెరుగదు. "అతిథిని మాతాపితలను దైవములుగా భావించి వారి పోషణ భారము స్వయముగా నిర్వహించి వారికి చేసిన సేవలు అపారము.

''తల్లి విద్యావంతురాలైతే తప్పక బిడ్డలు విద్యావంతులగుదురు. ఆ సూక్తికి నిదర్శనము మన డాక్టరమ్మ గారు. ఉపాధ్యాయుడు తన శిష్యుడు తనకన్న గొప్పవాడు కావలెనని ఆశించును. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలు తమకన్న అధికులు కావలెనని ఆశించుట సహజము. జయప్రదాంబ గారి బిడ్డలంతా ఆమెకన్న గొప్ప డాక్టర్లుగా రూపొందిరి అని జనవాక్యము. సదాశివరావు గారి ఇంటియందు నిదురలేస్తే వైద్యులే కనిపిస్తారు. ఆమె లేని లోపము బిడ్డలు తీర్చి డాక్టర్ రావుగారి శేషజీవితము సుఖప్రదము చేయుదురుగాక!

IN HOMAGE TO A GREAT LADY

–M. Sulochana Devi

(ప్రముఖ న్యాయమూర్తి కుమార్తె, న్యాయవాది సతీమణి. చిన్న గ్రామంలో విద్యావికాసాలకు పాటుపడుతున్న నారీమణి. డాక్టరమ్మ గారి మానస పుత్రిక)

Dr. Jayapradamba has been a trusted and honoured name in Guntur district for the past fifty years. She has proved herself not only an efficient doctor but also as an exemplary social worker and a humane and understanding person. Not many in her profession could have found so much time to give to the children of the 10 cyclone Balwadis in Guntur distric of which she was the Chairman, in spite of her heavy schedule both at the Nursing Home as well as at home.

Dr. Jaya Pradamba was never too busy to discuss matters regarding the Balwadis and she kept track of the minutest details. She had immense satisfaction in issuing the nutrition to the teachers of various Balwadis under personal supervision.

Neerukonda village which was badly hit by the 1977 cyclone was fortunate to be granted a Balwadi by Dr. Jaya Pradamba. The Balwadi was set up under the auspices of the Mahila Mandali there, and to this day, even after a period of 15 years, it can proudly be said to be the one social activity in the village which has never waned but rather increased year by year.

The Balwadi has proved its worth by laying strong foundations for the children both morally and physically. It serves as a caretaker for children between the tender ages of 3 to 6 years. It has created a new social awareness among the parents.

The village children are fortunate indeed to be exposed to a new and different environment of play, eating and learning, which the Balwadi provides. The local teachers and ayahs thank Dr. Jaya Pradamba for creating a jobs for them in their own village. Indeed, it has served as a stepping stone to better careers for many teachers.

Once Dr. Jaya Pradamba took the trouble of visiting the Balwadi at Neerukonda. She very thought-fully utilised the visit to inoculate the children there and wiped away their tears with fruits.

The people of Neerukonda have always known Dr. Jaya Pradamba as their trusted doctor but her new role of social worker has endeared her to them forever. Dr. Jaya Pradamba's life can truly said to be blessed with the richness of giving. We pray with all our hearts that her soul may rest in peace.

ఒక గొప్ప మహిళకు నివాళిగా

–ఎం.సులోచనాదేవి

డాక్టర్ జయప్రదాంబ గారిది గత యాభై ఏళ్లుగా గుంటూరు జిల్లాలో విశ్వసనీయమైన, గౌరవప్రదమైన పేరు. సమర్ధవంతమైన వైద్యురాలిగానే కాకుండా ఆదర్శవంతమైన సామాజిక కార్యకర్తగా, మానవతా దృక్పథంతో, అవగాహన కలిగిన వ్యక్తిగా తనను తాను నిరూపించుకున్నారు. నర్సింగ్ హోమ్ లోనూ, ఇంట్లోనూ తీరికలేకుండా ఉన్నప్పటికీ ఆమె చైర్మన్ గా ఉన్న గుంటూరు జిల్లాలోని 10 మంది బాల్ వాడీల పిల్లలకు ఇవ్వడానికి ఆమె వృత్తిలో చాలా మందికి ఇంత సమయం దొరకలేదు.

డాక్టర్ జయప్రదాంబ బాలవాడీలకు సంబంధించిన విషయాలను చర్చించడంలో ఎప్పుడూ ఆసక్తి చూపేవారు. ఆమె చిన్న చిన్న వివరాలను అడిగి తెలుసుకునేది. వ్యక్తిగత పర్యవేక్షణలో వివిధ బాలవాడీల ఉపాధ్యాయులకు పౌష్టికాహారం అందించడంలో ఆమె ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

1977 తుఫానుతో తీవ్రంగా దెబ్బతిన్న నీరుకొండ గ్రామానికి డాక్టర్ జయ ప్రదాంబ బాల్వాడీని మంజూరు చేశారు. అక్కడ మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్వాడీని ఏర్పాటు చేశారు. అది నేటికీ 15 ఏళ్ల తర్వాత కూడా గ్రామంలో క్షీణించక, ఏటేటా పెరుగుతూ వచ్చిన ఏకైక సామాజిక కార్యక్రమంగా సగర్వంగా చెప్పుకోవచ్చు. పిల్లలకు నైతికంగా, శారీరకంగా బలమైన పునాదులు వేయడం ద్వారా బాల్వాడీ తన విలువను నిరూపించుకుంది. ఇది 3 నుండి 6 సంవత్సరాల

మధ్య వయస్సు గల పిల్లలకు సంరక్షణకు పనిచేస్తుంది. ఇది తల్లిదండ్రుల్లో కొత్త సామాజిక స్పృహను సృష్టించింది.


బాల్వాడీ అందించే ఆటలు, ఆహారం తినడం ,నేర్చుకోవడంలో కొత్త, భిన్నమైన వాతావరణానికి గురి అయిన గ్రామ పిల్లలు నిజంగా అదృష్టవంతులు. తమ స్వగ్రామంలో తమకు ఉద్యోగం కల్పించిన డాక్టర్ జయప్రదాంబకు స్థానిక ఉపాధ్యాయులు, ఆయాలు కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవానికి ఇది చాలా మంది ఉపాధ్యాయులకు మెరుగైన ఉపాధికి ఒక మెట్టుగా ఉపయోగపడింది.

ఒకసారి డాక్టర్ జయప్రదాంబ నీరుకొండలోని బాల్వాడీని సందర్శించడానికి ఇబ్బంది పడ్డారు. అక్కడి పిల్లలకు టీకాలు వేయడానికి, వారి కన్నీళ్లను పండ్లతో తుడుచుకోవడానికి ఆమె చాలా ఆలోచించింది.

నీరుకొండ ప్రజలు డాక్టర్ జయప్రదాంబను తమకు నమ్మకమైన వైద్యురాలిగా ఎప్పటి నుంచో తెలుసు కానీ ఆమె కొత్త సామాజిక కార్యకర్త పాత్ర ఆమెను ఎప్పటికీ ఆకట్టుకుంది. డాక్టర్ జయప్రదాంబ జీవితం నిజంగా ప్రసాదించే గొప్పతనంతో ఆశీర్వదించబడిందని చెప్పవచ్చు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం.

స్మృత్యంజలి

– చిన్నం రామయ్యచౌదరి, ప్రముఖ కవీశ్వరులు



1. సాహితీ సంస్కృతుల్ సహజీవనము సేయు
   మాన్యవంశమున జన్మమ్ము నెత్తి
   కలువపాములలోని మలయజవాసనల్
   గుణసౌరభములతో కూడగట్టి
   స్త్రీ విద్య విప్లవ స్థితి నెదుర్కొను వేళ
   ఆంగ్ల విద్యోన్నతి నధిగమించి
   విశ్వవిద్యాలయవేది చెన్నపురాన
   వైద్యవిద్యా పట్టభద్రత గని
           వినయ సౌశీల్యములు చరిత్రను సృజింప
           వృత్తి ధర్మము స్వీయ ప్రవృత్తి గాగ
           జీవితమ్మున క్రమశిక్ష చెదరనీక
           యశము గాంచితివమ్మ జయప్రదాంబ..
2. మహిత వైద్య విద్వన్మణీమకుట ఖచిత
   రత్నమైన సదాశివు పత్నివైతి
   ప్రథమ వైద్య దంపతులుగ పట్టణమున
   తొలుత నెలకొన్న ఖ్యాతి మీకిలన నిలిచె.

3. స్మిత పూర్వకమ్మైన మితభాషణము నీకు
పెట్టని సొమ్ముగా పట్టుపడియె
స్వీయ బాధ్యతల నన్వేషించి నెఱవేర్చు
పరిజనులకు సుప్రభాత మీవు
వైద్యాలయమ్ము శుభ్రస్నాత పూతగా
మనుటకు నీ శిక్ష మార్గదర్శి
నిఱుపేదవారి పెన్నిధులున్న వారిని
సమదృష్టి జూచు సంస్కరణ నీది
గర్వ గంధములేని నిష్కలుషమైన
హృదయమున నేమి భావము వేచికొనెనొ
పుట్టినిలు నీకు విడరాని చుట్టమయ్యె
కృతము మఱవరు సంస్కృత హృదయు లెపుడు

4. అతి నిరాడంబరంపు జీవిత విధాన
మింట బయట నొకేరీతి నిరపు కొలిపి
కష్టమనకుండ కంచంత కాపురమ్ము
నీదగల్గిన నీ కభివాద మమ్మ.

5. "అదుపు పొదుపుల వలన సంపదలు పొదలు"
"అరువు సొమ్ములు తేని కాపురము వఱలు"
ననెడి పెద్దల సూక్తుల నాదరించి
బిడ్డలను క్రమశిక్షతోఁ బెంచితమ్మ

6. నివురుగప్పిన నిప్పుగా నీ వొనర్చు
స్త్రీ సమాజసేవలు కృపాసిక్తములయి
మానవత్వపు విలువల మనిచిపెనిచె

కనబడరు పరహిత కార్యకర్త లెపుడు.

7. నీ కమనీయ భావములు నిగ్గులుదేఱి కథానకమ్ములై
ప్రాకులు మేమెఱుంగుదు మహరకృపారసదృష్టితో ప్రజా
నీ కరుజానివారణ మనేకముగా బొనరించి వైద్య
విద్యా కృతివన్న సద్యశమునంది జయప్రదవైతి వన్నిటన్.

8. పలుమాటల్ పలుకంగ వేమిటికి నీ ప్రాసాదమే సాహితీ
నిలయమ్మయ్యెను వైద్యపట్టములతో నిండెన్ కుటుంబమ్ము
పుష్కలమౌ కాసరనేని వంశసుమ కాసారమ్ము నీ సంస్కృతీ
విలసత్సౌరభ వీచులన్ విసరె, మాధ్వీ జీవన స్వాదువై.

9. కమ్మని దోసతోటవలె కాపురమున్ ఫలియింపజేసి నీ
నిమ్మగు శాంతిధామమున కేగితి వచ్చట నాత్మశాంతి రు
త్యమ్మగు నీదు సంస్కృతి యొసంగిన లెస్సగు నీ సదాశివ
త్వమ్మిట మాకు నూరట నివాప సుమాంజలు లంది కొమ్మికన్

10. నీకుం జేరునో చేరవో తెలియదీ నీరాజన ప్రక్రియల్
కాకల్ దీఱిన విజ్ఞులైన పరలోకజ్ఞాన సంపత్తిలో
చీకాకుం బడి చెప్పజాల రేదియున్ జీవాత్మ వృత్తాంతముల్
మాకీ సంశయముల్ తొలంగుటెటులమ్మా నీవు రాకుండినన్

11. వచ్చిపోవమ్మ మా మనోభావములకు
ననుగుణముగ శ్రద్ధాంజలిని గ్రహింప
వచ్చిన కృతార్థులము త్రోసిపుచ్చితేని
ప్రాతపాటలు మా కలవాటులె కద!

విశిష్టజీవి జయప్రదాదేవి

–సులోచనాదేవి (సంజీవదేవ్ సహకారంతో)

('కళాతపస్వి' సంజీవదేవ్ గారి సతీమణి, సహృదయురాలు.)

కొందరు జీవించి వుండి మంచి అనిపించుకొంటారు; మరికొందరు మరణించి మంచి అనిపించుకొంటారు; ఇంకొందరు జీవించివుండి, మరణించి కూడ మంచి అనిపించు కొంటారు.

డాక్టర్ జయప్రదాంబగారు జీవించీ మరణించీ కూడ మంచి అనిపించుకున్నారు. ఆమెగారి వివాహం డాక్టర్ సదాశివరావుగారితో, నా వివాహం సంజీవదేవ్ గారితో ఒకే యేడాదిలో జరిగాయి 1950లో.

అప్పటినుంచి జయప్రదాంబగారితో నా పరిచయం మా ఇద్దరి పరిచయాలకూ పరోక్ష కారణం డాక్టర్ కె.వీరరాఘవయ్యగారి సతీమణి అన్నపూర్ణా దేవి. జయప్రదాదేవిగారి వృత్తికి నా వృత్తికి సామ్యం లేనప్పటికీ ఉభయుల ప్రవృత్తులకు మాత్రం కొంత సామ్యం వుండేది.

ఈ సామ్యంలోని ప్రధాన లక్షణం పరార్ధత మీది ప్రీతి. ఈ ప్రీతియే మా జీవితాల నీతిగా నిలిచిపోయింది.

మా ఉభయుల్లో స్వార్ధత లేదని చెప్పుకోవటం ఒక విధంగా అది స్వార్ధతే అవుతుంది. స్వార్ధతలేని ప్రాణి వుండదు. అదేవిధంగా పరార్ధతలేని ప్రాణి కూడా వుండదు. కొందరిలో స్వార్ధత ఎక్కువ పరార్ధత తక్కువ వుంటే మరికొందరిలో పరార్ధత ఎక్కువ స్వార్ధత తక్కువ వుంటాయి.

మా ఉభయుల్లో పరార్ధతాభాగం ఎక్కువ వుంటుందేమో అని మా అనుమానం. మా అనుమానమే నిజమైతే మేము ధన్యజీవులం, సౌజన్యజీవులం.

మా సంజీవదేవ్ గారు అంటుంటారు ఒక ఉర్దూ అభివ్యక్తిని "జహా ఖుదీ హైవహాఁ ఖుదా నహీఁ; జహాఁ ఖుదా హై వహాఁ ఖుదీ నహీ" అని. అంటే స్వార్థం వున్నచోట దైవం వుండదు; దైవం వున్నచోట స్వార్థం వుండదు అని.

నాలో కంటే జయప్రదాంబగారిలో సాంస్కృతిక తృష్ణ అధికంగా ఉంటుండేది.

నేను గుంటూరు పోతే ఆమె నాకు చూపేది మేడలూ మిద్దెలూ, రోడ్డులూ రవాణాలూ, పాఠాలయాలు వైద్యాలయాలూ మొదలైనవి.





ఆమె తుమ్మపూడి వస్తే నేను ఆమెకు చూపేది తోటలు, రోడ్డు కాలవలు, పడవలు, పశువులు, పక్షులు, పడిపోయిన ఇళ్లూ, పగిలిన గోడలు మొదలైనవాటిని.

గుంటూరులోని తమ ఇంటిలో కాని తుమ్మపూడిలో కాని మేము ఇద్దరం మాత్రమే కూర్చొని ముచ్చటించుకొంటూ వున్నపుడు ఆమెగారిది ఎక్కువగా వక్తపాత్ర, నాది అధికంగా శ్రోతపాత్రగా వుండేవి.

మా ఇంటిలో తన చిన్నప్పటి ముచ్చట్లు, ఆటలు, పాటలు, స్నేహితుల మీద కోపాలు తాపాలు మొదలైన వినసొంపైన మాటలు ఎన్నిటినో రసవంతంగా చెప్పి తాను స్వయంగా సంతోషిస్తూ నన్ను సంతోష పెడుతుండేది.

తనది కృష్ణా జిల్లా, నాది గుంటూరు జిల్లా. ఈ రెండు జిల్లాల భౌగోళిక భేదాలు, ప్రజల ఆచార వ్యవహారాలు, హావభావాలు, మాటామంతీ, ఆలోచనలు అనుభూతులు, విద్యావైవిధ్యాలు, స్వరూపస్వభావాలు మొదలైనవాటి మధ్య దాగున్న వైవిధ్యాలను, వైరుధ్యాలను గురించి ఎన్నో నాకు తెలియని విషయాలను చెబుతుండే వారు ఆమె. ఆమె నోటి నుండి కొన్ని వింతలను, విడ్డూరాలను వింటూంటే నాకు సందేహం కలిగేది ఇవ్వన్నీ వాస్తవాలేనా! అని. కాని, వాస్తవాలేనని రుజువయేది చివరకు.

ఒకోసారి అంటుండేవారు ఆమె నన్ను వక్త పాత్ర వహించమనీ, తాను శ్రోత పాత్ర వహిస్తాననీ. అందుకు నేను జవాబు చెబుతుండేదాన్ని నా చెవికి వున్నంత పదును నా నాలుకకు లేదనీ. అలవాటే పదును తెస్తుంది అని నవ్వేవారు.

ఆమె ఒకోసారి మేము ఆస్తికవాదాన్ని గురించీ, నాస్తికవాదాన్ని గురించి మృదువుగా చర్చించుకొనే వాళ్లం. ఆమెకు దైవభావం మీద కొంత అభిరుచి వుండేది. ఆస్తిక వాతావరణం ఆమెను కొంత చుట్టుకొని వుండేది.

ఇక నా విషయానికొస్తే నేను ఆస్తికవాదినో నాస్తికవాదినో నాకే తెలిసేది కాదు. కాని ఆమెలో ప్రత్యక్షమయే దైవికభావన నాలో అంతగా జాగృతమై వుండేది. కాదు. నా వైఖరికి ఆమె నొచ్చుకోవటం కాని, ఆమె దానికి నేను నొచ్చుకోవటం కాని జరగటం జరిగేది కాదు.

ఆమె ఆస్పత్రిలో తన వైద్యవృత్తిని తిలకించే సుయోగాలు నాకు అపుడపుడు కలుగుతుండేవి. నేనెన్నడూ ఆమె రోగిని కాలేదు. తన రోగులు ఆమె ఒకోసారి ఎంత మృదువుగా వర్తించేదో మరోసారి అంత మృదువుగా, లేకుండా వర్తించటం జరుగుతుండేది. అయితే ఆ స్థితి ఆమెలో ఎక్కువ సేపు నిలచివుండేది కాదు; వెంటనే అది చిరునవ్వుగా మారేది; తనలోని ఈ మార్పులను గురించి ఆమెకు తెలుసు.

ప్రధానంగా గృహిణి, తరువాతే డాక్టర్. ఆస్పత్రిలో డాక్టర్ కంటే గృహంలో గృహిణిగా వుండటం ఆమెకు ఎక్కువ ఇష్టం భర్తకు భార్య, పిల్లలకు తల్లిగా వుండటంలో, కోడళ్లకూ, అల్లుళ్లకూ అత్తగా వుండటంలో, పౌహిత్రులకు, దౌహిత్రులకూ నాయనమ్మగా, అమ్మమ్మగా వుండటంలో ఆమెకు ఎక్కువ ఆనందానుభూతి లభ్యమవుతుంది. రోగులు తనను డాక్టరమ్మ గారూ-అని పిలిచినప్పటికంటే మనుమరాండ్రు అమ్మమ్మా అని పిలిచినప్పుడు.. ఆమె ఎక్కువ ఉల్లాసపడేది.

ఏదైనా నూతన విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస దీపిక ఆమెలో నిరంతరం వెలుగుతుండేది. ఆమె అంటుండేది, ఎన్నని తెలుసుకుంటాం? ఎన్ని తెలుసుకున్నా కూడ తెలియనివి గుట్టలు పడివుంటూనే వుంటాయి. తెలుసుకున్నవి తరుగుతుంటాయి. తెలుసుకోవలసినవి పెరుగుతుంటాయి. ప్రపంచంలో ఇంతవరకు ఎవరు కూడ అన్నిటినీ తెలుసుకున్న సర్వజ్ఞుడు పుట్టలేదు. ఎవరి జ్ఞానమూ సర్వజ్ఞతకాదు అని అంటుండేవారు జయప్రదాంబగారు.

ఈ అర్థంలో ప్రతి మనిషి నిరంతరం ఒక విద్యార్థియే. నేర్చుకోవటం, తెలుసుకోవటం, తెలుసుకున్నదానిని స్మృతి పేటికలో పదిలపరచుకోవటం విద్యార్జనకు ప్రధాన లక్షణాలు అనేవారు ఆమె.

పిల్లల చదువు విషయాల్లో ఆమె ఎంతో వ్యక్తిగత శ్రద్ధ తీసుకొనేవారు. అందుకే వారి కుటుంబంలో 12 మంది డాక్టర్లు జయప్రదాంబ డాక్టరు, ఆమె భర్త సదాశివరావు గారు డాక్టరు, వారి ముగ్గురు అమ్మాయిలు డాక్టర్లు, వాళ్ల ముగ్గురు భర్త డాక్టర్లు, ఇద్దరు కొడుకులూ డాక్టర్లు, వాళ్ల భార్యలిద్దరూ డాక్టర్లు- మొత్తం 12 మంది డాక్టర్లు.

ఆమె మా పిల్లల చదువు విషయాల్లో ఆశ్చర్యం వ్యక్తపరచేవారు. పిల్లల చదువు నిమిత్తం అని చాలా మంది తమ గ్రామాలను వద్దని బస్తీలలో కాపురాలు

పెడతారు అనీ, మేము మాత్రం గ్రామంలోనే వుంటూ పిల్లలకు పెద్ద చదువులు చదివించాము అనీ, అది ఎట్లా సంభవమైనదనీ ఆమె నన్ను చాలాసార్లు ప్రశ్నించేవారు. అందుకు నేను నవ్వి ఊరుకొనే దాన్ని.

జయప్రదాంబ గారికి మనోవిజ్ఞానం (psychology) మీద చాలా ఇష్టం. అయితే అందులో ఆమెగారు ప్రత్యేకించి కృషిచేయలేదు. సంజీవదేవ్ గారికి మనోవిజ్ఞానాన్ని గురించి కొంత బాగా తెలుసునని ఆమెగారి నమ్మకం. అందువల్ల సంజీవదేవ్ గారు కనిపించినపుడల్లా, మనోవిజ్ఞానాన్ని గురించి, మనోవిశ్లేషణ గురించి ఆయన్ను ఎన్నో వివరాలు అడుగుతుండేవారు.

నేను అంటుండేదాన్ని, ఆమె సైకియాట్రీ చదివి సైకియాట్రిస్టుగా వ్యవహరిస్తుంటే బాగుండేది అని. అందుకు ఆమె పెద్దగా నవ్వి అమ్మో.. పిచ్చిరోగులతో నేనెక్కడ నిభాయిస్తాను అనేవారు.

జయప్రదాంబగారిని గురించి వ్రాయాలంటే సులభం కాదు, కారణం ఆమెది సులభజీవితం కాదు. బయటికి కనిపించే వ్యక్తి మాత్రమే నిజమైన జయప్రదాంబ అని మనం నమ్మితే అది నిజంకాదు. కనపడే వ్యక్తిని విశ్లేషించి చూస్తేనే కాని అసలు జయప్రదాంబ గోచరించదు.

నిత్య జీవితంలో ఆమె ఎక్కువ భాగం ఆనందంతో జీవిస్తున్నా కూడా అపుడపుడు ఒంటరిగా కూచున్నపుడు, కొంత విచారంగా దీర్ఘాలోచనలో మునిగున్నట్లు కనిపించేవారు.

అటువంటి తరుణంలో నేను అనేదాన్ని ఏమిటి ఆలోచిస్తున్నారని. ఆమె తన గంభీర ముద్రను తగ్గించి చిరునవ్వు తెచ్చుకొని అనేవారు, "నేను ఆలోచిస్తున్నానా? నేను ఆలోచిస్తున్నట్లు నాకే తెలియదు! మీకెట్లా తెలిసింది?"

తమకు స్వయంగా తెలియని కొన్ని తమ విషయాలు తమకంటే ఇతర్లకే బాగా తెలుస్తాయి. ఈ సత్యం అన్ని విషయాలకూ సమానంగా వర్తించదు. కొన్నిటికి మాత్రమే వర్తిస్తుంది అని నేను అన్నపుడు, అట్లాగా, మీ ఆలోచనల మీద సంజీవదేవ్ ప్రభావం తక్కువ పడలేదు అని పెద్దగా నవ్వటం జరిగేది.

ఆమె జీవితాన్ని, వారి కుటుంబంలో చాలా మంది జీవితాన్ని వెలుగువైపుకు ప్రభావితం చేసిన ఒక లేత వ్యక్తిని స్మరించకపోతే అది ఒక చీకటిపుంజం మాత్రమే అవుతుంది.

ఆమెయే ఆషాబాల; జయప్రదాంబకు మేనకోడలు అవుతుంది ఆమె. ఆషా జీవించింది 20 సంవత్సరాలు మాత్రమే. కాని ఆమెలోని వివిధ ప్రతిభలు, ఆమెను గురించిన ఎన్నో బలీయమైన స్మృతులు ఎంతకాలం వరకో ప్రకాశిస్తుంటాయి. ఆమెకు అకాల మరణం సంభవించనట్లయితే జయప్రదాంబగారు ఇంకొంతకాలం జీవించేవారు.

చాలామంది తల్లులకు బిడ్డలుంటారు. చాలా మంది బిడ్డలకు తల్లులుంటారు. కాని విశిష్టమైన తల్లులు కొందరికే వుంటారు, విశిష్టమైన బిడ్డలు కొందరికే వుంటారు. జయప్రదాంబగారి తల్లి విశిష్టమైన తల్లి, తండ్రిగారు కూడా అంతే..

తింటూ తింటూ తిరుగుతూ తిరుగుతూ వున్న ప్రాణి శాశ్వతంగా కనిపించకుండా పోవటాన్ని మరణం అంటాం.

మరణించేవారు మరణిస్తున్నప్పుడు తప్ప మరణించిన తరువాత బాధపడరు. కాని బ్రతికున్నవారు తమవారు మరణిస్తున్నప్పుడూ బాధపడతారు, మరణించిన తరువాత బాధపడతారు.

మరణానికి ముందు మాత్రమే మనుషులు జీవించటం జరుగుతుందా? మరణించిన తరువాత కూడ జీవిస్తారా? అంటే మరణానంతరం జీవితం అనేది వున్నదా? అనే ప్రశ్న సరైన జవాబు దొరకని ప్రశ్న.

సామాన్యమైన జవాబులేదనే. కొన్ని అసామాన్యాలైన జవాబులుంటాయి వున్నదని. మరణించిన ప్రాణి జీవించకపోయినా జీవించిన ప్రాణి మాత్రం తప్పక మరణిస్తుంది. జయప్రదాంబగారు ఒకప్పుడు జీవించివున్న ప్రాణి, నేడు మరణించివున్న ప్రాణి. యశస్సు మాత్రం జీవించే వుంటుంది.

నా ప్రాణ స్నేహితురాలు

– శ్రీమతి కుట్టా అన్నపూర్ణ

(డాక్టరు వీరరాఘవయ్య గారి సతీమణి. సాహితీ ప్రియురాలు)

డాక్టరు గారి సహధర్మచారిణియగు డాక్టరు జయప్రద గారితో నా అనుబంధము వారి వివాహబంధముతో ప్రారంభమైనది. మేము ఎదుగుతూ వచ్చిన కొలది ఆ అనుబంధము కూడా ప్రగాఢమౌతూ వచ్చినది. విద్య, వ్యక్తిత్వం విషయాలలో స్త్రీ, పురుషులిరువురును ఏ దృష్టితో చూచినా సరి సమానులే అను సత్యమును అక్షరాలా ఋజువు చేసిన జయప్రదాంబ సదాశివరావుగారి గృహలక్ష్మి అయినప్పటి నుండియు ఆయన తలపెట్టిన ఘనకార్యములన్నింటిని జయప్రదము గావించుటకు కారకురాలైన దనుటలో సందేహము లేదు. పవిత్ర హృదయులైన స్నేహితులు కల్పవృక్షంతో సమానం అను పెద్దల వాక్కులను అక్షరాలా నిరూపించిన జయప్రదగార్ని చిరకాలము మరిచిపోలేము.



మేమిద్దరము ఎప్పుడు కలసినను నిరాడంబరముగా సహజ ధోరణిలో అక్కా– చెల్లి లాగా సంభాషించు కొనెడివారమే కాని తనొక డాక్టరుగా ప్రత్యేకతను

చూపించెడిది కాదు. స్నేహానికి ప్రాణమిచ్చే స్నేహశీలి ఆమె. దానికి తార్కాణం మేమొకప్పుడు వారి ప్రక్క హాస్పటలులో వైద్య నిమిత్తం వెళ్ళినప్పుడు ఆమె ధైర్యం చెబుతూ, చూపిన అప్యాయత. దానిని నేనెన్నటికీ మరువలేను.

తన, మన భేదభావము లేక మా పిల్లల యెడ గూడ ప్రేమ చూపెడిది. ఇంగ్లండులో నున్న మా చిన్నమ్మాయి దగ్గరకు వెళ్ళి అక్కడి పరిస్థితులను గమనించి, ఇక్కడికి వచ్చిన తరువాత నన్ను అమ్మాయికి తోడు ఇంగ్లండు వెళ్ళమని మందలించి, తన ఆందోళనను వ్యక్తీకరించినారు. A friend in need is a friend in deed అను నీతిని శాశ్వతముగా గుర్తు చేసెడి ఆమెతో స్నేహము మరువరానిది.

తాను అనారోగ్యముగా నున్నప్పుడు కూడా సంతృప్తిగా మాట్లాడు కొందాము రమ్మని వారి యింటికి వచ్చి ఒక రోజంతా వుండమని అడిగినది. కాని నేను సకాలములో వెళ్ళలేక పోయిన కారణంగా ఆమెతో సంతృప్తిగా మాట్లాడుట జరగలేదు. తరువాత మాట్లాడలేని పరిస్థితిలో చూడవలసి వచ్చినది. నా ప్రాణస్నేహితురాలి కోరిక తీర్చలేక పోయాననెడి విచారం నన్నెప్పుడు వెంటాడుతూనే వుంటుంది.



పన్నెండు మంది హేమా హేమీ ల్లాంటి డాక్టర్లు వున్న కుటుంబములోని ఆమె మృత్యువుని జయించ లేకపోయింది. అందరిని దుఃఖసాగరములో ముంచి ఈ లోకమును వీడిపోయిన ఆమె స్మృతులను మాత్రం ఎప్పటికి మరువలేను.

మాతృమూర్తి

– యం. అర్జునదేవి

(ఆంగ్లోపన్యాసకులు డాక్టరమ్మ గారి అభిమాన పుత్రిక)



"కనుపించని నీరూపమచంచలం నాకన్నులలో కనరాని నాహృదయ సౌధాంతరాలలో నిలచిపోయావు అజరామరంగా" ఒక పూవురాలింది.

అనుబంధం వాడింది. అనుభూతి పరిమళం మిగిలింది. జయప్రదాంబ గారు తిరిగిరానిలోకాలకు తరలిపోయి సంవత్సరకాలం గడిచింది. ఆమె దూరమవ్వటం సహించలేని గుండె బరువయ్యింది.. మూగవోయింది. భావోద్వేగం. కంఠం రగిలింది. ఆమె పవిత్ర స్మృతి అందరితో పంచుకుంటే కొంతైనా సాంత్వన లభిస్తుందేమోనని చేసే ప్రయత్నమిది.

మానాన్నగారు శ్రీమన్నారాయణగారితో వారికీ, వారికుటుంబానికి వున్న ఆత్మీయతో నేనూ వారి అభిమాన పుత్రికనయినాను. మానాన్నగారి మాటల వల్ల మాకు ఊహ తెలిసినప్పటి నుండి మాకళ్ళముందు మెదిలే ప్రత్యక్షదైవాలు డాక్టరుగారు, డాక్టరమ్మ గారు. అందుకే వారంటే ఎప్పటికీ చెదరని భక్తి, అభిమానం. మాలో చోటు చేసుకున్నాయి. మూడుతరాలుగా మేమంతా వారి కుటుంబసభ్యులలో ఒకరుగా మెలుగుతూ వచ్చాము.

ఎన్నోవిధాల ఆదుకుని, నా జీవనలతకు ఆదరామృతంతో ఆలంబన కల్పించిన అమృతహృదయులు వారు. వారివంటి కల్పవృక్ష ఆశ్రయం.

దొరుకుటవలననే నావంటి వారెందరో ఈ రోజు క్షేమంగా, సమాజంలో చెప్పుకోదగ్గస్థాయిలో వున్నారనుట అతిశయోక్తికాదు.

కాలమెంత కఠినమైనది! వ్యక్తుల అనుబంధాలపట్ల దానికెంత నిర్లిప్తత! ప్రతిసంవత్సరం క్రమం తప్పకుండా ఫిబ్రవరి 17న ఆషా సంస్మరణసభలు నిర్వహించిన జయప్రదాంబగారిని సంస్మరించుకోవలసిన పరిస్థితి ఏర్పడటం. నిజంగా కాలవైపరీత్యం కాక మరేమిటి? నాలుగు దశాబ్దాలపైగా నిత్యం బాధాతప్తుల సేదతీర్చుతూ, అసంఖ్యాకుల అభిమానం పొందిన ఆమె ఆశ్రితులందరికీ తీరని బాధను మిగిల్చి అక్టోబరు 6, 1992 న తరలిపోయారనే నిజం యిప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాం.




మా చిరంజీవి శ్రీకళ్యాణి తన చిరురచనల సంపుటి సమర్పించినప్పుడు డాక్టరు గారు, డాక్టరమ్మమ్మగా వారు ఆకృతి గ్రహించి మమ్ముల ధన్యులగావించుట; చదువునిమిత్తం కల్యాణి దూరంగా వెళుతుందంటే ఏఏ మందులు అవసరమవుతాయో తాను జ్వరంలో వుండికూడా, వివరంగా వ్రాసియిచ్చిన అనురాగం ఎలా మరువను! తను మద్రాసులో చదువుకున్నప్పటి విశేషాలు, పిల్ల చిన్నతనంలో వేరే ఊళ్ళు వెళ్ళినప్పటి కబుర్లు యిలా వారినుండి విన్న ఎన్నో సంగతులు ఎప్పుడూ నా మదిలో పదిలంగా వుంటాయి. వైద్యనిమిత్తం ఫోనుద్వారానైన మందులతోపాటు పళ్ళు, ఫలహారాలిచ్చి ఎల్లప్పుడూ ఆదరించిన ఉదారత మరపునకు రాదు. పనివత్తిడితో నెలా, రెండునెలలు కనపడకపోతే. పలుకరించే ఆప్యాయత ఎన్నడైనా మరువగలనా?

శ్రీసదాశివదేవి, నిగర్వి, మితభాషిణి, మృదువచని డాక్టర్ జయప్రదాంబగారు తన నిరాడంబరవర్తనతో పలువురి అభిమానం చూరగొన్నారు. ఆ ప్రేమమూర్తిలేని లోటు తీర్చలేనిది. సాహితీసదస్సు సమావేశాల సఫలత ఆమె దీక్షాదక్షతలకు ప్రత్యక్ష తార్కాణం. ఆంధ్రదేశంలో ప్రశస్తిపొందిన ఎందరో విజ్ఞానవేత్తలు, విద్యావేత్తలు, కవిపండితులు ఆమె ఆతిథ్యం చవిచూసినవారే. వైద్య, విద్యా, సాంఘిక, సాహిత్య రాజకీయరంగాలలో పతికితోడై నిలచిన ఆదర్శమూర్తి. బిడ్డలందరూ వైద్యవిద్యలో నిష్ణాతులై, వైద్యవృత్తిలో నున్నవారినే జీవితభాగ స్వాములుగా పొందటం విశేషం. 'అచటపుట్టిన చిగురుకొమ్మ ఐనా చేవగలదే'..



సమాజానికి డాక్టరుగా, అతిథి అభ్యాగతుల సమాదరించు యిల్లాలిగా. విషయ సౌశీల్యాలు ఆభరణాలుగా, ఆశ్రితులనాదరించు కల్పవల్లిగా, నిరంతరం పతికి తోడునీడగా మెలిగిన ఆదర్శసతిగా, మమ్మందరిని మమతతో చేరదీసిన మాతృమూర్తిగా, మా మనస్సుల ఎల్లవేళల నివాళులందుకునే మరువలేని, మరువరాని మహోన్నతమూర్తి జయప్రదాంబగారు.ఆ అమృతహృదయపవిత్రాత్మకు శాంతి కలుగుగాక.

ఓం శాంతిః శాంతిః శాంతిః



బంధుప్రియ ప్రియబాంధవి

శ్రీమతి వి. విమలాదేవి, శ్రీమతి వి. విజయలక్ష్మి

(డాక్టర్ జయప్రదగారి గ్రామం కలువపాముల ఆడబడుచులు.
ఆమె ప్రోత్సాహ సహకారాలతో విద్యావంతులయినవారు)

1. అధీయానో బహూన్ గ్రంథాన్ ★ సేవమానో బహూన్ గురూన్
   లోకమానో బహూన్ దేశాన్ ★ బహుజ్ఞే జాయతే నరః
2. విదేశేషు ధనం విద్యా ★ వ్యసనేషు ధనం మతిః
   పరలోకే ధనం ధర్మః ★ శీలం సర్వత్రవై ధనమ్

అను ఆర్యోక్తుల ప్రకారము శ్రీమతి కాసరనేని జయప్రదాంబగారి జీవితము యశశ్చంద్రికలతో ప్రకాశవంతమగుచున్నది.

మా బంధుకోటిలోని వారగు శ్రీమతి జయప్రదాంబగారు కృష్ణాజిల్లాలోని కలవపాముల సామాన్య గ్రామములో కర్షక కుటుంబమున జనన మొందిరి.
వీరి తండ్రిగారు కవివర్మగా ప్రసిద్ధిగాంచిన సాహితీమూర్తి, సంస్కారి.
ఆదర్శప్రాయమైన రుషిగా, కృషీవలునిగా జీవనము గడపినవారు.
వారి పోషణలో పెరిగిన ఈమె సద్గుణములను పుణికి పుచ్చుకొని మంచి
విద్యావంతు రాలై, వైద్య విద్యాభ్యాసము గావించినది.

తరువాత వైద్యశిఖామణి శ్రీ డాక్టరు సదాశివరావు గారిని చేపట్టి, వారి విశిష్ట వ్యక్తిత్వములో, వారి సాహచర్యముతో, ఈమె కూడ ప్రసిద్ధ వైద్య శిఖామణియైనది. ప్రజాసేవ చేసినది. తన శీలసంపదకు మెరుగులు దిద్దుకొనినది. ఈమె ఎంతో బంధుప్రేమగలది. స్వగ్రామమన్న కడు అభిమానము కలది.

తాము మాత్రమే వృద్ధి చెందుటతో ఈమె తృప్తిచెందక, తోటివారి అభ్యున్నతిని కూడ కాంక్షించుచు తన శక్తియుక్తుల నుపయోగించిన పరోపకారపారీణ.

ఎప్పుడు తన స్వగ్రామమునుండి బంధువులు కాని, తెలిసినవారుగాని వచ్చినను వారియందు ఆదరముతో, గౌరవభావముతో, వారి స్థితిగతులనూ, స్వగ్రామస్థితి గతులను తెలుసుకొనుచుండెడి వారు.

బీదతనములో ఉన్నవారిని, విద్యావంతులు కావలసినవారిని వారి అవసరములను గమనించి తగు ప్రోత్సాహ, సహాయ, సహకారములు అందజేయుచు వారి అభివృద్ధికి తోడ్పడెడివారు.

విద్యావంతులైనవారికి ఉపాధిసౌకర్యముల కొరకు తన శక్తియుక్తుల మేరకు సాయ పడుచు సమాజములో వారు ఒక ఉచితస్థానములో సుఖజీవనము గడుపులాగున శ్రద్ధ తీసుకొనుచుండెడివారు..

ఆ విధముగా వారి ఆదరాభిమానములతో ఈనాడు సుఖజీవనము గడుపుచున్నవారిలో మాఅక్క చెల్లెళ్ళ కుటుంబములు ఒక ఉదాహరణ మాత్రమే.

అటువంటి ప్రియబాంధవి ఇప్పుడప్పుడే మమ్ములను వీడివెళ్ళి మాకు స్మృతులలోనే మిగిలిపోవలసివచ్చుట మాకు తీరనిలోటుగాను, ఎంతో దుఃఖకారణముగాను ఉన్నది. ఏదో ఒకసన్నివేశములో ప్రతిరోజు ఆమె మాకు తలపునకు వస్తూ ఉంటుంది.

బంధువులకు, స్వగ్రామవాసులకు ఎంతో ఆప్తురాలై వారి ఉన్నతికీ కృషిచేసిన ఈమె వారిచే నిత్యము ప్రియబాంధవిగా కీర్తింపబడుచున్నది. అపురూపమైన ఈ రెండు సద్గుణములతో కూడిన ఈమె యొక్క విశిష్టవ్యక్తిత్వము మరువరానిది, మరుపురానిది. ఎల్లపుడూ అంజలి ఘటించుచూ ఈమె స్మృత్యంజలికి మా కృతజ్ఞతా సుమము నందజేసికొనుచున్నాము.

సోదరి జయప్రద

– రాజా వాసిరెడ్డి భారతీదేవి

(భారతీదేవి సాహిత్య సంగీత ఆరాధకురాలు జయప్రదగారి ప్రియసోదరి.)

సోదరి జయప్రద జ్ఞాపకాలు నాలో చాలా వున్నవి. అవి ప్రచురించుటకు వీలుగా వ్రాయలేను. నాకు ఆమెతో మొదటి పరిచయం సంవత్సరం సరిగా గుర్తులేదు. కాని, 60 లలో అన్నయ్య సంజీవదేవ్ ద్వారా అయినది. అప్పటి నుండి వారు నన్ను సోదరీ వాత్సల్యంతో చూచారు. మేము మద్రాసు నుండి గుంటూరు మకాం మార్చేటప్పుడు "సంజీవదేవ్ అన్నయ్య నీకే కాదు నాకు కూడా అన్నయ్యే. నీవు మద్రాసు వెళ్ళేక అన్నయ్య గుంటూరు వస్తే మా ఇంటిలోనే వుంటారు" అన్నారు.

నేను గుంటూరు వెళ్ళినప్పుడు తప్పకుండా వారిని కలిసేదాన్ని. నాతో ఎంతో ఆప్యాయంగా వుండి తన సొంత చెల్లెలిగా ప్రవర్తించేవారు. దగ్గర వుండి స్వయంగా భోజనం పెట్టేవారు. మనిషిని బాగా అర్థం చేసుకునేవారు. ఓర్పు స్వభావం, కష్టసుఖాలు చెప్పుకోగల చనువు వుండేది. ఏదైనా మనసులో పుంచుకుని బయట పెట్టేవారు కాదు. అందరితో బాగా కలిసిపోయేవారు. వారిలో కోపం నేనెప్పుడూ చూడలేదు. ఒక డాక్టరుగానే కాక అందరితో స్నేహశీలిగా మెలిగేవారు. సాహిత్యప్రియులు, సంగీత ప్రియులు. ఆఖరిసారి వారు జ్వరంతో వున్నప్పుడు వెళ్ళినాను, నేను వెళ్ళుచున్నాను అని చెప్పితే, "అప్పుడే వెళ్ళుచున్నావా భారతీ" అన్నారు ఎందుకో! నేను మద్రాసు వచ్చిన ఒక వారంలోనే వారి మరణవార్త విని ఆశ్చర్యపడినాను. ప్రేమమయి అయిన ఒక సోదరిని పోగొట్టుకున్నందుకు చాలా బాధపడ్డాను. ఇప్పటికీ వారి జ్ఞాపకాలు అలాగే మెదులుతూ వుంటవి.

'డాక్టరమ్మ'మ్మ

డాక్టర్ పాటిబండ్ల ఉమాదేవి

(జయప్రదగారి చేతులతో పుట్టి పెరిగిన డాక్టరు 'మనుమరాలు')

నేను రచయిత్రిని కాను. కాని 'డాక్టరమ్మ'మ్మ గురించి వ్రాయకుండ ఉండలేను.

డాక్టరమ్మమ్మ నాకు పుట్టినప్పటి నుంచి తెలుసు. చాలాకాలం పిల్లలును మా తల్లిదండ్రులకు జయప్రదగారి చేతి చలువవల్ల నేను పుట్టాను తరువాత తమ్ముడు రాజా కూడ..

మా తాతగారైన చెంచురామయ్యగారు, డాక్టరు తాతయ్యగారు ఇరుగు పొరుగు కావటంతో నా బాల్యం ఎక్కువకాలం వారింట్లోనే గడిచింది. ఎటువంటి సంబంధం లేకపోయినా ఆవిడను మొదటిసారిగా 'అమ్మమ్మ' అని పిలిచే అదృ నాకు కలిగింది. నన్నిపుడూ చిన్ననాటి ముద్దు పిలుపుతోనే 'పప్పీ' అని పిలిచేవారు. చివరివరకూ ఆవిడ ఆప్యాయతలో నన్ను వారి మనుమలతో సమానంగానే చూసేవారు. చివరికి నా వివాహం కూడ అవిడ ద్వారానే జరిగింది.

ఆమెది చాల గొప్ప వ్యక్తిత్వం, ఎంతటి అనారోగ్యంలోనైనా రోగులకు అంకితభావంతో సేవచేసారు. రోగులపైన, తనవద్ద పనిచేసేవారి పైన చారి ప్రేమాదరాలు చూపించేవారు. లేనివారిని కాదనక సహాయంచేసారు. డాక్టరుగారికి వృత్తిలోను, రాజకీయాలలోను వెన్నుపూసగా నిలిచారు. తన పిల్లలనందరిని పట్టుదలతో డాక్టర్లుగా తీర్చిదిద్దారు. బీదవారికి కూడు, నీడ, చదువు అందించడానికి ఎన్నో సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అయినా ఎన్నడూ ఏ పదవి నాశించలేదు. ఇన్ని చేస్తూ కూడ ఆదర్శగృహిణిగా తన తల్లిగారు తులశమ్మగారి సహకారంతో ఇల్లు, పిల్లలను తీర్చిదిద్దుకున్నారు.

అలాగని ఆమె జీవితం పూవులబాటుకాదు. నేను మెడిసిన్ చదవటానికి హాస్టల్లో చేరినపుడుగాని, వివాహమై అత్తవారింటికి వెళ్ళినపుడు కాని, కొత్త వాతావరణంలో యిమడటానికి పడిన యిబ్బందులు ఆమెతో చెప్పుకునేదాన్ని.. ఎన్నడూ తన వ్యక్తిగత విషయాలు మాట్లాడని డాక్టరమ్మమ్మ ఆనాడు మాత్రం అవే పరిస్థితులలో తాను ఎదుర్కొన్న సమస్యల గురించి చెప్పారు. ఆమె సమస్యల ముందు నా యిబ్బందులెంత చిన్నవో అనిపించింది.

"ఆమె మాటలే నాకు జీవితంలో ఎట్టి పరిస్థితినైనా హుందాగా, చక్కదిద్దుకోగల మనోస్థైర్యాన్నిచ్చాయి. ఎట్టి పరిస్థితులనైనా గంభీరతతో చిరునవ్వుతో గోప్యంగా చక్కదిద్దుకునే వారు ఆమె వ్యక్తిత్వం నావంటి వారినెందరినో ప్రభావితంచేసింది. ఆమె భావితరాలకు మార్గదర్శి జీవితాన్ని అర్థవంతంగా, ప్రయోజనకరంగా గడపటమే పరమార్ధమని ఆమె నిరూపించారు.

ఆత్మ బంధువు

– డాక్టర్ కొల్లి శారద

(నార్ల వెంకటేశ్వరరావు గారి పుత్రిక. డాక్టర్ గంగాధరరావు గారి పత్నిగా డాక్టర్ దంపతుల నుండి సాహితీ సంస్కార సౌరభాలు పుణికి పుచ్చుకున్న శిష్యురాలు.)

డాక్టరు శ్రీమతి కాసరనేని జయప్రదాంబగారు అందరికి గొప్ప డాక్టరుగా, మరికొందరికి స్నేహశీలిగా, సహృదయగా డాక్టరు సదాశివరావుగారికి అనుకూలవతి, అనురాగవతి అగు భార్యగా, ఆమె సంతానానికి అనుంగు తల్లిగా, ముది మనుమలు, మనుమరాండ్రకు ప్రియ ముత్తవగాను అనుబంధం ఉంటే నాకు, మా కుటుంబానికి మాత్రం ఆవిడ ఆత్మబంధువు.

చుట్టరికం ఉందోలేదో తెలియదు గాని, మా నాన్నగారైన నార్ల వెంకటేశ్వరరావు గారిని అన్నగాను, మా అమ్మను వదినగాను ఆవిడ భావించి మన్నిస్తే నాకు మాత్రం అక్కగానే కొనసాగారు.

మా చిన్నప్పుడు అంటే నేను 5 లేక 6 క్లాసులు చదివే రోజుల్లో ఆవిడ Medical student మద్రాసులో. మా కుటుంబాలు తరచు కలుస్తూ వుండేవి. అప్పుడే నాకు medicine చదవాలనే కోరిక ఆవిడ స్ఫూర్తితో కలిగింది. ఆవిడను చూచి నేను స్పందిస్తే నన్ను వరవడిగా మా sisters and brothers మెడిసిన్ చదివారు. ఇట్లా ఆవిడ తన సంతానానికే కాక, ఆవిడ అన్నగారని మన్నించిన నార్లగారి సంతతిని కూడ డాక్టర్లను చేయడంలో ముఖ్య సూత్రధారి అయ్యారు.

జయప్రదక్క మద్రాసు వదలి వచ్చినా ఆవిడ ప్రభావం నామీద పడుతూనే వచ్చింది. ఆమె, డాక్టర్ సదాశివరావుగారు గుంటూరులో స్థిరపడి ప్రాక్టీసు పెట్టడంతో డాక్టర్ గంగాధర రావు కుటుంబానికి ఆప్తులైనారు. అలా అని మా కుటుంబం వారికి దూరం అవలేదు.

ఆవిడ మద్రాసు వస్తే మా ఇంట్లో ఒక రోజైనా వుండి వెళ్ళేవారు. మా నాన్నగారు ఆంధ్ర వస్తే వాళ్ళని కలవకుండా వచ్చేవారు కాదు.

మా వారికి డాక్టర్ సదాశివరావుగారు గురువు. సలహాదారు, మార్గదర్శకులు. మా వివాహ సమయంలో వచ్చిన ఒడిదుడుకులను ఆ దంపతులే సరిచేసి చక్కదిద్దారు. ఆ తరువాత మా జీవితంలోని ఏ ముఖ్య ఘట్టం వారిద్దరి ప్రమేయం లేకుండా జరుగలేదు. మా మంచి చెడులను, మా కష్ట సుఖాలను వారితో మేము పంచుకున్నాం. వారు అనుగుణంగా స్పందించి మాకు మార్గదర్శకులు అయ్యారు.

అట్టి జయప్రదక్క ఈ లోకం వీడి అప్పుడే సంవత్సరం కావస్తుంది అని తెలిస్తే ఆశ్చరం గానే వుంది. మరింత విషాదంగాను వుంది. ఆవిడ భౌతికంగా మాకు దూరమైనా మాలో ఇప్పటికీ వున్నట్టే వుంది. మరి ఆవిడ మాకు ఆత్మబంధువు.

ANGEL IN HER PERSONALITY

Ratna Kumari

Jaya Prakash

Dr. Jayapradamba was the noble partner to the highly reverned Dr. K. Sadasiva Rao and she was the source of strength and support the husband that enabled him to scale unparalled heights both as a surgeon and philanthropist. Dr. Jayapradamba, in her own right was a physician a good repute but the angel in her personality was seen in many splendoured brilliance in the administration of the hospital where one of the patients was cared for with personal touch and affection.



On one hand she never compromised in setting and maintaining high standards of medicare in the hospital, on the other hand she valued the recovery of the patients more than any other reward. Inspite of the pressing assignments at the hospital on the domestie front she brought up her children with love and affection and groomed them to excel on the academic front and also become indviduals with impeccable manners and traditional hospitality–proving worthy of their noble parents.

ఆమె వ్యక్తిత్వంలో దేవదూత

రత్న కుమారి

జయ ప్రకాష్

డాక్టర్ జయప్రదాంబ అత్యంత గౌరవనీయుడైన డాక్టర్ కె.సదాశివరావుకు ఉదాత్తమైన భాగస్వామి.ఆమె భర్తకు బలం, మద్దతును ఇచ్చింది, ఇది శస్త్రచికిత్సా నిపుణుడిగా, పరోపకారిగా అసమాన శిఖరాలను అధిరోహించడానికి దోహదపడింది. డాక్టర్ జయప్రదాంబ స్వతహాగా మంచి పేరున్న వైద్యురాలు అయినప్పటికీ ఆమె వ్యక్తిత్వంలో ఉన్న దేవదూత ఆసుపత్రి పరిపాలనలో అనేక అద్భుతమైన ప్రతిభలతో కనిపించేది, అక్కడ ఒక రోగిని వ్యక్తిగత స్పర్శ, ఆప్యాయతతో చూసుకున్నారు. ఒకవైపు ఆసుపత్రిలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పడంలో, నిర్వహించడంలో ఆమె ఏనాడూ రాజీ పడలేదు.

మరోవైపు ఇతర బహుమతుల కంటే రోగుల కోలుకోవటానికే ఆమె ఎక్కువ విలువనిచ్చారు. ఆసుపత్రిలో ఎన్ని బాధ్యతలు ఎదురైనా తన పిల్లలను ప్రేమ, ఆప్యాయతలతో పెంచి విద్యారంగంలో రాణించేలా తీర్చిదిద్దడంతో పాటు మచ్చలేని నడవడిక, సంప్రదాయ ఆతిథ్యంతో ఎదిగేలా తీర్చిదిద్దారు.

(అనువాదం: షేక్ కమాలి)

అశ్రుతర్పణం

యు. చంద్రహాస,వీణా శిక్షణగురువు

చలసాని వంశోద్భవమా!

మిమ్ము కన్న శ్రీలక్ష్మీనారాయణ, తులశమ్మ పుణ్యదంపతులు ధన్యచరితులు. కలవపాముల ఊరపుట్టి, తక్కెళ్ళపాడు గ్రామమున మెట్టి, పుట్టింటికి పేరు తెచ్చి మెట్టినింట ఆదర్శప్రాయము మీ జీవితము. పూవు పుట్టగ పరిమళించు నన్నట్లు చిన్ననాటనే మీరు విద్యాభ్యాసమునకై ఎన్నుకొనిన పథము అత్యంత శ్లాఘనీయము.

సేవా పరాయణీ!

వైద్యవృత్తిని చేపట్టి ఎందరెందరో రోగులకు సేవలొనరించిన మీరు పుణ్యచరితులు. ప్రజావైద్యశాలను నిజమైన, అచ్చమైన 'సర్వ ప్రజావైద్యశాల'గా తీర్చిదిద్దిన మీరు ఘన చరితులు. పేదల పాలిటి పెన్నిధివై వర్గ భేదములనెంచక, తారతమ్యములను చూపక రోగులందరినీ దయాదృష్టితో చూచినమీరు చరితార్థులు.''వైద్యో నారాయణో హరిః'' అన్నట్లు మీరు రోగార్తులకు సాక్షాత్తూ దేవతామూర్తులు. వయోవృద్ధులందు మీ సేవా తత్పరత సదా ఆదర్శవంతము. వృద్ధాశ్రమములను సందర్శించి, వారిని ఉచితరీతుల పరామర్శించి, చేయూతను అందించిన మీరు మాననీయులు.

కర్తవ్యదీక్షా పరాయణీ!

మీ కర్తవ్య దీక్షా పరాయణతను ఏమని వర్ణింపగలము? మీ వద్దకు వచ్చిన రోగులు, శారీరకముగానే గాక, మీ చల్లని ఓదార్పు పలుకులతో మానసికంగా కూడా సేదతీరి, వూరట చెంది, మీ చేతిచలువ వల్ల సంపూర్ణ. ఆరోగ్యవంతులైనారు.

మీ చేతిలో జననమొందిన అనేక మంది శిశువులు ధీరులై, వీరులై, సంపూర్ణ నాగరికులై అనేక రంగములలో రాణించినారు.

ఆరోగ్యవంతులగు శిశుజననములకు తోడ్పడిన మీరు అంతటితో తృప్తి చెందక నేటి బాలలే రేపటి పౌరులని వారిని అన్ని రంగములలో తీర్చి దిద్దవలెనను ఆకాంక్షతో బాల్వాడి స్కూళ్ళను సమర్థవంతముగా నడిపి పల్లెలలో అక్షర జ్యోతిని వెలిగించిన సార్థకజీవులు. అంతేగాక మీరు గావించిన సాంఘిక సేవా కార్యక్రమములు ఎన్నో! మరెన్నో!


ఆదర్శ మాతృమూర్తీ!

అమ్మలగన్నయమ్మ ముపురమ్మల మూలపుటమ్మగా, నిండైన, మెండైన సంతానమును బడయుటయేగాక వారిని మీదగు వృత్తిలో ప్రవేశింప జేసి సాటివారిలో మేటిగా వారిని తీర్చిదిద్దిన మాతృమూర్తులు మీరు. సంతానము బడయుటలో ఆనందము లేదు. ఆ సంతానము జనులమెప్పును బడసిన ఎనలేని ఆనందమును పొందుదురు. ఆ ఆనందమును చవి చూచిన అమ్మగారు మీరు. ఆదర్శపత్నిగా, కరణేషు మంత్రిగా సర్వకాల సర్వావస్థల యందు సదాశివునికి జయప్రదము లొనరించిన జయప్రదాంబవు నీవు.

అమృత మూర్తి!

డాక్టరుగా, సంస్కర్తగా, సాంఘిక సేవా పరాయణిగా చిరస్థాయిగా మీ కీర్తిని మిగిల్చి మీ మూర్తి భగవత్ సాన్నిధ్యము చేరినది. మీరు లేని లోటు మమ్మెంతో బాధించుచున్నది. మీరు లేని ప్రజావైద్యశాలలో నడుగిడుటకు మనసు రాకున్నది. మీరు కూర్చుండు కుర్చీ ఖాళీగా నుండ నా మనస్సు అంతులేని వ్యధతో తల్లడిల్లుచున్నది. మీరు మమ్ములను వదలిన ఈ సంవత్సర కాలము

పదియుగములుగా తలపించుచున్నది. మీ స్మృతులను మాకు వదలి పరలోకము చేరిన మీకు ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.



స్నేహశీలత మీకు సహజాతమై ఒప్ప
ధరణి యందు మీరు పరగినారు
చెలివై, తల్లివై, చుట్టమవై
ఎల్ల జనులతోడ మెలగినారు
సద్గుణములె మీకు పెట్టని ఆభరణముల్
సచ్ఛీలత మీదు ఘన చరిత్ర
సరస సంభాషణ మీ మధురమౌ భాషణం
సహనశీలత మీదు సహజభూషణమ్ము.
ఎల్ల కార్యములను జయప్రదమొనరించు
జయప్రదపు నీవు సదాశివునకు

మాతృమూర్తిగ నీవు మన్నన పొందితివి
మహిలోన నీకెవరు సాటి లేరు.
పేదల పాలిటి పెన్నిధివి నీవు
దీనుల పాలిటి బాంధవివి నీవు
ఆర్తుల పాలిట అమ్మవు జయమ్మ
అంజలింతునమ్మ అందుకోవమ్మ
కరుణాంతరంగ కారుణ్యశీల
కమనీయ శుభగాత్రి సువిశాలనేత్రి
చక్కదనాలతల్లి సౌజన్యమూర్తి
కాలమేఘము మిమ్ము క్రమ్మివేసినదా!
వైద్యవృత్తి యందు వైవిధమును చూపి
అలసిపోయిన మీరు విశ్రమించితిరా!
పిలుపు కందనంత సుదూరమునకేగ
కదులుచున్నది నాలో కన్నీటి కడలి.

తోడు నీడలు

– **ఆవుల సాంబశివరావు**

(లోకాయుక్త, న్యాయమూర్తి మేమిద్దరమూ జయప్రదావ్యధులమే " సదాశివరావు గారిని పరిచయంచేసిన ఉత్తమ సంస్కారి)



జయప్రదగారు తన అర్ధాంగి అయి ఉండకపోతే సదాశివరావుగారు అందరకు మాననీయుడైన మనీషిగా రూపొందగలిగేవాడా?

సదాశివరావు గారి జీవ భాగస్వామిని అయి ఉండకపోతే జయప్రదగారు ప్రసిద్ధ వ్యక్తి అయి ఉండేదా?

ప్రశ్నలు నా మనస్సులో మెదలాడుతూ ఉంటాయి. వారిద్దరను చిరకాలం నుండి ఎరిగి ఉన్నవాణ్ణి కనుక నాకు నిర్దిష్టమైన అభిప్రాయం ఏర్పడింది. వారిద్దరూ ఒకరికొకరు తోడునీడలుగా కలయిక పొంది ఉండకపోతే, ఇద్దరూ ఇంతటి ఉన్నతస్థితికి చేరి ఉండేవారు కాదని నా నిశ్చితాభిప్రాయం.

వారిద్దరూ పుట్టిన కుటుంబాలు పెద్దవి ఆ దంపతులు కలసి ఇరువాగులు కుటుంబాలను ఉద్ధరించారు.

ఇక వారి సమాజ సేవ సుప్రసిద్ధం. వారి వైద్యాలయానికి వెళ్ళిన రోగులు వారినెన్నడూ మరువగలిగేవారు కాదు. తిరిగి ఎన్నడైనా రుగ్మత ఏర్పడితే. దంపతుల వద్దకే వైద్యానికి వెళ్ళేవారు.

ప్రతి ఒక్కరోగికి ఈ జంట వైద్యులు తమ స్వంత డాక్టర్లుగానే పరిమళించారు. అంతటి నమ్మకం, రోగుల్లో వారి యెడల కుదిరింది. చికిత్స వైపుణ్యంతో పాటు, రోగి యెడల ఆదరణ, ఆప్యాయతలను జోడించి, ఈ వైద్య దంపతులు వైద్యవృత్తికే ఘనతను సంపాదించి పెట్టారు. వైద్యునికి, రోగికి మధ్య ఉండవలసిన, వాంచనీయమైన సంబంధాన్ని వారు చక్కగా తమ వృత్తిలోనేకాక, జీవితంలో కూడా అలవరచుకున్నారు.

ఆ దంపతులకు వైద్యం వృత్తి. ఆ వృత్తిలో ఎడతెరపిలేని కృషి నిరంతరం చేస్తూ ఉండేవారు. కాని అంతటితో వారి జీవిత కార్యక్రమం పూర్తి కాలేదు. వారి ఇల్లు ఒక సాహిత్య పీఠం. ఒక సాంస్కృతిక నిలయం. కవులు, పండితులు, మేదావులు ఆ దంపతుల ఆదరణను, ఆతిథ్యాన్ని ఎప్పుడూ పొందుతూ ఉండేవారు. ఆతిథ్యమే కాక కవి పండితులకు ప్రోత్సాహం దండిగ లభించేది. వారు స్థాపించిన సాహితీ సదస్సు, సాహిత్య గోష్ఠులకు సుప్రసిద్ధం.

వైద్యవృత్తి, సాహిత్య సాంస్కృతిక కార్యకలాపాలు సమ్మేళనమై వారి జంట జీవిత యాత్రను పరిమళభరితం చేసాయి. వృత్తిలోనూ, సాంస్కృతిక రంగంలోనూ, గొప్ప కృషి చేసిన ఈ దంపతులు తమ బిడ్డల యెడల ఎంతో శ్రద్ధ చూపారు.

‘‘ ఇచట బుట్టిన చిగురుకొమ్మైన చేవ’’ అన్నట్లు వారిద్దరి గర్భవాసాన జన్మించిన ప్రతి బిడ్డ మంచివైద్యులుగా తయారయ్యారు. తల్లిదండ్రుల శ్రేష్ఠమైన జీవితాన్ని చూచి స్ఫూర్తిని పొంది, ప్రభావితులై వారి బిడ్డలు కూడా వారి బాటనే పయనిస్తున్నారు.

దంపతుల మధ్య గొప్ప అనురాగం, అవగాహన, స్నేహభావం పటిష్టంగా కుదిరి ఉండక పోతే.. ఉండేది కాదు. ఆ దంపతుల జంట జీవితయాత్ర ఇంతటి ఫలప్రదం అయి ఉండేది కాదేమో! ఆశ్చర్యం ఏమిటంటే, వారిద్దరూ ఎవరినీ, ఎన్నడూ ద్వేషించి ఎరుగరు. అందుచేతనే వారిచుట్టూ ఉన్న సమాజం ప్రతిస్పందించి, వారిని మాననీయులుగా భావించి గౌరవించింది.

విద్వేషపూరితమైన రాజకీయాలలో కాలం గడిపినా వారిద్దరకూ, వారిద్దరిని గురించి, గౌరవమే తప్ప రాగద్వేషాలు పెరగలేదు. నీళ్ళల్లో ఈదుతూ, తమకు తడి అంటని రాయంచ జంటలాగా, ఈ దంపతులు రాజకీయాలలో మెలిగారు. ఇది అసాధారణమైన విషయం.

ఆ దంపతులను గురించి మరెంతైనా చెప్పవచ్చు. కాని స్థల నియమం. ఉంటుంది కదా!

చివరకు ఒక సంగతి. కీర్తిశేషులైన డాక్టరు జయప్రదగారికి నివాళులర్పించే ఈ సంచికలో ఈ చిన్న వ్యాసంలో ఆమెను గురించి నేను విడిగా వ్రాయలేదు. దంపతుల నిద్దరినీ కలిపి, వారి జీవితాన్ని, వారి కార్యక్రమాన్ని వివరించడం జరిగింది.

ఎందువల్ల?

నా దృష్టిలో ఒకరు లేనిది మరొకరు లేరు. ఒకరిని గురించి చెప్పకుండా రెండవవారిని గురించి వ్రాయడం సాధ్యంకాదు. వారిది తాదాత్మ్యం సాధించిన దాంపత్యం. వేరువేరుగా నాకు కనిపించరు.

భౌతికంగా డాక్టరు జయప్రదగారు ఇక లేరు. ఏడాదినాడు దూరతీరాలకు వెళ్ళి పోయారు. కాని వారి మనస్సు, వారి స్ఫూర్తి సదాశివరావుగారి హృదయపీఠంపై జ్యోతిలాగా వెలుగుతూనే ఉంటుంది. సదాశివరావుగారు ఉన్నంతవరకు జయప్రదగారు ఉన్నట్లే.

ఆదర్శ మహిళ – ఉత్తమ ఇల్లాలు

– దరువూరి వీరయ్య

(రచయిత, రాజకీయ నాయకుడు, డాక్టరమ్మ దంపతులకు సన్నిహితులు)

కాలచక్రం ఎంతవేగంగా పరుగెడుతుందో? మనోవేగంతో పోటీ పడుతుందా అని పిస్తుంది కదూ! కాకపోతే శ్రీమతి కాసరనేని జయప్రదాంబ మొన్న నీమధ్యనే పరలోకగతురాలయింది.

ఆమె జబ్బుపడి మంచంపట్టి మృత్యువుతో అవిశ్రాంతంగా, ధైర్య సాహసాలతో పోరాడుతున్నప్పుడు, ఆయమ్మ సంతానం, బంధు, మిత్రులు, అభిమానులు అనేకంగా నాలుగైదు జిల్లాలలో విస్తరించివున్న శిష్యగణం, భర్త డాక్టరు సదాశివరావుగారు అనుక్షణం ఆసక్తితో ఆ పోరాటాన్ని చూస్తూ, బాధాపరితప్త హృదయులై, విధిని దూరుతూ, ఆధునిక వైద్యవిజ్ఞానం సమకూర్చిన అన్ని ప్రక్రియలతో, ఆమెను బ్రతికించుకోవాలనే ఆరాటం, ఆవేదన ఆమె మన మధ్యకి రాదనే నిరా నిస్పృహలోక వైపున సాగుతుండగా ఆమె జీవిస్తుంది – మనతో సహజీవనం. చేస్తుందనుకొంటూ హృదయస్పందన అతివేగంగా కొట్టుకొంటూ ఆశనిరాశలు కొట్టుమిట్టాడుతుండగా ఆమె తుదిశ్వాస విడుస్తుండగా కండ్లార చూసిన స్మృతులు ఇంకా మనలను వీడనేలేదు. అప్పుడే ఏడాది అయిందా? అని ఆశ్చర్యం కలిగింది.


ఈ నెల 24వ తేది విజయదశమి ఆదివారం శ్రీమతి జయప్రదాంబ ప్రథమ వర్ధంతి జరుపనిర్ణయించారనీ, ఆ సందర్భంగా ఒక స్మృతిసంచికను ప్రచురించ సంకల్పించా రనీ, మీరేమైనా నాలుగు మాటలు వ్రాయగలరా? అంటూ ఫోనురాగా, పై స్మృతులన్నీ హృదయపులోతుల నుండి పెల్లుబికాయి.



1984 – లండన్ మేడమ్ టుస్సాడ్ మ్యూజియం ఇందిరాగాంధీ బొమ్మ




1990 – సోదరులు చిన్నవర్మ, పెద్దవర్మ, జగ్గారావు గార్లతో



1982 – మనిమలు సమిర్, సుమన్, భానుతేజలతో



1984 – టవర్ ఆఫ్ లండన్ వద్ద – అలసిపోయి



1984 – At our English country fair ith her new friends



1984 – Admiring English gardens



1984 – At Chatworth House with her family & friend



1986 – షష్ఠి పూర్తి



1986 – షష్ఠిపూర్తి – బంధుమిత్రులతో



1981 – డా॥ ఎ. సావిత్రి గారితో



స్నేహితురాలు డా॥ లక్ష్మితో



1984 – చిన్న కుమారుడు డా॥ సురేష్ వివాహ సందర్భంలో



1990 – ఇండి.న్ మెడికల్ అసోసియేషన్ మీటింగులో

హైదరాబాదులో హృదయకోశవ్యాధికి బైపాస్ ఆపరేషను చేయించుకొని విశ్రాంతి తీసుకొంటుండగా వచ్చిన యీ టెలిఫోను వర్తమానం విని, సదాశివరావు, జయప్రదాంబలతో నాకుగల నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ సన్నిహిత సంబంధాల అనుభూతులు పొంగిపొర్లి నన్ను గుంటూరుకు చేర్చాయి.

ఆపరేషను తరువాత కనీసం మూడు మాసాలయినా పూర్తి విశ్రాంతి కావాలని – నా క్షేమం కోరే మిత్రులు కొందరు సందేశం లాంటిదొక చిన్న రచన చేయమని సలహా చెప్పారు.

ప్రస్తుతానికి శ్రీమతి జయప్రదాంబ సంక్షిప్త **జీవితచరిత్ర** మీ ముందుంచుతున్నాను. ఇక చదవండి...

ఉత్తమ వ్యక్తిత్వం, ఉన్నత విలువలు, నిరాడంబరత్వం, ప్రజాసేవాతత్వత, నిరంతర నిర్విరామ కృషి, పెద్దల ఎడల గౌరవం, సహచరుల పట్ల సమతాభావం, అనుచరుల వల్ల ప్రేమాభిమానాలు. ఇదే వారి ప్రవృత్తి.

శ్రీమతి జయప్రదాంబ డాక్టర్ సదాశివరావుగారి ధర్మపత్ని, సహధర్మ చారిణిగా, ఉత్తమ ఇల్లాలు పాత్రను మాత్రమే పోషించలేదు. డాక్టర్ సదాశివరావు తలపెట్టిన ప్రతి సేవాకార్యక్రమాన్ని ముందు నిలచి అనుసరించింది. వైద్యం వారి వృత్తి. ఆ వృత్తి ధర్మాన్ని అనుసరించడంలో విశేషమూ లేదు, విశిష్టతా లేదు.

భారతీయ వేదకాలపు గురుకులంగా ప్రజావైద్యశాల

పది అడుగులు వెనక్కు వేద్దాం. ముందుగానే చెప్పుకోవలసింది. దాట వేశాం. అదేమంటారా? నాలుగున్నర దశాబ్దాలనాడు ఆ 1951 లో నెలకొల్పుకున్న "ప్రజావైద్యశాల''కు ఒక విశిష్టత వున్నది. మరో విలక్షణత వున్నది. అది కేవలం నర్సింగ్ హోమ్ గానే గాక ప్రాచీన వేదకాలంనాటి ఋషులు, విద్యార్థులకు విద్యా బుద్ధులు గరపుటకు స్థాపించిన గురుకులాలు మార్గదర్శకంగా ఎంచుకున్నారు.

ఆ 1949 లో సర్జరీలో మాస్టర్ (ఎం.ఎస్.) డిగ్రీ సంపాదించడం సామాన్యమా? అందునా ఒక గ్రామీణ రైతుబిడ్డ. ఒక ఎం. ఎస్. చేసిన విద్యాధికుడు. కట్నాలకాశించక, తాను ఎంచుకొన్న ఎం.బి.బి.ఎస్. చేసిన మన ప్రియతమ సోదరి శ్రీమతి జయప్రదాంబ ను సహధర్మచారిణిగా చేసుకున్నారు. ఆ ఇరువురు ఆలోచించుకొన్నారు, చర్చించుకొన్నారు. ఒక నిర్ణయానికొచ్చారు. ఏమా నిర్ణయం? తాము ప్రభుత్వ ఉద్యోగాలకు అర్రులు చాచరాదని, స్వతంత్ర జీవనం సాగించాలని, ప్రజలకు సేవలందించాలని. ఆ చరిత్రాత్మక నిర్ణయం వెనుకగల విశిష్టత, సేవాతత్వరతల గురించి ఇప్పటివారికి అర్థంకాదు. అప్పట్లో ప్రభుత్వ ఉద్యోగాలపై మోజు ఉండేది. దానికొక గౌరవం, పరిగణనలుండేవి. అయినా స్వతంత్ర జీవనంపట్ల వారికిగల మమకారం అందుకు ప్రోత్సహించింది.

"**పీపుల్సునర్సింగ్ హోమ్**" స్థాపించిన యేడాది తిరక్కుండానే ప్రజాభిమానం చూరగొన్నది. జిల్లా నాలుగు చెరగుల నుండేగాక, కృష్ణానది దాటి గోదావరిదాకా ఇటు కర్నూలు, నెల్లూరు జిల్లాలదాకా వైద్యం కొరకు ప్రధానంగా సర్జరీ కొరకు రోగులు రావడం గమనార్హం.

ఒక్క సంవత్సరం తిరిగిందో లేదో, ఎం.బి.బి.ఎస్. పూర్తిచేసిన వైద్య విద్యార్థులు ప్రత్యేక శిక్షణ కొరకు "పీపుల నర్సింగ్ హోమ్" కు రావడం ప్రారంభించారు. వైద్య విద్యార్థులకు, వైద్యశిక్షణతోపాటు, మానవతా విలువలు, సాహిత్యం, ప్రజాసేవాభిలాష అలవడుటకు డాక్టర్ సదాశివరావు, జయప్రదాంబల నేతృత్వం ఎంతగానో తోడ్పడింది.

అలా డాక్టర్ సదాశివరావు, జయప్రదాంబ గార్ల నేతృత్వంతో వైద్యశిక్షణ పొందిన వందలమంది విద్యార్థులు. గుంటూరు, కృష్ణ, గోదావరులు, ప్రకాశం, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో విస్తృతంగా స్వతంత్రంగా నర్సింగ్ హోమ్ లు

స్థాపించుకొని, స్వతంత్రజీవనం సాగిస్తున్నారు.అందుకే పీపుల్స్ నర్సింగ్ హోమ్" ను ప్రాచీన భారతీయ గురుకులంతో పోల్చడం సముచితం.

ప్రశాంత గాంభీర్యం – ఆమె సహజ సౌందర్యం:

శ్రీమతి జయప్రదాంబ స్వరూప, స్వభావాలు; వృత్తి ప్రవృత్తి, వ్యవహార సరళి, జీవన విధానం, సాధారణంగా విలక్షణంగా వుంటాయి. ఒక నూత్న భావం వినూత్న పోకడలు స్ఫురిస్తాయి, చూపరుల కొక్కొక్కప్పుడు విచిత్రంగా కూడ వున్నట్లనిపిస్తుంది.

శ్రీమతి జయప్రదాంబ వదనంలో అమాయకత్వం గోచరిస్తుంది. అందులోనే ప్రశాంతత, నిర్మలత, నిండుదనం కనపడుతుంది. అమాయకత్వం ప్రశాంత, నిర్మలత్వం, నిండుదనంతో దూసుకువచ్చే గాంభీర్యం అప్పుడప్పుడు ముఖంలో పరచుకొంటుంది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లు ప్రశ్నార్థకంగా కండ్లకు కనిపిస్తుంది.

ఆమె తరచుగా, ప్రతివిషయంలో చొరవతీసికొని, మాటామాటా కలిపి సంభాషణల్లో పాల్గొనదు. ఆమెలో భూదేవికున్నంత ఓర్పు, సహనం, స్థైర్యం కనిపిస్తాయి. తుఫానో, జడివాన కురిసిన తరువాత ఆకాశం ఎంత నిర్మలంగా వుంటుందో అంత నిర్మలంగా వుంటుందామె వదనం.

పరుషవాక్యం గాని సూటిపోటి మాటలుగాని, మచ్చుకైనా కానరావామెలో. వాగాడంబరమా? అది ఆమె దరిజేరనీయదు. సంభాషణల్లో చతురత, హాస్యం, అంతగా వుండదు గాని ముందే చెప్పానుగా వాగాడంబరము లేదని. అవసరమనుకొన్నచోట – మృదువుగా సున్నితంగా చురకలు వేస్తుంటుంది.

కవులు, గాయకులు, చిత్రకారులు, జానపదుల సమావేశాలు, సభలు జరిగి చర్చలు సాగుతున్న సమయంలో, ఆమె తరచుగా మాట్లాడకపోయినా సమయం

సందర్భం, సముచితమనుకొన్నప్పుడు – మధ్యలో జోక్యం చేసుకొని, సమయోచితంగా, సందర్భోచితంగా ప్రశ్నించి, సమాధానాలు చెప్పి, సభను ఆశ్చర్య చకితులను చేస్తుంది.

డాక్టర్ సదాశివరావుగారింట జరిగే సాహితీసభలు –చాలా రసవత్తరంగా సాగుతాయి. చర్చలు, గ్రంథపఠనము, గ్రంథావిష్కరణలు, నూతన కవుల, రచయితల రచనల పరిచయం. అదొక విద్వద్గోష్ఠి. హాజరయ్యే ప్రముఖులు కూడా అసామాన్యులు, పండిత ప్రకాండులు, బహుగ్రంథకర్తలు.

అందు కొందరి పేర్లు మచ్చుకు చూడండి. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, తెలుగులెంక తుమ్మల సీతారామమూర్తి, నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా, శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ, పండిత గోర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ నాగళ్ల గురుప్రసాదరావు, శ్రీ బోడేపూడి వెంకట్రావు, శ్రీ. సి. నారాయణరెడ్డి, శ్రీ అమరేంద్ర ప్రభృతులెందరో! ఇక నేటి యువతరం, కవులు, పండితులు, రచయితలు – అనుదినం వారింట చర్చలు సాగించుచూ వారు రచించిన గ్రంథములు సమర్పించడం చెప్పనవసరమే లేదు. ఆమెకు శ్రీ నార్ల అభిమానపాత్రులు, బంధువు.

ఈ అందరితో శ్రీమతి జయప్రదాంబ చర్చలు సాగిస్తుంది ముచ్చటస్తుంది. వారి యోగక్షేమాలు తెలుసుకొంటుంది. వీరిలో అనేకమందికి, వారి కుటుంబసభ్యులతో సహా, ఉచిత వైద్యసౌకర్యాలు అందిస్తుంటుంది. భోజనం భాజనాలు ఆమెయే స్వయంగా దగ్గరుండి చూస్తుంటుంది.

శ్రీమతి జయప్రదాంబ విలక్షణమూ, విచిత్రమునైన జీవనవిధానం, ప్రవృత్తుల గురించిన యీ భాగం ఆశ్చర్యకరంగా వుంటుంది. ఆలోచనలు రేకెత్తిస్తుంది. పై పేరాలో ఒక చోట స్థూలంగా ఆమె స్వరూపాన్ని వివరించాను. అది కేవలం నిరాడంబరతకు మాత్రమే చిహ్నంగా ఎంచుకొనగోరుతున్నాను.

శ్రీమతి జయప్రదాంబ ముఖంలో సహజగాంభీర్యం, ప్రశాంతత, నిర్మలత, అమాయకత చోటుచేసుకొంటుందన్నానుగదా! ఆమె నిరంతరం, జీవితం, ఆత్మ, పరమాత్మల గురించి, ప్రకృతి విచిత్రముల గురించి లోతుగా అధ్యయనం చేస్తూ, చింతన సాగిస్తుందా అనిపిస్తుంది. జిజ్ఞాసువులైనవారు ఎందుకలా అనుకొంటారని అనవచ్చు.

శ్రీమతి జయప్రదాంబ నాస్తికురాలు కాదు. అయితే అంతమాత్రాన రాతికి, రప్పకు, చెట్టుకు, గుట్టకు, అమ్మలకు, స్వాములకు, బాబాలకు మ్రొక్కదు. అసలవేమీ ఆమెకు కనుచూపు దూరాలలో కనిపించరాదు. మరి గుళ్లు, గోపురాలు, యాత్రలు, తీర్థాలు, ప్రదక్షిణలు అయినా వున్నాయా అంటే వాటి సంగతే ఆమెకు తెలియదు. ఇందుకు కారణం ఒకరకంగా చెప్పాలంటే, ఆమె తండ్రి లక్ష్మీనారాయణ వర్మగారు.

వారు గొప్ప సంస్కర్త, మతమౌఢ్యము నుండి ఆరేడు దశాబ్దాలకు ముందే చరమగీతం పాడిన, ఏకేశ్వరోపాసకులు, పురాణాలు, ఉపనిషత్తులు, వేదాలు, సర్వమత ధర్మాలను ఔపాసన పట్టిన మహావ్యక్తి. ఆయనను తనతోనే పరలోక ప్రాప్తి లభించే ఆఖరు నిముషందాకా తన దగ్గర పెట్టుకొని సాకి తరించింది. ఆయన బోధలు, నిత్యం పారాయణం చేస్తుంటుంది.

శ్రీమతి జయప్రదాంబగారికి ఏకేశ్వరోపాసన ఆశయంగా, ఆదర్శంగా బ్రహ్మ సమాజం బోధలు తెలుసు. విగ్రహారాధనను, మౌఢ్యంగా, దైవదూరులుగా ఎంచుకొనే ఆర్య సమాజం గోపదేవుగారు ఆమెకు గౌరవ భాజనులు, ఆరాధనీయులు. అందువలననే ఆమె ఏనాడూ పూజాద్రవ్యములతో హారతి చేబూని, దేవాలయాలకు వెళ్లి పూజలు, పునస్కారాలు, ప్రదక్షిణలు, ఉపవాసాలు లాంటి బాహ్యప్రదర్శనలు చెంతకు రానీయలేదు.

భగవంతుడున్నాడా? లేడా? అనే ప్రశ్న ఆమెకు వుదయించదు. అయితే యీ చరాచర జగత్తు అంతటిని నడుపుతున్నదెవరు? కండ్లకు కనిపించని,

మనస్సుకు అందని ఏదో ఒక మహత్తరశక్తి ఒకటి వుంటుందనే బాపూజీ సందేశాన్ని ఆమె వంటబట్టించుకొన్నది.

ఇంతటి మనోహరమూ, మహోత్తమమూ ఐన సదాచార సంపన్నురాలయిన ధర్మపత్నిని పొందిన డాక్టర్ సదాశివరావుగారు కూడా ఆమె ఆశయాలు, ఆదర్శాలు, ధర్మములు సహజకుండలములుగా కలిగినవారు. ఇదెంతటి అదృష్టము! మరెంతటి జన్మ సాఫల్యము! డాక్టరుగారు ఏనాడూ రాతికి, రప్పకు, అమ్మలకు, బాబాలకు పాదాక్రాంతులైన వారు కారు. ఇంతకంటే ఆదర్శకుటుంబాలకు అదృష్టమేమి కావలెను?

జాతీయ సంప్రదాయాలు – నిరాడంబరత్వం:

భారతీయ హైందవస్త్రీ మూర్తికి ప్రతిబింబం శ్రీమతి జయప్రదాంబ. అందు తెలుగుదనం కొట్టవచ్చినట్లుంటుంది. నయాపైసా సైజులో కుంకుమబొట్టు ట్రిక్కరు కాడ్పు తీర్చిదిద్దినట్లుగా వుండే నడిమిపాపిట నూనెరాసి, నున్నగా తలదువ్వకొని ముచ్చటగా ముడివేసుకొంటుంది. చెవులకు దుద్దులు మెడలో మంగళసూత్రంతో కలిపిన బంగారు గొలుసు, చేతులకు ఒకటి రెండు గాజులు. ఆమె ధరించాలని సంకల్పిస్తే ఏడువారాల నగలంటారే అలా ఎన్నయినా వివిధ భంగిమలలో మరెన్నో బంగారు ఆభరణాలు చేయించి పెట్టుకొనగల శక్తి వుండి కూడా నిరాడంబరంగా వుండడం అలవరచు కొన్నదామె.

ఇక దేహాలంకారాలా? ఆమెకు తెలిసిందల్లా లేతరంగు నేతచీరలు దానికి అనువైన జాకెట్టు. తళుకు బెళుకు లామెకు అలవడనేలేదు. నేటి ఆధునిక నాగరికుల మనుకునే ఎందరో స్త్రీలు చేతిగాజులు, చేతిలో హ్యాండ్బాగ్, కాలికి చెప్పులు, ఇంకెన్నో ఇలాంటివే

మేచింగు కొరకు అలంకరించుకుంటున్నారు. నొసట బొట్టు, జాకెట్, చెవుల దిద్దులు, అలంకరించుకొంటుంటారు. నాగరికులమనుకొనే వారిండ్లలో ఒక

గాడ్రెజ్ ర్యాక్ వుంటుంది గదూ! ఇలా చెప్పుకుంటూ పోవాలంటే ఎన్నో వికారాలున్నాయి. ఇందులో ఏ ఒక్కటీ శ్రీమతి జయప్రదాంబకు ఒంటబట్టలేదు.

సంపన్నుల ఇంటి స్త్రీలు బంగారు, వెండి జరీతో మూరెడేసి వెడల్పు అంచులుగల కంచిపట్టు చీరలు – పై అన్ని రకాల మ్యాచింగులలో వుంటుంటాయి.! శ్రీమతి జయప్రదాంబకు ఒకటి రెండు పట్టు చీరలున్నా పైన వర్ణించిన పదివేల దాకా ఖరీదుచేయు జరీ చీరలు కట్టుకోగా యీ నలభయ్యేళ్లలో నా కంటికి తగలలేదు. నిరాడంబరత విషయంలో డాక్టర్ జయప్రదాంబ గాంధీజీ ఆదర్శాలు వంటబట్టించు కొన్నారనిపిస్తుంది. బ్రిటిష్ ఇండియాలో కలకత్తా, బొంబాయి నగరాల తరువాత చెప్పుకోదగిన మహాపట్నం మద్రాసులో ఎం.బి.బి.ఎస్. చదివింది. అనేక సంవత్సరాలు నివాసం చేసింది. అయినా నేటి మిడిమేలపు అలంకరణలు, అలవాట్లు అలవడలేదంటే ఎంతటి ఆదర్శం, మరెంత భారతీయ హైందవ నాగరికతను అలవరుచుకొన్నదో అర్థం కాగలదు.

సరస్వతీ నమస్తుభ్యం – వందే జగన్మాతరం:

పాతికేళ్లనాటి ఒక మధురస్మృతి. ఒకరోజు తెల్లవారుతూనే డాక్టర్ సదాశివరావు గారింటికి వెళ్లా. వరండాలో నిశ్శబ్దంగా వుంది. ఇంకొంచెం ముందు కెళ్లి ఆలకించగా సన్నగా వీణానాదం శృతి పెడుతున్నారామో! ఎవరా అని తలుపు తెరచి ఒక అడుగు ముందుకువేద్దునూ! శ్రీమతి జయప్రదాంబ..

నేను లోనికి అడుగువేశా, వీణ తంత్రులను మీటుతూ తన్మయత్వంలో అరగన్నులతో, మరోలోకంలో వున్న జయప్రదాంబ అయిదు నిముషాల తరువాత లోపలి నుండి ఆచటకు చేరిన మేనకోడలు చి. ఆషాదేవి కాఫీ కప్పుతో పచ్చి కూర్చోండి అంటూ చేతికందిస్తుండగా కండ్లు పైకెత్తి నన్ను చూచి, పరామర్శిస్తూ, పై నుండి డాక్టరుగారు ఇంకారాలేదా అన్నారు. యీ సంఘటన చూచినప్పుడల్లా కండ్లకు కట్టినట్లు స్ఫురణకు వస్తుంది. సరస్వతి నమస్తుభ్యం జగన్మాతరం ప్రాథమిక

చదువుల తల్లి, జగన్మాత నా చిన్ననాటి ప్రాథమిక విద్యాలయాల్లో వల్లెవేయించే స్తుతి జ్ఞప్తికొచ్చింది.

శ్రీమతి కొండ పార్వతిదేవి నేతృత్వంలో సాగిన సంక్షేమ పథకాలకు చేయూత:

సంఘ సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలనే ఉత్సుకత వుంటుండేది.సమయం, సందర్భం, అనువయిన కార్యక్రమం, సేవాదృక్పథంతో పనిచేసే సంస్థలు ఎన్నుకొనుటలో కొంత ఆలస్యం జరిగింది. ఒక రోజు, తెలుగు దినపత్రికలలో ‘‘స్త్రీ శిశుసంక్షేమ పథకం’’ శీర్షికతో, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయస్థాయి నాయకులు, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు, మహాత్మా గాంధీజీచే "దేశభక్తి" బిరుదు ప్రదానం చేయబడిన శ్రీ దేశభక్త కొండవెంకటప్పయ్య పంతులుగారి కుమార్తె శ్రీమతి కొండా పార్వతీదేవి ప్రారంభించి నడుపుతున్న సంక్షేమ పథకాలు, ప్రశంసలు కండ్లబడ్డాయి.

అది తనకు సువర్ణ అవకాశంగా ఎంచుకొన్నది. వెంటనే బయలుదేరి అరండల్ పేట రెండవ లైనులోని శ్రీమతి కొండ పార్వతీదేవిగారి ఇంటికి వెళ్లి, కబురు పంపింది జయప్రదాంబ పేరు వ్రాసి కాగితంలో. అది చూచుకొన్న శ్రీ పార్వతీదేవి హడావుడిగా పరుగుతో బయటకు వచ్చి, జయమ్మా. నేనే వచ్చి కలుద్దామనుకొన్నా. మీ దంపతుల ప్రతిష్ఠ, గౌరవం, సేవానురక్తి, బహుకాలంగా వింటున్నా. ఈ దినం మా ఉభయులకు శుభదినం.సంక్షేమ పథకాల నిర్వహణకు మీలాంటి విద్యాధికులు, సేవాభిలాషులయిన యువతుల సహాయ సహకారాలు కావాలి అంటూ, ఒక పూటంతా గడిపారట.

ఇదుగో చూడమ్మా "జయా" నేను నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరంలో తలపెట్టి. "మాతా శిశుసంక్షేమ పథకం" మీ నాయకత్వం అవసరం అంటూ శ్రీమతి జయప్రదకు అప్పగించింది. అనాథ స్త్రీల

జీవనభృతి కొరకు, చేతి వృత్తుల కల్పనకు శ్రీ జయప్రద ఎంతగానో తోడ్పడిందంటూ పార్వతీదేవి ప్రశంసలు అందజేసింది. కస్తూరిబా సేవాసంఘం స్థాపించి, దానికి ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి జయప్రదాంబను ఎన్నికచేసింది. అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భ "గాంధీ – కస్తూరిబాయ్" భవననిర్మాణం ఆ సంస్థ ఆధిపత్యాన అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా "కస్తూరిబా సేవాసంస్థ" నిర్వహించిన అనేక కార్యక్రమాల జయప్రద నిర్వహణకు జిల్లా అంతటా విస్తృతంగా పర్యటించారామె.

వారి ఉత్తమ వ్యక్తిత్వం – ఉన్నత ప్రమాణాలు అందరికీ శిరోధార్యం, వారి కీర్తి చిరకాలం నిలిచి ఉంటుంది. అందుకే వారికి దివ్యస్మృతి.



1966 – ప్రొఫిసర్ ఎన్. జి. రంగాగారితో

అమ్మాయి డాక్టర్ రమాబాలకు,

శుభం. మీ ఉత్తరం జేరినది. పూజ్యులు మీ తల్లిగారు స్వర్గీయులయిన విషయం యిప్పుడే మనస్సుకి పట్టినది. చాలా బాధగా వున్నది.

అటవీయుగం నుండి యిప్పటి వరకు మన కుటుంబ పెద్దలు హోమియో తెలిసికొని ప్రాక్టీసు జేయుచున్నారు, అంతా యింతో మీ తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లు! పేరు పొందిన పూజ్యులగు డాక్టర్లు. వారు ఓపికపట్టి తమ సంతానం అందర్ని డాక్టర్లుగా తయారు చేసిరి.

ఇందులో ఎంత శ్రమ, శ్రద్ధ, త్యాగం ప్రదర్శించారు. అందుకై వారిపైన నాకు గొప్ప గౌరవం. వారిద్దరు ఆదర్శ దంపతులు.

ఇప్పుడే తల్లి ప్రపంచపు బాధల నుండి విడుదలయిరి. మీకందరికి, నా మిత్రులు డాక్టర్ సదాశివరావుగార్కి ఎంతో బాధ. మీకందరికి నా విచారం తెలుపుతున్నా! అశేషమగు మాతృ దేవతలకు, వారి బిడ్డలకు మీ తల్లి మాతృమూర్తి.

నేనింకా పడక మీద వైద్యుల చేతులలోనే వున్నా! మీ తల్లిగారి సంస్మరణార్థం మీరు నిర్వహిస్తున్న ఈ సంస్మరణ కార్యక్రమంలో నేను కూడా పాలుపంచుకుంటూ అమ్మ జయప్రదాదేవిగారి ఆత్మశాంతించాలని కోరుతున్నాం.

ప్రేమతో రంగా

(రైతు బాంధవులు, ప్రముఖ రాజకీయనాయకులు 'స్వతంత్ర పార్టీకి మూలాధారం)

స్నేహశీలి

– ప్రతాప్ కుమార్

(చీరాలలో ప్రముఖ వైద్యులు డాక్టరుగారి శిష్యులు వారి కుటుంబానికి ఆత్మీయులు)

కాసరనేని జయప్రదాంబగారు మృతి చెంది సంవత్సరము అయినదని నమ్మలేకుండా వున్నా. డాక్టర్ సదాశివరావు గారితో అత్యంత సన్నిహిత సంబంధమున్నందున జయప్రదాంబ గారితో కూడా మా కుటుంబ సభ్యులందరు చాలా దగ్గరగా ఉండే వారము. ఆమె మంచి చెడులు మా ఇరువురితో చెపుతూ ఉండేవారు. ఒక పర్యాయము మీ ఫ్రెండ్ friend ఇట్లా చేస్తున్నాడు. మీరైనా చెప్పకూడదా? అని అంటూ ఉండేవారు. చాలాకాలము సదాశివరావుగారు చేసే కార్యకలాపములలో చేదోడు వాదోడుగా ఉంటూ ఆయనకు సహాయపడుతుండే వారు. ముఖ్యముగా సాహితీసదస్సుల నిర్వహణలో వచ్చిన వారందరికి మంచి ఆతిధ్యమిచ్చి, ముఖ్య వక్తలకు దుశ్శాలువ కప్పి సన్మానించి పంపుతుండేవారు. ప్రతి పర్యాయము ఒక వందమందికి పైగా ఆహూతులుండేవారు భోజనమునకు.

మేము ఎప్పుడు వచ్చినా భోజనము చెయ్యనివ్వకుండా వెళ్ళనిచ్చేవారు కారు. ఎప్పుడూ ఆమె ఆతిథ్యము మరువలేనిది. ఎప్పుడు ఏ ఫంక్షను అయినా ఫోను చేసి పిలుస్తూ ఉండేవారు. ఎప్పుడూ నవ్వుతూ ఆహ్వానిస్తూ ఉండేవారు. వారు పిల్లల చదువునందు చూపిన శ్రద్ధ వర్ణనాతీతము. ముఖ్యముగా పెద్ద అమ్మాయి రమాబాల మొదట డాక్టరు చదువును వ్యతిరేకించగా, ఆమెకు నచ్చచెప్పి, ఆమెను వైద్యకోర్సు చదువులకు ప్రోత్సహించి ఈ రోజు గొప్ప హృదయవ్యాధుల నిపుణురాలుగా Cardiologist గా పేరు ప్రఖ్యాతులు పొందుటకు కారణభూతురాలు జయప్రదాంబ గారు. ఆమె ఆరోగ్యము బాగా లేనప్పుడు కూడా పిల్లల ఆలనా పాలనలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉండేవారు.

మేము All India Medical Conferences కి వెళ్ళినపుడు మేమంతా కలసి వెళ్ళేడివారము.

వారి దంపతుల Company అందరము enjoy చేసేవారము. వారి ఆఖరి రోజులలో ఒక పర్యాయము నేనొక్కడనే ఆమెగారిని చూచుటకు వచ్చినపుడు విమలాదేవి గారిని తీసుకొని రాలేదని,'ఆమెను చూచి చాలా రోజులయినది తప్పని సరిగా ఒక పర్యాయము రమ్మని చెప్పండి' అని అన్నారు. వెంటనే 4, 5 రోజులలో మేమిరువురము రాగా, ఆమె అనారోగ్యము కూడా మరిచి, విమలా దేవితో రెండు గంటలపైగా కబుర్లు చెప్తూ కాలము గడిపిది. ఎప్పుడూ విమలాదేవి జయప్రదాంబ గారిని స్మరిస్తూనే ఉంటారు. ఆమె లేని లోటు మా ఇరువురికి తీరనిది.

నేను మార్చిలో అమెరికా వెళ్ళేముందు ఒక పర్యాయము సదాశివరావుగారిని కలిసి నపుడు ఎట్లా గడుస్తుందంటే, తెల్లవారుతుంది, ప్రొద్దు కుంకుతుంది– అని వారి వ్యధను చెప్పారు. అమెరికాలో ఉండగా ఒకసారి లెటరు వ్రాశా. కాలం గాయాలను మాన్పుతుంది.Time heals of the wound. డాక్టర్ సదాశివరావుగార్కి జయప్రదాంబగారు లేని లోటు తీర్చలేనిది. అయినా పిల్లలలో ఆమెను చూచుకొంటూ శేషజీవితమును జయప్రదాంబగారి ఆశయముల కనుగుణంగా ప్రజా సేవకు ఉపయోగిస్తూ కాలము గడిపెదరని ఆకాంక్షిస్తా. మరొకసారి ఆమెకు వందన సహస్రములర్పిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూర్చగలందులకు భగవంతుని ప్రార్థిస్తూ, వారి పిల్లలంతా సకల సుఖసంపదలతో అలరారునట్లు దీవిస్తూ శెలవు తీసుకొంటా.

సద్గుణరాశి

అబ్బూరి సుబ్బారావు

(డాక్టరుగారి బాల్యస్నేహితులు. వారి కుటుంబానికి అత్యంతాప్తులు)

సదాశివరావు గారి కుటుంబంతో నా పరిచయం ఈనాటిది కాదు. 55 ఏళ్లనాటిది. హైస్కూల్ రోజుల్లో సదాశివరావుగారు నాకు సీనియరు. మా బావగారు కీర్తిశేషులు ఆలపర్తి రామస్వామిది కూడ తక్కెళ్లపాడు గ్రామం కావడం మా పరిచయం పెరగడానికి కారణమైంది. అయితే డాక్టరుగారు సాంబశివపేటలో ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుండి మా రెండు కుటుంబాల మధ్య అతిదగ్గర సాన్నిహిత్యం ఏర్పడింది.

1951 లో మేము కీ. శే. గోపాలకృష్ణయ్యగారి ఇంటి ప్రక్కన ఉండేవారము. ఆసుపత్రి ప్రారంభించడానికి మంచి బిల్డింగుకోసం చూస్తూ డాక్టరు సదాశివరావుగారు మా యింటికి వచ్చారు. ఆ రోజుల్లో మా అమ్మాయి ఆరోగ్యం విషయంలో మేము చాలా దిగులుగా వున్నాము. మా పెద్దమ్మాయికి పుట్టుకతోనే ఒక కురుపు ఉండింది. పెద్ద పెద్ద ఆపరేషన్లు చేయగల దిట్టగా పేరొందిన కీ.శే. పరుచూరి వీరయ్య చౌదరిగారు కూడ మా అమ్మాయిని మద్రాసు తీసుకొని వెళ్లమని చెప్పారు. మరి సదాశివరావుగారు రావడం ఏమిటి ఆసుపత్రి ప్రారంభించడం ఏమిటి, మా అమ్మాయికి వైద్యం చేయడం ఏమిటి, కురుపు నయం కావడం ఏమిటి అంతా నాలుగైదు రోజుల్లో జరిగిపోయింది. మా ఆనందం వర్ణానాతీతం. సాక్షాత్తు ఆ సదాశివుడే దిగివచ్చాడా అనిపించింది. అప్పటి నుండి ఆయనపై నాకు గౌరవం. అభిమానం, ప్రేమ పెరుగుతూనే వచ్చాయి. ఆనాటి మా స్నేహాంకురం ఈనాటికి మహావృక్షమై, ఆ రెండు కుటుంబాల మధ్య శాఖోప శాఖలు గా విస్తరించింది.

"ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ హస్తం వుంటుంది" అనే నానుడి శ్రీ సదాశివరావుగారు శ్రీమతి జయప్రదగారికి చక్కగా వర్తిస్తుంది. మాకు

తెలిసినంతవరకు డాక్టరు సదాశివరావుగారు కుటుంబవిషయాలు అంతగా పట్టించుకునేవారు కారు. తన సమయాన్నంతా వైద్యానికి, సాహిత్యానికి, రాజకీయాలకి ఎక్కువగా వినియోగించే వారు. వారి ఆసుపత్రి రోగులతో, ఇల్లు సాహితీవేత్తలు, రాజకీయనాయకులతో కిటకిటలాడుతుండేవి. శ్రీమతి జయప్రదగారు డాక్టరుగా ఆసుపత్రిలో, గృహిణిగా ఇంటిలో తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించేవారు. ముఖ్యంగా శ్రీ సదాశివరావుగారికి ఎప్పుడు ఎందరు భోజనానికి వచ్చేది ముందుగా చెప్పే అలవాటులేదు. సరాసరి భోజనాల సమయానికి అతిథులను తీసుకుని వచ్చేవారు. వారందరికి అన్ని ఏర్పాట్లు క్షణాల్లో జరిగిపోయేవి. ఎలాంటి తడబాటు కుండా, తొణక్కుండా నిండుగోదారిలా నెగ్గుకొచ్చేవారు శ్రీమతి జయప్రద. వచ్చేపోయేవారికి ఎలాంటి లోటు రాకుండా చూసుకునే అన్నపూర్ణ ఆమె.

శ్రీమతి జయప్రదగారి అన్నకూతురు ఆషా చిన్నతనంలోనే మరణించింది. ఆ చిన్నారి జ్ఞాపకార్ధం ప్రతి సంవత్సరం వర్ధంతి జరిపేవారు శ్రీమతి జయప్రద.అందరిని తన బిడ్డలుగా చూసుకునే మాతృమూర్తి ఆమె అనడానికి ఇంతకన్నా వేరు నిదర్శనం అవసరం లేదు.

కత్తి పట్టి ఆపరేషన్లు చేసే ఆమె మనసు మాత్రం వెన్న. పేదల దగ్గర ఫీజు తీసుకోకుండా వైద్యం చెయ్యడమే కాకుండా మందులు కూడ ఉచితంగా ఇచ్చే కరుణామయి.

డాక్టరుగా, గృహిణిగా రెండు కష్టతరమైన బాధ్యతలు నిర్వహిస్తూ కూడ ఆమె పెదవులపై చిరునవ్వు చెరిగేది కాదు. ఎప్పుడైనా నా శ్రీమతి సంపూర్ణమ్మ ఆసుపత్రికి వెళితే, వాళ్లిద్దరు మామూలు కబుర్లలోకి దిగారంటే గంటలు గంటలు గడిచిపోయేవట. అప్పుడామె డాక్టరు కాదు. సమాజం గురించి కుటుంబం గురించి, పిల్లల గురించి మాట్లాడే ఒక స్నేహమయి.

వారి పిల్లలందరిని ఉన్నతవిద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ఆమె కృషి, పట్టుదల, శ్రమ పునాదిరాళ్లు.

'కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
రూపేచ లక్ష్మీ క్షమయా ధరిత్రీ
భోజ్యేషు మాతా శయనేషు రంభా
షట్కర్మ యుక్త కులధర్మ పత్నీ'

అన్నది అక్షరాలా శ్రీమతి జయప్రదగారికి సరిపోతుంది. సదాశివరావుగారి కీర్తి ప్రతిష్ఠల్లో అంతర్లీనంగా ఆమె వున్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా చెప్పవలసింది గుంటూరులో ఆమె చిట్టచివరి ప్రస్థానం. "మంచివారి గొప్పదనం మరణంలో తెలుస్తుంది" అంటారు. నాకు తెలిసినంతవరకు అంతమంది. జనం విచారవదనాలతో స్మశానానికి బయలుదేరడం, మైళ్లతరబడి భౌతికకాయాన్ని మోసుకెళ్లడం అపూర్వం. ఆరోజు ఆ జనసందోహాన్ని చూచినవారికెవరికైనా ఆమెను గూర్చి వేరే చెప్పవలసిన పనిలేదనిపిస్తుంది. ప్రజల గుండెల్లో ఎలా నిలిచిపోయారో తెలుస్తుంది.

ఈ సదాశివుడి అర్ధాంగి శ్రీమతి జయప్రద ఒక డాక్టరుగా, ఒక గృహిణిగా, ఒక మాతృమూర్తిగా, ఒక కరుణామయిగా, ఒక పరిపూర్ణమైన స్త్రీగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ఈ నాటకరంగం నుండి నిష్క్రమించి, ఆ సదాశివుడి సన్నిధికి చేరుకుని సంవత్సరమైంది. ఈ సందర్భంగా మంచితనం మూర్తీభవించిన ఆ ప్రేమమూర్తి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.

మహిళాలోకంలో మణిదీపం

– డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, – పరుచూరి అచ్యుతరామ్

(దక్షిణామూర్తి – ప్రముఖ వైద్యులు, సాహితీవేత్త అచ్యుతరామ్ – రచయిత, హేతువాది శ్రీ రావిపూడి వెంకటాద్రిగారి శిష్యులు)

అమ్మానాన్నల అనురాగం పంచుకున్న అమ్మాయి; పతికి తగిన సతిగా వ్యవహరించిన ఆదర్శగృహిణి; మమతా మాధుర్యాలు చిందిస్తూ బిడ్డల్ని తీర్చిదిద్దిన మాతృమూర్తి; భర్తతోబాటు వైద్యసేవల్ని అనవైద్యంగా అనుసరించిన అనుపమ చరిత; తనచుట్టూ సమాజానికి హితంగా, సన్నిహితంగా వర్తించిన ఉత్తమవ్యక్తి ; హృదయ భావుకతల సమన్వయ సానువుల్లో మంచిని పెంచుతూ, మానవతను నింపుతూ మార్గదర్శకంగా జీవితాన్ని సాగించిన మానినీమణి. ఎవరామె? ఆమె మహిళాలోకంలో మణి దీపంగా వెలుగొందుతూ – ఏడాదినాడు అకాలంగా కాలధర్మం చెందిన డాక్టర్ కాసరనేని జయప్రదాంబ గారు. తన జీవితాన్ని సదాశయ ప్లావితంగా దిద్దుకుంటూసమ్యగ్దర్శన సమహితత్వాలోకనంలో సమాజాన్ని ఆమె భావప్రభాసం చేశారు.

"కాసరనేని దంపతులు కాసుల కంటే ప్రజాసపర్యకున్ వాసి యొసంగిరి" అంటున్న తెనుగు లెంక మాటల్లో అణువణువున నిజం కనిపిస్తోంది. ప్రజాహితైక ప్రగతి ప్రయాణంలో ప్రశస్తతనందుకున్న భర్త డాక్టర్ సదాశివరావుగారి సదాశయాలకు బాసటగా నిలబడుతూ, ఆయన సహధర్మచారిణిగా, అర్ధ సర్వస్వంగా ఆమె జీవించారు; తనువు చాలించారు.

డాక్టర్ జయప్రదాంబ, సదాశివరావులలో శ్రీమతి జయప్రదాంబ, శ్రీ సదాశివరావు లున్నారు. వారిద్దరూ చేదోడు వాదోడుగా, సరిసమాన ప్రతిపత్తితో సాంసారిక సాంత్వనం సాగించారు. వృత్తి, ప్రవృత్తుల మేలు కలయికలో కమనీయ

మానసీయత లను అందించారు. "సతీపతుల సమాగమకృషిలో సత్ఫలితాలను సాధించారు. వారి జీవితాలు పూరక సంపూరకాలు.

"నాకు ఎక్కువ సంతృప్తిని కలిగించేది. జబ్బునయమైన రోగి ముఖంలో కనుపించే ఆనందం; మానసికాందోళన కలిగించేది రోగి పరిస్థితి క్లిష్టంగా ఉండి, వైద్యపరంగా ఏమీ చేయలేనప్పుడు" అని పలికే తన భర్త సదాశివరావుగారి అభిప్రాయంతో ఏకీభవించిన భార్యగా, సహవైద్యురాలుగా సంస్కారం సంతరించుకున్న ధర్మపత్ని డాక్టర్ జయప్రదాంబగారు. ఇలాంటి ఉత్తమభావనలో జీవితాన్ని పండించుకున్న మహిళాలోకపు మణి దీపం. ఆమె మన మధ్యలేరన్న వాస్తవాన్ని నమ్మలేక, నమ్మలేక నమ్మవలసి వస్తోంది; ఏదో ఆపుకోలేని అనుభూతిని దిగమ్రింగ వలసి వస్తోంది. ఆరోహణలోకి జరిగి పోతోంది.

వైద్యసేవా పారంగతులుగా లబ్ధప్రతిష్ఠులైన జయప్రదాంబ సదాశివరావుగారు జీవితాల బహువచనంలో ఏకవచనం చూడగలం. ఏకవచనంలో మమేక వచనం దర్శించగలం. వైయక్తిక జీవితంలోనే కాదు, వైద్య సేవా పథంలోనే కాదు, సాంఘిక, సాహితీ వ్యాసంగ వ్యాపృతులు అన్నింటిలోను వారిది జంట పయనం: పసిమి మిసిమి పంట పయనం. సదాశివరావుగారి సదాలోకనకు ఆలంబనగా జయప్రదాంబగారు, జయప్రదాంబగారి జయని క్వాణానికి నిరుపమాన సహాయ సహకారిగా సదాశివరావు– ఒకరిలో మరొకరిని చూచుకుంటూ నిద్రలోని జనాలను నిర్నిద్ర వైపు మళ్ళించారు. ఒక విధంగా చెప్పాలంటే – భర్త వ్యక్తిత్వ నిద్రలోని వికాసానికి భార్యగా శ్రీమతి జయప్రదాంబగారు యెనలేని విధంగా దోహదం చేశారన్న మాటల్లో ప్రత్యక్షర సత్యం ప్రతిఫలిస్తోంది. "జయప్రదాంబ ఈ సరసుని రాణి యౌటయును సంస్తుతి పాత్రముతోడి వెజ్జుగా! నిరుపమ శౌచమూర్తిగ ననేక విధమ్ముల నీమె భర్తకున్ గరిమ నొసంగె" నంటూ ఆమె వ్యక్తిత్వ చిత్రణ చేసిన కవనం నవనం కాబోదు; అదొక ముకుళం కాని వకుళం.

సాహితీ ప్రియంభావుకత్వంలో కూడా మగని మాటలో, బాటలోనే యీ మగువ కలం కలకలం కలిగించింది. కమ్మనైన కథాకథన రెమ్మల విన్యాసాల విశ్లేషణల్లో ఆమె రచనా రమణీయం నెరపారు.

వివిధ విషయాల విశ్లేషణలతో కూడిన వారి రచనల్ని పత్రికలు ప్రచురించాయి. సామాజిక దీప్తికి ఆమె కలం బలం కళాకాంతుల్ని వెదజల్లింది; రకరకాల సాహితీ సౌరభాలను గుబాళించింది. తన ప్రేమబాసల్లో, తన వలపు తలపుల్లో బిడ్డలకు తొలి ఉపాధ్యాయినిగా ఉద్దీపన కలిగించింది; మానవసేవా మానిత ధర్మం వైపు వారిని మలిచింది. అన్నిటికీ మించి "చేతనైన మేలు చేతనైన వరకు చేతనైన రీతిలో" చేయాలన్నదే ఆమె సామాజిక దృక్పథం; అదే ఆమె తపన ; అదే ఆమె తత్పరతకూడాక్టర్ డాక్టర్ సదాశివరావు గారు ఒక సందర్భంలో యిలా అన్నారు తమ శ్రీమతిని గూర్చి; "నేను, నాశ్రీమతి ఒకే దృక్పథం కలవారం". రసాత్మకం వాక్యం కావ్యం అంటారే అదే యీ వాక్యం; హృదయంగమంగా ఉన్నదీ వాక్యం.

జాగృతిని కలిగించే జాషువా రమణీయ రమ్యాలోకనకు అద్దంపట్టే అందాల అందలం "ముంతాజ్ మహల్ చివరి పద్యం తొలిచరణంలో "రాణి యే రాజు నొంటరి జేసి" అనే మాటలు మరోసారి గుర్తొస్తున్నవి.

జయప్రదాంబ, సదాశివరావుగార్లలో అసలు రాణిరాజుల్లేక పోయినా ప్రజాస్వామ ప్రగతి ప్రథనంలో వారిద్దరూ రాణీరాజులే. ఈ చరణం తన సతీమణిని గూర్చి ఆ మగని మాననంలో ఎలాంటి అనుభూతిని రేకెత్తించి ఉంటుందో... అవ్యక్తం.

మితభాషిత్వం ఆమె కృతి; హిత భాషిత్వం ఆమె ప్రకృతి. చిత్తశుద్ధి చివురొత్తించే తీరుతెన్నులతో వారి హరిత జీవిత చరితం అలా సాగిపోయింది. "అత్యనాథుల జూచి అశ్రుదకము జిమ్ము కరుణకు నాగుండె పురిటిగీముగా తనను

తాను, తన పతితో తాను రూపొందించుకున్న యీ కమనీయ రూపం కనుమరుగై యిప్పటికప్పుడే ఓ సంవత్సర కాలం జరిగిపోయింది.

ఆమె ఆలోచనా స్రవంతిని సమీక్షించుకుంటున్న యీ ప్రథమవర్ధంతి సందర్భంగా జ్ఞప్తి చేస్తూ మాదొక విజ్ఞప్తి.

డాక్టర్ జయప్రదాంబ గారి వైవిధ్య జీవిత వ్యాసంగాల చరిత్రను సంకలనం చేయటంతో పాటు వారి రచనలన ఏర్చి కూర్చి వెలువరించగల కార్యక్రమం యువతరానికి స్ఫూర్తి కలిగించినట్లవుతుంది. మీరు, మేము మనందరం యీ కృషికి సమైక్యంగా రూపకల్పన చేసేందుకు ప్రయత్నించుదాం. మనసుంటే మార్గం ఉంది. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడమే సరైన స్మారక సన్మానం అనబడుతుంది. లాంఛనాల లాయిలాసలతో ఒరిగేదేమీ ఉండబోదు.

భౌతిక జగత్తులోనే మరణించారు డాక్టర్ జయప్రదాంబగారు. భావజగత్తులో ఆమె చిరంజీవి. చెప్పిన మాటల్లో, చేసి చూపిన మంచి పనులల్లో అమ్మ గుర్తుంచుకుంటే ఆ విధంగా మన ఎదలోతుల్లో ఆమె ఎదుగుతునే వుంటారు; మన స్మృతిపథంలో నిత్యనూతనంగా మసలుతూనే వుంటారు. మనసున్న మనస్వినికి – సామాజిక సేవలో పునీతమైన యీ తేజస్వినికి ఇదే మా స్మృత్యంజలి.

ధన్యజీవి డాక్టరు జయప్రదాంబగారు

– కట్టా వేంకట సుబ్బారావు

(డాక్టరుగారి కుటుంబానికి చిరకాల మిత్రులు)

స్వర్గీయ శ్రీమతి డాక్టరు జయప్రదాంబగారితో వారి వివాహమైనప్పటి నుండి నాకు మా కుటుంబ సభ్యులకు చాలా సన్నిహిత పరిచయమున్నది. ఆ పరిచయము దినదినాభి వృద్ధి చెంది, వారి సోదరులలో ఒకరిగ నాకు స్థానము లభించినది. పల్లెటూరిలో మధ్యతరగతి కుటుంబములో జన్మించిన, వీరి జననీజనకులు స్వర్గీయ శ్రీ చలసాని లక్ష్మీనారాయణవర్మగారు, స్వర్గీయ శ్రీమతి తులశమ్మ గారు సంస్కార సంపన్నులు. వారికి ఉన్నతవిద్యపై వున్న అభిమానముతో, ఆ రోజులలో వీరికి ఉన్నతవిద్య చెప్పించి నారు. ఆ సదవకాశమును సద్వినియోగపరచినారు మన డాక్టరు జయప్రదాంబగారు. వారి తల్లిదండ్రుల ఆశలు, వీరి కుటుంబ సభ్యుల విద్యాభివృద్ధిలో నెరవేరినవి.

నేనెరిగినప్పటి నుండి నిరాడంబర జీవి. ఎప్పుడూ తొణకని స్వభావము. నియమ నిగ్రహములతో జీవితము గడపిన వ్యక్తి. తృప్తితో సుఖం చేకూరునని నమ్మేవారు. బంధు మిత్రులు పలువురు, ఆ యింట నిత్యము విందులు గుడుచుచుండెడివారు. తన బిడ్డకే పదార్థములను వడ్డించునో వానినే అతిథులకు వడ్డించుచుండు ఉదారచరిత, ఉత్తమ గృహిణి. వారి బంధువులలో ఎందరికో గుప్తదానాలు చేసింది. చదువు సంధ్యలలో, వివాహములలో వారికి సహాయపడేది. తన సోదరులతో మిక్కిలి ప్రేమతో వుండేవారు. వీరిని అన్నివేళలలో, అన్ని విధాల ఆదుకునేది.

మానవతా దృష్టితో బీదబిక్కికి వైద్యము చేయుచుండెడివారు. వారి వద్దనున్న నమూనా ఔషధాలను ఉచితంగా యిచ్చుచుండెడివారు. మానవసేవయే మాధవసేవయని నమ్మేవారు.

తన పరిధిలోలేని జబ్బును, దానికి సంబంధించిన నిపణుల దగ్గరకు పంపేవారు. ప్రత్యేకంగ నేనెరిగిన చాలామంది, ఆమె అమృతహస్తముతో ప్రసవించుటకు వచ్చుచుండెడివారు.

స్వర్గీయ కొండా పార్వతీదేవిగారితోను, యింకా కొంతమంది సంఘసేవకులతోను కలిసి తన పలుకుబడిని ఉపయోగించి విరాళాలు సేకరించి "కస్తూరిబా గాంధీ సేవా సదనము" కట్టించి, స్త్రీల పురోభివృద్ధికి పాటుపడినారు.

ఉత్తమ ఇల్లాలుగ శ్రీ డాక్టరు సదాశివరావుగారికి వైద్యరంగములోనే కాకుండ. రాజకీయ, సాంఘికసేవలోను, సాహితీ సదస్సు సమావేశములలో చేదోడు వాదోడుగా వుండి పూర్తి సహకారములు అందించేది. సాహితీ సదస్సులకు వచ్చిన అతిథులకు ఉచిత మర్యాదలు జరిపేది. వీరి పూర్తి సహకారమే డాక్టరు గారికి రాజకీయరంగములోను, వైద్యరంగం లోను ఖ్యాతినార్జించినది అనుటలో అతిశయోక్తిలేదు.

ఇల్లాలుగానే కాక, తల్లిగా తన ధర్మాన్ని గొప్పగా నెరవేర్చింది. తన బిడ్డలను క్రమశిక్షణలో పెట్టి, ఉన్నతవిద్య చదివించింది. అందరినీ వైద్యశాస్త్రములో ఆరితేరిన వారిగా తీర్చిదిద్దింది. శ్రీమతి స్వర్గీయ డాక్టరు జయప్రదాంబ గారికి మనఃపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించటంకన్నా నేను చేయగల్గినదేమున్నది?

IN MEMORIAM

–K. Satchidananda Murthy

(A Great Philosopher)

We became neighbours to Dr. K. Sadasiva Rao and Dr. Smt. Jayapradamba for three years during 1967 to 1971, when I was connected with the University Postgraduate Centre at Guntur.

Dr. Rao and his friends were just about to start J.K.C.College when I came to Guntur. For advice regarding it and in connection with its affiliation he had occasion to meet me a few times. We like each other and become mutually friendly, and our houses chanced to be next to each other's. So, quite close contacts also developed between our families.

Dr. Rao had literary and cultural interests, which 1 shared with him. At that time, he used to organise monthly meetings of literary persons, which were well–attended, and used to be ad– dressed by well–known scholars and poets from all over Andhra. Dr. Smt. Jayapradamba was a true sahadharmacharini who participated in every activity of her husband. She was the gracious hostess for all those who came for these meetings and for the college teachers and others who visited their house frequently. While Dr. Rao became the honorary physician for me and my sons, Smt. Rao was ready

to minister to my wife; but fortunately, during that time we were all mostly in excellent health, perhaps because we were friends of these two good doctors! Dr. Rao and I belong to the same age group; our views coincide on most matters; So was the case with our wives. So, fraternal relations developed between the two families.

We remember Dr. Smt. Rao as a nice, calm, capable and patient person, affectionate and helpful to friends, kind and generous to the poor and suffering. She and her husband were good citizens :they contributed to the social and educational development of Guntur. They were fine parents: this is proved by the successful careers of their daughters and sons.

We fondly cherish the memory of Dr. Jayapradamba; and are happy to see Dr. Rao amidst his children and numerous friends, loved and respected by them, and busily occupied with self-fulfilling medical and political work.

జ్ఞాపకాలలో

–కె. సచ్చిదానంద మూర్తి,గొప్ప తత్వవేత్త

1967 నుంచి 1971 వరకు మూడు సంవత్సరాల పాటు డాక్టర్ కె.సదాశివరావు, డాక్టర్ శ్రీమతి జయప్రదాంబలతో నేను గుంటూరులోని యూనివర్శిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ లో ఉన్నప్పుడు మా ఇద్దరమూ ఇరుగుపొరుగు వాళ్లం.

నేను గుంటూరు వచ్చినప్పుడు డాక్టర్ రావుగారు, ఆయన మిత్రులు జె.కె.సి.కాలేజి ప్రారంభించబోతున్నారు. దాని గురించి సలహా కోసం, దాని అనుబంధానికి సంబంధించి వారు నన్ను కొన్నిసార్లు కలిసే అవకాశం లభించింది. మేము ఒకరినొకరు ఇష్టపడతాం, పరస్పరం స్నేహితులం. మా ఇళ్లు ఒకదానికొకటి పక్కపక్కనే ఉండేవి. అలా మా కుటుంబాల మధ్య మంచి పరిచయాలు కూడా ఏర్పడ్డాయి.

డాక్టర్ రావుకు సాహిత్య, సాంస్కృతిక అభిరుచులు ఉండేవి, వాటిని నేను ఆయనతో పంచుకున్నాను. ఆ సమయంలో ఆయన నెలనెలా సాహితీవేత్తల సభలు నిర్వహించే వారు. ఆంధ్ర నలుమూలల నుంచి ప్రసిద్ధ పండితులు, కవులు వచ్చి పాల్గొనేవారు. డాక్టర్ జయప్రదాంబ తన భర్త ప్రతి పనిలోనూ పాల్గొనే నిజమైన సహధర్మచారిణి. ఈ సమావేశాలకు వచ్చిన వారందరికీ, కళాశాల అధ్యాపకులకు, వారి ఇంటికి తరచూ వచ్చే ఇతరులకు ఆమె దయగల అతిథిగా ఉండేది. డాక్టర్ రావు నాకు, నా కుమారులకు గౌరవ వైద్యుడయ్యాడు, శ్రీమతి రావు నా భార్యకు సేవచేయడానికి సిద్ధంగా ఉన్నారు; కానీ అదృష్టవశాత్తూ ఆ సమయంలో మేమందరం చాలా వరకు అద్భుతమైన ఆరోగ్యంతో ఉన్నాము, బహుశా మేము ఈ ఇద్దరు మంచి వైద్యుల స్నేహితులం కావచ్చు! డాక్టర్ రావు, నేను ఒకే వయసుకు చెందిన వాళ్లం.

చాలా విషయాల్లో మా అభిప్రాయాలు ఒకేలా ఉంటాయి; మా భార్యలదీ అదే పరిస్థితి. దీంతో ఇరు కుటుంబాల మధ్య సోదర సంబంధాలు ఏర్పడ్డాయి.

శ్రీమతి రావు మంచి, ప్రశాంతమైన, సమర్థుడు, ఓపికగల వ్యక్తి, స్నేహితులకు ఆప్యాయతతో సహాయం చేసే వ్యక్తిగా, పేదలు, కష్టాల్లో ఉన్నవారి పట్ల దయచూపుతూ, ఉదారంగా ఉన్నారని మేము గుర్తుంచుకుంటున్నాము. ఆమె , ఆమె భర్త మంచి పౌరులు. వారు గుంటూరు సామాజిక, విద్యా అభివృద్ధికి దోహదపడ్డారు. వారు మంచి తల్లిదండ్రులు: ఇది వారి కుమార్తెలు, కుమారుల విజయవంతమైన వృత్తినైపుణ్యాల ద్వారా నిరూపించబడింది.

డాక్టర్ జయప్రదాంబ స్మృతిని మనస్ఫూర్తిగా స్మరించుకుంటున్నాం. డాక్టర్ రావు తన పిల్లలు, అనేక మంది స్నేహితుల మధ్య, వారిచే ప్రేమించబడుతున్న, గౌరవించబడుతున్న స్వీయ-సంతృప్తికరమైన వైద్య, రాజకీయ పనుల్లో తీరికలేనంతగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నారు.

జయప్రద = సత్యం + శివమ్ + సుందరం

– పెద్ది సత్యనారాయణ

(ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. జయప్రదాంబ గారి వద్దకు వైద్యానికి వచ్చినా.. వ్యక్తిత్వంవల్ల స్నేహితులైనారు)

అప్పుడే M. B.B.S. ముగించుకొని వచ్చిన ఒక ముగ్ధ M.S. చేస్తున్న ఒక వర శ్రేష్ఠుని పుష్పమాలతో సమీపించింది. ఆ ఆజానుబాహువు. తలవంచవలసి వచ్చింది.వంచాడు. ఆ వరమాల, అతని కంఠాన్ని అలంకరించింది. అతడు, హర్షపులకిత గాత్రుడయ్యాడు.

ప్రతిగా, తానూ ఆ వధువు మెడలో పూదండనుంచుతూ, తత్తరపాటులో ఆమె చెక్కిలి తాకాడు. ఆ ముగ్ధ మొగాన చిరునవ్వు మెరిసింది. అంతలోనే సిగ్గుల మొగ్గ అయింది.

పెళ్లి పందిరిలో నవ్వులు విరిసాయి. మిత్రుల కరతాళధ్వనులు మిన్ను ముట్టాయి. అట్లా, మూడు నిమిషాల్లో ముగిసింది – ఆ **పూలదండల పెళ్లి**. ఆ క్షణాన మొదలయిన జయప్రదాసదాశివరావుల సాహచర్యం, 43 వసంతాలు నేత్రోత్సవంగా సాగి, కళత్రజ్యోతి ఆరిపోవటంతో, ఆగిపోయింది.

.....మామూలేగదా. ఈ మృతి

వ్యాపారంబు సమస్త జీవులకు విశ్వవ్యాఘ్రి గర్భంబునన్
మాపుల్ రేపులు ఎందరో యిముడుచున్న––.''

అన్నది రోజూ చూస్తున్న డాక్టరు గారు కూడ, తన వరకు వచ్చేసరికి, తల్లడిల్లి పోయారు.

మహాత్మాగాంధీ దంపతులు – అగాఖాన్ ప్యాలెస్లో బందీలయినప్పుడు (1942) ఆ బందిఖానాలోనే, కస్తూరి బా కన్ను మూసింది.

తన సతి చితిపై యెగసే అగ్ని జ్వాలలను చూస్తూ, ఆ మండుటెండలో, ఆ వయసులో (74). ఆరుగంటల పాటు, అలాగే ఉండిపోయారు బాపు.

"ఇక పోదాం పదండి, మీకు విశ్రాంతి అవసరం" – అని యెందరు. బ్రతిమాలినా విన్నారు కాదు. "బా, లేకుండా నేనెట్లా బ్రతకగలను? బా, నాప్రాణంలో ప్రాణం! ఈ లోటు పూడేది యెట్లా?" అంటూ, బాపూజీ– చేరుమాలుతో కళ్లు వత్తుకొన్నారు. చేరుమాలు తడిసి ముద్దయింది.

మహాత్ముని వంటి సర్వసంగపరిత్యాగికే, సతీవియోగమంత దుస్సహమయినప్పుడు సామాన్యుడయిన సదాశివరావు, జయప్రదను కోల్పోయి, ఎంతటి హృదయ విదారక విషాదాగ్నికి లోనై యుంటాడో మీరూహించుకోగలరు.

పదిమందితో పంచుకొంటే, ఆనందం పెరుగుతుంది
పదిమందితో పంచుకొంటే, విషాదం తరుగుతుంది.

అన్నది పెద్దల సుద్దు, సదాశివరావుగారికి, పదిపదులుగా హితులున్నారు. మందల కొలదిగా, బంధుగులున్నారు. దుఃఖోపశమనం కలిగించాలనే కాంక్షతో.. వారందరూ దశాహం రోజున, సంతాపసభకు తరలివచ్చారు.

ఆ సంతాప సభ, ముగియనున్న సందర్భమది. రమాబాల వేదిక వెక్కి అన్నది.

"ఈ కర్మకు ఇంత మంది వచ్చారు. మర్యాదలు సక్రమంగా – జరిగాయో లేదో అని భయంగా వుంది. మాకు అనుభవం లేదు – అప్పుడు అన్నీ అమ్మే చూచుకొనేది. మా అమ్మ ఇప్పుడిక లేదు."

–శోకతప్తహృదయంతో, గాద్గదికస్వరంతో, మాటలుమింగుతూ, కళ్లు తుడుచు కొంటూ, క్షమాపణా హృదయతప్త గా ఆ పెద్ద కూతురు అట్లా వందన సమర్పణ చేస్తుంటే శ్రోతల హృదయాలు ఖేదంతో బరువెక్కాయి.

స్త్రీలు పైట చెరగులతో మొగాలు కప్పుకొన్నారు. ఎవరికి వారే, తమ తల్లిని కోల్పోయినట్లు తల్లడిల్లారు.

– మెఱుపు తీగెలవలె మెసలే ఆ కూతుళ్లనూ కోడళ్లనూ, చుట్టూచేర్చుకొని, చిలుకల పందిరి వలె చూపట్టే, జయప్రద యిక లేరు– రమాబాల మాట నిజమే, అమ్మ యిక లేదు.

– "రమా! ఉమా! ఉషా! వల్లీ! యమునా! ఎక్కడమ్మా మీరు" అంటూ, అపేక్ష లొలకబోసే. ఆ తల్లి పిలుపు ఇక లేదు.

కాలింగ్ బెల్ నొక్కగానే, "ఓ,మీరా! సత్యనారాయణగారా, రండి!" – అనే ఆ ఆహ్వానం ఇకరాదు.

ఆ ఆహ్వానాలు ఇక లేకపోయినా, జయప్రద మా యెడ చూపే మమతానురాగాలు తలపునకు వచ్చి, మాకొక తృప్తి నిస్తుంటాయి. మాటవరస కొక ముచ్చట.

మా అమ్మాయి నాగకన్య పెళ్లయిన పుష్కరానికి చూలాలయింది. ఈ శుభవార్త జయప్రదగారి చెవిన పడ్డది. ఆమెలోని మాతృ హృదయం మేల్కొన్నది. సంతోష సంభరిత అయింది. కన్యను పరామర్శించి రమ్మని చిన్న కూతురు ఉషాబాలను, మా యింటికి పంపింది.

కలసి చదువుకొన్న కారణంగా, వారిరువురూ పాతమిత్రులే. నేనెక్కడునా సరే నీ కాన్పు నాటికి వచ్చి వాలతాను. భయపడకు కన్యా, ఉల్లాసంగావుండు అంటూ, ఉషాబాల ధైర్యం చెప్పి వెళ్లింది. ఎంత సమయోచితంగా, ఎంత ప్రీతిపాత్రంగా ఉన్నాయో ఆ మాటలు! ఆ తల్లి పెంపకం అటువంటిది!

అన్నట్లు – గతించిన ఘడియ కంటే, మాసం ముందుగా, మా కన్యకు ప్రసవ సమయ మాసన్నమయింది. అది వేకువ వేళ.

డాక్టర్ జయప్రదగారికి, మా కొడుకు కృష్ణకుమార్, ఫోన్ చేశాడు. తానై ప్రసవం జరిపించటానికి, జయప్రద జంకింది. ఆ జంకు ఆత్మీయత కారణంగా కలిగిన జంకు!

హైదరాబాదు నుండి, మగనితో తిరుపతి వెళ్తున్న డాక్టర్ ఉషాబాల, రైలులో అస్వస్థతకు గురై, మధ్యలో గుంటూరులో ఆగిపోయినదట ఆ క్రితం రోజు. ఇపుడు, తల్లి పనుపున ఉషాబాల ఉద్యమించి, Nightingale Nursing Home వారిని, కాన్పుకేసుకు సిద్ధం కమ్మని హెచ్చరించి, తాను వెళ్లి డాక్టర్ సావిత్రిని తోడ్కొని వచ్చి, కాన్పు జరిపించింది. ఎపుడో కన్యతో అన్నమాట, అట్లా నిలబెట్టు కోగలిగింది ఆ బాల, ఉషాబాల!

ఆ తరువాత తీరిక చేసికొని డా జయప్రద ఆసుపత్రికి వచ్చి, కన్యను పరామర్శించి వెళ్లింది. మళ్లా మరొక రోజున వచ్చి, పుట్టిన బిడ్డకు పెట్టిన పేరు – **వసుంధర** – అని తెలిసి ఎంత ముచ్చట పడ్డదో! మా కృష్ణకుమార్ బిడ్డ పేరు యశోధర. ఆ మాట గుర్తు చేసికొంటూ " రెండు పేర్లూ చక్కగా ప్రాసలు కలిశాయి. రైమ్ (Rhyme) అయ్యాయి. మీ నాన్న గారి పనేనా యిది?" అని మెచ్చుకొన్నదట. శ్రుతిహితమయిన భాషాసందర్భాలను, ఆమె అట్లా పసికట్ట గలిగేది.

మరొక విశేషం! "ఈ వసుంధర మగబిడ్డ కాగూడదా!" – అని మా కోడలు కల్పన అదొక లోపంగా భావిస్తే జయప్రద ఆమెను మందలించినదట. 'A son is a son until he gets his wife, But, a daughter is a daughter, throughout her life!

'భార్య దొరికేదాకా కొడుకు కొడుకే, కానీ, జీవితాంతం కూతురు కూతురే!

"అన్న సూక్తిని విన్పించి, మా కన్య అదృష్టాన్ని కొనియాడినదట. జయప్రదలోని లోకజ్ఞతను, మమతానురాగాలను, ఆర్ద్రహృదయాన్ని – చాటటానికే యీ చాటువు చెప్పవలసివచ్చింది తప్ప, మాముచ్చట యిట ముఖ్యం కాదు.

జయప్రదలోని సమయస్ఫూర్తిని తెల్పే మరొక సందర్భం గుర్తుకు వస్తుంది. అది డాక్టర్ సదాశివరావు గారు పార్లమెంటు సభ్యత్వానికి పోటీపడుతున్న సందర్భం. ఒకనాటి సంధ్యవేళ చంద్రమౌళి నగర్ లోని మా యింట, పిలుపు గంట మ్రోగింది. బయటకు వచ్చి చూస్తే డాక్టర్ జయప్రద. నన్ను చూచి అవాక్కయింది. నేనూ వెరగందాను. అది మాయిల్లు అనుకొని ఆమె రాలేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాగిన పాదయాత్ర అది.

అంతలో తేరుకొని, కుశల ప్రశ్నలు కానిచ్చాం. మా పిల్లలూ వచ్చి కలిశారు. "మీరు చేపట్టిన ప్రచారం, అభ్యర్థి అర్ధాంగి గానా లేక జనతా పార్టీ అభిమానిగానా?" అన్నాను నవ్వుతూ " రెంటికీ వైరుధ్యం లేదు గదా!" – అంటూ నన్ను నిరుత్తరుణ్ణి చేసింది.

ఆమె వెళ్లిన తరువాత, నేను యిబ్బందికరమయిన ప్రశ్నవేశానంటూ, మా ఆవిడ రత్నమాంబ నన్ను తప్పు పట్టింది. "నీవు పొరబడుతున్నావు .. జయప్రద నుండి యెంత సరసమయిన సమాధానం రాబట్టానో చూడు"

జయప్రద మంచితనాన్ని. నేను కొనియాడటం కాదు – ప్రశంసలు, నా చెవిన బడ్డాయి. అవి ముఖస్తుతులు కావు. ఆమె గతించిన వెనుక, క్షుభిత హృదయాల నుండి దూసుకు వచ్చిన సత్యవాక్కులు!

బంధుమిత్రులను పరామర్శించటంలో జయప్రద నేర్పరి అన్నారొకరు. ఏదో ఒక సమయంలో తీరిక చేసికొని, వారిళ్లకు వెళ్లి పల్కరించి వచ్చేదట.

అది డాక్టర్ కోదండరామయ్య గారి సతీవియోగ సందర్భం. జయప్రద తాను అనారోగ్యంతో ఉన్నా, ఓపిక చేసికొని, వారింటికి వెళ్లింది. మెట్లెక్కి మేడపైకి చేరటం, ఆమెకెంతో కష్టమయింది. ఆమె యిబ్బంది చూచి, కోదండమయ్యగారు చలించారు. "ఏమిటమ్మా ఈ సాహసం! మీరు క్రిందనే వుంటే, నేను దిగిరాలేక పోయానా" అన్నారు కోపగించుకొన్నట్లు. అది మర్యాద కాదన్నట్లు, అడ్డంగా తల తిప్పినదట – జయప్రద. ఆమె గతించిన రోజున వచ్చి డాక్టర్ కోదండరామయ్యగారు, నాముందీ సంఘటన జ్ఞప్తికి తెచ్చుకొని, వాపోయారు.

జయప్రదగారు, ఏశుభకార్యానికి వెళ్లినా, వట్టిచేతులతో వెళ్లేది కాదట. ఒక యువకవి సుత – యీడేరినదని తెలిసి, ఖరీదయిన పట్టు పరికిణీ, పట్టువోణీ కానుకలుగా పట్టుకొని వెళ్లినదట. "డాక్టరమ్మ గారు, మాయింటికి రావటమే గొప్ప పైగా యీకానుకలతో మమ్మల్ని, మరీ ఆశ్చర్యపరిచింది." – అన్నాడా కవిశేఖరుడు, కర్మ రోజున కలిసి.

జయప్రద గారి గురుభక్తిని, నాదృష్టికి తెచ్చారొకరు. ఎవరోకాదు. సదాశివరావు గారే! శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారు జయప్రదకు, ఆంధ్రోపన్యాసకులట. తండ్రి వలన సంక్రమించిన, సాహిత్యాభిరుచిని, ఆ పండితశ్రేష్ఠుడు జయప్రదలో పెంచి పోషించాడు. ఆ కృతమెఱుక జయప్రదను నిలువనిచ్చిందికాదు. వృద్ధాప్యంలో నున్న తన ఆచార్యుని, ఒకపరి సాహితీసభకు ఆహ్వానించింది. "మీవద్ద నేను ఇంటర్ చదివి, ఇప్పటికి 25 సంవత్సరాలయింది. ఈ రజతోత్సవ సందర్భంగా, ఈ పట్టు పీతాంబరాలు స్వీకరించండి"అంటూ 'కవి పాదుషా' కాళ్లకు మ్రొక్కినదట!

జననీ జనకులకో, గురువర్యులతో దక్కవలసిన పాదాభివందనాలు పార్టీనేతల పాలవుతున్న యీరోజులలో, జయప్రద ఎంత మంచిపని చేసింది! పువ్వాడ వారు పొంగిపోయారు; శిరసు స్పృశించి దీవెనలు పల్కారు.

కాపీయింగ్ అనుమతించేవారు గురువులుగా, కాలేజీ మాని తిరిగేవారు శిష్యులుగా, వికృతరూపం దాల్చిన, నేటి విద్యారంగానికి – డాక్టర్ జయప్రద సల్పిన సత్కార మొక చెంపపెట్టు!

కవి పండిత సాన్నిహిత్యం ఫలించి, జయప్రదలో, కవితా భావనలు ఉద్దీప్తమయిన సందర్భాలు లేకపోలేదు. మచ్చున కొకటి.

తన సోదరి జయప్రదపై, గాలిమళ్లి ఎక్కడో నాగపూర్లో ఉంటున్న వేంకటేశ్వరవర్మ – – ఎవరో కాదు, ఆషా నాన్నగారు గుంటూరు వచ్చారు. వచ్చిన వెంటనే, హఠాన్మరణానికి గురయ్యారు. ఈ దుర్ఘటన జయప్రద పాలిట పిడుగుపాటు. విషాదం కట్టలు తెంచు కొన్నది.

"కీళ్లనొప్పులతో కదలలేని చెల్లికి, ప్రయాణ బడలిక తప్పించాలని నీవే నాదగ్గరకు వచ్చి, కన్ను మూశావా?" అంటూ జయప్రద విలపిస్తుంటే, మా వియ్యపురాలు, సరోజనీదేవి కళ్లు చెమర్చినవట! అన్నగారి హఠాన్మరణానికి, అతడు జరిపిన దూరప్రయాణానికి ముడి పెట్టి, కమనీయార్థాన్ని కల్పించి, కరుణరస మొలికించి, కంట తడిపెట్టించిన జయప్రద కవయిత్రి కాదని యెవరన గలరు? కవితా భావనలే కాదు! హేతువాద భావ వీచికలకూ, జయప్రద నెలవు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారితోగల బాంధవ్యం – ఆమెలో పురోగామి దృక్పథాన్ని పురికొల్పింది. అందుకు నిదర్శనం– వాస్తుశాస్త్రం పై ఆమెకు గల నిరసన భావమే!

నిన్న మొన్నటి వరకు కలుగులో దాగిన, వాస్తుశాస్త్ర విషసర్పం నేడు వేయిపడగలతో విజృంభించి, నగరవాసులను భయభ్రాంతులను గావిస్తున్న దారుణాన్ని – ఆమె సహించేది కాదు. కందుకూరి, త్రిపురనేని, నార్ల, గోరా గారల భావ విప్లవాలకు ఆమె ఉత్తమ వారసురాలు. '**మూఢవిశ్వాసాలకు మూలం అజ్ఞాత భయం.. లేదా అత్యాశాజనిత లోకం**' అని ఆమె ఎప్పుడో గ్రహించింది.

జయప్రద– సహృదయ, స్నేహశీల! అమెకున్న స్నేహసంపర అపారమయినది, ఆత్మీయమయినది. నాగమణి, మల్లికాంబ, శారద, జయప్రద – వీరందరిదీ ఒకే క్లాస్ ఒకే మాట, ఒకే బాట. ఎప్పటికీ ఆ స్నేహాలు సాగుతూనే వున్నాయి. శారద, జయప్రద– మద్రాసు మెడికల్ కాలేజీలో చేరిన రోజులవి. శారద తన తల్లితో వచ్చి, మద్రాసులో కాపురం పెట్టింది. తొలుత, ఒంటరిగా మద్రాసు చేరిన జయప్రదను కొన్ని మాసాల పాటు వారు తమ యింట్లోనే ఉంచుకొన్నారట. ఆ సద్ బ్రాహ్మణుల సౌజన్యమెంత దొడ్డదో! "

శారద అన్నగారు శ్రీ నరసింహారావుగారు, బందరు మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్ AP. Chamber of Municipal Chairman– కార్యదర్శిగా ఎన్నికయి ప్రసిద్ధికి వచ్చినారు. వారింట జరిగిన శారద పెళ్లికి డాక్టర్ జయప్రదాంబ భర్తను తోడ్కొని బందరు వెళ్లింది. ఈ నూతన వధువరుల రాకకు, నరసింహారావుగారు సంతసించారు. సదాశివరావుగారిని ప్రక్కకు పిలిచి "జయప్రద అంటే ఎవరనుకొన్నావ్, నా రెండో చెల్లెలు!". తన చూపుడు వ్రేలితో, తన వక్షాన్ని తట్టుకొంటూ, వారా మాటలన్నారు. 'జయప్రద ఒప్పులకుప్ప. అందుకు అర్హుడవనిపించుకో!" అన్న హితవు ఆ మాటలలో ధ్వనించింది.

ఆ హితవు చుక్కాని కాగా, సదాశివరావు జీవితనౌకను సుందర తీరాల వెంట నడిపించి, జయప్రదను మురిపించగలిగాడు, జయప్రద వ్యక్తిత్వ వికాసానికి, ఆలంబనమయ్యాడు. అర్ధాంగిగా జయప్రద అతడి ఖ్యాతిని ద్విగుణీకరించింది. పెళ్లినాడు పూదండల మార్పిడి సమయంలో తప్ప, అతడికి తలవంపులు తెచ్చే పనులు తానేనాడూ చేసింది కాదు..

ప్రతి పురుషుని ప్రఖ్యాతి వెనుక. ఒక స్త్రీ ఉండి తీరుతుందన్నది ఆంగ్లేయుల నానుడి. ప్రతి స్త్రీ ప్రఖ్యాతి వెనుకా, ఒక పురుషుడుండి తీరుతాడన్నప్పుడు –అది సదాశివరావుగారి కన్ని విధాలా వర్తిస్తుంది.

పదిమందిచేత మంచి అనిపించుకొని ప్రసిద్ధికొచ్చే అవకాశం, సదాశివరావు ఆమెకు కల్పించాడు. సాహితీ సదస్సులకు వచ్చిపోయే ప్రసిద్ధాంధ్రులు అందరూ, జయప్రద కళాభారతికి మురిసిన వారే! ఆమె అతిథి మర్యాదలకు తనిసిన వారే!

మరొక వింత ఎరుగనివారు, జయప్రదా సదాశివరావులను చూచి, ఆలుమగలను కొనేవారు కాదు. పురుషోచిత ధార్ద్యం సదాశిరావులో లోపించటమే అందుకు కారణం. ఏనాటి కానాడు, ఆనాడే సాక్షాత్కరించిన శుభస్వరూపిణిగా ఆమెను గౌరవించేవాడు. అతడంత ఘనంగా చూడబట్టే, సాటివారిలో, చుట్టపక్కాలలో జయప్రద వన్నెకెక్కింది.ఆశ్రితుల చదువు సంధ్యలకు, బందుగుల పెళ్లి పేరంటాలకు, సాయపడ గలిగింది.

జయప్రద కొరకు, సదాశివరావు అనృతదోషానికి పాల్పడిన సందర్భం లేకపోలేదు. అది ఒక త్యాగమనే భావించాలి కదా! పెళ్లి కుదుర్చుకొని వచ్చిన సదాశివరావు అమ్మతో అన్న మాటేమిటి? కట్నం క్రింద కన్యాదాత–ఆసుపత్రి, అందుకు కావలసిన అన్ని హంగులూ సమకూర్చబోతున్నాడని. ఆ తల్లి ఆ మాట నమ్మినట్లే నమ్మి సంతసించింది. మునిమాణిక్యం వారు సెలవిచ్చినట్లు, తీయని అబద్ధాలు లేనప్పుడు, సంసారాలు సారహీనములు కాకమానవు.

నిజానికి కట్నం క్రింద జయప్రద కొని వచ్చిన నిధులు, లేకపోలేదు. ఒకటి వైద్యశాస్త్ర వైదుష్యం,రెండు పండితవంశాభిజాత్యం. ఈ రెండూ. సదాశివరావుగారికి ధన లాభాన్నీ, హృదయోల్లాసాన్నీ కల్గించిన పెన్నిధులు కావా?

ఈ సందర్భంలో, ముద్దుకృష్ణ నిర్వచన మొకటి స్ఫురణకు వస్తుంది. 'కట్నమనగా, ఆడపిల్లను కన్న అపరాధమునకు, అల్లుడుగారు, మామగారికి, విధించు జుల్మానా!' పండిత చలసాని లక్ష్మీనారాయణ వర్మ గారికి జుల్మానా

తప్పటానికి హేతువు తన తనయ చాతుర్యమా, లేక తన అల్లుని ఔదార్యమా? ఈ మీమాంస తేల్చగలిగింది డాక్టర్ సంజీవదేవ్ గారొక్కరే.

దంపతుల మధ్య తారతమ్య పరిశీలనకేమిగాని, రథచక్రద్వయం వలె, ఒకటిగా చరించ బట్టే ఆ ప్రజావైద్యశాల అంతప్రఖ్యాతి కొచ్చింది. సరయిన సమయంలో వారా వైద్యశాలను నెలకొల్పగలిగారు.

అది రెండవ ప్రపంచ యుద్ధానంతరకాలం. వైద్యరంగంలోనికి Antibiotic రావటంతో, ఆయుర్వేదం వెనుకబడి, ఆలోపతి ఊపందుకొన్నది. పట్టణానికి ఒకటీ, అరగానున్న ప్రయివేటు ఆసుపత్రులు, మూడు నాలుగు చొప్పున వెలిశాయి. పాశ్చాత్య ఔషధవిజ్ఞానం పెరిగి, చికిత్స సులభతరమవుతున్న కొలదీ, రోగార్తులకు, డాక్టర్లు దైవసమానులుగా కన్పించారు. ఈ దశలోనే జయప్రద, భర్తతో కలిసి. గుంటూరు పట్టణంలో Peoples Nursing Home **ప్రజా వైద్యశాల** నెలకొల్పింది.

సరిగంచు చీరెతో, కుంకుమబొట్టుతో, పెద్దింటి ఆడపడుచుగా కన్పించేది జయప్రద. తమను పరామర్శించటానికి వచ్చిన, ఆపద్బాంధవిగా తోచేది వ్యాధిగ్రస్తులకు జయప్రద. అలసిన బాటసారులు తమంతతామే వటవృక్షచ్ఛాయకు చేరినట్లు, వివిధ వ్యాధి పీడితులు అమ్మ హస్తవాసి మంచిదంటూ, ఆమె వద్ద మూగేవారు.

మా అమ్మ – శాయమ్మగారు, జయప్రదను, ఇప్పటికి తన ప్రాణదాతగా కీర్తిస్తుంది. "నా జబ్బు జయప్రద చిటికలో కనిపెట్టి, మేల్తరమైన చికిత్సకోసం, మద్రాసు పంపింది. వ్యాధి ముదరకముందే మద్రాసు చేరి, ప్రమాదం తప్పించుకొన్నందుకు, ఆ మద్రాసు డాక్టర్లు నన్ను మెచ్చుకొన్నారు. నాదేముంది? నిజానికి, మెచ్చుకోవలసింది జయప్రదను.

తొంభయ్ ఏళ్లదాన్ని, నేనిట్లాగేవున్నాను, నా కళ్లముందే జయప్రద కన్నుమూసింది. ఏమిటీ పాపం!". – అంటూ, మా అమ్మగారు ఒకటే ఘోష .ఇట్లా, ఎందరు స్త్రీలనో తన వైద్యవిజ్ఞానంతో,మృత్యుముఖం నుండి కాపాడింది డాక్టర్ జయప్రద. వారు పూల దండలు, పండ్లబుట్టలతో వచ్చి డాక్టర్ దంపతులను సత్కరించేవారు. తమ సేవాసక్తికి, తమ శస్త్రచికిత్స ప్రావీణ్యానికి, అవకాశమిచ్చిన ఆప్తులుగా, ఆపన్నులను, ఆ దంపతులు మన్నించేవారు.

నీరులేనిదే పడవ నడవదన్నమాట నిజమేకాని, ఆ నీరు పడవ లోపలికి ప్రవేశించిందా, ప్రమాదం తప్పదు. ధనం – ఆవశ్యకమే, కాదనం. ధనలోభం మాత్రం చెడ్డది. డాక్టర్ల మనసుల్లో, ఆ లోభం ప్రవేశించిందా రోగుల అగచాట్లు వడ్డీవ్యాపారులకెరుక! డాక్టర్ల అగచాట్లు ఇన్కంటాక్స్ అధికార్లకెరుక! ఇట్టి దుర్నీతికి లోనుగాకుండ, డాక్టర్ జయప్రద వైద్యవృత్తిలో రాణకెక్కిన భాగ్యశాలిని!

ఆ భాగ్యశాలిని, నేడు లేదు. ఒక రథచక్రం ఒరసిల్లింది. డాక్టర్ సదాశివరావు ఒంటరి వాడయ్యాడు. అంత మాత్రాన బెంబేలు పడక, జీవన సౌందర్యానికి దూరంగా, శతవత్సర జీవిత శేషాన్ని ఎట్లా ధన్యతమం కావించుకోవాలో సదాశివరావుకు తెలియకపోదు.

'సంసార విషవృక్షమునకు అమృతోపమాన ఫలములు రెండు. ఒకటి సజ్జన సాంగత్యము, రెండు సత్కావ్యపఠనము' చిన్నయసూరి, నీతిచంద్రికలో చెప్పిన సజ్జన దుర్జనత్వాలకు, కలిమిలేములే కొలబద్దలయిన యీ కాలంలో, సన్మిత్ర సంపాదనమంత సులభము కాదు. సత్కావ్య పఠనమూ అంతే. దానికి, అర్హతా, ఆసక్తి కావాలి.

ఈ సంసార విషవృక్షాన్ని ఆశ్రయించిన వారికి, వియోగ వ్యధలు తప్పవు. ఆ వ్యధలకు విరుగుడు చిన్నయసూరి సూచించిన ఫలద్వయమే. ఈ అమృతోపమాన ఫలాలు,

డాక్టర్ సదాశివరావుగారికి పుష్కలంగా లభించుగాక! ఆ బలంతో, సతీవియోగ వ్యధ నధిగమింతురు గాక!

డాక్టర్ జయప్రద గతించి, అప్పుడే సంవత్సరమయిందని కాని, ఒక స్మృతి సంపుటి రాబోతుందని కాని నాకు తెలియదు. ఒకనాటి వేకువ నడకలలో వర్మ నన్ను కలిసి ఈ వార్త చెప్పాడు. అంతటితో ఆగక –

సత్యగారూ! మీరు రాయాలండీ, మా అక్కను గురించండి, మా అక్క మంచిదండి!".. అంటూ జయప్రద చిన్నారి తమ్ముడు వర్మ నన్ను గుక్క తిప్పుకోనివ్వలేదు. "వర్మా! నేనేమి వ్రాయగలను'' అన్నాను, నా చేతగాని తనాన్ని తెల్పుకొంటూ.

"బాగానే రాస్తారులే, రాయండి! మా అక్క అబద్ధమాడదని రాయండి. మా అక్క ఎప్పుడూ అబద్దమాడేది కాదండీ!" అన్నాడు వర్మ అమాయకంగా. నా మనసు మెత్తపడింది. నిర్మలాంతఃకరణంతో, ఆర్ద్రచిత్తంతో భ్రాతృప్రేమ పూర్వకంగా –వర్మ పలికిన యీ తొక్కు పల్కులు ఆ జయప్రద, ఆ శుభప్రద, ఆ కీర్తిప్రద వినగల్గితే ఎంత బావుండును!"

అక్క అబద్ధమాడదంటే, బావ అందులో సిద్ధహస్తుడని కాదు. ధర్మరాజు సత్యసంధుడు అన్నప్పుడు – తదితర పాండవులు తస్కరులని కాదు. ఒక్కొక్క వ్యక్తిలో ఒక్కొక్క గుణం ప్రస్ఫుటంగా భాసిస్తుంది. అది, ఆ వ్యక్తికొక విశిష్టత చేకూరుస్తుంది. ఇట జయప్రదకున్న పుట్టుమచ్చ – Identification Mark – సత్యసంధత! Truth is God– అన్నది మహాత్ముని వాక్కు. జయప్రదలో అట్టి దేవతామూర్తిని దర్శింపగల్గిన తమ్ముడు చిరంజీవి చలసాని వేంకటకృష్ణ వర్మ ధన్యుడు. ఇట్టి ఉత్తమ వెలదికి సమకాలికుల మయినందుకు, మనమూ ధన్యులమే!★

మన డాక్టరమ్మ గారు

– పి.ఆర్. ప్రకాశరావు

(సన్నిహిత స్నేహితులు, శ్రేయోభిలాషి, సాహితీపిపాసి.)

డాక్టరు జయప్రదాంబ – మన డాక్టరమ్మ గారు మనజ్ఞాపకాలలో మాత్రమే మిగిలి సంవత్సరమయిందా అనిపిస్తుంది. కాని ఇది వాస్తవము. ప్రథమ సంస్మరణసభలో సంజీవదేవ్ గారిలాంటి తాత్వికులు, వివిధరంగాలలో ప్రముఖులు తమ ప్రసంగాలలో జయప్రదాంబగారి విశిష్టతను వ్యక్తపరిచారు. ఆ మాతృమూర్తి ఆదరాభిమానాలకు ప్రాప్తులమైన అనేకమందిమి మిగిలిపోయామనిపించింది. ప్రయత్నిస్తాను. అలా వ్యక్తపరచలేని మూగజీవులుగా ఆ మూగవేదనను కొంతవరకు వ్యక్తపరచటానికి.

డాక్టరమ్మ గారి జ్ఞాపకాలంటే డాక్టరు గారి కుటుంబము మొత్తము వస్తుంది. ఇంట్లో ఎవ్వరు వారి స్వంత పేరుతో పిలువబడేవారు లేరు. అందరు డాక్టర్లే అయినా ఇంటాబయట ఎందరు డాక్టర్లున్నా డాక్టరుగారంటే డాక్టరుగారే. బుడ్డయ్య, పిల్లెమ్మ ఎంతో మధురంగా పిల్చుకొనే పేర్లు. అలాగే పెద్దక్క పేరులో ఉన్న పెద్దతనం అన్నింటా ప్రస్ఫుటం గానే కనుపిస్తుంది. ఇక డాక్టరమ్మ గారన్నప్పుడు "అమ్మ" అన్ని అక్షరాలకు ప్రాధాన్యమిచ్చి పలకటంలో డాక్టరమ్మ గారిమీద వున్న మాతృభావమే స్ఫురిస్తుంది.

మితభాషణ, మృదుభాషణ డాక్టరమ్మ గారి నైజానికి వన్నెతెచ్చిన లక్షణాలు. ముఖప్రీతి వచనాలు తెలియవు. పొగడ్తలకు దూరం.ఏ పనిచేసినా ఏ పలుకు పలికినా నిండు మనస్సు తోనే. పిలుపులో ఆర్ద్రత, చూపులో కరుణ కొట్టొచ్చినట్టు కనుపించే లక్షణాలు, చిరునవ్వుతోనే హృదయపూర్వకంగా ఆహ్వానించే నిండైన విగ్రహం. ఇదే నేటి మన స్మృతి.

ఎక్కువమంది డాక్టర్లు, సాంకేతిక నిపుణులు చదువు పూర్తికాగానే ఒకరకమైన తృప్తిని పొందుతారు. దానితో వారి విజ్ఞాన తృష్ణ ఇంకిపోతుంది. భిన్నమైంది జయప్రదాంబగారి స్వభావం. నిరంతర గ్రంథపఠనము వారి విజ్ఞానతృష్ణకు నిదర్శనము. గ్రంథపఠనము వారింట్లో గాలిపీల్చటమంత సహజము. వారింట్లో అంటే వారి పిల్లలేకాదు. అల్లుళ్ళు, కోడళ్ళు కూడా అదే ఆసక్తిని కనపరుస్తున్నారు. మనుమలు, మనుమరాండ్రకు కూడా ఆ వారసత్వం లభించింది. ఆ యిల్లే ఒక గ్రంథాలయము. ఆ కుటుంబసభ్యులు, వారి అతిథుల మధ్య సంభాషణ వింటుంటే విజ్ఞాన సర్వస్వ పేజీలను తిరగేస్తున్న అనుభూతి కలుగుతుంది.

ఎన్ని పుస్తకాలు చదివినా, ఎంత వైద్యవృత్తిలో తలమునకలైనా ఇంటి బాధ్య,లు వారికి బరువు గాలేదు. పైపెచ్చు అతిథిసత్కారాలతో నూతనోత్తేజాన్ని పొందేవారు. ఏ పనైనా నిబ్బరంగా చేసుకొనేవారు పిల్లలు. కాలేజి చదువులతోనో, హాస్పటలు బాధ్యతలతోనో సతమతమయ్యే వయస్సుకు ఎదిగిన తరువాత కూడా వీణాసాధనను కొనసాగించారు. ప్రస్తుతం భాను లేతవేళ్ళు ఆ వీణాతంత్రులను మీటుతున్నాయి. చలిభాధను లెక్కచేయకుండా సంక్రాంతిముగ్గులు పెట్టే జయప్రదాంబగారి ఓర్పునేర్పు ప్రశంస నీయము.

దుర్గాబాయి దేశ్ ముఖ్ గారు స్థాపించిన మహిళాహాస్టలులో ఉండి M.B.B.S పూర్తిచేశారు. దుర్గాబాయిగారి ప్రభావం కొంత జయప్రదాంబగారి మీద వున్నదనిపిస్తుంది. విశిష్ట వ్యక్తిత్వంగల మహిళల ఎడల ప్రత్యేక అభిమానం ఉండేది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ జీవితచరిత్ర చదివి ఆ పుస్తకాన్ని కొనుక్కొనేందుకు అనేక నగరాలలో ప్రయత్నించారు. అమెరికా పర్యటనలో ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో గల పుస్తకాలషాపులో కూడా విచారించారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్య సమితి అధ్యక్షపీఠాన్ని అలంకరించటము వలన అక్కడ తప్పకుండా దొరుకుతుందని ఆశించారు. కాని నిరాశే ఎదురయింది. అందువలన మొదట చదివిన గ్రంథాలయ పుస్తకాన్నే తిరిగి తెప్పించుకు చదివారు.

మతకర్మలమీద నమ్మకముందో లేదో తెలియదు కాని యీ ప్రపంచాన్ని నడిపించే అతీతశక్తి ఏదో వుందని నమ్మేవారనుకుంటాను. ప్రశాంతమైన ఆశ్రమాలు వారిని ఆకర్షించేవి.. ఆ యాశ్రమాలను అలౌకిక ఆనందాన్నిచ్చే స్థావరాలుగా జయప్రదాంబగారు భావించేవారు.

జయప్రదాంబ గారి విశిష్టవ్యక్తిత్వము ఒక పెయింటింగ్ కి నేపథ్యంలాగా వారి కుటుంబసంస్కృతిని వికసింపచేసింది.

దాదాపు 40 సంవత్సరాలనాడు నా భార్య గుర్తించబడని వ్యాధికి గురయింది. సమీపించిన యమభటుల్ని డాక్టరుగారు అడ్డుకుని వెనక్కు పంపి ఆమె ప్రాణాలు కాపాడారు. ఆ రోజుల్లో మానసిక వేదనతో పిచ్చివాణ్ణి కాకుండా నన్ను కాపాడింది డాక్టరమ్మ గారి ఆదరణే.

జయప్రదాంబగారి జీవితమంతా ఒక ఎత్తు, చివరికొద్ది వారాలు ఒక ఎత్తు. జీవితము ఏదో ఒకరోజు అంతముగాక తప్పదని ప్రతిజీవికీ తెలుసు. కాని తుది ఘడియలలో గతాన్ని తృప్తితో, భవిష్యత్తుని నిర్లిప్తంగా భావించటము సాధారణవిషయము కాదు. ఆ తృప్తి, ఆ నిర్లిప్తత జీవన్మరణాల యెడల ఒకరకమైన తాత్విక చింతనను నరనరాన జీర్ణించుకున్న వారికే సాధ్యము. అట్టి అసాధారణ స్థితిని అందుకున్న అసాధారణ వ్యక్తి డాక్టరు కాసరనేని జయప్రదాంబ.

శ్రద్ధాంజలి

– వల్లభనేని మధుసూధనరావు

(వైద్యులు, మానసిక శాస్త్రవేత్త, ఆధ్యాత్మిక చింతనలో జయప్రదగారి సహాధ్యాయి)

ముగ్ధ సౌందర్యభరితమైన రూపం, చిరునవ్వులు చిందులాడే పదనం, ప్రేమ, మర్యాదల చిలకరించే మృదుభాషణం, ఉత్తమసంస్కృతి ఉట్టిపడే ప్రవర్తన – ఎప్పుడు జయప్రదాంబ గారిని తలచినా, నా మదిలో మెదిలే స్మృతులివి.

జయప్రదాంబా సదాశివరావుగార్ల కుటుంబంతో నా పరిచయం ఇరువదైదేండ్లకు పైబడినది. దీనిని వారి ఆదరణకు పాత్రుడను కాగల్గడం మహద్భాగ్యంగా భావిస్తాను. నేను 1962 లో వైద్యవిద్య నభ్యసించడానికి గుంటూరు వెళ్ళినప్పుడు తెలుసుకొన్నాను –కాసరనేని దంపతులు వైద్యలోకంలోనే కాదు. సామాన్య పౌరులలో కూడా ఎంత ప్రసిద్ధులో! ఎందరికి ఆదర్శప్రాయులో! వారిరువురూ, సాహిత్య ప్రియులనీ, సాటిలేని సాహితీపోషకులని, వారి ఆధ్వర్యంలో జరిగే 'సాహితీసదస్సు' "అభినవ భువన విజయ" మని ప్రజలు చెప్పుకోవడం నా చెవులారా విన్నాను. అప్పటికి వారి ఔదార్యం తెలియని నేను వారిని కలిసే ధైర్యం చెయ్యలేకపోయాను. అయితే అదృష్టం కలసివచ్చి, నాల్గు సంవత్సరాల తరువాత, వారి పుత్రిక రమాబాలతో స్నేహం కలవడం, ఆమె నన్ను వారింటికి ఆహ్వానించడంతో జయప్రదాంబా సదాశివరావు గార్లను సందర్శించడం జరిగింది. ఆనాటి పరిచయం ఆత్మీయతగా మారి, నేటివరకూ వృద్ధిపొందుతూ వచ్చింది. ఈ ఆత్మీయతలూ, అనుబంధాలూ ఏ పూర్వజన్మసుకృతాలో!

కాసరనేనివారి కుటుంబంలో ఎంతో సన్నిహితంగా మెలిగే మహద్భాగ్యం కల్గిన ఈ దీర్ఘకాలంలో శ్రీమతి జయప్రదాంబగారి విశిష్ట వ్యక్తిత్వానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను నేను తెలుసుకున్నాను.

చదివినది ఇంగ్లీషు చదువులైనా డాక్టరు జయప్రదగారి కట్టులో బొట్టులో; మాటలో చేతలో; అసలైన తెలుగుదనం తొణికిసలాడేది. నిత్యమూ ఆమె ధరించిన ఆభరణాలు వజ్రాలూ కావు, వైడూర్యాలూ కావు. నిరాడంబరత, నమ్రత. ఆమె నుండి సతతమూ ప్రసరించిన సౌరభాలు, ఆమె ధరించిన గంధానివీ కావు. పుష్పాలవీ కావు; ఆమె హృదయంలో వెల్లివిరిసిన ఔదార్యానివి, సౌజన్యానివి. ఆమె రూపమెంత హృద్యమైనదో మనస్సంత నిండైనది. ఆలోచన ఎంత గంభీరమైనదో, ఆమె ఆచరణ అంతటి ఆదర్శప్రాయమైనది. ఏనాడూ, ఎవ్వరితోనూ, ఆమె పరుషంగా మాట్లాడటం, దురుసుగా ప్రవర్తించడం నేనెరుగను. "ఆమె అజాత శత్రువంటే " అది అతిశయోక్తి కాదేమో! ఆమెతో పరిచయమైన అనతికాలంలోనే విశదమైనది ఆమె కేవలం వ్యాధి బాధితులకు ఆరోగ్యప్రద మాత్రమే కాదని –

దారిద్ర్య పీడితులకు భాగ్యప్రద,
హితులకు సన్నిహితులకు ప్రేమప్రద
పుట్టినింటికి మెట్టినింటికి శుభప్రద
సదాశివునికి జయప్రద యని!

లేడీ డాక్టర్లు అరుదైన రోజులవి. ప్రత్యేకంగా జయప్రదగారితోనే వైద్యం చేయించు కోవాలనేవారు ఎంతోమంది రావడంతో ఆమె చాల 'బిజీ'గా ఉండేవారు. అయినా ఎంతో ఆప్యాయతతో, ఆదరణతో వారందరితో మాట్లాడే తీరుచేస్తే నాకు ఆశ్చర్యం కలిగేది ఆమె ఓర్పుకూ, ఔదార్యానికి! పల్లెటూర్ల నుండి వచ్చిన స్త్రీలెందరో తమ బాధలు 'డెలివరీలకు' 'గైనకాలజీ'కి సంబంధించినవి. కాకపోయినా జయప్రదగారే 'ఆపరేషన్' చెయ్యాలని పట్టుబట్టడం, ఆమె వారినందరినీ ఎంతో ఓర్పు, నేర్పుతో, సమాధానపరచి, తగిన వైద్యుల వద్దకు పంపడం నేనెరుగుదును. ఇంతకంటే వేరే ఏమి నిదర్శనం కావాలి జయప్రదాంబగారి వైద్య నిపుణతపై వారికున్న గురికి? ఆమె హస్తవాసిపై వారికున్న నమ్మకానికి? వారి వైద్యశాలలో పుట్టి ఆరోగ్యంగా పెరుగుతున్న పిల్లలను చూచి నప్పుడూ, తమవద్ద శిక్షణపొంది సొంతంగా ప్రాక్టీస్

పెట్టుకొని వృద్ధిలోకి వస్తున్న యువ వైద్యులను గూర్చిన ప్రసక్తి వచ్చినప్పుడూ ఆమె ఆనందానికి అవధులుండేవి కావు.

డాక్టరు జయప్రదగారి వైదుష్యం కేవలం వైద్యానికే పరిమితం కాదు. 'కర్షక కవి' శ్రీ చలసాని లక్ష్మీనారాయణ వర్మ గారికీ, స్నిగ్ధహృదయ' శ్రీమతి తులశమ్మగారికి జన్మించి, బహుముఖ ప్రజ్ఞాశాలి, రసజ్ఞుడు, సరసుడు, సాహితీరసోల్లాసుడు, నిత్య సాహిత్యార్చనారతుడైన శ్రీ సదాశివరాయని వరించిన జయప్రదాంబగారు సాహితీ ప్రియమై సాహిత్యపోషణ చెయ్యడంలో, రచయిత్రి కావడంలో ఆశ్చర్యంలేదు. ఆమె రచనలు 'స్వతంత్రవాణి' మొదలుగాగల పత్రికలలో ప్రచురింపబడినవి. వారి గృహమెప్పుడూ కళాభిమానులతో, కవి పండితులతో కళకళ లాడుతుండేది. సుమారు మూడు దశాబ్దాలుగా వీరింటిలో 'సాహితీ సదస్సు' రూపంలో 'సాహితీ యజ్ఞం' సాగుతూనే వచ్చింది. మితభాషియైన జయప్రదగారి సాహిత్యభాషణాన్ని పంచుకొన్న వారిలో నేనొకడిని కావడానికి నా అదృష్టమే కారణం.

వైద్యరంగంలోనే కాక, విద్యా, సాంఘిక, సాహిత్య, రాజకీయాది రంగాలలో భర్త డాక్టర్ సదాశివరావుగారు చేపట్టిన బహుళ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకొని, అన్ని వేళలా చేదోడువాదోడుగా నిలచి, నిర్విరామంగా కృషిచేసి, ఆయనకు ఎంతో ఉత్తేజాన్ని, బలాన్ని, సహాయాన్ని అందజేసి, అక్షరాలా సహధర్మచారిణి అని నిరూపించుకొన్న మహాసాధ్వి ఆమె. డాక్టరుగారు రాజకీయరంగంలో ప్రవేశించిన తరువాత 'ప్రజా వైద్యశాల' నిర్వహణ భారాన్ని పూర్తిగా తనపైననే వేసికొన్నారు జయప్రదాంబగారు.

ఆ కాలంలో పైబడిన విశేష ధనవ్యయాన్నీ, శ్రమను చిరునవ్వుతో భరిస్తూ, అన్నివేళలా భర్తను ప్రోత్సహిస్తూ కొన్ని నియోజకవర్గాలలో తాను కూడా పర్యటించి, సదాశివరావుగారు శాసనసభ్యునిగా ఎన్నికగావడం కోసం శ్రమపడి విజయాన్ని

సాధించి "Behind every greatman's sucess there is a woman" అన్న నానుడిని నిజం చేశారామె. ఆర్జించిన అపార ధవాన్ని, శక్తి సంపదనూ, సారస్వత సేవకూ, సాంఘిక ప్రయోజనాలకూ వ్యయపరచడంలో భర్తను ప్రోత్సహించడమేగాని, నిరుత్సాహపరచ నిచ్చగించని జయప్రదాంబగారి నిస్వార్ధతకు సన్నిహితులు నతమస్తకులు కావడం నాకు తెలుసు. ఆ దంపతులు తమవద్దకు వైద్యానికి వచ్చిన బీదలనెందరిని ఒక కంట కనిపెట్టి ఆదరించారో!! ఎంతమంది బీద విద్యార్థినీ విద్యార్థులకు, కష్ట పీడితులకు గుప్తదానాలు చేశారో!

భర్త సంతోషాన్ని తన సంతోషంగా, భర్త ఆదర్శాన్ని తన ఆదర్శంగా భావించి. జీవితాన్ని సఫలం చేసికొన్నారామె. ఎవ్వరికీ తనను పొగడటానికి అవకాశమిచ్చేవారే కాదు. తన భర్తను ఆశ్రితులు, హితులు ప్రశంసిస్తున్నా, సత్కరిస్తున్నా మౌనంగానే మురిసి పోయే వారు. సదాశివరావుగారు తమ సహజచాతుర్యంతో చమత్కారభాషణం చేస్తున్నా, సాహిత్య చర్చ చేస్తున్నా ఎంత దూరంలో ఉన్నా ఆమె రెండు చెవులూ నిక్క పొడుచుకొని వినేవి. ఆమె ముఖప్రాంగణంలో వేయిదీపాలు వెలిగేవి. జయప్రదాంబ సదాశివరావు గార్ల జీవనదృక్పథ మొక్కటి కావటమే కాదు, వారు తమ జీవనగమ్యాన్ని కూడా ఒక్కటిగానే మలచుకోగల్గడం ఎంతో గొప్ప సంగతి.

డాక్టరుగా ఎంతో తీరికలేకుండా ఉండి కూడా జయప్రదాంబగారు తన గృహిణీ ధర్మాల పట్ల ఎప్పుడూ అశ్రద్ధచూపి ఎరుగరు. అందరికంటే ముందుగానే వైద్యశాలలో తన పని ముగించుకొని, ఇల్లుచేరి భర్తకూ, పిల్లలకూ సమయానికి హృద్యమైన భోజనాన్ని సిద్ధంచేసే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించే వారామె. ఇంట నున్న ప్రతి ఒక్కరి ఇష్టాయిష్టాలను గురించి ఎంతో శ్రద్ధచూపేవారు! వారింటిలో అతిథులకెప్పుడూ కొరత లేదు. జయప్రదాంబ గారి పెంపకంలో ఏమి విశేషముందోగాని వారి కుటుంబంలోని కొడుకులూ, కోడళ్ళూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ అందరూ డాక్టర్లే! మనుమలూ,

మనుమరాళ్ళూ అందరూ జయప్రదగారి ఒడిలో పెరిగినవారే. ఆమె బడిలో చదివిన వారే. బిడ్డలందరి మాటలలో, చేతలలో కొట్టవచ్చినట్లు కనబడుతుంది. జయప్రదాంబా సదాశివరావుగార్ల సంస్కృతి, సహృదయత, మృదుభాషణం, ఋజువర్తనం. ఇంతకంటే మరేముంటుంది. తల్లిదండ్రులు కోరుకునేది.

1984 వ సంవత్సరపు వేసవిలో బయప్రదగారు రమాబాల, సురేశ్, సమీరులతో కలసి అమెరికా సందర్శించారు. అప్పుడు నాకు, కుముదకు, వారితో కలసి ప్రయాణం చేస్తూ, స్నేహితులను కలుస్తూ సరదాగా కాలం గడిపే అవకాశం కల్గింది. ఆ తరుణంలో గాని తెలిసివచ్చింది కాదు ఆమె ఎంతటి బహుకుటుంబినియో! ఆమెను ఎందరు ఆదర్శంగా పరిగణిస్తారో! ఆమె ఎందరికి ఆత్మీయురాలో! నిరాడంబరత, నిర్మల మనస్తత్వం, కష్టాలలో ఉన్నవారికోసం ఆమె పడే తపన నా మనస్సులోనూ, కుముద మనస్సులోనూ చెరగని ముద్రవేశాయి. మరొక్క విశేషం అమెరికా యాత్ర సమయంలో జయప్రదాంబ గారిలో మునుపు నేనెరుగని వైరాగ్యరేఖ ఒకటి ప్రకటితం కావడం గమనించాను.

అది సామన్యులలోవలె నిరాశ నిస్పృహల నుండి పుట్టింది మాత్రం కాదు. 'పూర్ణ కాముక' యైన ఒక విద్యావతి మనస్సులో వెలసిన 'విచార ధార'గా గోచరించింది అది. వాహనంలో ప్రయాణం చేస్తున్నప్పుడు, తక్కిన వారందరూ అలసి సొలసి నిద్రిస్తుంటే, జయప్రద గారూ, నేను గంటల తరబడి మాటలాడుకునే వారము. అప్పుడు సంభాషణ క్రమంగా లౌకిక విషయాల నుండి సాహిత్యం వైపుకు మళ్ళి వేదాంత చర్చతో ముగిసేది. ఆమె మాటలింకా నా మనస్సులో మెదులుతూనే ఉంటాయి. డాక్టరుగా, గృహిణిగా, సారస్వతోపాసకురాలిగా, సంఘసేవకురాలిగా, ఎంతో ఔన్నత్యాన్ని సాధించిన ఈ మహాసాధ్వి జీవిత పరమార్థాన్ని ఎరుకలోనికి తెచ్చుకోవడానికి పడుతున్న '**తపన**'ను చూచి ఆమెపైన గౌరవం నాలో ఎంతగా పెరిగిపోయిందో మాటలలో చెప్పలేను.

పండటమే కాయకు పరమార్థం
పరమేశ్వరుని చేరడమే జీవికి పరమార్థం.
పండిన పండు నేలరాలడం సహజం.
పూర్ణకాముకమైన జీవి పరమేశ్వరుని చేరడం సాధ్యం.

ఇహలోకంలో తాను సాధించవలసిందింక లేదని పరమార్థాన్ని వెదుక్కొంటూ పరలోకానికి చేరుకున్నారు జయప్రదాంబ గారు. ఈ సంగతి తలపుకు వచ్చినప్పుడల్లా నా మనస్సు కలత చెందుతుంది. విషాదం నన్నావరిస్తుంది. శారీరకంగా దూరమైనా మనజ్ఞాపకాలలో చిరంజీవిగా నిలిచిన ఆ మహాసాధ్వి జయప్రదాంబ స్మృతికి ఇదే నా శ్రద్ధాంజలి.

నేనెరిగిన మహామనీషి

– మంత్రవాది రాధాకృష్ణమూర్తి

(వైద్యరీత్యా పరిచయస్తులు. భార్య చంద్రహాసగారి ద్వారా అంతరంగిక మిత్రులు).

అంబవు జగదాంబవు – జయప్రదాంబవు
నిను గన్న తులసి – లక్ష్మి నారాయణులు
యెంతో, యెంతెంతో, ధన్యులు
విద్యలందు ఒక్కొక్క మెట్టుగా యెదిగి
వైద్య విద్యాధికురాలవైనావు
అంబ జగదాంబ జయప్రదాంబ
గరళ కంఠుని శిరముపై నెలవంక వలె
సదాశివుని అర్ధాంగివై వెలుగు నింపినావు.
రత్నాల వంటి బిడ్డలకు తల్లివై
నీదగు బాటలో తీర్చిదిద్దినావు
అంబవు జగదాంబవు జయప్రదాంబవు
అస్వస్థుల పాలిట పెన్నిధివై
చిరునవ్వులతో, స్వస్తత గూర్చినావు
ప్రజావైద్యశాలను నెలకొల్పి
యెన లేని సేవలందించినావు
అంబవు జగదాంబవు – జయప్రదాంబవు

నీ హస్తవాసిని పొగడ నేనెంత వాడ
నీ హస్త స్పర్శచే జనన మందిన
పసికందులు, యెంత ధన్యులు
నీవు లేనిలోటు తీర్చువారెవరు..

అంబ జగదాంబ – జయప్రదాంబవు
సదాశివుని కైలాసగిరిని బోలు ప్రజావైద్యశాలను
వదిలి భువి నుండి, దివికి తరలినావా ..
అంబా జగదాంబ – జయప్రదాంబవు

నిండు నూరేళ్ళు నిండెనా యన్నట్లు
అరువది యేడు వర్షములకు తనువు చాలించినావు
మరణవార్త విన్న నీదు ఆప్తులు
బోరు బోరున, గుండెలవియ, విలపించినారు
అమ్మ జగదాంబ – జయప్రదాంబవు

కైమోడుపు

– గొరిజవోలు పాండురంగారావు

(రాజకీయాలలో రంగాగారి శిష్యులు. సాహిత్యాభిలాషి)

‘‘జాతస్య మరణం ధృవం" అను నానుడి ప్రకారము పుట్టిన ప్రతి జీవి గిట్టుట నిక్కమై నను తెలియరాని మాయచే కప్పబడి కొంతకాలం జీవించి ఏవేవో కార్యక్రమములు కొనసాగించి తదుపరి ఏవో లోకాలకు పయనించడం ఎల్లరెరిగిన సత్యము. ఈ విషయాన్నే మెకాలే మహాశయుడు.

"To Every man upon this earth–
Death cometh soon or late
And how can a man die better
than facing fearful odds,
for the ashes of his fathers,
Are the temples of his gods"
అని చెప్పారు. ఈ నగ్న సత్యాన్నే 'థామస్ ' తన 'ఎలిజీ'లో

"The boast of heraldry,
the pomp of power.
And all that beauty,
all that wealth evergave,
awaits alike that inevitable hour
The paths of glory lead but to the grave" ఉటంకించారు.

ఆ భావాన్నే ఉమర్ ఖయ్యాము తన కైతలో అభివర్ణించారు. అంతకుమునుపే, దాన్ని అనువదిస్తూ కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు "పానశాల"లో చక్కని పద్యంలో చెప్పారు.

"అంతములేని యీ భువనమంత పురాతన పాఠశాల వి
శ్రాంతి గృహమ్ము అందు నిరు సంజలు రంగుల వాకిళుల్ ధరా
క్రాంతులు పాదుషాలు బహిరామజమిషీదులు వేనవేలు గా
కొంత చరించి పోయిరెటకో పెరవారికి చోటో సంగుచున్.

సాధ్వీమణి డాక్టరు జయప్రదాంబగారు కూడా పూర్వుల మార్గాన్నే అనుసరించారు అనడానికి సందేహం లేదు. ఐతే మానవులొనరించిన కార్యకలాపాలననుసరించి బుధులు వారిని రెండు వర్గాలుగా విభజించారు. జీవన్మృతులు, మృతజీవులు. ఈ రెంటిలో జయప్రదాంబగారు రెండవకోవకు చెందుతారు. ఎందుకంటే తనదేహము చాలించియు బ్రతికియే యున్నట్లు భావించబడుచున్నది. ఎలాగంటే తన కీర్తికాయము లోకమందున్నదన్నమాట. కీర్తివంతులకు కొలమానం సత్ప్రవర్తన, మంచి నడవడిక, ధర్మాచరణ, జీవుల యెడ కరుణ, దయ, సానుభూతులు. ఆ ప్రమాణాలకు డాక్టరు జయప్రదాంబగారు శతవిధాల సరితూగారా లేదా అనే అంశాన్ని, పూర్వాపరాలతో పోల్చి చూడడమే. యీ రచన ఉద్దేశం.

జయప్రదాంబగారి జననం కలువపాముల, కృష్ణాజిల్లా. తలిదండ్రులు పంపాని తులశమ్మ, లక్ష్మీనారాయణవర్మ గారులు. తల్లిగారు మంచి సహనశీలి, దక్షత, ఓర్పు, దూరదృష్టి గల గృహిణి. తండ్రి వ్యవసాయములోనే కాక, సాహితీ వ్యవసాయము చేసిన కర్షకకవి. ఆయనపై త్రిపురనేని రామస్వామిగారి ప్రభావం ఎక్కువగా నున్నట్లు కనబడుతుంది. ఆ ఛాయ జయప్రదాంబగారి మీద కూడా పడినదనుకొంటాను. మూఢనమ్మకాలు ఆమెకు లేవు. 1987లో సదాశివరావుగారి నేతృత్వంలో త్రిపురనేని శతజయంత్యుత్సవములు జరిపినపుడు కొన్ని విషయాలు ముచ్చటించింది. కాలేజీ, యూనివర్సిటీలో ఉన్నప్పటి నుండి ఆమె కొన్ని వ్యాసాలు, కథలు వ్రాస్తూ యుండేవారని, పెద్దల ద్వారాను, వారి ముఖతః తెలియవచ్చింది.

1949వ సంవత్సరంలో డాక్టరు సదాశివరావుగారు యం.యస్. ప్యాసయి. స్వర్ణపతకాన్ని (గోల్డుమెడలిస్ట్) అయారు. జయప్రదాంబగారు తన యం.బి.బి.యస్. ప్యాసుగావడం జరిగింది. బహుశా డాక్టరు సదాశివరావుగారిలో సాహితీ పిపాస, పూర్వ కావ్యపరిచయం, సాంఘిక సమస్యలపై అవగాహన, ప్రగతిశీల కాముకత్వం, జయప్రదాంబ గారిలో సారూప్యంగా ఉండడం వలన గాబోలు వారిని కట్నం తీసుకోకుండా ఆదర్శంగా పెండ్లి చేసుకున్నారు. ఇద్దరిలోనూ ఉన్న దీనుల ఎడ కరుణ, రోగులపై ఆర్ద్రత, సేవా దృక్పథం, ఉన్నతాశయాలు, నైతిక విలువలు, క్రమశిక్షణ, పట్టుదల వారిని ఒకరికొకరికి దగ్గఱ చేసి ఉండవచ్చు.

"అన్ని గొప్ప విషయాల వెనుక ఆరంభంలో స్త్రీ పాత్ర ఉంటుంది" అని లామార్టియన్ అనే మహాశయుడు చెప్పినట్లు బహుశా డాక్టరు సదాశివరావు గారికి కూడా జయప్రదాంబ గారు స్ఫూర్తిగా నుండి యుండవచ్చు. లేకపోతే అన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టి చేయగలిగేవారా! 1949 నాటికి కట్నదురాచారం ఎక్కువగా ఉంది. ఆనాటికి ఆ నిర్ణయం త్యాగపూరితం. ఆదిలోనే వారి వివాహం ఆదర్శంగా జరగడం వారి జీవితంలో తొలివిజయం. ఆ వివాహానికి ఆనాటి జాతీయ రైతునాయకుడు రంగాజీ ప్రశంస, ఆశీర్వాదాలు లభించాయి. కందుల ఓబులరెడ్డిగారి వత్తాసు ఉండనే ఉంది. అందరూ "శహబాస్ సదాశివరావ్ "మంచినడక, నమ్రత గల అమ్మాయి జయప్రదను ఎన్నుకున్నావ్ అన్నారు. ఆ రోజులకు దంపతులు డాక్టర్లుగా ఉన్నవారు లేరనే చెప్పాలి ఉన్నా ఒక సర్జను, ఒక గైనకాలజిస్టు, లేరనే అంటారు. డాక్టరుగారు ప్రారంభంలోనే "హ్యాట్రిక్" చేశారు. మా నాన్న ఆ వివాహానికి హాజరయ్యారట. ఆ ముచ్చట, ఆ ఆదర్శం చెప్పి ఎంతగానో పొంగిపోయేవారు.

ఆనాటికి వైద్యం సామాన్యుడికి అందుబాటులో లేదు. ఆ కొరతను డాక్టరు దంపతులు తీర్చినందుకు అందరికీ సంతోషం వేసింది. 1951లో "పీపుల్స్ నర్సింగ్ హోమ్" అని పేరుకూడా జయప్రదాంబగారే పెట్టారట.

ఆనాటి ప్రైవేట్ హాస్పిటల్సులో మొదటిది. డాక్టరు సదాశివరావుగారితో పాటు. రోజూ దినచర్యలో పాల్గొంటూ రోగులకు సేవచేస్తూ, గృహనిర్వహణ బాధ్యతను నెరవేర్చుకుంటూ ఉండేవారు డాక్టరు జయప్రదాంబ గారు.

పైడిరంగు, పచ్చని బొట్టు, నెమ్మది నడక, పలుకులో నమ్రత, రోగులను.. తోడ్పాటుగా వచ్చిన వారందరినీ, ఆ నిండు విగ్రహం ఆకట్టుకొనేది. అందునా చదువరి. గ్రామీణ జనాలతో కలుపుగోలుతనంగా ఉంటే ఇంకా మంచి అభిప్రాయం కల్గుతుంది కదా! అందులో సదాశివరావుగారికి చాలా గ్రామాలలోని కుటుంబాల చరిత్రలు, పెద్దవారు అంతా తెలిసిన వారాయెను. హాస్పిటలు దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి గాంచింది.

క్రమశిక్షణ, సమయపాలన : "సమయాన్ని పాటించలేని వారు సాధించేదేముంది. అని పెద్దలంటుంటే ఏమిటో అనుకున్నా – జయప్రదాంబగారు సమయాన్ని పాటించడంలో ఎంతో ఖరాఖండీగా ఉండేవారు. ఒకవేళ డాక్టరుగారు ఆలస్యమయితే తానైనా హాస్పిటలుకు ముందు వెళ్ళేవారు. ఇంట్లో కూడా పిల్లల నందరినీ వేకువనే నిద్రలేపి చదివించేవారు. సమయానికి తాను చేయవలసిన గృహకృత్యాలు తాను నిర్వహించే వారు. క్రమశిక్షణ అంటే జయప్రదాంబగారిని చూచి నేర్చుకోవాలి. తనకట్టు, బొట్టు, తాను చేసి ఇతరులకు చూపించడం, ఇంట్లో సామాను అమర్చడం దగ్గరనుండి, మాట్లాడే తీరు వరకు, వస్త్రాలంకరణ అన్నిట్లో అందె వేసిన వారంటే నమ్మండి. ఇంటిదగ్గర, హాస్పిటలులో, కాంపౌండర్లు, సేవకులు ఆమె క్రమశిక్షణకు బేజారెత్తి పోయేవారు. ఆ విషయం గురించి మొదటి నుండి హాస్పిటలులో ఉన్న నర్సు అన్నపూర్ణమ్మ, వీరయ్య, శంకరరావులు చెబితే వినాలి. వారికి ఆ క్రమశిక్షణ, సమయ పాలన ఎంతో నచ్చిందనీ, ఆ పాటింపు వారి జీవితాలను ఎంతగానో తీర్చిదిద్దాయని చెప్పేవారు.

పిల్లలను తీర్చిదిద్దడం: ఒక నానుడి ఉంది.నెపోలియన్ ఎప్పుడూ అంటూ ఉండేవాడట, గ్రంథాలలో ఉంది. "ఒక బాలుడు పెద్దవాడై భవిష్యత్తులో గొప్పవాడు కావడం అతని తల్లి విధానాలపై ఆధారపడి ఉంటుందని". జయప్రదాంబగారు తన ఇద్దరు కుమారులను, క్రమంగా పెంచి పెద్దవాళ్ళను చేసింది. డాక్టర్లుగా మలచింది. అలానే ముగ్గురు కుమార్తెలను డాక్టర్లగానే రూపుదిద్దింది. వారికందరికీ ఒక్క వైద్యవిద్యే గాకుండా సాహిత్య సంబారం కూడా అందించి, విద్యావేత్తలుగా పరిపూర్ణులను చేసి సంఘంలో నిలబెట్టింది. డాక్టరుగారి తోడ్పాటు ఉంటుంది, కాదనలేము. ఐతే ఉన్న సరంజామాను ఇంటిలో వినియోగించి, క్రమశిక్షణలో, గృహరాజ్యాన్ని, యంత్రాంగాన్ని నడపవద్దా? ఇది మీకు ఆశ్చర్యంగా ఉండవచ్చు. ఆ యంత్రాంగాన్ని జయప్రదాంబగారే గట్టిగా నడిపారు. వారులేని లోటు ఈనాటికి సన్నిహితులెవ నాబోంట్లందరికీ కనబడుతూనే ఉంది. వారు ఆ విధంగా పిల్లలను తీర్చిదిద్దేరు. కాబట్టే, పిల్లలందరూ పెద్దవాళ్ళయి, డాక్టర్లయినారు. పెళ్ళిళ్ళయినా, అమ్మగారంటే అవ్యాజమైన ఆదరం, గౌరవం, వారందరికి తృప్తి ఉంది. అమ్మకు "స్మృతి సంచిక-సువనీరు" వేయించాలని వారందరికి మక్కువ.

అదుపు, పొదుపు, ఆచరణ : అనవసర ఖర్చుగానీ, దుబారా ఖర్చుగానీ, అవసరంలేని సినిమాలకు పిల్లలను పంపించడానికి అంగీకరించేవారు కాదు, అదుపు చేసేవారు. అలంకారాలు, ఆర్భాటాలన్నా సరిపడేవి కావు. వాటిని కట్టడి చేసి, పొదుపు చేసేవారు. తా నాచరించి ఇతరులకు బోధించేవారు. విస్తరిలో భోజనాన్ని, కూరలను వదలిపెట్టడం అసహ్యించుకునేవారు. ఆ విషయంలో డాక్టరు సదాశివరావుగారూ అగ్రగణ్యులే శుభ్రంగా భోంచేయకపోతే వారికి చిరాకు. ఇవన్నీ పిల్లలకు, తోటివారికి ఏకరువు పెట్టి, తాను ఆదర్శప్రాయంగా అమలుపరిచేవారు. ఆతిథ్యం, ఆదర్శం : ఇంటికేతెంచిన అతిథులను, పనిమీద వచ్చిన వారినీ, బంధువులను, అభ్యాగతులను ఎంతో సాదరంగా పలుకరించి, పరామర్శించేవారు.

డాక్టరైనా తానేం భేషజం లేకుండాక్టర్ ఇంటిలో భోజనం చేసే అతిథులకు, పెద్దలకు, అందరికీ తానే స్వయంగా వడ్డించేవారు. సాహితీపదస్సుకు విచ్చేసిన ఎందరెందరో మహానుభావులు, రాజకీయ వేత్తలు, మహామహోపాధ్యాయులు, పండితులు, కవులు, గాయకులు, వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఉప్పొంగి పోనివారు ఎవరు ఉండరంటే అతిశయోక్తి కాదు. విశ్వనాథ, తుమ్మల, జాషువా, కాళోజీ, సి. నారాయణ రెడ్డి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి, దివాకర్ల వెంకటావధాని, నార్ల, నాయని, బెజవాడ గోపాలరెడ్డి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, బి.వి. నరసింహారావు, కొండవీటి వెంకటకవి, ఇంకా ఎంతో మంది వారి ఆతిథ్యాన్ని స్వీకరించి, అచ్చెరువొందినవారున్నారు. వారిని ఆదర్శ గృహిణిగా మెచ్చుకొననివారు లేరు. శుచి, శుభ్రత, వరుసలో వస్తువులు అమర్చడం, అందంగా ఇంటిని ఉంచడంలో వారి శ్రద్ధ. ముంగిట ముగ్గు వేయడం, వేయించడం, భారత గృహిణి ఆదర్శం వారిలో కొట్టవచ్చినట్లు కనబడుతుంది, కట్టు, బొట్టు, నడక, నవ్వులు, నమ్రత సరేసరి ఆంధ్రత్వం అలరారుతూ ఉండేది. డాక్టరుగారితో కలిసి, వారితో అనేక సార్లు భోజనం చేశాను. అమ్మలాగా. ఆప్యాయంగా వడ్డించేవారు, ఆ మాటా, ఈ మాటా, చెప్పుతూ ఎక్కువగా ఆరగింప జేసేవారు వారికి వారే సాటి, అందరిలో కెల్లా మేటి.

సాంఘిక సేవ సమాజ కార్యక్రమాలు: డాక్టరుగా జయప్రదాంబగారు.41 సంవత్సరముల పాటు, డాక్టరు సదాశివరావుగారి సహధర్మచారిణిగా, సహచరిగా, సహవైద్యురాలిగా తన కార్యక్రమములు నిర్వహించడమే కాకుండా, సాహితీ సదస్సు కార్యక్రమాలలో వారికి చేదోడు,వాదోడుగా ఉండి, సాహితీ సదస్సులను జయప్రదం గావించారు జయప్రదాంబగారు. అంతేగాదు స్త్రీ, శిశు, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటూ, వారి అభ్యున్నతికి కృషి జరపడం వారి ప్రత్యేకత, బీదసాదల యెడ కరుణతో, సానుభూతితో, సేవ నెఱపడం గమనార్హమైన విషయం.

ఆదరం చూపించి వారికి 1960 దశకంలో వారు వేరే గ్రామాలకు కూడా వెళ్ళి సాంఘిక సంక్షేమ కేంద్రాలలో స్త్రీలకు, శిశువులకు, ఉచిత వైద్యసలహాలు, సహాయం అందించేవారు.

తదుపరి మహాత్మాగాంధీ శతజయంతి సంవత్సరంలో కస్తూరిబా సేవా సంఘమునకు ఉపాధ్యక్షురాలుగా ఉండి భవననిర్మాణానికి ఎంతగానో కృషి చేయడం స్వయంగా నేనెరుగుదును. అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో చేయు కార్యక్రమాలలో వారు పాల్గొని, నిత్యము సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు బీదలకు ఉచితవైద్యం చేసేవారు. అంతేనా? అనాథ స్త్రీలకు జీవనోపాధికల్పించుటకై కృషి చేశారు. అంగన్వాడీ కార్యక్రమాల్లో పాల్గొని చక్కగా నిర్వహించారు కూడా!



1976 – ప్రజావైద్యశాల రజతోత్సవం

అమ్మది అమృతహస్తం: నా చిన్నతనం నుండి మా కుటుంబం ప్రజావైద్యశాలకే వైద్యానికి వెళ్ళేవారు. డాక్టరు గారే కాక జయప్రదాంబగారు కూడా బాగా పరిచయం. డాక్టరు గారి కుటుంబంతో మా నాన్న పరిచయం నలభైఏళ్ళ ముందు నుండి. నా పరిచయం 33 ఏళ్ళ నాటిది. 1960-62 మధ్యననుకుంటాను, నేనేదో వ్రాస్తే వింజనంపాడు నార్నె నాగేశ్వరరావు గారు డాక్టరు గారికి చూపించారు. తరువాత డాక్టరుగారితో కలిసి చర్చించాను. బాగుందన్నారు. అదే మొదలు వారితో పరిచయం. అంతకు ముందు నాలుగైదు సంవత్సరాలు పరిచయం లెక్కలోనిది కాదు. అప్పటినుండి జయప్రదాంబ గారితో కూడా సన్నిహితత్వముంది.

1964లో మా పెద్దమ్మాయి, 1967లో మహేంద్ర, 1969లో సుధ. అందరూ అక్కడే "జీవని" లో జననం. జయప్రదాంబగారే అందరికీ పురుడు చేసింది. ఆమెది అమృతహస్తం. అందరూ ఆరోగ్యవంతులుగా, పెరిగి పెద్దవారై, విద్యాధికులై విలసిల్లు తున్నారు. అదే అందరికి వారి మీద గురి, గౌరవం. మా బంధువులూ, స్నేహితులూ, ఎందరెందరో జయప్రదాంబగారి చేత వైద్యం చేయించుకొని బ్రతికి బట్ట గట్టారు. అందరూ ఆమెను **అనుకూలవతి**, **అనురాగవతి** అంటూ ఉండేవారు. వారి జీవితం ధన్యం అజరామరం.

కాబట్టే డాక్టరు సదాశివరావు గారితో కలిసి 1976లో హాస్పిటలు. ఇరవై అయిదేళ్ళ ఉత్సవం 'రజతోత్సవం' జరుపుకున్నారు. వారి పెండ్లి ఎవరి చేతి మీదుగా జరిపించారో వారే 'రజతోత్సవం' కూడా జరిపించారు. అంతర్జాతీయ రైతునాయకుడు ఆచార్య రంగా, డాక్టరు దంపతులను అవ్యాజములు ప్రేమించే ఆదర్శవాది.

డాక్టర్ గారి ప్రతి విజయసోపానానికి, ధర్మార్థ, సుఖ, ఖ్యాతులకు, వెనుక ఉండి, తన ప్రాబల్యాన్ని, కాంక్షించకుండా, అదృశ్యశక్తిగా, ఆదర్శ గృహిణిగా, అలరారుతూ, ఆనందాన్ని, అవ్యాజ ప్రేమాను రాగాలను అందించిన అద్భుత

మహిళ, ఆదర్శ గృహిణి డాక్టరు జయప్రదాంబ గారు అని నాకనిపించింది. అందరూ ఆమోదిస్తే అబ్బురం కాదనుకుంటాను. కాదంటే ఇది నా మనసనుకుంటాను. సంవత్సరాలు గడిచిన కొద్దీ వారు పరమపదించే దాకా నా మనోఫలకంపై వారు చెరగని ముద్ర వేస్తూనే వచ్చారు. ఇవన్నీ ఇట్లుండగా వారు నిర్మోగమాటం, నిశ్చలత, నిండుదనం కలబోసుకున్నవారు. ఎదుటివారి అభిప్రాయాలకు గౌరవం ఇచ్చేవారు. వారిలో సౌజన్యత, ఆకళింపు చేసుకొనే వారు. సౌభ్రాతృత్వం, సౌమనస్యం, సౌమ్యము సమపాళ్ళలో ఉండేవి. అలాంటి మహిళలు అరుదుగా ఉంటారు. అందుకే వారు మృతజీవి, చిరంజీవి, సాధ్వీమణి, మణిపూస, అందుకే వారివల్ల డాక్టరు గారికి ఖ్యాతి లభించింది. భారతంలోని రెండు చిరు పద్యాలను ఈ సందర్భంలో ఏకరువు పెడతాను.

పాతివ్రత్యము కలిగిన
నాతి యెనగ దేవమన జనస్తుత! వేరే
యాతత ధర్మార్థసుఖ
ఖ్యాతులు సద్భార్య వలనఁ గాదే కలుగున్...ఆదిపర్యము

అక్షరాల నిజము గాదా!
పురుషుల కంటే మున్న పరలోక మేగిన
సతియ నోఁచినదియు సతులలోనఁ
బురుష హీనమయినఁ బరమ పతివ్రత

యయ్యు జగము చేత వ్రయ్యఁబడదే. ....'అనుశాసనిక పర్వము...భారతం
అందుకే డాక్టరు జయప్రదాంబ గారికి నా "కైమోడుపు" చేస్తూ "ప్రసూనమాలిక" ను కూడ అందిస్తాను.

బంగరు చాయమోము మిత భాషణ సర్వులు మెచ్చు వర్తనల్
సంగడ మన్ననో కవిని పర్మను గన్నది. కృష్ణతీరమే
రంగము, పట్టినట్టిదియు రక్షకు సుద్దిగ వైద్యవృత్తి, మీ
చెంగలి వచ్చే కీర్తి, పతి సేద్యము వైద్యము జాయమానమై
సింగమువోలె నీపతియు చెళ్ళగమించే జనాల సేవలో

భంగముకాని కీర్తి ఎలుభంగుల వెల్లుల వెల్లువౌలుతో
నింగికి మిత్తి గైకొనియె వేరమి, నిన్ను జయప్రదాంబలో
బెంగయదేలనమ్మ! మరిపిల్లలు మేటి బిషగ్వరుల్ సుమీ!

శృంగము నొక్క, కీర్తిలత చుంబన మిచ్చుడు దీనబాంధవీ
తుంగ హిమాలయమ్ము పయి తూరమునిప్పడే మిన్ను ముట్టుచున్
సాంగుడు 'జే' ల పల్కుదుము పోతు మయూరములాడు వేడ్కతో
మంగళమమ్మ గర్తపురిమానిని వందనమమ్మ నిత్యమున్.

శ్రీమతి కాసరనేని జయప్రదాంబగారికి శ్రద్ధాంజలి

– శ్రీమతి & శ్రీ వెల్లంకి రామమోహనరావు

(బందుత్వంలో, బాంధవ్యంలో జయప్రదగారి సోదరులు. సహృదయ దంపతులు),

శ్రీమతి కాసరనేని జయప్రదాంబగారు కలవపాముల గ్రామములో చలసాని లక్ష్మీనారాయణ వర్మ గారికి, తులసమ్మగారికి ద్వితీయ సంతానముగా ప్రభవించిరి. పూవు పుట్టగానే పరిమళించునట్లు ఆమె బాల్య జీవితము ఒక ప్రముఖ డాక్టరుగా రూపొందుటకు అన్ని విధముల సహకరించినది. ఆమె విద్యాభ్యాసము బందరులో కొనసాగినది. డాక్టరు వృత్తికి సంబంధించిన విద్య మద్రాసులో స్టాలినీ మెడికల్ కళాశాలలో పూర్తిచేసిరి. ఆమె తల్లిదండ్రులు, సోదరుడు శ్రీ వెంకటేశ్వర వర్మ, వారి అమ్మమ్మగారు సర్వకాల సర్వావస్థలయందును ఆమెను కంటికి రెప్పవలె కాపాడుచు విద్యాభివృద్ధికి ప్రోత్సహించిరి. బాల్యములో పెద్ద పుస్తకములను మోయజాలని చిన్నారియే అతిభారమైన వైద్యవిద్యను సాధించి తన పట్టుదలను ప్రతిభను చాటు కొన్నారు.

ప్రముఖ శస్త్రవైద్యనిపుణులు డాక్టరు కాసరనేని సదాశివరావుగారిని ఆదర్శవివాహమాడి గృహిణిగానే కాక డాక్టరుగా కూడ ఆయనకు అండగా నిలిచినది. వారి గృహస్థ జీవితము మూడుపూవులు ఆరు కాయలై వర్ధిల్లినది. వారి కుటుంబమంతయు వైద్య వృత్తిలోనే ప్రవీణులు. వారి కుటుంబము శాఖోపశాఖలై వటవృక్షము వలె ఆశ్రితులకు, బంధుమిత్రులకు, రోగులకు చల్లని నీడ యిచ్చినది.

విధి బలీయమైనది. ఎందరు డాక్టరులున్నను ఆమె ప్రాణములను కాపాడలేకపోయిరి. ఆమె భౌతికదేహము పంచభూతములలో లీనమైనది. వారికీ సమయమున మా అశ్రుపూరిత నయనములతో నివాళులర్పించుచున్నాము.

ETERNAL SOUL

–Prof. V.V. Subba Rao

(Principal of Siddhartha Engineering College.cousin of Dr. Jayaprada)

Dr. Jayaprada is still remembered by not only her relatives but also by those who were associated with her work in the field of medicine, for her personality was such that whoever came across her once would never be able to forget her. We, her relatives saw in her an ardent woman who responded to our feelings with a kind and loving heart. It was easy for her to react to our concerns because of her inherent affectionate nature. We remember her hospitality, her eagerness to share the troubles and happiness, her readiness to rejoice our moments of achievement.

She was committed and highly skilled in her choosen field i.e. Medicine. Her patients liked her immensely and came to her in great numbers with a profound faith in her healing powers. Her services to the field of medicine are of a high value. She believed in the nobility and philanthropic nature of her vocation and it is this strong belief in the value of her work which enabled her to treat her personal life and comforts secondary to the demands of the profession.

She was highly respected by her colleagues in the profession and had a place of honour in the fraternity.

Dr. Jayaprada's participation in a number of social service programmes along with her husband Dr. Sadasiva Rao won for her admiration from all quarters. She was behind Dr. Rao in all his activities sharing his success and achievements, assisting and encouraging him as a dutiful and conscientious wife.

Dr. Jayaprada's life as somebody some where said is a history of affections. A considerate, affectionate relative; a noble, committed physician, her memories will be cherished for a long time to come.

"It is only the mortal par of us that dies when earth returns to earth. The pure soul herself invisible departs to the invisible world–to the divine, the immortal, where she wells in bliss in company with the Gods released from the errors and follies of men, their fears, their unruly passions and the evils of humanity" –PLATO.

నిత్యాత్మ

–ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు

(సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్. డాక్టర్ జయప్రద బంధువు)

డాక్టర్ జయప్రదను ఆమె బంధువులు మాత్రమే కాకుండా వైద్య రంగంలో ఆమె కృషితో సంబంధం ఉన్నవారు కూడా ఇప్పటికీ గుర్తుంచుకుంటారు, ఎందుకంటే ఆమె వ్యక్తిత్వం ఒకప్పుడు ఆమెను చూసిన వారు ఎప్పటికీ మరచిపోలేరు. మా భావాలకు దయతో, ప్రేమపూర్వక హృదయంతో ప్రతిస్పందించే ఒక ఉత్సాహవంతమైన స్త్రీని మేము, ఆమె బంధువులు ఆమెలో చూశాము. ఆమె సహజమైన ఆప్యాయత స్వభావం కారణంగా మా ఆందోళనలకు ప్రతిస్పందించడం ఆమెకు సులభంగా ఉంది. ఆమె ఆతిథ్యాన్ని, కష్టాలను, సంతోషాలను పంచుకోవాలనే ఆత్రుత, మా విజయ క్షణాలను ఆనందించడానికి ఆమె సంసిద్ధతను మేము గుర్తు చేసుకుంటాము.

ఆమె ఎంచుకున్న రంగంలో అంటే మెడిసిన్ లో నిబద్ధత , అత్యంత నైపుణ్యం కలిగి ఉంది. ఆమె రోగులు ఆమెను అమితంగా ఇష్టపడ్డారు . ఆమె వైద్యం చేసే శక్తిపై ప్రగాఢ విశ్వాసంతో పెద్ద సంఖ్యలో ఆమె వద్దకు వచ్చారు. వైద్య రంగానికి ఆమె చేసిన సేవలు ఎనలేనివి. ఆమె తన వృత్తి యొక్క ఉదాత్తత , దాతృత్వ స్వభావాన్ని నమ్మింది. ఆమె పని విలువపై ఈ బలమైన నమ్మకం ఆమె వ్యక్తిగత జీవితాన్ని , సౌకర్యాలను వృత్తి యొక్క డిమాండ్లకు ద్వితీయంగా పరిగణించడానికి వీలు కల్పించింది. ఆమె వృత్తిలో తన సహోద్యోగులచే ఎంతో గౌరవించబడింది, సోదర వర్గంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందింది.

జయప్రద తన భర్త డాక్టర్ సదాశివరావుతో కలిసి అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అన్ని వర్గాల మన్ననలు పొందింది.

డాక్టర్ రావు గారి అన్ని కార్యకలాపాలలో, వారి విజయాలను పంచుకోవడంలో, బాధ్యతాయుతమైన, మనస్సాక్షిగల భార్యగా అతనికి సహాయపడటం ప్రోత్సహించడంలో వెనుక ఉంది.

డాక్టర్ జయప్రద జీవితం అంటే ఆప్యాయతల చరిత్ర. దయగల, ఆప్యాయమైన బంధువు; ఉదాత్తమైన, నిబద్ధత కలిగిన వైద్యురాలు, ఆమె జ్ఞాపకాలు చిరకాలం గుర్తుండి పోతాయి.

"భూమి భూమ్మీదకు తిరిగి వచ్చినప్పుడు మనలో మరణించేవారు మాత్రమే మరణిస్తారు. స్వతహాగా కనిపించని ఆత్మ కంటికి కనిపించని లోకానికి– దైవానికి, అమరత్వానికి, మనుషుల పొరపాట్లు, మూర్ఖత్వాలు, వారి భయాలు, వికృత ఆవేశాలు, మానవాళి దురాచారాల నుంచి విముక్తి పొందిన దేవతలతో కలిసి ఆనందోత్సాహాలతో వెల్లివిరుస్తుంది" –ప్లేటో.

సౌజన్యమూర్తి – డాక్టరు జయప్రదాంబ

పోలవరపు జగదీశ్వరరావు

(బంధుత్వం, స్నేహం, సౌహార్ధంతో సన్నిహితులైనవారు. విద్యావేత్త)

కీర్తిశేషులు కవీశ్వరులు చలసాని లక్ష్మీనారాయణవర్మ. తులశమ్మగార్ల కమ్మని కలల పంట డాక్టర్ జయప్రదాంబ. వైద్య పట్టభద్రురాలై 1949లో డాక్టరు సదాశివరావుగారిని పరిణయమాడి తాను మెట్టిన కాసరనేని వంశమునకు చరిత్రాత్మక శోభను చేకూర్చి వైద్య కుటుంబినిగా సార్థక నామధేయమయ్యె.

ప్రజ్ఞాశాలి, మేధావి, శాంతమూర్తి, సాహితీ పోషకులు, సౌజన్యమూర్తి, విద్యావేత్త డాక్టరు సదాశివరావుగారు ధర్మపత్ని జయప్రదాంబ సహాయ సహకార సంపత్తులతో 1951లో ప్రజా వైద్యశాల నెలకొల్పి నాలుగు దశాబ్దాలకు పైగా సల్పిన ప్రజాసేవ నిరుపమానము. ఈ ఆదర్శ దంపతుల పంట వెల్లివిరిసిన సంతాన ఫలాలు వైద్యరంగానికి అంకితమైన అగ్రశ్రేణి వైద్య నిష్ణాతులు. వారి జీవిత భాగస్వాములు కూడ వైద్య ప్రముఖులగుట అరుదైన విశిష్టత.

ఆ దంపతులు వృత్తిరీత్యా వైద్యులైనా, ప్రవృత్తిరీత్యా సాహిత్యాభిమానులు, సారస్వత్వ ప్రియులు, వారు దీక్షా దక్షతలతో సాహితీ సదస్సును స్థాపించి కవులను, రచయితలను, కళాకారులను, రసజ్ఞలోకం **భళీ** అనురీతిలో సమ్మానించి చరితార్థులైన పవిత్ర మూర్తులు. మూర్తీభవించిన మానవత్వం ఆ ఆదర్శ దంపతుల వ్యక్తిత్వ వికాసానికి పవిత్రమైన పునాది. డాక్టరు సదాశివరావుగారి లేఖిని నుండి 1960 నవంబరులో వెలువడ్డ శ్రీ ఆచార్య రంగా గారి షష్ఠిపూర్తి సంచికలోని వ్యాసము, జయప్రదాంబగారిచే రచింపబడి స్వతంత్రవాణి తదితర పత్రికలలో ప్రచురితమైన కథలు వారి సాహితీ ప్రతిభకు ప్రియంభావుకతకు ప్రతీకలు.

సదాశయులైన సదాశివరావుగారు రాజకీయాలలో ప్రవేశించి పోటీ చేసిన ప్రతి ఎన్నికలో జయప్రదాంబగారు సల్పిన అవిరళ కృషి మహిళా లోకానికే ఆదర్శప్రాయం. ఆమె సాహచర్య, సహకార, సహాయ సంపత్తి కారణంగానే డాక్టరు సదాశివరావుగారికి ఎన్నికలలో విజయం అలవోకగా లభించిందేమో ?

సౌజన్యమూర్తి జయప్రదాంబగారి సంస్మరణార్థం ఒక సంచికను వెలువరింపబూమట హర్షణీయము, చిరస్మరణీయము. ఈ ప్రయత్నం ఆమె సేవానిరతిని, వ్యక్తిత్వ ఔన్నత్యాన్ని, సాహితీ సేవా సౌరభాన్ని భావితరాల వారికి అందించగల సమయోచిత, సముచిత యత్నం.

శాంతి స్వరూపిణి

–డాక్టర్ బండ్లమూడి సత్యనారాయణ.

(జయప్రద పెంపకంలో వికసించిన వ్యక్తి బంధువు, వైద్యులు)

కీర్తిశేషులు, స్వర్గీయ శ్రీమతి జయప్రదాంబగారు మా కుటుంబానికి అత్యంత సన్నిహితులు, ఆప్తులు.. 1956వ సంవత్సరంలో మా అక్కయ్య డాక్టర్ K.V. శోభగారిని మా నాన్నగారైన స్వర్గీయ జానకిరామయ్యగారు S.S.L.C. వరకు చదివించి, ఆడపిల్లకు ఇంకా పై చదువు లెందుకని మా అక్కయ్య చదువు మాన్పించ ప్రయత్నిస్తే కీ.శే.జయప్రదాంబగారు మానాన్నగారికి నచ్చచెప్పి, వారి ప్రోత్సాహంతో మా అక్కయ్యను 'ఇంటరు' కై ఉమెన్స్ కాలేజీలో చేర్పించారు. అలా మా అక్కయ్య డాక్టరపటానికి ప్రోత్సహించింది శ్రీమతి జయప్రదాంబగారే!

1950వ సంవత్సరములో గుంటూరులో IV ఫారం చదివేటపుడు నేను, మా అక్కయ్య సాంబశివపేటలో వారింటి ప్రక్కనే ఉండేవారము. నాన్నగారు పెనుమాకలో వ్యవసాయం చూసుకుంటూ మా ఇద్దరి బాధ్యతను శ్రీమతి జయప్రదాంబగారికి ఒప్పగించారు. వారు మమ్ము తమ స్వంత పిల్లల వలే చూసుకున్నారు. మా చదువులెలా సాగుతున్నాయోనని నిత్యం పర్యవేక్షించేవారు. తరచూ మా విద్యాభ్యాసం గురించి మా నాన్నగారితో చర్చించేవారు.

నాకు అప్పటి వారం ఓ ప్రత్యేక గౌరవంతో కూడిన భయం ఏర్పడింది. నేను డాక్టరైనా వారిపై నాకున్న గౌరవం, భయం ఏమాత్రం తరగలేదు. నేడు నేనూ, మా అక్కయ్య K.V. శోభ డాక్టర్లుగా ఉన్నత స్థితిలో ఉండటానికి పరోక్షంగా కారణం డాక్టర్ శ్రీమతి జయప్రదాంబ గారు. నా ముగ్గురు పిల్లలు వారి చేతుల మీదుగా, వారి ఆస్పత్రిలో జన్మించారు. మేము ఏ సమయంలో వెళ్ళినా ప్రశాంత వదనంతో, శాంతి స్వరూపిణి వలే ఆప్యాయంగా పలుకరించి ఆదరించేవారు. ఓ ఆదర్శ గృహిణిగా, ఉత్తమ డాక్టరుగా, అత్యున్నత వ్యక్తిత్వంతో జీవించిన శ్రీమతి జయప్రదాంబగారు అమరులు. భౌతికంగా వారు మాకు దూరమైనా, వారి స్మృతులు మా కుటుంబ సభ్యుల హృదయాల్లో ఆజన్మాంతం పదిలంగా ఉంటాయి.

మరపురాని అమ్మ

శ్రీమతి చదలవాడ శారద

(సుదూరాన వున్న కుమార్తె ఉమాబాల తోడికోడలు. ఆమె దగ్గరలేని లోటు తీర్చిన పుత్రిక)

డాక్టరుగారి కుటుంబముతో మాకు 1974 వ సంవత్సరంలో బంధుత్వము ఏర్పడినది. ఎందుచేతనో మొదటిసారి చూచినప్పుడే నాలో వారిద్దరి మీద, వాళ్ళ కుటుంబములో అందరి మీద ఏదో తెలియని ఆప్యాయత, అనురాగం ఏర్పడినది. వారిరువురు నిండు కుండవలె తొణకరు, బెణకరు. మనస్సులు ఎప్పుడు ఎంతో నిర్మలముగా వున్నట్లు వుండేవారు. వారిరువురిని చూడగానే ఆదిదంపతులవలె అనిపించి పూజ్యభావము ఏర్పడినది. వీరు మాకే కాదు, అందరికి అత్యంత ఆత్మీయులుగా వుంటారు. ఈమె మితభాషి అవటం వలన క్రొత్తవారికి ఆమెను అర్థం చేసుకోవటం కష్టం. అందువలన కొత్తలో మా బంధువులు వారింటికి వెళ్ళాలంటే వెనుకాడేవారు. మీరు ఒకటి, రెండుసార్లు వెళితే మీకే అర్థం అవుతుందని అనేదాన్ని నేను.

అలాగే వారు వైద్యం కోసం వెళ్ళినపుడు ఇంటికి రమ్మంటే వాళ్ళు రామని వెనుకాడినా కాదని ఆమె వారిని ఇంటికి తీసుకొనివెళ్ళి ఎంతో ఆప్యాయతతో దగ్గర వుండి తల్లి బిడ్డలకు పెట్టినట్లు అన్నీ స్వయంగా వడ్డించితే కాని ఆమెకు తృప్తిగా వుండేది కాదు. భోజనం అవగానే అందరూ ముందుగదిలో కూర్చోగానే పండ్లు తీసుకొని వచ్చేవారు. అప్పటికే తృప్తిగా భోజనం చేసిన వారు వద్దని అన్నా భోజనం అవగానే ఫ్రూట్ తీసుకోవాలని అందరితో తినిపించే వారు. అప్పటి నుంచి భోజనం తరువాత పండు తీసుకోవటం అలవాటు అయి ఆ టైములో ఆమె గుర్తుకు వస్తారని

మా బంధువు (అన్నయ్య) అంటూ వుండేవారు. నీవు చెప్పినది నిజం. బంధువులమని మనతోనే కాదు..

వారింటికి వచ్చిన అందరితో అలాగే వుంటారని అన్నారు. వారింటికి వచ్చిన అందరిని ఒకేరీతిగా ఆదరణతో పలుకరించే సహృదయులు. నేను వారి అమ్మాయి తోడికోడలును అయినా, నన్ను వాళ్ళ అమ్మాయిలాగానే అనుకునేవారు. నేను పిన్ని అంటూ పిలిచేదాన్ని. ఇక అందరు డాక్టరమ్మగారు అని అంటూ వుండేవారు. మా అత్తగారు, మామగారు అన్నా ఎంతో గౌరవముతో అత్యంత ఆత్మీయతతో వుండేవారు. ఆమె అంత ప్రేమతో వుండుట వల్ల కొంతకాలము అవగానే చూడాలనిపించి ఎక్కువగా వస్తూ వుండేదాన్ని.

అలాగే సెప్టెంబరు 17వ తేదీన బంధుత్వము అనుకోకుండా చూడాలనిపించి వచ్చినాను. లోపలకు రాగానే ఎప్పుడూ ఏదో పని చేసుకుంటూ వుండటమో లేదా ముందు గది సోఫాలో కూర్చుని వుండేది. పిన్నిని అలా మంచము మీద ఆ పరిస్థితుల్లో చూడగానే ఎంతో బాధకలిగినది. ఇంత మంచి మనిషికి భగవంతుడు ఇంత కష్టము కలిగించి నాడనిపించినది. ఊహించని రీతిలో ఆమె మనకు దూరం అయినారు. డాక్టరమ్మగారు నలుగురుకి సహాయం చేసే తత్వం వున్న మనిషి, మనం ఆ సమయంలో వుంటే తెలియటం తప్ప నేను వారికి, వీరికి సహాయం చేసాను అని చెప్పే తత్వం ఆమెకు లేదు. కుడిచేతితో చేసిన సాయం ఎడమచేతికి కూడా తెలియకూడదనే స్వభావం. ధనమే మూలమని భావించక మనిషి, మనిషిలోని మంచి గుణాలకు విలువనిచ్చే మహనీయురాలు.

ఆమె విద్య యందు చాలా ఆసక్తిగా వుండేవారు. డాక్టరు వృత్తి అంటే ఎక్కువ ఇష్టముగా వుండేవారు. దానికి నిదర్శనము వారి బిడ్డలందరిని డాక్టర్లుగా

చేయటమే. ఎందరో వారి ఇంటిలో వుండి ఎంట్రన్సు వ్రాసి డాక్టరు సీటు సంపాదించిన వారు వున్నారు. వారిలో మా ఇద్దరు పిల్లలు, మేనల్లుడు కూడా వున్నారు. ఇద్దరు డాక్టర్లు, ఒకరు ఇంజనీరు. ఆ సమయంలో వారికి అన్నీ టైముకు అందుతున్నాయో లేదో చూస్తూ వుండేవారట ఆమెకు తీరిక లేకపోయినా, వారి నీడన నాలుగు మొక్కలు పెరగాలనుకునే సౌజన్యమూర్తులు.

అటువంటి అమ్మ మనకు ఇంత త్వరగా దూరం అయ్యారంటే మనమే దురదృష్టవంతులము. ఇటువంటి మంచి మనిషి సంవత్సరము నుంచి మనకు లేరని తెలిసినా ఆమె గుర్తురాని రోజు లేదనే చెప్పాలి. ఇలాంటి ఆత్మీయులను మరవటం ఎంతో కష్టము. ఎప్పటికి మరుపురాని, మరువలేని అమ్మ, డాక్టరమ్మ.

DOWN THE MEMORY LANE...

Dr. Kakarla Subba Rao

(Dr. Jayaprad's colleague, World famous Radiologist & Educationist Architect of NIMS Hospital, Hyderabad)

It was on a hot summer day at T. Nagar, Madras, where I met Sri Laxshminarayana Varma garu of Kalavapamula for the first time. I have been staying at the bungalow of Raja of Challapalli for a month to get recom- mendation from him to seek admission into Guindi College of Engineering, Madras in 1943. Sri Laxshminarayana Varma garu came to seek recommendation of Raja of Challapalli to get hostel accommodation for his daughter Kum. Jayaprada who obtained admission into the medical college at Madras already. Through mutual acquaintances, I realised that Kum.Jayaprada was also a student of Hindu College, Machilipatnam and a classmate of mine. However, since she was in Bi.P.C. section and mine was M.P.C. section, we never had personnel contacts although I vaguely recalled at the instance Sri Varma garu that she was a thin, fair, short and shy girl.

Then again for the first time I met her at King George Hospital, Visakhapatnam where both of us did house-surgeonship. Even then, we did not have much close contacts except we had several professional encounters. That was the year of 1950 and before completing my house-surgeonship,

lleft for New York in 1951. By that time, she gets married to my esteemed senior Dr. K. Sadasiva Rao who is already made a name for himself in surgery. During my multiple visits to India, while I was in States, I used to meet Dr. Jayaprada and Dr. Sadasiva Rao either in Tendli or in Guntur where they established a beautiful nursing home.

Dr. Jayaprada was ever smiling, gentle and affectionate lady. She has been a good host whenever I visited her.

During the present long term stay in India, while I was the Director of Nizam's Institute of Medical Sciences I came across Dr. Ramabala, a well known young Cardiologist who is one of the daughters of Dr. Jayaprada. Through her we used to enquire regarding our mutual health and welfare of the families. In 1989, Dr. Jayaprada was treated at Nizam's Institute of Medical Sciences for a brief period with uneventful recovery.

I used to meet Dr. Jayaprada atleast once or twice a year whenever I visited Guntur or whenever she visited Hyderabad. She had been a kind hearted, courteous and affectionate lady caring for the patients. We all miss her but then we have to reconcile ourselves to the fact that "nothing is permanent in life except the good deeds that we leave.

జ్ఞాపకాల పుటల్లో ...

డాక్టర్ కాకర్ల సుబ్బారావు

(డాక్టర్ జయప్రద సహోద్యోగి, ప్రపంచ ప్రఖ్యాత రేడియాలజిస్ట్, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి నిర్మాణ, నిర్వహణ వేత్త)

మద్రాసులోని టి.నగరులో ఒక ఎండాకాలంలో కలువపాముల గ్రామవాసి శ్రీ లక్ష్మీనారాయణవర్మ గారిని మొదటిసారి కలిశాను. 1943లో మద్రాసులోని గుయిండి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో అడ్మిషన్ పొందడానికి చల్లపల్లి రాజాగారి బంగ్లాలో నెల రోజులుగా ఉంటున్నాను. శ్రీ లక్ష్మీనారాయణ వర్మ గారు చల్లపల్లికి చెందిన రాజా గారిని తన కుమార్తె కు. జయప్రదను హాస్టల్ వసతి కోసం తీసుకురావడానికి వచ్చారు. అప్పటికే మద్రాసులో వైద్యకళాశాలలో ప్రవేశం పొందిన జయప్రద. కుమారి.జయప్రద కూడా మచిలీపట్నంలోని హిందూ కళాశాల విద్యార్థిని, నా క్లాస్ మేట్ అని పరస్పర పరిచయాల ద్వారా తెలుసుకున్నాను. అయితే ఆమె బైపీసీలో ఉండటంతో.. సెక్షన్, నాది ఎం.పి.సి. సెక్షన్, మాకెప్పుడూ పర్సనల్ కాంటాక్ట్స్ లేవు, అయితే శ్రీ వర్మగారి సూచన మేరకు ఆమె సన్నని, సరసమైన, పొట్టిగా, సిగ్గుపడే అమ్మాయి అని అస్పష్టంగా గుర్తు చేసుకున్నాను.

ఆ తర్వాత తొలిసారిగా విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్లో మేమిద్దరం హౌస్ సర్జన్ చేశాం. అప్పుడు కూడా మాకు వృత్తిరీత్యా చాలా కలయికలు తప్ప పెద్దగా సన్నిహిత సంబంధాలు లేవు. అది 1950 సంవత్సరం, నా హౌస్–సర్జన్షిప్ పూర్తి చేయడానికి ముందు, 1951 లో న్యూయార్క్కు బయలుదేరాను. అప్పటికే శస్త్రచికిత్సలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నా గౌరవనీయ సీనియర్ డాక్టర్ కె.సదాశివరావును డా.జయప్రద పెళ్లి చేసుకున్నారు. నేను భారతదేశానికి అనేకసార్లు వచ్చినప్పుడు, అమెరికాలో ఉన్నప్పుడు డాక్టర్

జయప్రద, డాక్టర్ సదాశివరావులను పెండ్లిలో, గుంటూరులో కలుసుకునేవాడిని. అక్కడ వారు ఒక అందమైన నర్సింగ్ హోమ్ ను స్థాపించారు.

డాక్టర్ జయప్రద ఎప్పుడూ చిరునవ్వుతో, సౌమ్యంగా, ఆప్యాయంగా ఉండేవారు. నేను ఆమెను సందర్శించినప్పుడల్లా ఆమె మంచి ఆతిథ్యం ఇచ్చేవారు.

ప్రస్తుతం భారతదేశంలో దీర్ఘకాలం ఉన్న సమయంలో, నేను నిజాం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ గా ఉన్నప్పుడు, డాక్టర్ జయప్రద కుమార్తెల్లో ఒకరైన సుప్రసిద్ధ యువ కార్డియాలజిస్ట్ డాక్టర్ రమాబాల గారిని కలిశాను. ఆమె ద్వారా మా పరస్పర ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం గురించి అడిగి తెలుసుకునేవాళ్లం. 1989 లో డాక్టర్ జయప్రద నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో కొంతకాలం చికిత్స పొంది పూర్తిగా కోలుకున్నారు.

నేను గుంటూరు, హైదరాబాద్ వచ్చినప్పుడల్లా డాక్టర్ జయప్రదను ఏడాదికి ఒకటి, రెండు సార్లు కలిసేవాడిని. ఆమె దయగల హృదయం, మర్యాదపూర్వకంగా, ఆప్యాయంగా మహిళలను, రోగులను జాగ్రత్తగా చూసుకునేది.

మనమందరం ఆమెను కోల్పోతున్నాం. మనిషి తన "జీవితంలో వదిలిపెట్టే మంచి పనులు తప్ప మరేదీ శాశ్వతం కాదు" అనేది వాస్తవం. మనల్ని మనం సర్దుబాటు చేసుకోవాలి.

– తెలుగు అనువాదం యాంత్రికం(కమాలి)

మా తాతగారి అమ్మాయి!

– చలసాని ప్రసాదరావు

(సుపరిచిత రచయిత, జయప్రదాంబ గారి తండ్రికి శిష్యులు)

"పార్వతీ పరమేశ్వరుల్లా ఉన్నారు"... అని మన కవులు వర్ణిస్తుంటారే. అలాంటి జంట ఓ సుప్రభాతాన మా గుమ్మంలో ప్రత్యక్షమయారు.

లోకాన్నీ, లోకం తీరునీ ఆపోశన పట్టిన అనుభవజ్ఞునిలా గంభీరంగా ఉన్నారాయన. అందుకు తగ్గట్లు నిండైన విగ్రహం డాక్టర్ కాసరనేని సదాశివరావు గారిది.

ఆ లోక భారాన్ని మోసి అలసిన 'మాత'లా కరుణ నిండిన కనులతో "బాగున్నావా బాబూ" అని పలకరించారు జయప్రదాంబగారు.

వారి అమ్మగారి పేరూ, మా అమ్మగారి పేరూ, ఊరూ ఒక్కటే. వారి నాన్నగారు చలసాని లక్ష్మీనారాయణ వర్మగారు నాజ్ఞాపకాలలోంచి ఎప్పటికీ మాసిపోని మనీషి.

మేము భట్లపెనుమర్రులో, ఉన్నా, విజయవాడలో ఉన్నా. వరంగల్ ఉన్నా రెండు మూడేళ్లకో సారన్నా వస్తుండేవారు లక్ష్మీనారాయణవర్మ గారు. ఆనాటి ఆ తరం అప్యాయతలు అలాంటివి. వస్తూ వస్తూ లోకవృతం మూట కట్టుకు వచ్చేవారు. గడచిన సంవత్సరాల, నడుస్తున్న కాలపు ప్రాపంచిక విశేషాలూ, బంధు, మిత్ర బృందపు కుటుంబ పరిణామ క్రమాలూ అన్నీ అమ్మకూ, నాన్నకూ వివరించే వారు. వినవలసింది తాము వినేవారు పెద్దలుగా తాము చెప్పవలసింది చెప్పేవారు. అవసరాన్ని బట్టి మార్గనిర్దేశం చేసేవారు. అవసరంలో జ్ఞాపకానికొచ్చే ఆప్తులుగా ఉండేవారు. ఉత్తరాలు రాసుకునే అలవాటు బాగా తక్కువగా ఉండే ఆ రోజుల్లో ఇలాంటి పెద్దలు నడుస్తున్న చరిత్రలా ఉండేవారు.

ఆ రోజుల్లో అలాంటి పెద్దల్ని ఓ వారం రోజుల పాటన్నా ఇంట్లో ఆపకపోతే గృహస్తులకు తృప్తి ఉండేది కాదు. పెద్దలకు అధ్యాపకుల్లాంటి వారైతే, పిన్నలకు కథలు చెప్పి, నీతులు ఉపదేశించే తాతయ్యలు వారు.

ఇతర తాతయ్యలలో లేని ఒక ప్రత్యేకత, చలసాని లక్ష్మీనారాయణ వర్మగారు స్వయంగా కవి అయి ఉండటం. బంధు వర్గంలో ఎక్కడ పెళ్లి జరిగినా వధూవరుల నాశీర్వదిస్తూ, వారి వంశ చరిత్రను ప్రస్తావిస్తూ అచ్చేసిన పంచరత్నాలను పంచి పెట్టటం, వధూవరులకు ఫ్రేమ్ కట్టించి, ఆ సుదిన జ్ఞాపకంగా పంచటం ఆనాటి ఒక అలవాటు..

కాకతీయ శిల్పం ఆంధ్రజ్యోతి వారపత్రికలో ధారావాహికంగా వెలువడుచున్న రోజుల్లో ఆయన ఆంధ్రదేశానికి దూరంగా నాగపూర్లో చదివి పత్రికాఫీసు నుండి నా అడ్రసు తెప్పించుకుని మరీ ప్రశంసాలేఖ రాశారు. ఒకటికి మూడు సెట్ల పంచరత్నాలు పంపారు.

ఇరవయ్యో ఏటనే ఓ మహాకవి చేత పంచరత్నాలు రాయించుకున్న ఘనుడిని సుమా నేను!" అని నేను సగర్వంగా మిత్రులతో సరదాలు చెప్పుకునే వాడినా తర్వాత ఎప్పుడేనా సందర్భం వస్తే!

అదుగో ఆ లక్ష్మినారాయణ వర్మ తాతగారి అమ్మాయి గుంటూరులో ఉన్నారని, డాక్టరనీ సాహితీపిపాసి, వైద్యవేత్త డాక్టర్ కాసరనేని సదాశివరావుగారి అర్ధాంగి అని నేటికి ఏడెనిమిదేళ్ల క్రితంగానీ తెలిసి రాలేదు నాకు.

తెలియగానే జాబు రాసేను, నా జ్ఞాపకాల్లో చెరిగిపోని తాతగారిని గురించి వాకబు చేస్తూ.

సమాధానంగా. అలా, ఆ సుప్రభాతాన ఆ పుణ్య దంపతులిద్దరూ మా గుమ్మంలో ప్రత్యక్షమయ్యేరు.

అప్పట్లో సదాశివరావుగారు శాసనసభ్యులుగా ఉండేవారు. "అసెంబ్లీని అలా వదిలి ఇలా వచ్చారేమండీ! ఫోన్ చేస్తే నేనే వచ్చేవాడిని గదా" అని నొొచ్చుకున్నాన్నేను.

మీ పిల్లల్నీ, ఇల్లూ ఇల్లాలినీ కూడా చూడవద్దా!" అన్నారామె. ఆ క్షణంలో మరోసారి కళ్లముందు కదలాడేరు తాతగారు. ఆప్యాయతలూ, పెద్దరికాలూ, పలకరింపులూ, వాటి వెనుక ఉండే నవనీత సమాన నిండు మనసులూ జ్ఞాపకం వచ్చేయి.

ఆ తాత గారి బిడ్డ జయప్రదాంబ!

సాధారణ గ్రామీణ కుటుంబం నుండి వచ్చినా, కవి హృదయుడూ, సంఘ సంస్కరణాభిలాషి, పరోపకారశీలి అయిన తండ్రి నీడలో, శిక్షణలో పెరిగి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం జయప్రదాంబ గారిది. ఆ నాటి మహిళాలోకంలో, మధ్యతరగతి గ్రామీణ కుటుంబాల్లో అపురూపమనదగిన వైద్య విద్యాభ్యాసం కోసం నేటికి అయిదు దశాబ్దాల నాడే మద్రాస్ మెడికల్ కాలేజీ దాకా వెళ్లిన పట్టుదల జయప్రదాంబ గారిది. అదృష్టవశాత్తూ తండ్రి, తానూ కోరుకునే లాంటి ఆదర్శ వ్యక్తి సదాశివరావుగారు ఆమెకు సహచరులయ్యారు. కట్నం లేకుండా జరిగిన ఆదర్శ వివాహమని అందరూ అబ్బురంగా చెప్పుకున్న రోజులవి!

ఆ తండ్రికి తగిన బిడ్డ అనిపించుకున్నారీమె. సేవా సదనాలు నిర్వహించటం, కట్టించటం, ఉచిత వైద్యకేంద్రాలు నిర్వహించటం మామూలు విషయాలేనన్నట్లుగా వారి జీవితంలో భాగమయి పోయేయి. నేర్చుకున్న విద్యకు తండ్రి ఆశించిన ఫలితాన్ని సమకూర్చారు. ఈ అంశాల్లో భర్తతోడ్పాటు ఆమెకు అన్ని విధాలా లభించిందనటం కన్నా, అసలాయన స్వభావమే అంత అనటం న్యాయం. ఒక సందర్భంగా ఆయనే చెప్పుకున్నారు గదా!

"మేము ఉచిత వైద్యం చేశామని చెప్పే ఆస్కారం లేదు. రోగుల కష్టసుఖాలు కనిపెట్టి ఉన్నామని చెప్పగలం".

దీని అర్థం అదే గదా. కష్టసుఖాలు కనిపెట్టి ఉండటం అంటే, అందు కనుగుణంగా వ్యవహరించడమే.

"నీ శక్తిని గుర్తెరుగవు.
స్త్రీ శక్తి ప్రాభవముల ధీరత వెలయన్
దేశము లేలిన నారీ ప్రాశస్త్యం
బెన్న వశమె?. భారత మహిళా!" అని రాశారు తాతగారో కవితలో.

ఆ మాట వంటబట్టించుకున్న బిడ్డ జయప్రదాంబ. ముగ్గురు ఆడపిల్లల్నీ, ఇద్దరు మగపిల్లల్నీ వైద్యులుగా తీర్చిదిద్దిన మాతృమూర్తి ఆమె.

"అయ్యో, అప్పుడే వెళ్లి పోయారా?" అనిపించిందా దుర్వార్త విన్న రోజున, ఏడాది క్రితం 1992, అక్టోబర్, ఆరున.

కానీ, "ధన్యజీవి" అని మన కవులు వాడే మాట అక్షరాలా వర్తిస్తుందామెకు. జీవితాన్ని సార్థకం చేసుకున్న ఆదర్శమహిళ డాక్టర్ జయప్రదాంబ!

అవునూ! మరి ఆమె మా తాతగారి అమ్మాయి గదా! మరోలా ఎలా ఉండగలరు?

సకల సద్గుణరాశి జయప్రదాంబ

– పాతూరి కోటేశ్వరరావు

(అజాత శత్రువు ఆత్మీయులు)

అది 15-5-1973. మా పెద్దవాడు కిరణ్ మొదటి పుట్టినరోజు పండుగ బంధువులు, స్నేహితులతో యిల్లంతా సందడి. అప్పుడే అనగా షుమారు 5.00 గంటల సమయంలో అశోక నగర్ మొదటి లైన్లోని మా యింటి ముందు ఒక అంబాసిడర్ కారొచ్చి ఆగింది. అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆశ్చర్యంగా అటువైపే చూస్తున్నారు. ఆ కారు నుండి దిగింది ఒక ప్రేమైకమూర్తి, వాత్సల్యపెన్నిది, మాతృసమానురాలు డాక్టర్ కాసరనేని జయప్రదాంబ గారు. చేతిలో ఒక ప్యాకెట్ పట్టుకొని సరాసరి వచ్చి చిరుదరహాసంతో మా చిన్నారి కిరణ్ ను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. మా కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపి తిరిగి వెళ్లారు.

ఆ తరువాత మొదలయింది అసలు కలకలం. డాక్టరమ్మ గారికి మీరు బంధువులా? ఆమెఎవరింటికి వెళ్లరటగా?ఎవరితో సన్నిహితంగా మాట్లాడరటగా? ఫీజు విషయంలో నిర్దాక్షిణ్యంగా వుంటారు గదా? సదాశివరావుగారి బంధువుల వద్ద, కూడా ఫీజు నిలబెట్టి వసూలు జేస్తారటగదా? లాంటి "గదా"లతో నన్ను కొంతసేపు ఉక్కిరిబిక్కిరి చేశారు. నాకు యివన్నీ పచ్చి అబద్దాలు అనిపించింది. సమాజంలో అపోహలు ఎంత అర్ధరహితంగా వుంటాయో అనడానికి యిది ఒక నిదర్శనం. సన్నిహితంగా ఆమెను ఎరుగున్నవారికి యివి ఎంత సత్యదూరమో. అర్ధమవుతాయి. డాక్టర్ సదాశివరావుగారి ఉదార వ్యక్తిత్వం ఆమెపైనున్న అభిప్రాయానికి కొంత దోహదపడవచ్చునేమో గాని, ఆమె జీవన విధానానికి ఒక దృక్పథం వున్నది. డాక్టరుగారిలాగా ఎవరేమి చెప్పినా ఆమె వినరు. ఎంచుకున్న కొద్దిమంది ఎంత చెప్పినా విసుగు లేకుండా వింటారు. ఆమెకు strong likes

and dislikes వున్నమాట వాస్తవం. అందువల్ల ఈ అపార్ధాలకు ఆమె కొంత గురయ్యారు.

డాక్టరుగారి సోదరుల చదువుల విషయంలో ఆమె తీసుకున్న శ్రద్ధ పొందిన వారికి, వారితో సన్నిహితంగా వున్న కొద్దిమందికి మాత్రమే తెలుసు. పిడుగురాళ్ళలో తన మరిది కీ.శే. డాక్టర్ సత్యనారాయణ నర్సింగ్ హోమ్ పేరు విజయ నర్సింగ్ హోమ్" యింతకన్నా ఆమె ఆదరణకు గుర్తింపు మరేముంటుంది? అలానే తన ఆదరణలో పెరిగి ప్రఖ్యాతి గాంచి అమెరికాలో స్థిరపడిన మరొక మరిది డాక్టర్. మన్మధరావు గారి మనోభిప్రాయాలను ఈ సంచికలోనే మీరు చదువగలరు. అలానే సోదరులనూ ఆదరించి వారి సంతానాన్ని కూడా చదివించి ఆ కుటుంబ అభివృద్ధికి కూడా తనే కారకులయ్యారు. తన మేనకోడలు ఆషా వీరి కుటుంబంలో అన్ని రంగాలలో సంచలనం సృష్టించి అతి పిన్నవయస్సులోనే స్మృతిచిహ్నంగా మారి కొంత విషాదాన్ని కలిగించింది.

ఆ యిల్లు ఎప్పుడూ జనంతో కళకళలాడడానికి డాక్టరుగారి ఉన్నత ఆశయాలు ఒక రకంగా కారణమైతే, ఆ ఆశయ సాఫల్యానికి డాక్టరమ్మగారి మంచి మనసు ప్రధానపాత్ర వహించింది. యింటికి వచ్చిన అతిథులందరికి తన చేతుల మీదుగా మర్యాదలు చేసిన ఆదర్శ గృహిణి డాక్టర్ జయప్రదాంబ గారు.

చిన్నతనంలో తన పిల్లలు ఎలా పెరగాలి. చదువులెట్లా వుండాలి. వారు ఏ. ఆదర్శాలను అలవర్చుకోవాలి అని నిశ్చిత మార్గాలకు పునాది వేసిన మాతృమూర్తి వారు. సమాజంలో తండ్రికున్న గౌరవాన్ని, ఉన్నత ఆదర్శాన్ని పుణికి పుచ్చుకొని, తల్లి మార్గదర్శకత్వంలో ఐదుగురు పిల్లలు డాక్టర్, మరొక ఐదుగురు డాక్టర్లను జీవిత భాగస్వాములుగా ఎన్నుకొని గుంటూరులో "డాక్టర్ల కుటుంబం"గా పేరు గాంచడానికి ఆ మాతృమూర్తి కృషి అనన్య సామాన్యము. డాక్టరుగారు విద్యార్ధి దశ నుండి విశిష్టత ప్రదర్శించిన వ్యక్తి. మెడిసిన్లో ఉత్తమ ఫలితం సాధించడమేగాక,

M.S. మొదటిసారే పాసయి బంగారు పతకం పొందడం విశేషం. ఆ సంఘటనను తన ప్రొఫెసర్, 'హాస్పిటల్ రజతోత్సవ సభలో ప్రశంసించటం డాక్టరుగారి ప్రతిభకు తార్కాణం. వైద్యవిద్యతో పాటు సాహిత్యంపై అభిరుచి పెంచుకోవడం మరొక విశిష్ట లక్షణం.

ఈ లక్షణాలు, పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధకు దూరం చేశాయి కానీ తన ఉన్నత వ్యక్తిత్వం పిల్లలకు ఆదర్శమై, తల్లి వ్యక్తిగత శ్రద్ధ తోడై ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుకొని సంతృప్తిగా అందరూ జీవించగలుగుతున్నారు.

డాక్టర్ జయప్రదాంబగారు యిన్ని పనులతో సతమతమవుతున్నా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి. తీరిక సమయంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేవారు. ప్రముఖ స్వతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి కొండ పార్వతీదేవిగారితో అనేక కార్యక్రమాలలో పాల్గొనేవారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలబాలికలకు విద్య, అనాథ స్త్రీలకు వివిధ ఉపాధి సౌకర్యాలు కలుగజేయడానికి ప్రయత్నం చేశారు.

పిల్లలంటే జయప్రదాంబ గారికి అమితమైన ప్రేమ. మనుమలు, మనుమరాళ్లు అంతా తన ఇంటనే పెరిగారు. ఉద్యోగరీత్యా, పై చదువులరీత్యా కొడుకులు, కోడళ్లు,

కూతుళ్లు, అల్లుళ్లు విదేశాలకు వెళ్లినప్పుడు వారి పిల్లలందరూ తన సారథ్యంలోనే అన్ని సౌకర్యాలు సమకూర్చారు. వారి ఆకస్మిక మరణం పిల్లలకు తీరని లోటు.

ఆమె మరణం ఆ యింటి స్వరూపాన్నే మార్చింది. యింటికి తాళం వేయడం పరిచయస్తులందరికి ఒక వింత. ఒకప్పుడు సదాశివరావుగారిల్లేదంటే లక్ష్మీపురం రెండోలైనులో తాళంవేయని యిల్లే అని డాక్టర్ గంగాధరరావుగారు

అనడం నేను విన్నాను. పండితుడి నుండి పామరుని వరకు తరతమ భేదం లేకుండా సాదరంగా ఆహ్వానం: ప్రజాసదనం. కుక్కలు స్వాగతం పలికే సంస్కృతి ఆ యింట లేదు. చిరుదరహాసాల స్వాగతమే ఆ యింటి సంస్కృతి. నీరుకాయ బట్టలైనా, సీమ సూటయినా, ఒకే మర్యాద ఆ యింటి సంస్కారం.

అట్టి మహనీయ సంస్కృతికి ఇలవేల్పయిన డాక్టర్ శ్రీమతి జయప్రదాంబగారికి నా అక్షర నీరాజనాలు.

ఆమె పరిచయ భాగ్యం నా మహద్భాగ్యం. ఆమె జ్ఞాపకార్థం గణిత శాస్త్రంలో జే.కే.సీ. కాలేజి యందు డిగ్రీస్థాయిలో ఒక మెరిట్ అవార్డు ఏర్పాటు చేసే అవకాశం నాకు కలిగినందుకు, అందునా మొట్టమొదటి అవార్డు గ్రహీతగా మా అమ్మాయి రాధిక (University First in B.Sc., 1993) ఎంపికైనందుకు ఎంతో సంతోషపడుతున్నాను. ఆమె పేర బాలికలకు ఒక విద్యాసంస్థ ఏర్పడి ఆది ఉన్నత ప్రమాణాలతో నడుపబడితే అది ఆమెకు సరైన స్మృతి చిహ్నం అవుతుంది.

ప్రేమమూర్తి డాక్టరు జయప్రదాంబగారు

– పొనకల సాంబశివరావు

(ఆదిదంపతులుగా ఆరాధించే వ్యక్తి)

ఆది మార్చి నెల 1952వ సంవత్సరము. అపుడు నేను ప్రత్తిపాడు హైస్కూలులో చదువుచున్న రోజులు. ఒకనాడు డాక్టరు కాసరనేని దంపతులు మా పాఠశాలకు రావటం తటస్థించింది. అదే నేను మొదటిసారిగా వారిని చూడటం. నాకు ఆనాడే వారంటే పూజ్యభావం ఏర్పడింది. ఆ తరువాత నేను గుంటూరులో ఇంటర్మీడియట్ చదువుతున్నపుడు వారి ప్రజావైద్యశాలకు తరచుగా వెళ్లుచుండేవాడిని. వెళ్ళిన ప్రతి విద్యార్థిని డాక్టరు సదాశివరావుగారు ఆసక్తికరమైన ప్రశ్నలు వేసి వారిలో విజ్ఞానతృష్ణ ను రేకెత్తించేవారు. ఆ రోజుల్లో నాకు డాక్టరు జయప్రదాంబగారి ఆతిధ్యము స్వీకరించే అదృష్టము కలిగింది. అపుడే వారిని మాతృసమానురాలిగా భావించాను.

ఈ డాక్టరు దంపతులు కుల, మత భేదాలను పాటించకుండా అందరికీ ఒకే విధంగా వైద్యం చేసేవారు. డాక్టరు జయప్రదాంబగారు పతికి తగిన సతిగా వైద్యసేవల ద్వారా సంఘ సేవకురాలుగా పేరు పొందారు. నాకొకసారి టైఫాయిడ్ జ్వరం వచ్చి వారి హాస్పిటల్లో చేరాను. అప్పటికే డాక్టరు దంపతులతో నాకెంతో పరిచయం ఏర్పడింది. ఆ చనువుతో నేను అటు, ఇటు తిరుగుతానేమో అన్న అనుమానంతో డాక్టరమ్మ గారు నన్ను పేషెంటుగానే భావించి ఎటూ కదలనీయకుండా ప్రత్యేక శ్రద్ధాసక్తులతో వైద్యం చేశారు. ఆ సన్నివేశం, వారి మేలు మరువలేనిది. మరపురానిది.

సాధుస్వభావం, గుప్తదాన ధర్మాభినిరతి, పరహితైక ప్రవణత్వము, మితహిత భాషణము డాక్టరు జయప్రదాంబగారికి పెట్టని ఆభరణాలు. ఇంటికి

వచ్చిన వారినెవ్వరినీ, వేళను బట్టి కాఫీ, టీలు త్రాగకుండా, భోజనము చేయకుండా పోనిచ్చేవారు కాదు. సాహితీ సదస్సు సమావేశాలకు వచ్చే కవి పండితులను ఆదరించి గౌరవించిన సుగుణ సంపన్న. నేనెపుడు వెళ్ళినా పుత్రవాత్సల్యంతో భోజనము పెట్టడం. నాకెంతో గర్వకారణం.

1972లో మేము నూతన గృహప్రవేశం చేసినపుడు మా దంపతులకు, 1978లో మా పెద్దమ్మాయి వివాహ సమయమున ఆమెకు, 1989లో మా చిన్నమ్మాయి వివాహ సమయమున ఆమెకు డాక్టరమ్మ గారు నూతన వస్త్రములు బహూకరించి ఆశీర్వదించటం మా కుటుంబములో మరువలేని, మరపురాని సంఘటనలు. పరిచయం ఉన్నవారికే వారి అమృత హృదయం అర్ధము కాగలదు. అన్ని పనులను వారే చూచుకునేవారు. వైద్యశాల నిర్వహణలో, దానిని పరిశుభ్రంగా ఉంచటంలో ఎంతో జాగ్రత్త వహించేవారు.

గుంటూరు జిల్లాలో మహిళా సంఘం నిర్వహించిన అనేక ప్రజాహిత సేవా కార్యక్రమాల్లో వ్యయప్రయాసల కోర్చి చురుకుగా పాల్గొనేవారు. వారివద్ద పనిచేసిన మహిళా కార్యకర్తలపై ఎనలేని ప్రేమాభిమానాలు కలిగి ఉండేవారు. మహిళా కార్యకర్త కుమార్తె మా కళాశాలలో B.Sc. (MPC) ప్రవేశము కొరకు గత సంవత్సరము దరఖాస్తు చేసినది. సీటు రాలేదు. ఆ కార్యకర్త డాక్టరమ్మ గారిని ఆశ్రయించినది. ఆ అమ్మాయి కొరకు డాక్టరమ్మగారు నాకు వ్రాసిన ఉత్తరం నన్ను కదలించింది. అప్పటికే అన్ని సీట్లు నిండిపోయినవి. నాతో స్వయంగా చెప్పింది. అదనపు సీట్లు తెప్పించి వారి కోరిక నెరవేర్చాను. ఇది వారు మరణించటానికి కొద్దిరోజులు ముందు జరిగిన సంఘటన. వారి విశిష్ట వ్యక్తిత్వము లోకం దృష్టికి అంతగా రాకపోవటం విచారకరము.

డాక్టరు సదాశివరావుగారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి జయప్రదాంబగారు. వెనుక, ముందు ఆలోచించికుండ తోడునీడగా, చేదోడువాదోడుగా నుండి వారి ఆశయాలకు, ఆదర్శాలకు దర్పణంగా ప్రవర్తించి అందరి ఆదరాభిమానాలను చూరగొన్నారు. గృహస్థ జీవితంలో స్త్రీది ప్రథమస్థానం. అట్టి ప్రథమ కర్తవ్యాన్ని డాక్టరు జయప్రదాంబగారు శ్రీ సదాశివరావుగారి జీవితభాగస్వామిగా ప్రశంస నీయంగా నిర్వహించి అటు పుట్టిన ఇంటికి అటు మెట్టినింటికి ప్రఖ్యాతి తెచ్చిన ఆదర్శ గృహిణి. ఆ పవిత్రమూర్తికి నా భక్త్యంజలి.★

కరుణామయి

డాక్టర్ జెక్కంపూడి సీతారామారావు

(డాక్టరుగారి స్ఫూర్తితో వైద్య, సాహిత్య, రాజకీయరంగాలలో కృషిచేసిన వారు. జయప్రదగారి మానసపుత్రులలో ఒకరు)

అప్పుడే ఒక సంవత్సరం గడిచింది. కాలాన్ని ఎవ్వరూ అధిగమించలేరు. నిన్న, మొన్న ప్రజావైద్యశాలలో విద్యార్థిగా అడుగుపెట్టినట్లుంది. ఆగస్టు 1968కి నేటికీ గడచిన కాలమెంత !?

నా హాస్పటలు మార్చి 23న 1969లో డాక్టరు జయప్రదగారు. ప్రారంభించారు. అది నాకు గర్వకారణం. వాటి నుండి నేటి వరకు నేను, నాభార్య, బిడ్డలు, వారి కుటుంబ సభ్యులుగా సంభావించబడటం మా అదృష్టం. ఆమె మాటకు అడ్డుచెప్తూ " లేదమ్మా అలా కాదమ్మా" అనే స్వతంత్రం వున్న బిడ్డలలో నేనొకడ్ని కావటం నా భాగ్యం : "భోజనానికి లేవండి" అని పిలవటం మినహా "భోజనం చేశారా?" అని అడగటం ఆమెకు అలవాటులేదు.

"వండ నలయదు వేవురు వచ్చిరేని
అన్నపూర్ణకు నొద్దియౌ అతని గృహిణి"

అని సాహితీ ప్రియులు చమత్కరించేవారు. "వంటవాళ్ళు వున్నారు గదండి" అంటే అమ్మ నవ్వేది.

కవి, పండిత, గాయక వైతాళికులు రాజాస్థానాల్లో వున్నారని చదివాము. ఒక సరస్వతీ సంస్థానాన్ని కన్నులతో ఇక్కడ చూడగలిగాము, చిన్నా, పెద్దా, వర్గం, వర్ణం తేడాలు లేకుండా ఆంధ్రదేశంలోని పండితులు, పెద్దలూ ఎందరెందరో ఆమె చేతి భోజనం చేసినవారే. వచ్చేవారు, ఉండేవారు, వేళ్ళేవారు, ఎంతో స్వతంత్రంగా స్వగృహంలో మసలినట్లుగా భావించుకొనేవారు. 'సాహితీ సదస్సు' కు డాక్టరు సదాశివరావుగారు వ్యవస్థాపకులు. ఆ సాహితీవనానికి ఆమె తోటమాలి.

ఇంటిలో, హాస్పటలులో కొందరు అనుకొనే క్రమశిక్షణ కన్పించదు. కుటుంబ సభ్యులు, స్టాఫ్, రోగులూ ఎంతో స్వతంత్రంగా కన్పిస్తారు. కానీ అంతర్లీనంగా, పూలదండలో దారంలా, హాస్పటల్ మేనేజిమెంటులో, గృహ నిర్వహణలో దాగివున్న క్రమశిక్షణ అద్భుతం. జోక్యంచేసుకున్నట్లు ఆమె ఎక్కడా కన్పించదు. ఆమె ఆమోద ముద్రలేనిది ఏ పనీ జరుగదు. ప్రజావైద్యశాలను నడిపించే చోదకశక్తి(Driving Force) డాక్టర్ జయప్రదగారే!

రోగుల మనోభావాన్ని, Privacy ని ఎంతో పవిత్రంగా ఆమె గౌరవించేవారు. ప్రసూతి వార్డుకు గానీ, వారి పరీక్ష గదులకుగానీ పిలవకుండా వెళ్ళటం అందరికి నిషిద్ధం. వైద్యం అసిధారావ్రతంగా, సేవే జీవితధ్యేయంగా భావించిన వైద్యులలో ఆమెది అగ్రస్థానం. రోగులలో బీదా, భాగ్యవంతులూ అనే భేదం వారికి తెలియదు. వారేమిచ్చారో వీరేమి తీసుకొన్నారో "ఆ మూడవ కంటి వాడికి కూడా తెలియదు". రోగుల ముఖాలలో కృతజ్ఞతాభావం, వీరి పెదవులపై తరగని చిరునవ్వు. ఇవే ఇతరులకు కన్పించేవి. సాంప్రదాయ గౌరవం, ఆధునికత కలగలిసిన కుటుంబం ఆమె పుట్టినిల్లు. తండ్రి – కర్షకకవి. సంఘసేవలో, సంస్కరణాభిలాషలో ఆమెకామేసాటి. వికలాంగులకు, అనాథలకు, అంధులకూ అమ్మ అందించిన సేవలు మరువలేనివి. గాంధీ కస్తూరిబా భవన నిర్మాణానికి ఆమె చేసిన సహాయం అనన్యమైనది. 16 మే 1969 న గాలివానలో పర్యటించి విరాళాలు ఈ భవనానికి, వసూలు చేశారు. బాల్వాడీలను ఎన్నిటినో జనతా ప్రభుత్వహయంలో, గ్రామాల్లో ఏర్పాటు చేశారు.

రాజకీయాలపై అభిరుచి, మక్కువ తక్కువ. ధర్మానికి, సత్యానికి మాత్రమే ఆమె తలవంచేవారు. అందుకే దేశంలో "ధర్మహాని" ఎమర్జెన్సీ రూపంలో సంభవించి నప్పుడు, ప్రజాస్వామ్య వాదులందరితోపాటు, ఆమె ఈ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా, ఇల్లిల్లూ, వాడవాడలా జనతాపార్టీకి ప్రచారం చేశారు. డాక్టరు సదాశివరావుగారు ఎన్నికలలో పోటీచేయటం కాకతాళీయం మాత్రమే.

అన్ని ధర్మాలలో సత్యయుక్తమైన అహింస పరమధర్మంగా చెప్పబడింది. ధర్మం చర" అనే ఆర్యోక్తిని ఆమె అక్షరాలా పాటించేవారు. సత్యభాషణలో, ధర్మాచరణలో చాలా కటువుగా కూడా వుండేవారు. లౌక్యం, అతితెలివి అంటే ఆమె దృష్టిలో "మోసం" అనే అర్థం. ఈ విషయాలలో ఆమె తన అభిప్రాయాలను, ఒకటి రెండు మాటలలో నిష్కర్షగా వెలిబుచ్చేవారు.

ఆమె కరుణామూర్తి. ఆమెకు అహింస అన్నా, కరుణశ్రీ సాహిత్యమన్నా, ఉపవ్యాసాలన్నా, కరుణశ్రీగారన్నా ఎనలేని ఆప్యాయత, గౌరవం. ఆదర్శగృహిణి, మాతృమూర్తిగా, డాక్టరు సదాశివరావుగారి జీవిత భాగస్వామిగా, వైద్యసేవా పరాయణురాలిగా, జీవితం పండించుకొన్న ఆదర్శ స్త్రీమూర్తి.

చావు పుట్టుకల వలయం నుండి విముక్తి చెందటమే ముక్తి. భాగవతులు. కోరేది ఈ ముక్త సంగత్వమే. అలా ముక్త సంగులయినవారే చిరంజీవులు.



వారి కథలు "వినంగా క్రొత్తలౌ చుండు".
ఆ మాతృమూర్తికి,
కరుణామయికి
నా
సుమాంజలి.

నా స్మృతిపథంలో మా జయప్రదాంబగారు

– గవిర్నేని వెంకట పూర్ణచంద్రరావు

(డా. జయప్రదగారి సోదర సమానుడు, సహృదయుడు)

భౌతికమైనదేదీ స్థిరం కాదు. మనిషి జీవితమైనా అంతే. అల లాగా కనిపించి మళ్ళీ సృష్టి సాగరంలో లీనమవుతుంది. భౌతికజీవితం అంతరించినా కొందరు విశిష్ట వ్యక్తుల విషయంలో జ్ఞాపకాలు వారి ఆత్మీయుల మనస్సుపై చెరగని ముద్ర వేస్తాయి. "చివరకు మిగిలేది" అనే నవలలో శ్రీ బుచ్చిబాబు చిత్రించినట్లు బ్రతుకులో మిగిలేవి జ్ఞాపకాలే. మనసు ఉన్నన్నినాళ్ళు స్మృతికి మృతిలేదు. జ్ఞాపకాలు సజీవంగా కూడ ఉంటాయి. శ్రీమతి కాసరనేని జయప్రదాంబగారి వ్యక్తిత్వం అలాంటిది.

1958–59 సంవత్సరంలో గుంటూరులో కమ్మ హాస్టల్లో ఉంటూ నేను సి.ఏ. కు అప్రంటిస్ చేస్తున్న రోజులవి. గుంటూరు, పరిసరప్రాంతాలలోని విద్యార్థులు ఈ డాక్టరు దంపతుల వద్దకు వైద్యం కోసం వచ్చేవారు. వెనుకబడ్డ ప్రాంతాలనుంచి కూడ వచ్చే ఆ విద్యార్థుల్లో ఆర్థికలోపం, అమాయకత్వం కన్పించేవి. డాక్టరుగారు అలాంటి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆశను, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి తగిన సహాయసహకారాలు అందించేవారు. వారిని ఆదుకునే మనస్తత్వం ఒక డాక్టరు గానే గాక, ఒక మానవతా మూర్తిగా నేను ఎన్నో సందర్భాల్లో ఆమెలో చూడగలిగాను.

ఆమె తండ్రి శ్రీ వర్మగారు సాహిత్య పరిచయం, ఉత్తమాశయాలూ ఉన్న సంస్కారి, కవి కూడా. మధ్యతరగతి కుంటుంబాల్లోనివారు ఆడపిల్లలను మద్రాసులాంటి దూరప్రాంతాలకు పంపటం యాభై యేళ్ళ క్రిందట చాలా అరుదు.

శ్రీ వర్మగారు తమ కుమార్తెను వైద్యురాలిగా తీర్చి దిద్ది, ఆమె ఉన్నతికి, వ్యక్తిత్వదీప్తికి పూనుకొనటం మిక్కిలి అభినందనీయ విషయం. సదాశివరావుగారు కట్నంపై దృష్టిలేకుండ ఒక డాక్టరును వివాహమాడటం ఆ కాలంనాటికి ఒక పురోగమనమే.

ఈ డాక్టరు దంపతులకు సాహిత్య సాంస్కృతిక సామాజిక కార్యకలాపాలపై ఎంతో అభిమానం, ఆసక్తి, ఆదరణ ఉండటం అందరికీ తెలిసిన విషయమే. తమ ఇంటి వద్దనే ఒక సాహితీ సదస్సును ఏర్పాటుచేసి వ్యయప్రయాసలనుకోకుండ. నెలకో, 15 రోజులకో ఒకసారి కవిపండితుల సాహిత్య గోష్ఠి ప్రసంగ కార్యక్రమాలనిర్వహణ చాల ప్రశంసాపాత్రమయిన విషయం. ఆంగ్లం, తెలుగు, సంస్కృతంలో ప్రసిద్ధులైన రచయితలు, విద్వాంసులు, కళాకారులు ఆ సభల్లో పాల్గొనడం కృష్ణా, గుంటూరు మండల సాహితీమిత్రులకు సుపరిచితం. ఆ సభల్లో చైతన్యమహితమైన చర్చా వేదికలు, కావ్యపరిచయాలు, స్వీయ కవితాగానాలు.. నిర్వహించబడేవి. డాక్టర్ జయప్రదాంబ ఉత్సాహంతో పాల్గొని, తానే స్వయంగా సదస్యులను ఎంతో మన్ననతో గౌరవించేవారు. ఆ నిర్వహణలో ఎలాంటి భేషజాలు, ప్రయోజన దృష్టి లేకుండా ఉత్తమాభిరుచి, ప్రేరణ మాత్రమే కన్పించేవి.

ఇంటిలో, వైద్యాలయంలో ఉండే పనివారిపట్ల కూడ ఎంతో ఆదరణ, వాత్సల్యం చూపే వారామె. కనుకనే దశాబ్దాల తరబడి వాళ్ళు అక్కడే పనిచేయటం ఆమె మంచితనానికి నిదర్శనం.

వైద్యరంగంలో నిర్విరామంగా నిమగ్నమయ్యే డాక్టర్ సదాశివరావుగారు కొన్నాళ్ళ తర్వాత రాజకీయరంగం ప్రవేశించారు. రోగుల సమస్యలతో ఉండేవారి నిత్య జీవితం రాజకీయ కోలాహలంతో, ఎన్నికల సంరంభంతో నిండిపోయింది. అయినా ఆమెలో అదే ఆదరణ, అదే ఓర్పు. ఆదే అంకితభావం కన్పించేవి. ఏదైనా

సమస్య ఎదురైనపుడు ఆందోళన చెందకుండ విషయాన్ని చిరునవ్వుతో అవగాహన చేసికొనే ప్రశాంత మనస్తత్వం ఆమెది.

డా॥ జయప్రదాంబకు తన తల్లిదండ్రులపై అవ్యాజమైన ప్రేమ ఉండేది. పరిచర్యచేసే సిబ్బంది ఉన్నా, ఆమె ఎంతో ఆప్యాయతతో తల్లిదండ్రులకు తానై వారి అవసరాలను గమనించి సేవలు అందించే వారు.

తన సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు, బంధువులకు, సాహిత్యవేత్తలకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు సమయానికి స్వయంగా అందజేయటం ఆమెకు వారిపట్ల ఉన్న శ్రద్ధాసక్తులకు నిదర్శనం.

ఆమె నన్ను స్వంత తమ్మునిగా చూచుకొనేవారు. వృత్తిరీత్యా నేను గుడివాడలో స్థిరపడిన తర్వాత తరచుగా గుంటూరు వెళ్ళటం తటస్థపడేది కాదు. ఎప్పుడైనా వృత్తి అవసరాలరీత్యా వెళ్ళినా సమయం లేనందున ఆమెను చూడటానికి వీలుపడేదికాదు. ఆమెను చూడటానికి, ఆత్మీయంగా కొంత సమయం గడపటానికి తగిన వ్యవధి విశ్రాంతి కావాలి. అలాంటి అవకాశం లభించనందున ఆమెను చూడలేకపోయే వాడిని. నేను తనను చూడకుండ వెళ్ళినట్లు తెలిసినప్పుడు చాలా బాధపడేవారు. ఆ తర్వాత తీరుబడిగా వెళ్ళినపుడు, ఆమెకు సమాధానం చెప్పుకొని ఆమె మనసు కుదుటపరచవలసి వచ్చేది. ఆమెకు నాపట్ల ఉన్న ఆప్యాయత, వాత్సల్యం అలాంటివి.

ఒక పర్యాయం నేను అనారోగ్యానికి లోనయినపుడు ఆమె చాల ఆందోళన చెందారు. తిరిగి నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడనయ్యానని డాక్టర్లు ధృవీకరించిన పిమ్మటే ఆమె మనస్సు కుదుటబడింది. అప్పటివరకు ఆమె పొందిన ఆందోళన

చెప్పనలవి కానిది. ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే, తనకు దగ్గరయిన వారిపట్ల ఆమె చూపే ఆదరణ, మన్నన అలాంటివి.ఆమె మానవతాదృష్టిగల ఉత్తమ మహిళ.

తుదకు తాను మృత్యుముఖంలో ఉన్నా కూడ నన్ను మరచిపోలేదు. కొన్ని గంటలుగా మాట్లాడలేని స్థితిలో ఉండిపోయారు. ఆమె అమ్మాయిని చూచి ఎంతో ప్రయత్నంతో నా రాకను గూర్చి "నాన్న నాన్న ----' అనటం ఇప్పటికీ నా స్మృతిపథం నుంచి తొలగిపోలేదు. ఆమెకు నాపట్ల ఉన్న సోదరప్రేమను గూర్చి ఎన్నని వ్రాయగలను?

మా సోదరసోదరీ బాంధవ్యం జన్మాంతర సంబంధమేమో!చెప్పటానికి మాటలు చాలవు.★

సౌజన్యశీలి మా డాక్టరమ్మగారు

గుంటుపల్లి నాగేశ్వరరావు

(డాక్టరమ్మ గారి ఆస్పత్రిలో పుట్టి వారిని నిశితంగా గమనించిన ఆత్మీయుడు)

నేను వారి ఆస్పత్రిలో పుట్టినా 1962వ సంవత్సరంలో "యాంప్యుటేషన్" చేసినప్పుడే నాకు వారితో పరిచయం. అప్పటి నుండి ఇప్పటి వరకు డాక్టరు గారి కుటుంబం నాపై కురిపిస్తున్న అవ్యాజప్రేమకు సర్వదా సర్వధా కృతజ్ఞుడ్ని. మొదట్లో వా పరిచయం డాక్టరుగారికే పరిమితంగా ఉండేది. డాక్టరమ్మ గారు గమనిస్తూ ఉండేవారు. బహుశా చిన్నపిల్లవాడిననే భావం కావచ్చు. డాక్టరుగారిలాగా అన్ని వయసుల వారితో కలపిపోవటం అందరికి సాధ్యం కాదు గదా! నేను చదువుకునే రోజుల్లో కొంచెం ఆవేశంగా కూడా ఉండేవాడ్ని. జై ఆంధ్ర ఉద్యమంలో నేను తిరుగుతూ ఉంటే కొంచెం కోపంగానే చూచేవారు. అంత మాత్రాన నాకు ఆ కుటుంబంతో సాన్నిహిత్యానికి ఏ మాత్రం అవరోధం ఏర్పడలేదు. ఆ తరువాత నేను లెక్చరర్ గా జె.కె.సి.లో చేరాక, డాక్టరుగారు ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుండి డాక్టరమ్మగారు కూడా నన్ను ఎంతో ఆత్మీయంగా చూచేవారు.

ఆమెతో నాకున్న అనుబంధాన్ని పురస్కరించుకొని నా అభిప్రాయాన్ని క్లుప్తంగా వివరిస్తాను.

మితభాషిణి:

ఆమె ఎంత మృదుభాషో అంత మితభాషి, ఎంత యిష్టమున్నవారితోనైనా తక్కువగా మాట్లాడటమే ఆమె కిష్టం. అలాగే మితంగా మాట్లాడేవారన్నా, మితంగా ప్రవర్తించే వారన్నా ఆమెకభిమానం. ఇంటికి వచ్చే అందరితో మాటాడటం మర్యాదగా భావించేవారు. కాని 'సోది'గా మాట్లాడేవారిని సాధ్యమైనంతవరకు పట్టించుకోరు.

నిరాడంబరురాలు:

ఆమెకు నిరాడంబరతంటే ఎంతో యిష్టం. ఎన్నోసార్లు "ఉంటానికి, తింటానికి సక్రమంగా జరిగితే చాలు. అంతకంటే ఏం కావాలి!" అనేవారు. ఎప్పుడూ నిర్మలంగా నవ్వుతూ ఎదుటివారిని సహృదయంతో ఆదరించటం ఆమె ప్రత్యేకత. బీదవారినైనా శుభ్రంగా ఉండమని కోరేవారు. ఆస్పత్రి వాతావరణం, పరిసరాలు శుభ్రంగా ఉండాలని కోరేవారు. అది కొంతమందికి తెలియకపోయినా, యిష్టం లేకపోయినా మందలించేవారు.

సేవాతత్పరత:

డాక్టరుగా ఆమె సేవాతత్పరత అనితరసాధ్యం. ఆమె తన రోగుల పట్ల చూపే శ్రద్ధను ఎన్నోసార్లు కళ్లారా చూచాను. రాజీవ్ గాంధీ మరణించిన రోజు మా స్నేహితుడి భార్య ఆస్పత్రిలో ఉంటే బయటకు వెళ్లలేక, లోపల ఉండలేక పేషెంటు ఏమయిందో నని పడ్డ బాధ మూర్తీభవించిన మానవత్వాన్ని స్ఫురింపజేసింది. బాల్వాడీ నిర్వహణ ఎంతో క్రమశిక్షణతో కూడుకుని ఉండేది. ఏ వూళ్లోనైనా వస్తువులు సక్రమంగా పంపిణీ జరుగుతున్నవా లేదా అని తపన పడేవారు. నాగార్జున యూనివర్శిటీ ప్రక్కన ఉన్న "లిటిల్ సిస్టర్స్ ఆఫ్ ది పూర్"ను చూచి ఆ సంస్థ చేస్తున్న సేవల్ని అభినందించి ఎంత సంతోషించారో! నిర్మల్ హృదయ్"లో మదర్ అట్లాగే "నిర్మల్ థెరిసా సంస్థ చేస్తున్న సేవలన్నా ఎంతో ఇష్టపడేవారు. మానవసేవ చేయటానికి రాజకీయాలు సరియైన వేదిక గాదని ఆమె దృఢ విశ్వాసం.

ఆడపడుచుగా:

ఆడపడుచుగా ఆమె సోదరులను, సోదరుల పిల్లలను ప్రేమించిన తీరు ఎంతో మందికి ఆదర్శప్రాయం. నాగపూర్లో పెద్ద వర్మగారికి కొంచెం సుస్తీ చేసినా ఎంత ఆవేదన పడేవారో నేను ప్రత్యక్షంగా చూచాను. చిన్నాపై ఆమెకున్న ప్రేమ వర్ణనా తీతం. వారు నిజంగా ఎంతో అదృష్టవంతులు.

కుటుంబ నిర్వాహకురాలిగా:

